


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 219: మంగళవారం 7 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం

నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి

- నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి
- గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం
- మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు
- మావిగన్ పేరుతో అమరావతిని అడ్డుకునే కుట్రలు అంటూ విమర్శలు



**అనంతపురం, ఏప్రిల్ 6 (మనసులో మాట):** బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు.

మిగతా 2 లో

## గాయపడిన పోలీసులకు ప్రభుత్వం అండ

చల్లపల్లి బాధితులకు హోం మంత్రి అనిత పరామర్శ

ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స వారికి భరోసా



## బీజేపీ ఆవిర్భావ వేడుకలు

ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు

- రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్
- పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

3



## ఇరాన్‌పై వైమానిక దాడులు



13 మంది దుర్మరణం

టెహ్రాన్‌లోని పాలక భవనాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం

షరీఫ్ యూనివర్సిటీ ధ్వంసం.. విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు

సోమవారం తెల్లవారుజామున ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు జరిగాయి. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే 13 మంది మృతి చెందడంతో పాటు పలువురికి గాయాలైనట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

4



## ఇరాన్‌కు మరో కోలుకోలేని దెబ్బ

- ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఖదేమీ మృతి

4

## భారత భద్రతా ఏజెన్సీలు హై అలర్ట్

- ఎన్నికల వేళ ఉగ్ర కుట్రలపై నిఘా
- 'ఆపరేషన్ సిందూర్' తరహాలోనే బుద్ధి చెబుతామని హెచ్చరిక

4

భారత్‌లో ఏదైనా 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్' జరిగితే, దానికి ప్రతికారంగా కోల్‌కతాను టార్గెట్ చేస్తామంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత భద్రతా ఏజెన్సీలు అత్యంత అప్రమత్తమయ్యాయి.



## ఒంటిమిట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

వైభవంగా పుష్పయాగం నిర్వహణ



.. వివరాలు 2లో



## రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

పరిశీలన అనంతరం సంతకం చేసే అవకాశం

2

## నవంబర్ నాటికి మూలపేట పోర్టు పూర్తి

- రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టాం
- గత ప్రభుత్వంలో 20శాతం పనులు మాత్రమే చేశారు
- ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయ్యాయి
- పోర్టు పనులను పరిశీలించిన మంత్రులు జనార్ధన్, అచ్చన్న

2





# ముగిసిన బ్రహ్మోత్సవాలు

## వైభవంగా పుష్పయాగం నిర్వహణ

**ఒంటిమిట్ట, ఏప్రిల్ 6:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముంగింపుదశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన పుష్పయాగం అత్యంత వైభవంగా సాగింది. ఆదివారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం భక్తి భరితంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, ఆలయ శుద్ధి, నిత్యారాధనలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం వైభవంగా ప్రారంభమైంది. తులసీదళాలు, మల్లెలు, రోజాలు, చామంతులు, గన్నేరు, సంపంగి, మొగలి దళం వంటి పుష్పాలు, పత్రాలతో స్వామి, అమ్మవారికి పుష్పనీరాజనం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 3 టన్నుల పుష్పాలు విరాళంగా అందాయి. ప్రకృతి వైపరీత్యాలు తొలగి భక్తులు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తూ, భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహిస్తారు. అలాగే నిత్యకైంకర్యాలలో తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ యాగాన్ని చేస్తారని అర్చకులు తెలిపారు. ఈ యాగం ద్వారా దోషాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు సదాశివ రావు, డిప్యూటీ ఈవో ప్రశాంతి, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు–2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక్ సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యాగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

# అంబాజీపేటలో విద్యార్థులతో పనులు

## సీరియస్ అయిన బాలల హక్కుల కమిషన్




**అంబేద్కర్ కోనసీమ,ఏప్రిల్ 6:** అంబాజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో దారుణ ఘటన వెలుగు చూసింది. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థులతో పని చేయించడంపై ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయ్యింది. ఈ మేరకు విచారణకు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు సహా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చింది. అంబాజీపేట జడ్పీ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు రెండ్రోజుల కిందట విద్యార్థులతో పనులు చేయించారు. పనులు చేస్తుండగా 8వ తరగతి విద్యార్థి మణికంఠ చేతికి తీవ్రగాయమైంది. దీంతో బాలుడిని హుటాహుటిన అమలాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం కాస్తా ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు డాక్టర్ నాగమానస దృష్టికి వెళ్లింది. దీనిపై ఆమె సీరియస్ అయ్యారు. చికిత్సపొందుతున్న బాలుడి వద్దకు కమిషన్ సభ్యురాలు వెళ్లారు. చిన్నారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యులను అడిగి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. అనంతరం బాధితుడి తల్లిదండ్రులతోనూ మాట్లాడారు నాగమానస. అండగా ఉంటామని, అధైర్య పడొద్దని భరోసా కల్పించారు. మరోవైపు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతారహితంగా విద్యార్థులతో పనులు చేయించారని ఆగ్రహించారు కమిషన్ సభ్యురాలు. పాఠశాల పరిధిలో బాలల చేత పనులు చేయించడం చట్టవిరుద్ధమని.. ఇది బాలల హక్కులపై ప్రత్యక్ష దాడిగా ఆమె అభివర్ణించారు. ఈ ఘటనపై సమగ్ర నివేదిక తయారు చేసి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు–మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547



టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు. మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గాయపడిన పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## చల్లపల్లి పేలుడు బాధితులను పరామర్శించిన హోం మంత్రి అనిత

## ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు భరోసా



**మంగళగిరి, ఏప్రిల్ 6 (మనసులో మాట):** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్రమాదవశాత్తు పేలుడు ఘటనలో గాయపడిన పోలీసులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పరామర్శించారు. మంగళగిరిలోని ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆమె కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తున్న దుకాణాల నుంచి సీజ్ చేసిన పేలుడు పదార్థాలను కోర్టుకు తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించిందని మంత్రి వివరించారు. ఈ ఘటనలో ఒక ఎస్సై, కోర్టు కానిస్టేబుల్ మరియు ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. కానిస్టేబుల్ అబ్దుల్లాకు 50–60 శాతం మేర గాయాలయ్యాయని, మిగతా వారికి ఎటువంటి ప్రాణాపాయం లేదని మంత్రి తెలిపారు. గాయపడిన పోలీసులకు అత్యుత్తమ వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోలీసులకు ధైర్యం చెప్పిన హోం మంత్రి, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, చికిత్సకు అయ్యే ఖర్చును భరిస్తుందని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో గాయపడిన పోలీసుల పట్ల ప్రభుత్వం పూర్తి సానుభూతితో ఉందని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ ఆస్పత్రి వైద్య బృందానికి ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవాడలో కారు దగ్ధం



**విజయవాడ, ఏప్రిల్ 6:** నగరంలోని కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ సమీపంలో రహదారిపై కారులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై..కారులో ప్రయాణిస్తున్న వారికి తెలిపారు. వారు వెంటనే కారు ఆపి అందులో నుంచి దిగిపోయారు. ఆ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో కారు దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు చెలరేగినట్లు పోలీసులు భావిస్తున్నారు. రద్దీ ప్రాంతమైన కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వద్ద ఈ ఘటన చోటు చేసుకోవడంతో.. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేసి.. రహదారిపై నుంచి కారును పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

## ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

## 47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్

**అమరావతి,ఏప్రిల్ 6 :** బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# నవంబర్ నాటికి మూలపేట పోర్టు పూర్తి

## రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టాం

## గత ప్రభుత్వంలో 20శాతం పనులు మాత్రమే చేశారు

## ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయ్యాయి

## పోర్టు పనులను పరిశీలించిన మంత్రులు జనార్ధన్, అచ్చన్న

**శ్రీకాకుళం,ఏప్రిల్ 6:** శ్రీకాకుళం జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష మూలపేట పోర్టు అని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అచ్చెన్నాయుడు అన్నారు. రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టామని.. 1,524 ఎకరాల్లో 4 బెర్త్‌ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మూలపేట పోర్టును ఈ నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. మూలపేట పోర్టును మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అచ్చెన్నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ మాట్లాడుతూ.. మూలపేట పోర్టును పరిశీలించామని.. ప్రాజెక్ట్ నిర్మాణంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వంలో 20 శాతం పనులు మాత్రమే చేశారని.. ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 20 నెలల్లోనే 49.63 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. కరపత్రిక అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీపై విరుచుకుపడ్డారు. పోర్టు కోసం కావల్సిన ఉప్పు భూముల విషయంలో వైసీపీ చిత్తశుద్ధితో పని చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఉప్పు భూముల కోసం కేంద్రంతో సంప్రదింపులు చేశామని.. 385 ఎకరాల ఉప్పు భూములను లీజ్‌పై కేంద్ర కేటాయించిందని వివరించారు. వైసీపీ నేతలు 20 నెలల తరువాత రాజకీయం చేస్తున్నారని.. ఈ 20 నెలలు నిద్ర పోయారా అంటూ మంత్రి ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర ప్రజలు అందుకే బుద్ధి చెప్పారన్నారు. రాజధాని అని చెప్పినా ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడుదాం రండి అంటూ జగన్, వైసీపీ నేతలకు మంత్రి ఛాలెంజ్ విసిరారు. గతంలో అమరావతికి ఓకే అన్న జగన్.. మోసం చేసి తరువాత మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. జగన్ అభివృద్ధి చేసే నాయకుడు కాదని.. విధ్వంసం సృష్టించే నాయకుడంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే 11సీట్లకి పరిమిత మయ్యారన్నారు. దేశంలో ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్‌లలో బోగాపురం నంబర్ 2గా నిలవనుందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. మూలపేట పోర్టు పనులు 20 శాతం నుంచి 76 శాతం పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పోర్టులో షిప్ వచ్చి ల్యాండ్ అయ్యిందని..



బెర్త్‌లు లేకుండా షిప్ రాదు కదా అని అన్నారు. పోర్టు కట్టిన తరువాత రోడ్డు, రైల్ రవాణా అవసరం ఉంటుందన్నారు. పోర్టు కోసం సాల్ట్ ల్యాండ్‌లు అవసరమని చెప్పుకొచ్చారు. 385 ఎకరాల సాల్ట్ భూములను కేంద్రం లీజ్‌కు ఇచ్చిందని.. దానిపై కూడా ఒకరు కోర్టుకు వెళ్లారన్నారు. పోర్టును నవంబర్ నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫారెస్ట్ ల్యాండ్, జెన్ కో పవర్ సమస్యలను వీలైనంత త్వరగా అధిగమిస్తామని చెప్పారు. అడ్డగోలుగా పూర్తి చేసినట్లు వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూలపేట వాసులు త్యాగధనులని కొనియాడారు. పోర్టు వల్ల ఎంపాయిమెంట్ రాదని.. పోర్టు పరిసరాల్లో పరిశ్రమలు రావాల్సి ఉందని చెప్పారు. 17 కంపెనీలు ల్యాండ్ కోసం దరఖాస్తు చేశాయని తెలిపారు. మూలపేట పోర్టును సందర్శించడానికి వైసీపీని ఆహ్వానిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.



# త్వరలోనే మెడికల్ కాలేజీ పూర్తి

**అందుబాటులోకి ఆసుపత్రి సేవలు**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**పల్నాడు,ఏప్రిల్ 6(మనసులో మాట):** పిడుగురాళ్ల మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి సేవలు ఈ ఏడాది ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఈ మెడికల్ కాలేజీ, బోధన ఆసుపత్రి నిర్మాణం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయి పదమూడేళ్లు అయినా.. రాజధాని లేదని దేశమంతా నవ్వుతున్నారని అన్నారు. గత పాలకుల వల్లే మన రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గత ఐదేళ్ల కాలంలో మూడు ప్రాంతాల పేర్లు చెప్పారని.. ప్రస్తుతం మూడు ఊర్ల పేర్లు చెబుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఇప్పటికి కూడా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఈ సందర్భంగా ఎండగట్టారు. మార్కాపురం మెడికల్ కాలేజీ కోల్డ్ స్టోరేజ్‌లా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# పాలిసెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయవాడ, ఏప్రిల్ 6 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష – 2026కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 9వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి దరఖాస్తుల గడువు ముగిసినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు బోర్డు సానుకూలంగా స్పందించింది. అర్హత ఉండి ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన అభ్యర్థులకు ఇదొక మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ పొడిగించిన నిర్ణీత కాల వ్యవధిలోపు తమ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 9వ తేదీ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పాలిసెట్ దరఖాస్తు గడువును మరోసారి పొడిగించడం జరగదని సత్యనారాయణ మూర్తి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ జూశీశ్రీ.ఎఎమ్ఖజూ.ఖజూ.స్ర్తశీజ.ఱఅ ను సందర్శించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది.

# రాష్ట్రానికి అదనంగా 1.90 లక్షల హెచ్‌పీవీ టీకా డోసులు

**ఇప్పటికే 33% మంది బాలికలకు వ్యాక్సినేషన్ పూర్తి**

**పంపిణీ వేగవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం**

**అమరావతి, ఏప్రిల్ 6 (మనసులో మాట):** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనంగా మరో 1,90,890 డోసుల వ్యాక్సిన్‌ను పంపినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 14 నుండి 15 ఏళ్ల లోపు బాలికల కోసం గత నెలలో తొలి విడతగా వచ్చిన 1,90,800 డోసులకు అదనంగా తాజా నిల్వలు చేరాయి. వీటిని జిల్లాల వారీగా బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పదో తరగతి పరీక్షలు ముగియడంతో, మే నెల వరకు ఈ పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లలోపు ఉన్న బాలికలు సుమారు 3.45 లక్షల మంది ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం నాటికి 1,14,512 (33.19%) మంది బాలికలకు టీకా అందించారు. అత్యధికంగా కర్నూలు (6,785), నెల్లూరు (6,726) జిల్లాల్లో పంపిణీ జరగ్గా.. అల్లూరి సీతారామరాజు, శ్రీ సత్యసాయి జిల్లాల్లో తక్కువగా నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా కోల్డ్ చైన్ సౌకర్యం ఉన్న 1,645 ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. టీకా తీసుకున్న తర్వాత బాలికలను 30 నిమిషాల పాటు పర్యవేక్షణలో ఉంచుతున్నామని, ఇప్పటి వరకు ఎటువంటి ప్రతికూల ప్రభావాలు (రియాక్షన్లు) నమోదు కాలేదని అధికారులు ధృవీకరించారు. రెండు విడతలుగా కలిపి రాష్ట్రానికి మొత్తం 3.81 లక్షల డోసులు అందాయి. కాగా, కేంద్ర ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వ్యాక్సిన్ నుంచి 500 డోసులను అధికారులు యానాంకు పంపించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఏపీ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.





విజయవాడ సన్ రైజ్ హాస్పిటల్స్ ఎండీ, ఛైర్మన్ డాక్టర్ మాదాల నరేంద్ర కుమార్ తనయుడి వివాహ రిసెప్షన్ వేడుక సోమవారం మంగళగిరిలో అత్యంత వైభవంగా జరుగగా, మంత్రి నారా లోకేష్ హాజరై, నవ దంపతులు సాయి శిశిర్, వైష్ణవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రితో ఫొటోలు దిగేందుకు మహిళలు పోటీ పట్టారు.

# బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఊరూవాడా జెండా ఎగరేసిన పార్టీ శ్రేణులు

- రాష్ట్ర కార్యాలయ వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్
- పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 6(మనసులో మాట):** ఏపీ వ్యాప్తంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగురవేసి.. నాయకులు, కార్యకర్తలకు స్వీట్‌లు తినిపించారు మాధవ్. నేటి నుంచి గ్రామపంచాయతీల్లో బీజేపీ ఆధ్వర్యంలో 'మన ఊరు.. మన జెండా' పేరుతో కార్యక్రమం ప్రారంభంకానుంది. దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం చేసిందని పీవీఎన్ మాధవ్ తెలిపారు. అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా బీజేపీ అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని చేపట్టిందన్నారు. పొత్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితి నుంచి సంపూర్ణ మద్దతుగా ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు బీజేపీ బలపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు దాడి చేసేందుకు కూడా వెనకడుగు వేశాయన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కుల, మత ఘర్షణలు లేవని తెలిపారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో బీజేపీ అడుగులు వేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బీజేపీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. బీజేపీ నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసిందని సీఎం చంద్రబాబు పోస్టు చేశారు. 'భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తూ, సమగ్ర అభివృద్ధి, దేశ సేవ కోసం నిరంతరం కృషి చేస్తోంది. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ తన నిర్ణయాత్మక పాలన, ప్రగతి పట్ల ఉన్న నిబద్ధతతో దేశాన్ని శక్తివంతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో రెట్టింపు వేగంతో పనిచేస్తోన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్.. ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఉదాహరణగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో.. దేశ సేవలో బీజేపీ మరిన్ని విజయాలు సాధించాలని, 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

# విశాఖ స్టీల్‌ను వదిలించుకునే కుట్రలు

- నక్కపల్లిలో స్టీల్‌ప్లాంట్ ప్రారంభించడంపై అనుమానాలు
- సొంత గనులు కేటాయిస్తేనే విశాఖ స్టీల్‌కు మనుగడ
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 6 (మనసులో మాట):** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఉద్దేశపూర్వకంగా నష్టాల్లోకి నెట్టి, దానిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నరసింగరావు ఆరోపించారు. సోమవారం విశాఖలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నక్కపల్లిలో 'ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ ఇండియా' ప్లాంట్ ఏర్పాటు వెనుక ఉన్న అసలు రహస్యాలను బయటపెట్టారు. నక్కపల్లి దగ్గర కేవలం రెండు వేల ఎకరాల్లో 24 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేస్తామని చెప్పడం నమ్మశక్యంగా లేదని, ఇది 20 వేల ఎకరాల భూమి ఉన్న విశాఖ స్టీల్‌ను కబ్జా చేసే ఎత్తుగడలో భాగమేనని నరసింగరావు విమర్శించారు. మిట్టల్ సంస్థకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను ఆయన ఈ సందర్భంగా ఎండగట్టారు. రూ. 25 వేల కోట్ల విలువైన రాష్ట్ర సంపదను మిట్టల్, నిప్పన్ సంస్థలకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. విశాఖ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఉన్న 'ఏలేరు కాలువ' నుండి 30 ఎంజీడీల నీటిని మిట్టల్ ప్లాంట్‌కు మళ్లించడం అన్యాయమన్నారు. యూనిట్ విద్యుత్తుకు కేవలం ఒక్క రూపాయి మాత్రమే వసూలు చేయడం ఏ రకమైన అభివృద్ధి అని ప్రశ్నించారు. 30 ఏళ్ల పాటు జీఎస్టీ రద్దు చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ధ్వజమెత్తారు. 35 ఏళ్లుగా విజయవంతంగా నడుస్తున్న విశాఖ స్టీల్‌కు సొంత గనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని నరసింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. "సెయిల్‌లో ముడి ఖనిజం కొనుగోలు వ్యయం 48 శాతంగా ఉంటే, గనులు లేని విశాఖ స్టీల్‌కు అది 74 శాతానికి పెరిగింది. దీనివల్ల 2025–26 ఆర్థిక సంవత్సరంలో ప్లాంట్ రూ. 1,800 కోట్ల నష్టాలను భరించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్యాకేజీలు ఇచ్చామని చెబుతున్నవన్నీ అబద్ధపు ప్రకటనలే" అని స్పష్టం చేశారు. ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ఆరేళ్లుగా పర్మినెంట్ నియామకాలు లేవని, వి.ఆర్.ఎస్ పేరుతో 50 శాతం సిబ్బందిని బయటకు పంపారని పేర్కొన్నారు. ముగ్గురు చేయాల్సిన పనిని ఒక్కరితోనే చేయిస్తూ, ప్రశ్నిస్తే చార్జిషీట్లు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న వారికి కేవలం సగం జీతాలే చెల్లిస్తున్నారని, ఇది కార్మికులను నిరుత్సాహపరచి ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే వ్యూహమని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తమ తప్పుడు విధానాలను మానుకుని, విశాఖ స్టీల్‌ను రక్షించాలని డిమాండ్ చేశారు.

# మభ్యపెట్టే డ్రామా కంపెనీల వైసీపీ రాజకీయాలు

- మావిగన్ పేరుతో రాజధానిపై విషం చిమ్మే కార్యక్రమం
- దోపిడీపై జగన్ ఎన్నెన్ని చేశారో వీడియో సాక్ష్యాలు ఉన్నాయి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ



**అమరావతి, ఏప్రిల్ 6 (మనసులో మాట):** వైసీపీ రాజకీయ పార్టీలా కాకుండా ప్రజలను మభ్యపెట్టే డ్రామా కంపెనీలా తయారైందని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శాసనసభలో ఒకవైపు అమరావతే రాజధాని అని ఒప్పుకుంటూనే.. బయట మాత్రం రాజధానిపై విషం చిమ్మడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాజధానిపై ఒక స్పష్టమైన విజన్ లేకపోగా అమరావతిపై ఇన్ని అబద్దాలు ఆడటం కేవలం కక్ష సాధింపు చర్యే అంటూ నిప్పులు చెరిగారు. రాజధాని లాంటి సీరియస్ అంశాలపై చర్చ వస్తే.. సమాధానం చెప్పలేక 'మావిగన్' అని అర్థం లేని పదాలతో కాలక్షేపం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో చెప్పిన మాటలకు ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదని.. జగన్ ఆడిన అబద్దాలన్నింటినీ మంత్రి లోకేశ్ వీడియోల సాక్ష్యంతో సహా బయటపెట్టారని తెలిపారు. మంత్రి లోకేశ్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కేవలం బురద చల్లడమే లక్ష్యంగా వైసీపీ నాయకత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. అమరావతి అభివృద్ధిని దోపిడీ అంటున్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అసలైన దోపిడీ అంటే ఏంటో తెలుసుకోవాలని మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేల కోట్లు సంపాదించడాన్ని దోపిడీ అంటారని.. అక్రమ ఆస్తుల కేసుల్లో ఇరుక్కుని ఏళ్ల తరబడి బెయిల్ మీద తిరగడాన్నీ దోపిడీ అంటారని ఎమ్మెల్సీ అనురాధ చెప్పుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు పని మొదలు పెట్టకుండానే మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో నిధులు వెనకేసుకోవడమే దోపిడీ అని.. మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్స్ లేకుండా నగదు వసూళ్లు చేయడాన్ని కూడా దోపిడీ అంటారని జగన్‌కు చురకలు అంటించారు. మైనింగ్ లీజుల పేరుతో దోచుకోవడం అసలైన స్కామ్ అంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 22ఎ పేరుతో విశాఖలో వేల ఎకరాల చుక్క భూములను కబ్జా చేయడాన్ని దోపిడీ అంటారని ఎమ్మెల్సీ అనురాధ ఆరోపించారు. అమరావతి అంటే కేవలం భూములు కాదు.. అది ఐటీ హబ్, స్పోర్ట్స్ సిటీ, యూనివర్సిటీలు, వేల మంది యువతకు ఉపాధి కల్పించే గ్లోబల్ సెంటర్ అని కొనియాడారు. ఏపీ రాజధాని లేని పరిస్థితిని చూసి దేశమంతా జాలిపడుతోందని, ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం పార్లమెంట్‌లో ఈ విషయంపై మాట్లాడటం వైసీపీ నైతిక ఓటమికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాజధానిని ఎలా దెబ్బతీయాలా అనే కుట్రతోనే వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి వంటి వారితో ప్రెస్ మీట్లు పెట్టించి బురద చల్లుతున్నారని ఆగ్రహించారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతో రాజధాని కోసం 30 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల త్యాగాన్ని అవమానించడం తగదని వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్‌కు ఎమ్మెల్సీ అనురాధ హితవుపలికారు. బాధ్యత లేకుండా ప్రవర్తించినందుకే ప్రజలు వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారని అనురాధ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సెల్ఫ్ సస్టైనబుల్ ప్రాజెక్ట్ అంటే ఏంటో తెలుసుకోకుండా రాజధానిపై అబద్దాలు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు.

మనసులో మాట — KANCHARLA — సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే!

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదిరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. 5 రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయిం పులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్ప డింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది.ఈ క్రమంలో దేశీ యంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యా యి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవా యువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50 శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్ర దేశ్‌కు కేటాయించాలని సీపీఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి. దీనిపై చంద్ర బాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభిం చే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్లు ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలా పాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రా నికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజ వాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటా యించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా విని యోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300- 350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండిం గ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయ-ువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# కోల్‌కతాపై పాక్ మంత్రి సంచలన వ్యాఖ్యలు

- భారత భద్రతా ఏజెన్సీలు హై అలర్ట్
- ఎన్నికల వేళ ఉగ్ర కుట్రలపై నిఘా
- 'ఆపరేషన్ సిందూర్' తరహాలోనే బుద్ధి చెబుతామని హెచ్చరిక



**న్యూఢిల్లీ/కోల్‌కతా, ఏప్రిల్ 6:** భారత్‌లో ఏదైనా 'ఫాల్స్ ఫ్లాగ్ ఆపరేషన్' జరిగితే, దానికి ప్రతికారంగా కోల్‌కతాను టార్గెట్ చేస్తామంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత భద్రతా ఏజెన్సీలు అత్యంత అప్రమత్తమయ్యాయి. పాక్ మంత్రి వ్యాఖ్యల వెనుక ఉన్న లోతైన కుట్రలను అధికారులు విశ్లేషిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను దృష్టిలో ఉంచుకునే పాక్ మంత్రి కోల్‌కతాను ప్రస్తావించారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. హర్కత్-ఉల్-జిహాద్ ఇస్లామీ (హుజీ), జమాత్-ఉల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్ (జేఎంబీ) వంటి ఉగ్రవాద సంస్థలను రెచ్చగొట్టి, బెంగాల్ మరియు అసోం రాష్ట్రాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందింది. ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టడమే పాక్ ప్రధాన ఉద్దేశమని అధికారులు అనుమానిస్తున్నారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య రోజురోజుకూ బలపడుతున్న ఆర్థిక, భద్రతా సంబంధాలు పాకిస్థాన్‌కు కంటగింపుగా మారాయి. ఈ రెండు దేశాల మధ్య చిచ్చు పెట్టేందుకు పశ్చిమ బెంగాల్ లేదా ఈశాన్య రాష్ట్రాల్లో ఉగ్ర దాడులు చేయించి, ఆ ప్రాంతాల్లో అస్థిరత సృష్టించాలని పాక్ ఐఎస్ఐ వ్యూహాలు పన్నుతోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా గతంలో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తరహాలోనే అత్యంత కఠినంగా బదులిస్తామని భారత ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. "సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తే, దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తాం. ఉగ్ర స్థావరాలను పూర్తిగా మూసివేస్తే తప్ప చర్చల ప్రసక్తే లేదు" అని భారత్ తేల్చిచెప్పింది. భారత సైన్యం దాడులతో నిర్వీర్యమైన ఉగ్రవాద సంస్థల్లో నైతిక స్థైర్యం నింపేందుకు, కొత్త ఉగ్రవాదులను రిక్రూట్ చేసుకునేందుకే పాక్ మంత్రులు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి కోల్‌కతా సహా సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# ఇరాన్‌కు మరో కోలుకోలేని దెబ్బ

- ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఖదేమీ మృతి
- అమెరికా, ఇజ్రాయెల్ దళాల వైమానిక దాడిలో హతం
- ఫిబ్రవరి నుంచి కూలుతున్న ఇరాన్ అగ్రనేతలు



**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 6:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇంటెలిజెన్స్ చీఫ్, మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ ఖదేమీ మరణించారు. సోమవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ ఘటనపై ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది నేరపూరిత ఉగ్రవాద దాడి అని, ఈ దాడిలో ఖదేమీ 'షహీద్' (అమరుడు) అయ్యారని పేర్కొంది. అయితే, దాడి ఎక్కడ జరిగిందనే ప్రదేశాన్ని మాత్రం ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. ఇరాన్ భద్రతా వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన నిఘా విభాగానికి ఖదేమీ నాయకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో ఇరాన్ అనేక మంది ఉన్నతాధికారులను కోల్పోయింది. గత నెలలోనే ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ, ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌లను ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. అంతకుముందు ఐఆర్‌జీసీ చీఫ్ మహమ్మద్ పక్‌పూర్, బసీజ్ ఫోర్స్ చీఫ్ ఘోలామ్‌రెజా సొలైమానీ వంటి కీలక నేతలు కూడా ఈ దాడుల్లో మరణించారు. ఫిబ్రవరి 28న జరిగిన తొలి దాడిలోనే ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణించడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ కొత్త సుప్రీం లీడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన్ను కూడా లక్ష్యంగా చేసుకుంటామని అమెరికా, ఇజ్రాయెల్ హెచ్చరించింది.

# శత్రువుకు చిక్కకూడదని సొంత విమానాన్ని పేల్చేసిన అమెరికా!

## ఇరాన్ ఎడారిలో హైడ్రామా

## సాంకేతిక రహస్యాల రక్షణకే అగ్రతాంబూలం



**వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 6:** ఇరాన్ భూభాగంలో తమకు చెందిన అత్యాధునిక విమానాన్ని అమెరికా స్వయంగా పేల్చివేసింది. సుమారు 931 కోట్ల రూపాయల ($100 మిలియన్లు) విలువైన ఈ విమానాన్ని శత్రు దేశానికి చిక్కకూడదనే ఏకైక కారణంతో ధ్వంసం చేసింది. ఈ ఘటన ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల ఇరాన్‌లో చిక్కుకుపోయిన తమ ఫైటర్ పైలట్‌ను రక్షించేందుకు అమెరికా సైన్యం రహస్యంగా ఒక ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో పైలట్‌ను తరలించేందుకు వెళ్లిన విమానాల్లో ఒకటి సాంకేతిక లోపంతో ఎడారి ప్రాంతంలో నిలిచిపోయింది. ఆ విమానంలో అత్యంత కీలకమైన సెన్సార్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రహస్య యుద్ధ సాంకేతికత ఉన్నాయి. ఈ టెక్నాలజీ ఇరాన్ చేతికి చిక్కితే తమ సైనిక రహస్యాలు బయటపడతాయని అమెరికా భావించింది. ఆర్థికంగా భారీ నష్టమైనా భరించి, దేశ భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో అక్కడున్న కమాండోలు ఆ విమానాన్ని పేల్చివేసి, పైలట్‌ను మరో విమానంలో సురక్షితంగా తరలించారు. ఈ ఘటన 1980లో జరిగిన 'ఆపరేషన్ ఈగిల్ క్లా' వైఫల్యాన్ని గుర్తుచేస్తోంది. అప్పట్లో కూడా అమెరికా తమ విమానాలను ఇరాన్ ఎడారిలో వదిలిరావడంతో విమర్శలు ఎదుర్కొంది. ఈసారి అలాంటి పొరపాటు పునరావృతం కాకుండా అమెరికా జాగ్రత్త పడింది. ప్రస్తుతం ఇరాన్ ఈ విమాన శకలాల ఫొటోలను విడుదల చేస్తూ, అమెరికా ఆపరేషన్ విఫలమైందని ప్రచారం చేస్తోంది.

# ట్రంప్ 'నరకం' వార్నింగ్‌కు ఇరాన్ కౌంటర్

- 'తబాస్' పరాజయాన్ని గుర్తు చేస్తూ చమత్కారం!
- 1980 నాటి 'ఆపరేషన్ ఈగిల్ క్లా' వైఫల్యంపై సోషల్ మీడియాలో పోస్టులు
- చరిత్ర పునరావృతమవుతుందంటూ హెచ్చరిక





**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ఇరాన్ మధ్య మాటల యుద్ధం పరాకాష్టకు చేరింది. హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్ 'నరకాన్ని' చూస్తుందన్న ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ గట్టిగానే బదులిచ్చింది. అయితే, ఈసారి కేవలం మాటలతో కాకుండా, అమెరికా సైనిక చరిత్రలోనే అత్యంత అవమానకరమైన 'ఆపరేషన్ ఈగిల్ క్లా' వైఫల్యాన్ని గుర్తు చేస్తూ ఇరాన్ సోషల్ మీడియాలో చేసిన పోస్టులు ఇప్పుడు అంతర్జాతీయంగా వైరల్ అవుతున్నాయి.

## నాడు ఏం జరిగింది?

1979లో ఇరాన్ విప్లవం సమయంలో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంలో బందీలుగా చిక్కుకున్న 52 మంది అమెరికన్లను విడిపించేందుకు అప్పటి అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ 1980 ఏప్రిల్ 24న 'ఆపరేషన్ ఈగిల్ క్లా' అనే రహస్య సైనిక చర్యకు ఆదేశించారు. అత్యంత నైపుణ్యం గల కమాండోలు, అత్యాధునిక హెలికాప్టర్లతో ఈ ఆపరేషన్ ప్రారంభమైంది.

## ప్రకృతి సృష్టించిన ప్రళయం

ఇరాన్ ఎడారిలోని 'తబాస్' ప్రాంతంలో ఊహించని విధంగా భారీ ఇసుక తుపాను (హబూబ్) చెలరేగింది. దీనివల్ల హెలికాప్టర్ల విజిబిలిటీ పూర్తిగా దెబ్బతింది. మూడు హెలికాప్టర్లు సాంకేతిక లోపాలతో మొరాయించడంతో మిషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించారు. అయితే, వెనుదిరుగుతున్న సమయంలో ఒక హెలికాప్టర్ ఇంధనం నింపుతున్న రవాణా విమానాన్ని ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో ఎనిమిది మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రాణభయంతో మిగిలిన దళాలు సహచరుల మృతదేహాలను, విమానాలను, కీలక రహస్య పత్రాలను అక్కడే వదిలేసి పరారయ్యాయి. ఈ వైఫల్యం అగ్రరాజ్యం సైనిక సామర్థ్యాన్ని ప్రపంచం ముందు పలచన చేసింది. నాడు జిమ్మీ కార్టర్ ఓటమికి కూడా ఈ ఘటనే ప్రధాన కారణమైంది. ఇరాన్ దీనిని 'దైవకృప'గా భావిస్తూ, అమెరికా బలహీనతకు నిదర్శనంగా ఇప్పటికీ ప్రస్తావిస్తుంటుంది.

## ట్రంప్‌కు పరోక్ష హెచ్చరిక

తాజాగా ట్రంప్ 'నరకం' చూపిస్తానన్న వ్యాఖ్యలపై ఇరాన్ స్పందిస్తూ.. "మరోసారి అలాంటి తప్పు చేయవద్దు.. తబాస్ ఎడారి చరిత్రను ఒక్కసారి గుర్తు చేసుకోండి'' అంటూ పరోక్షంగా హెచ్చరించింది. ట్రంప్ వ్యాఖ్యలను 'పిచ్చివాడి మాటలు'గా కొట్టిపారేస్తూ, చరిత్ర పునరావృతమవుతుందని సోషల్ మీడియా వేదికగా చమత్కరించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదిరాయి.

# ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు

## 13 మంది మృతి దుర్మరణం

**టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 6 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తార స్థాయిని చేరుకున్నాయి. యూఎస్ మిలిటరీ స్థావరాలు, మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇటీవల ఇరాన్ కొన్ని దాడులు చేసింది. వాటికి ప్రతీకారంగా సోమవారం తెల్లవారుజామున ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు జరిగాయి. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా ఈ దాడులు చేసినట్టు తెలుస్తోంది. నిర్దేశించిన గడువులోగా హర్మూజ్ జలసంధిని నౌకల రాకపోకలకు వీలుగా తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుదుత్పత్తి కర్మాగారాలను నామ-రూపాల్లేకుండా చేస్తామని, నరకం చూపిస్తామని ఇటీవల టెహ్రాన్‌ను ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇరాన్‌పై దాడులు జరగడం గమనార్హం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని పాలక భవనాలే లక్ష్యంగా క్షిపణులు దూసుకొస్తున్నాయి. ఈ క్రమంలోనే 13 మంది మృతి చెందడంతో పాటు పలువురికి గాయాలైనట్టు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధానిలోని షరీఫ్ యూనివర్సిటీపై వైమానిక దాడులు జరిగాయి. ఈ ఘటనలో క్యాంపస్ భవనం తీవ్రంగా దెబ్బతినడంతో పాటు పరిసరాల్లోని సహజవాయువు సరఫరా చేసే పైప్‌లైన్ ధ్వంసమయ్యింది. యుద్ధం కారణంగా విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. దాడులు జరిగిన సమయంలో క్యాంపస్‌లో ఎవరూ లేరని, దీంతో ప్రాణాపాయం తప్పిందని స్థానిక మీడియా తెలిపింది. "దేశ ప్రజలను లక్ష్యంగా చేసుకొని శత్రువులు దాడి చేస్తున్నారు. మా పౌరులను టార్గెట్ చేస్తే ప్రతీకారం తీవ్రస్థాయిలో ఉంటుంది. అందరూ అప్రమత్తంగా ఉండండి" అంటూ ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ హెచ్చరికలు జారీ చేసింది. "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదు. ఏ సమయంలో ఏం చేస్తారో తెలియదు. ఆయన ప్రవర్తన గురించి ఇరానియన్లు, అమెరికన్లు ఎవరూ అంచనా వేయలేరు. హర్మూజ్ జలసంధిని మొత్తం ప్రపంచం కోసం తెరిచి ఉంచినా ఇరాన్ శత్రువులకు మాత్రం మూసే ఉంటుంది" అని దేశ సాంస్కృతిక మంత్రి రెజా సాల్హీ అమిరీ పేర్కొన్నారు.

KANCHARLA

మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

మంగళవారం 7 ఏప్రిల్ 2026





## పిడుగురాళ్ల హస్పటల్,కళాశాల..

# పల్నాడుకే మణిహారం





- పేదలందరు సద్వినియోగం చేసుకోవాలి
- ఈ 15 నుంచి ఓపి సేవలు ప్రారంభం
- కూటమి ప్రభుత్వంకు కృ తజ్ఞతలు తెలిపిన ప్రజలు
- త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన ఎమ్మెల్యే యరపతినేని
- ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే అందుబాటులో వైద్యం
- ఇప్పటికే అన్నీ విభాగాలను పూర్తి చేసిన ప్రభుత్వం
- ప్రతి ఆరోగ్య సమస్యకు డాక్టర్లను నియమించారు
- 24 గంటలు వైద్యసేవలో వైద్యశాల,వైద్యులు

**పిడుగురాళ్ళ, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

పిడుగురాళ్ళలో నిర్మతమైన ప్రభుత్వ వైద్యశాల, కళాశాల పల్నాడుకే మణిహారం అని రాష్ట్ర విద్యాశాఖామంత్రి, పల్నాడు జిల్లా ఇన్ ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం పిడుగురాళ్ళలోని మెడికల్ కళాశాల స్థితి గతులను ఎంపి లావు కృష్ణదేరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావులు, జిల్లా కలెక్టర్ కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా డిఎంహెచ్ ఓ రవిబాబు లతో కలిసి పరిశీలించారు. ఒక్కొక్క విభాగానికి వెళ్ళిన నేతలు అక్కడ పరికరాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. హస్పటల్ పరిసరాలను పరిశీలించిన అనంతరం హస్పటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి ప్రసంగించారు. గత ప్రభుత్వం ఏదేళ్ళలో హస్పటల్ నిర్మాణం పూర్తి చేయలేక పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిధులు త్వరతగతిన శాంక్షన్ చేసి పూర్తి చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు రేట్లు తగ్గించినట్లు మంత్రి వెళ్ళడించారు. గత ప్రభుత్వం విద్యుత్తు బిల్లు తొమ్మిది సార్లు పెంచితే కూటమి ప్రభుత్వం ఒక్క సార కూడా పెంచలేదన్నారు. రానున్న కాలంలో సౌరవిద్యుత్తును వినియోగించుకోవడానికి ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలినారు. ఎస్సీ,ఎస్టీలకు సోలార్ ప్యానల్స్‌ను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా మిగిలిన వర్గాల వారికి సబ్సీడీపై సోలార్ విద్యుత్తును ఇస్తున్నట్లు తెలిపారు.

ఎంపి లావు కృ ష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ హస్పటల్, కళాశాల ఏర్పాటు విషయమై తొలిసారి పార్లమెంట్ లో నేనే ప్రస్తావించానని ఎంపి లావు కృష్ణదేవరాయలు తెలిపారు. పార్లమెంటులో ప్రస్తావించిన అంశాల ఈధారంగా కేంద్రం రాష్ట్రంలో ఏఏ ప్రాంతాలకు అవసరమో నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో 17 కళాశాలను మంజూరు చేయటం జరిగిందన్నారు. అయితే అంచెలవారీగా హస్పటల్ నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వేగం పుంజుకుందన్నారు. ముఖ్యంగా అమరావతి విషయాన్ని ప్రస్తావించిన ఎంపి కృ ష్ణదేవరాయలు దేశంలో ఉన్న అన్నీ పార్టీలు అమరావతికి సపోర్టు చేస్తే, ఒక్క వైసిపి మాత్రం వ్యతిరేకించదన్నారు. దీనిని బట్టి రాష్ట్రం అభివృద్ధి చెందడం వైసిపి ఇష్టం లేదన్న విషయం రుజువైందన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలపై కొందరు నేతలు దష్పచారం చేశారన్నారు. దీనిని నిర్మించకుడా కాలయాపన చేయాలని కూటమి ప్రభుత్వం యోచిస్తుందని కొందరు దుష్పచారానికి పూనుకున్నారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రాగానే వెంటనే దీనిపై సమీక్ష చేసి త్వరితగతిన నిధులు విడుదల చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలు ఉంటే ప్రభుత్వ రంగంలో పిడుగురాళ్ళ మెడికల్ కళాశాల ప్రథమంగా నిలిచిందన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరికి చిత్తశుద్ధి ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పిడుగురాళ్ళ మెడికల్ హస్పటల్ ,కళాశాల పల్నాడు ప్రాంతానికి మణిహారం అన్నారు. ఇది ఒక సంజీవని అన్నారు. ఇప్పటికే అన్నీ విభాగాలు పూర్తయినట్లు ఎమ్మెల్యే యరపతినేని వెల్లడించారు. కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ పల్నాడు ప్రజలు ప్రభుత్వ హస్పటల్‌ను సర్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 15 వతేదీనుంచి ఓపి విభాగం ప్రారంభం అవుతుందన్నారు. హస్పటల్ సక్రమ నిర్వాహణలో ప్రతి ఒక్క అధికారి సహకరించాలన్నారు. ప్రజలను మర్యాదగా పలకరిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కలెక్టర్ డాక్టర్లకు సూచించారు. ఈసందర్భంగా ఎంపి లావు కృ ష్ణదేవరాయలును ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో గురజాల నియోజకవర్గంలోని టిడిపి నేతలు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.













మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# జలధారతో ప్రతీ ఎకరానికి నీరు

# నీరు ఉంటే.. సంపద ఉన్నట్లే

- జల సంరక్షణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్
- రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ
- యాడికి 'జలధార' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- నీటి భద్రత..సాగునీటి సంఘాల బాధ్యత యాప్ లాంచ్
- అమరావతికి చట్టబద్ధతపై సీమ ప్రజల హర్షం
- తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి నివేదికను ప్రజల ముందుంచిన సీఎం











**తాడిపత్రి, ఏప్రిల్ 6, (మనసులో మాట):** జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 'జలధార'తో రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేలా జలహారతి కార్యాచరణ చేపడదామని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా, యాడికిలో 'జలధార..నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత' అనే కార్యక్రమంలో పాల్గొని 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతరం నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రూపొందించిన యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ....నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'రాష్ట్ర వ్యాప్తంగా నీటి భద్రత కోసమే పనిచేస్తున్నాం. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని నిల్వ చేయాలి..నిలబడిన నీటిని జలాశయంలో చేసేందుకు ప్రయత్నించాలి. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం లాంటి అనేక ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లాం. పంట కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాలకు వేశాం. ఎన్టీఆర్ జలసిరి ద్వారా ట్రెంచ్‌లు, నీరు చెట్టు, నీరు–మీరు, నీరు–ప్రగతి లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాం. నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల లాంటి భాగస్వాములతో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం. అనంతపురం లాంటి ప్రాంతాల్లో కొన్ని ఏళ్లపాటు నీరే లేదు. నష్ట పోతున్న రైతులను ఆదుకోడానికి ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చింది కూడా టీడీపీనే. అనంతపురం జిల్లాలో నీటిని సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ కార్యక్రమం తీసుకువచ్చాం. 90 శాతం మేర సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ఇచ్చింది కూడా గతంలో మేమే. మైక్రో ఇరిగేషన్‌పై గతంలో ఇచ్చిన నివేదికే ప్రామాణికంగా మారి దేశంలో అంతా వినియోగించే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు వ్యయం చేస్తూ దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. డ్రిప్ ఇరిగేషన్ వల్లే రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. హార్చికల్చర్‌లో దేశంలో అగ్రస్థానంలో ఉన్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**పూర్వోదయతో సీమ అభివృద్ధి..**

రాయలసీమ అభివృద్ధికి ఒక ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నామని, కేంద్రం ప్రవేశపెట్టిన పూర్వోదయ పథకం ద్వారా రూ.30 వేల కోట్లు వస్తాయన్నారు. 'పెట్టుబడులు ద్వారా మరో రూ.70 వేల కోట్ల రాబట్టి అభివృద్ధి చేస్తాం. గడిచిన 21 నెలల్లో నీటి భద్రతా పరంగా చాలా మార్పులు వచ్చాయి. చెరువులు పెద్ద ఎత్తున నింపగలిగాం. జల సంరక్షణా చర్యల కారణంగా భూగర్భ జలాలను 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగాం. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్లుగా భూగర్భజలాలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే ఇప్పుడు 11 మీటర్లకే భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చాయి. చేపట్టిన భూసంరక్షణ చర్యల కారణంగా 2.2 మీటర్ల మేర జలాలు పెరగటం సంతోషం కలిగిస్తోంది. అన్నమయ్య జిల్లాల్లో దీనిని ఓ ప్రజాఉద్యమంగా చేపట్టి విజయం సాధించారు. ఈ ఉద్యమంలో ప్రజలందరికీ నేను తోడుగా ఉంటాను. జిల్లాలో 5.7 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వచ్చాయి. 20 వేలకుపైగా ఎండిన బోర్లలో నీరు అందుబాటులోకి వచ్చింది. ఒక్క జిల్లాలో రూ.96 కోట్ల మేర విద్యుత్ ఆదా అయ్యింది. భూగర్భజలాలు పెరగటం మూలంగా హరిత ప్రాంతం పెరిగింది. ఇవన్నీ సానుకూలమైన అంశాలు' అని ముఖ్యమంత్రి అన్నారు.

**రబీ, ఖరీఫ్‌కు సమృద్ధిగా నీరు**

వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతున, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా భూగర్భ జలాలు అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. తద్వారా రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేయవచ్చని అన్నారు. "రిజర్వాయర్లలో నీళ్లు నిండుగా ఉంటే ఎప్పటికప్పుడు మనం వినియోగించుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం నీటిని వేర్వేరు చోట్ల ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి నీరు తెచ్చుకుంటున్నాం. రాష్ట్రంలోనూ, రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకూ నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు, పరిశ్రమలకు 28, తాగునీటికి 158 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. మొత్తంగా 1300 టీఎంసీల వరకూ నీటి అవసరం ఉంటుంది. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకువచ్చాం. హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూములకు కూడా నీరు తీసుకెళ్లాం. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు తీసుకువచ్చి రబీకి, ఖరీఫ్‌కు ఇచ్చే నీటిని ఆదా చేసి శ్రీశైలం నుంచి రాయలసీమకు తరలించాం. భూమినే జలాశయంగా మార్చుకుని వినియోగించు కోవటం ద్వారా మెరుగైన నీటి నిర్వహణ చేపట్టవచ్చు. రబీ, ఖరీఫ్ పంటలు పూర్తి అయ్యాక కూడా ప్రస్తుతం మన రిజర్వాయర్లలో 65 శాతం నీటి నిల్వ ఉంది. దేశంలోనే అతితక్కువ వర్షపాతం పడే అనంతపురం జిల్లా కూటమి ప్రభుత్వం చూపిన చొరవ కారణంగా ఎక్కువ పండ్ల తోటలతో సంపన్నమైన ప్రాంతంగా మారిందని అన్నారు. గత పాలకులు విద్యుత్ ఛార్జీలు పెంచారని, రూ.1.24 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని అన్నారు. కూటమి వచ్చాక గత ప్రభుత్వం పెంచిన సుమారుగా రూ.4,400 కోట్ల భారాన్ని కూడా ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. అలాగే తొలిసారి విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

**పిచ్చి ముదిరి మావిగన్ మాటలు**

గత పాలకులు రాష్ట్ర ప్రజలకు అడ్రస్ లేకుండా చేశారని, ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు. 'గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికారు. ఒక్క దిక్కుమాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసింది. పిచ్చి ముదిరి మావిగన్ అంటూ కొత్తపేరు తీసుకొచ్చారు. అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారు. బాబాయిని చంపి నా చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్‌తో అవినీతి జరిగిందని అంటున్నారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నాం. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశాం. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం– నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయి' అని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పెట్టుబడులు వస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారు**

గత పాలకులు రాష్ట్రంపై పగపట్టారని, రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రతీ జిల్లాను అభివృద్ధి చేస్తున్నాం. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుంది. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ఎదురు దాడి చేస్తున్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదం నాణ్యతను దెబ్బతీశారు. కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారు. రాష్ట్రంపై విద్వేషం చూపించే వారికి సహకరిస్తే పౌరులందరికీ నష్టం కలుగుతుంది. పెట్టుబడులు తీసుకువస్తుంటే వారిని బెదిరిస్తున్నారు. ఇలాంటి వారిని దూరం పెట్టాలి. కరెంటు, నీరు లాంటి దీర్ఘకాలిక సమస్యలను క్రమంగా పరిష్కరించుకుందాం. అందరికీ సమర్ధవంతమైన, జవాబుదారీ పాలన ఇవ్వాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రమే నా కుటుంబం. అందరికీ న్యాయం చేసే బాధ్యత మాది. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాల ద్వారా చేయూత అందిస్తున్నాం. పెట్టుబడులు వస్తే.. ఆదాయం వస్తుంది అప్పుడే సంక్షేమం చేయగలం. సుపరిపాలనకు ప్రజలంతా సహకరించాలని' చంద్రబాబు విజ్ఞప్తి చేస్తున్నాను.

**ప్రజల ముందే ప్రజంటేషన్**

అనంతపురం జిల్లా, తాడిపత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్టును యాడికి జలధార సభలో ముఖ్యమంత్రి చదవి వినిపించారు. వివిధ శాఖల పనితీరు నివేదికలను ప్రజల ముందు ప్రజెంట్ చేశారు. సరిగ్గా పనితీరు కనబరచని వివిధ శాఖలకు చెందిన అధికారులను వేదికపైకి పిలిపించి వివరణ అడిగారు. పనితీరును మెరుగు పర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తామని... అధికారులు, ఉద్యోగులు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా..? అని ప్రజలనే నేరుగా సభలో సీఎం అడగ్గా... ఎవ్వరూ అడ్డుకోవడం లేదని ప్రజలు బదులిచ్చారు. దీనికి సీఎం స్పందిస్తూ...ఆదాయం తగ్గినా పర్వాలేదనుకుని ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు.బాగా పని చేసిన అధికారును అభినందించాలంటూ ప్రజలతోనే సభలో చప్పట్లు కొట్టించారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా సూపర్ అచీవర్స్.. అచీవర్స్.. పెర్ఫార్మర్స్.. లెర్నర్స్ గా విభజిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో...ఇకపై తాను వచ్చే ప్రతీ సభకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవ్వాలని ఆదేశించారు.

**జై అమరావతి అంటూ నినాదాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు జలధార కార్యక్రమంలో ప్రజావేదిక సభకు వచ్చేముందు ప్రజలు జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్వయంగా అమరావతి లోగో పట్టుకుని సభకు జేసీ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. యాడికిలో సీఎం హెలికాప్టర్ దిగాక అమరావతి బ్యాడ్జిని అందించారు. సభలో రాజధానికి చట్టబద్ధతపై హర్షం వ్యక్తం చేస్తూ ప్లకార్డులు, జెండాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని వ్యాఖ్యానించారు. వైసీపీ ఓ దిక్కుమాలిన పార్టీ అంటూ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రం మీద పగ పట్టినట్టు వైసీపీ వ్యవహరిస్తోందన్నారు. ఫ్యాక్షనిస్టులు, ముఠా నాయకుల కంటే ఘోరంగా రాష్ట్రాభివృద్ధిని వైసీపీ అడ్డుకుంటోందని దుయ్యబట్టారు. సభ అనంతరం పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత ఆమోదానికి గుర్తుగా సీఎంకు అమరావతి జ్ఞాపికను జేసీ పవన్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి, ఎంపీలు, జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగానికి ముందు ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. నీటి సంరక్షణకు అనంతపురం జిల్లా, నియోజకవర్గంలో చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి వివరించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన వివరాలను ఫొటో ఎగ్జిబిషనులో అధికారులు ప్రదర్శించారు. డ్వాక్రా, స్థానిక మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్‌ను, గ్రానైట్, డొలమైట్, సున్నపురాయి గనులకు సంబంధించిన స్టాల్ ను సందర్శించారు. హార్టికల్చర్ ఉత్పత్తులను కూడా సీఎం చంద్రబాబు పరిశీలించారు.

# భూ మాయగాడికి జైలు శిక్ష ,15 వేలు జరిమానా




**పల్నాడు, ఏప్రిల్ 6, (మనసులో మాట):** బాల్య మిత్రునికి తక్కువ ధరకు భూమి కొనిపిస్తానని నమ్మించి మోసం చేసిన కేసులో వివిధ నేరాల సెక్షన్లకు గాను ఒక్కొక్క నేరానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయలు జరిమానా విధించిన న్యాయస్థానం.హైదరాబాద్ లోని కేపిహేచ్బి కాలనీకి చెందిన విద్యా ధరణి సురేష్ కుమార్ వినుకొండ పట్టణ సత్తు బజార్ కు చెందిన వేములూరి సురేష్ లు బాల్య స్నేహితులు. ఈ నేపథ్యంలో నిందితుడు ఫిర్యాది సురేష్ కుమార్ కు తక్కువ ధరలో భూమి ఇప్పిస్తానని నమ్మించి 2015,2019 సంవత్సరాల మధ్య రూ 30,00,000/- రూపాయలు తీసుకున్నాడని తన పూర్వీకుల భూమిని తన భూమిగా నమ్మించి తన పేరున 2018 వ సంవత్సరంలో కొంత భూమిని రిజిస్టర్ చేశారని సురేష్ కుమార్ ఫిర్యాదు లో పేర్కొన్నారు. తదుపరి తనకు అవసరమై సదరు డాక్యువెంట్లను రిజిస్ట్రార్ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో చూపగా అవి నకిలీ పత్రాలు అని సంబంధిత అధికారులు ధ్రువీకరించినట్లు,ఈ విషయమై విద్యాధరణి సురేష్ కుమార్ వినుకొండ పట్టణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుకు గాను అప్పటి వినుకొండ టౌన్ ఎస్ఐ చెన్నకేశవరావు కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయడమైనది. సదరు కేసుపై పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాలమేరకు ట్రైల్ మానిటరింగ్ ద్వారా నరసరావుపేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డి.ఎస్.పి ఎం.హనుమంతరావు పర్యవేక్షణలో వినుకొండ టౌన్ సిఐ బి. ప్రభాకర్ ఆద్వర్యంలో వినుకొండ టౌన్ పోలీసు వారు సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టగా ఏపిపి జి.సురేష్ కుమార్ కేసుకు సంబంధించిన వాదోపవాదాలు కోర్టు వారికి వివరించి కేసు నిరూపించగా, నర్సరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్.లావణ్య వేములూరి సురేష్ (ఏ1) నగదు తీసుకుని మోసం చేయడంతో పాటు, ఫోర్జరీ తదితర మూడు నేరాలకు పాల్పడినట్లు నేరం రుజువు అవడంతో నిందితునికి వివిధ నేరాలకు గాను ఒక్కొక్క నేరానికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష ,రూ 15,000/- లు విధిస్తూ, శిక్ష మొత్తాన్ని ఏకకాలంలో అనుభవించేలా కోర్టు తీర్పు వెలువరించినట్లు, సిఐ తెలిపారు.



## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

**పల్నాడు, ఏప్రిల్ 6, (మనసులో మాట):** జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం చుట్టుప్రక్కల అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో పిడియం నాయకులు అర్జీ అందించారు. పట్టణ పరిధిలోని కేశానుపల్లి రెవిన్యూ లో ఎల్టినగర్ లోటస్ గార్డెన్స్, ఎల్ టి నగర్ లోటస్ గార్డెన్స్ వన్ మరియు ములకలూరు దగ్గర, రావిపాడు, ఉప్పలపాడు, ఎలమంద రోడ్డు ఇంకా జిల్లా వ్యాప్తంగా వందలాది వెంచర్లు పంట పొలాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు వేసి రిజిస్ట్రేషన్ లు చేసుకుని ప్రభుత్వ ఆదాయనికి గండి కొట్టి, వినియోగదారులను మోసం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇవన్నీ జరుగుతున్నా స్థానిక రెవెన్యూ సిబ్బంది పంచాయతీ అధికారులు స్పందించట్లేదు. తమరు వెంటనే అనుమతి లేని వెంచర్లు తొలగించి రిజిస్ట్రేషన్లు రద్దుచేసి ప్రభుత్వ ఆదాయాన్ని నష్టం లేకుండా, వినియోగదారులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అలాగే వెంచర్ల లో పంట కాలవలు రైతుల డొంక రోడ్లు ఎండోమెంట్ భూములు వాగులు లాంటి ప్రభుత్వ భూములు వెంచర్లలో కలుపుకుని భూ వ్యాపారం చేస్తున్నారు. వీటన్నిటిపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకుని కాలువలు వాగులు లాంటి వి పునర్ధరించాలని ప్రజాసంఘాలు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్వలి, పిడియం జిల్లా కార్యదర్శి,పిడియం నాయకులు షేక్ దర్యావలి, నల్లపాటి రామారావు, వై వెంకటేశ్వరరావు, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పీకల వాగు కాలువ పూడిక తీత పనులను సమీక్షించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, ఏప్రిల్ 6, (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" అనే 100 రోజుల కార్యక్రమంలో భాగంగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పూడిక తీత పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యక్షంగా పనులను పరిశీలించారు.పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ సమీపం నుండి ఏటి అగ్రహారం వరకు చేపట్టనున్న పూడిక తీత పనులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమీక్షించి, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించడం ద్వారా నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డివిజన్ అధ్యక్షులు పోపురి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంచడంపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి

- నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమం లో పాల్గొన్న శాసన సభ్యులు కన్నా
- ప్రజా ఉద్యమంగా నీటి భద్రత.. నీటి సంరక్షణకు వంద రోజుల ప్రత్యేక యాక్షన్ ప్లాన్..!
- కాల్వలు, చెరువులు, చెక్ డ్యాంలు బాగు చేసుకోవాలి.. నీటి నిల్వకు సిద్ధంచేయాలి



**పల్నాడు, ఏప్రిల్ 6, (మనసులో మాట):** నీటి భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. సాగు నీటి సంఘాలు కూడా ఈ బాధ్యతను స్వీకరించాలి. నీటి వనరులను పరిరక్షించడం, నీటి కాలుష్యాన్ని నివారించడం, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.

సాగు నీటి సంఘాలు నీటి భద్రతను కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించగలవన్నారు. వారు నీటి వినియోగదారులకు నీటి పరిరక్షణ పద్ధతుల గురించి విద్యను అందించవచ్చు, నీటి కాలుష్యాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవచ్చు ,నీటి వినియోగాన్ని సమర్థవంతంగా చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించవచ్చు.

నీటి భద్రతను కల్పించడం ద్వారా, సాగు నీటి సంఘాలు రైతులకు సుస్థిరమైన నీటి సరఫరాను అందించగలవు, పర్యావరణాన్ని రక్షించగలవు, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడగలవని.గ్రామ జల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, సాగు నీటి నిర్వహణపై దృష్టి సారించి,నీటి భద్రత అంటే నీటి వనరులను సురక్షితంగా, సమర్థవంతంగా ఉపయోగించడం, తద్వారా సాగు నీటి అవసరాలను తీర్చడం, నీటి సంరక్షణను ప్రోత్సహించడం. సాగు నీటి సంఘాలు ఈ విషయంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఎందుకంటే వారు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి , నీటి భద్రతను కాపాడటానికి బాధ్యత వహిస్తారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 07 - 04 - 2026


# మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులు 70 శాతం పూర్తి

- రాష్ట్రానికి అందుబాటులో ఉన్న రాష్ట్రాలకు మూలపేట పోర్టు ఒక వరలాంటిది
- కేంద్రం నుండి 390 ఎకరాలు ఉప్పు భూములు లీజుకు
- రాష్ట్ర రహదారులు, భవనాలు, మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి
- మూలాపేట పోర్టును పరిశీలించిన మంత్రులు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి
- ఈ యేడాది చివరి నాటికి పోర్టు ఆపరేషన్ పనులు ప్రారంభమే లక్ష్యం.. మంత్రులు సంయుక్తంగా ప్రకటన



**శ్రీకాకుళం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ పనులు ఇప్పటి వరకు 70 శాతం పనులు జరిగినట్లు రాష్ట్ర రహదారులు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. మూలాపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి పర్యటించిన రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పాల్గొన్నారు. పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులను ప్రత్యేకంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం పోర్టు పనుల పురోగతిపై అధికారులతోను, పోర్టు యాజమాన్యంతో సమీక్షించారు. పోర్టు పురోగతి పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ ఏడాది చివరి నాటికి పోర్టు పనులను పూర్తి చేసి ఆపరేషన్లు ప్రారంభించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణంతో శ్రీకాకుళం జిల్లా ప్రజల చిరకాల వాంఛ తీరనుందన్నారు. పోర్టు నిర్మాణంలో పెండింగ్ సమస్యలు, ఇతర సమస్యలు పైన చర్చించారు. ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయనే అంశంపైనా చర్చించారు. దాదాపు రూ.4361.91 కోట్లతో చేపట్టిన మూలాపేట పోర్టు పనుల్లో.. ఫేజ్ 1 లో 1524 ఎకరాల్లో 4 బెర్త్ ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. 2025 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ భూ సేకరణ వంటి అనివార్యకారణాలతో 2026 నవంబర్ నాటికి పోర్టును ప్రారంభించాలన్న దృఢ నిశ్చయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మూలాపేట పోర్టు ఉత్తరాంధ్రలో వ్యూహాత్మకంగా కీలక స్థానంలో ఉందన్నారు. ఈ పోర్టు నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్ తో పాటు తీర ప్రాంతం లేని, సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్ఘడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్..దక్షిణ ఒడిస్సా ప్రాంతాలకు ఇది అత్యంత అందుబాటులో ఉండే పోర్టు కావడం కలిసొచ్చే అంశమన్నారు. మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు కు సంబంధించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ప్రతి మూడు నెలలకు ఒకసారి పోర్టుల పురోగతిపై సమీక్ష చేస్తున్నట్లు వెల్లడించారు. 2024 జూన్ నాటికి పోర్టు భౌతిక పురోగతి.. మొత్తం 25.02 % గా ఉండగా.. ప్రస్తుతం 74.65 % పనులు శరవేగంగా పూర్తి చేశామని చెప్పారు. గత 20 నెలల్లో దాదాపు 49.63 % పనులు పూర్తి చేసినట్లు వివరించారు. బ్రేక్‌వాటర్ పనులు జూన్ 2024 నాటికి 28.9% పూర్తయితే గత 20 నెలల్లో 63.48 % శాతం పూర్తి చేశాం.. మొత్తంగా 92.38 % శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. డ్రెడ్జింగ్ ఽ రిక్లమేషన్ పనులు జూన్ 2024 నాటికి 37.8% పూర్తయ్యితే గత 20 నెలల పాలనలో 51.91 % పనులు పూర్తి చేశామన్నారు.. మొత్తంగా ఇప్పటి వరకు 89.71 % పనులు పూర్తయ్యాయి.. బెర్త్ లకు సంబంధించి జూన్ 2024 నాటికి 26.3% శాతం పనులు పూర్తయితే, గత 20 నెలల్లో 51.53 % పనులు పూర్తి చేశాం.. మొత్తంగా 77.83 % పనులు పూర్తయ్యాయన్నారు..ఆన్‌షోర్ మౌలిక వసతులు గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమే కాలేదు.. గత 20 నెలల్లో దాదాపు 13.65 % పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. బాహ్య మౌలిక వసతులు కల్పన పనులకు సంబంధించి 2024 జూన్ నాటికి 2.3% పూర్తయితే గత 20 నెలల్లో 29.39 % పూర్తి చేశాం.. మొత్తంగా ఇప్పటి వరకు 31.69 % పనులు పూర్తయ్యాయన్నారు.. ఆర్థిక పురోగతి 2019- 24లో రూ.718.50 కోట్లు గత ప్రభుత్వం ఖర్చు చేస్తే.. ప్రస్తుతం రూ.1835.98 కోట్ల మేర పనులు చేపట్టడం జరిగిందన్నారు. మొత్తంగా గత 20 నెలల పాలనలో రూ.1117.48 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. పోర్టుకు సంబంధించి ఉప్పు భూముల సేకరణ విషయంలో గత ప్రభుత్వం ఎటువంటి ప్రయత్నం చేసిన పాపాన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, 385.24 ఎకరాల భూసేకరణకు అనుమతి పొందడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మూలాపేట, విష్ణుచక్రం గ్రామాల్లో పునరావాసం (R&R) కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని, గత 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో విష్ణుచక్రం గ్రామంలో పూర్తిగా పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అలాగే మూలపేట గ్రామంలో పునరావాస పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నట్లు వివరించారు. పునరావాసానికి సంబంధించి తాగునీరు కోసం పైప్ లైన్లు, స్వచ్ఛభారత్ కింద టాయిలెట్లు నిర్మాణం, ట్రాన్స్కో, రైల్వే లైన్ వంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. నేపాడ జంక్షన్లో ఫ్లైఓవర్ ఏర్పాటుకు అధికారులతో చర్చించినట్లు పేర్కొన్నారు. మూలాపేట పోర్టును అధికారులు ప్రతినిత్యం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలకు ఒకసారి పోర్టులపై పురోగతి పై ప్రత్యేకంగా సీఎం చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. జూలై, ఆగస్టు నెలలో ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్పోర్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గత ప్రభుత్వ హయాంలో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులు కేవలం 20 శాతం మాత్రమే చేపట్టినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 శాతం వరకు పనులు పూర్తి చేసినట్లు స్పష్టం చేశారు. పోర్ట్ కు రవాణా సదుపాయం ముఖ్యమని, అందుకు సంబంధించి ఉప్పు భూములు అవసరమని, ఉప్పు భూములు కోసం కేంద్ర ప్రభుత్వానికి ఒక్క లేఖ పంపలేదన్నారు. పోర్టుకు ఉప్పు భూములు 400 ఎకరాలు అవసరమైతే 399 ఎకరాలు భూములు 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చినట్లు వెల్లడించారు. అక్కడ అటవీ శాఖ భూములు ఉన్నాయని, వాటిని తీసుకొని అటవీ శాఖ కు కాంపన్సేషన్ వేరే ప్రాంతంలో ఇస్తామన్నారు. రోడ్డు, రైల్వే పనులు జరగక పోర్ట్ ప్రారంభం జరగలేదని, ఆ పనులు త్వరితగతిన చేపడుతున్నట్లు చెప్పారు. ట్రయల్ కు మరో షిప్ తీసుకు వస్తామని, అనంతరం ఈ యేడాదే మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ ప్రారంభిస్తామన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రాలు, తాగునీరు, దేవదాయం, తదితర మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మూలపేట పోర్టు నిర్వాసితులకు ఏర్పాటు చేయనున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ ప్రాంతానికి పోర్టుతో అనుబంధమయ్యే పరిశ్రమలు రావాలన్నారు. పరిశ్రమలు వస్తే తప్ప ఉపాధి ఉండదన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సానుకూల వాతావరణం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మారిటైం బోర్డు నుండి సిఈఓ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజనీర్ రాఘవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునిరెడ్డి, ఆర్డీఓ కృష్ణమూర్తి, టాటా కన్సల్టింగ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ నుండి ఎ. అనీల్ కుమార్, జి. అనీల్ కుమార్, పి. వివేకనంద, ఎస్బీ కిరణ్ కుమార్, దొరబాబు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లో చైతన్యం చేయండి..ప్రజలు బ్రహ్మరథం పడతారు

## క్లస్టర్ ఇన్చార్జిలా ట్రైనింగ్ లో నారా లోకేష్ సూచన



**మునగపాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలోనూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగినాడే రేపు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పడతారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ క్లస్టర్ ఇన్చార్జిల ట్రైనింగ్ సెంటర్లో సూచించారు. జాతీయ పార్టీ కార్యాలయంలో జరిగిన క్లస్టర్ ఇన్చార్జిలా సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత గ్రామ శాఖలకు, క్లస్టర్ ఇన్చార్జిలకు, ఐ టి డి పి సభ్యులకు పూర్తిస్థాయిలో బాధ్యత ఉందని, ప్రతి ఒక్కరూ పార్టీ కోసం శ్రమిస్తే వారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని కార్యకర్తలకు నారా లోకేష్ భరోసా పలికారని క్లస్టర్ ఇంచార్జ్, మునగపాక మండల మాజీ వైస్ ఎంపీపీ ఉల్లింగుల గోవిందా తెలిపారు. శిక్షణ తరగతులు చాలా బాగా ఉన్నాయని, తెలియని ఎన్నో విషయాలు శిక్షణ తరగతుల్లో నేర్పుతున్నారని, తెలుగుదేశం పార్టీలో పని చేయడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను అని గోవిందా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, రాష్ట్ర విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కు పుల్లింగుల గోవిందా కృతజ్ఞతలు తెలియజేశారు.

# చెరువుల్లో నీటి భద్రత ద్వారానే వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఎల్ కోట మండలం కొట్యా డ గ్రామంలో గల ఊర చెరువును పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే కాకుండా, భూగర్భ జల మట్టాలను పెంచి రైతులకు సాగునీటి కష్టాలు తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. సోమవారం ఎల్.కోట మండలం, కొట్యాడ గ్రామంలో పర్యటించిన ఆమె, స్థానిక ఊర చెరువు వద్ద నిర్వహించిన 'జలధార' కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెరువు స్థితిగతులను స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. సాగునీటి సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూములు, కాలువల మరమ్మతులను తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ.. నీటి భద్రతను సాగునీటి సంఘాలు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని. సాగునీటి లభ్యత పెంచడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. సాగునీటి వనరుల పరిరక్షణలో భాగంగానే ఈ 'జలధార' కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నా మన్నారు. అనంతరం స్థానిక రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, సాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారాలు చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. అంతేకాకుండా వేసవికాలంలో వర్షాలు లేనప్పుడు చెరువులలో భద్రపరిచే నీరు వ్యవసాయానికి పశువులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ నీటి భద్రత మన అందరి బాధ్యత అని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, AMC చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, ఎల్ కోట PACS చైర్మన్ మరోతు రామారావు, కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..

# సాగునీటీ సంఘాలు భాద్యత తోనే నీటి భద్రత సాధ్యం

**కోటి 19 లక్షలుతో ఎల్లయ్య గ్రోయిన్ మరమ్మత్తులకు శంకుస్థాపన కార్యక్రమం : అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ**



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** సాగునీటి సంఘాలు భాద్యత తో ఉంటేనే నీటి భద్రత సాధ్యమవుతుందని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. డిఎంఎఫ్ టి నిధులు కోటి 19 లక్షల తో చేపట్టనున్న ఎల్లయ్య గ్రోయిన్ మరమ్మత్తులకు సోమవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేశాలుతో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నీటి భద్రత-సాగు నీటి వినియోగదారుల సంఘాల భాద్యత అనే కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గంలో సుమారు 1500 ఎకరాలకు సాగు నీరు అందించే శారదా నది పై ఉన్న ఎల్లయ్య గ్రోయిన్ మరమ్మత్తులకు డి ఎంఎఫ్ టి నిధులు కోటి 19 లక్షల రూపాయలను మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ నీటి వినియోగం లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా స్థాయిలో ప్రణాళిక తయారు కావాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ రివ్యూ జరిపి అవి ఎంతవరకు ఏ డిపార్ట్మెంట్స్ ద్వారా ఆ పనులు చేయించాలన్నాది పరిశీలిస్తారన్నారు. ఆ నిర్ణయం మేరకు మంజూరు చేస్తే జూలై 16 వరకు కూడా ఈ పనులన్నీ కూడా చేయడానికి కావలసిన విధంగా కార్యక్రమం రూపొందిస్తారన్నారు. కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందన్నారు. అనకాపల్లి నియోజవర్గంలో నీటి తీరువాకు సంబంధించిన గోయిన్లు , ఆనకట్టలు , కాలువలు , చెక్ డ్యామ్ లు , గేట్లు గాని ఏవైతే మరమ్మత్యులకు గురయ్యాయో వాటికి 2 కోట్ల 18 లక్షల రూపాయల ప్రతిపాదన కేంద్రానికి రాష్ట్రానికి పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే వాటికి సంబంధించిన ఆమోదాలు కూడా వస్తాయన్నారు. గత ఏడాది అనకాపల్లి నియోజకవర్గం లో డీసిల్టింగ్ చేయటం వల్ల సుమారు 7 కోట్ల రూపాయలతో పనులు నీటి కాలువలు, ట్యాంకులు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. దీనివల్ల ఏ పొలాల్లో కూడా ముంపున్నది లేకుండా ఉండడం వల్ల రైతులందరూ కూడా బాగా పంటలు పండించు కోగలిగారన్నారు. అదేవిధంగా ఈ ఏడాది రెండు కోట్ల రూపాయలు ప్రతిపాధనలు పంపించడం జరిగిందన్నారు. అలాగే అనకాపల్లి నియోజకవర్గం లో ఉన్న ఎనిమిది గ్రోయిన్లు కు శాశ్వతంగా రిస్టోరేషన్ చేయడానికి 18 కోట్ల 75 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కి కూడా పంపించడం జరిగిందన్నారు. కాగా ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే రామకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలావుంటే జిల్లాలో నీటి వినియోగం సక్రమంగా ఉపయోగించాలనే ఉద్దేశ్యం తో కలెక్టర్ సహకరిస్తున్నారన్నారు. అనంతరం గ్రోయిను వారు పరిశీలించారు. తదనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ ఆయేషా, ఎంపీడీవో, ఎమ్మార్వో, డిఈ లు ఏఈలు, నీటిపారుదల శాఖ ప్రభుత్వ అధికారులు, నీటి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, అధికసంఖ్యలో కూటమి నాయకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో 'జలధార'

- గ్రామ స్థాయిలో నీటి సంరక్షణే లక్ష్యం
- గ్రామాల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంచడమే ద్యేయం : జిల్లా కలెక్టర్ డా:ఎన్ ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార' కార్యక్రమం ద్వారా రాబోయే 100 రోజుల్లో నిర్దిష్ట లక్ష్యాలతో నీటి సంరక్షణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నీటి భద్రతా సాగునీటి సంఘ భాధ్యత 100 రోజుల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయిక జగదీశ్వరి, పార్వతీపురం శాసన సభ్యులు బొనెల విజయచంద్ర, జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఈ బృహత్తర ప్రణాళిక సిద్ధమైందన్నారు. గ్రామ స్థాయిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని, గ్రామంలో నీటి నిల్వను పెంచడానికి, వృథాను అరికట్టడానికి ఉన్న అవకాశాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని సూచించారు. పాడయిన చెరువు తూములు, పూడికతో నిండిన కాల్వలను గుర్తించి వాటిని బాగు చేయడం, గతంలో ఉన్న ఆయకట్టును పునరుద్ధరించడమే కాకుండా, చెరువుల్లో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి అదనపు ఆయకట్టుకు నీరు అందించడమే ద్యేయమని పేర్కొన్నారు. ఒక కిలో వరి పండించడానికి సుమారు 5 వేల లీటర్ల నీరు ఖర్చువుతోందని, దీనిని తగ్గించడానికి 'ఆల్టర్నేట్ వెట్ అండ్ డ్రై' వంటి ఆధునిక పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ కోరారు. చెరువులు, కాల్వల ఆక్రమణలను గుర్తించి, వాటిని తొలగించేలా గ్రామస్థులు సహకరించాలన్నారు. ప్రభుత్వం పనులు చేయడానికి సిద్ధంగా ఉందని, కానీ ఏ గ్రామానికి ఏం కావాలనేది అక్కడి ప్రజలు, సాగునీటి సంఘాలే గుర్తించాలన్నారు. నీటిని ఆపుకోవడం, పొదుపుగా వాడుకోవడం ద్వారా ప్రతి గ్రామాన్ని జలకళతో నింపడమే ఈ జలధార ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ వివరించారు. గ్రామంలో ఏ ప్రాంతంలో పూడిక ఎక్కువగా ఉందో గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని గ్రామ నాయకత్వానికి సూచించారు. ముఖ్యంగా కొండలు మరియు ఎత్తైన ప్రాంతాల నుండి చెరువుకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్స్ (కాలువలు) ఆక్రమణలకు గురవ్వడం, పూడిక పేరుకుపోవడం వల్ల నీరు సక్రమంగా చేరడం లేదని, వీటిని గుర్తించి పునరుద్ధరించడం ద్వారా చెరువులు నిండుకుండల్లా మారుతాయని కలెక్టర్ అన్నారు. గత ఏడాది కురిసిన వర్షాల వల్ల రాష్ట్రంలోనే మన జిల్లా అత్యుత్తమంగా వంద శాతం నీటి నిల్వ సామర్థ్యాన్ని సాధించిందని అధికారులు సగర్వంగా ప్రకటించారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మన జిల్లా సాధించిన 3 మీటర్ల భూగర్భ జలాల పెరుగుదల గురించి చర్చ జరిగిందని, ఇది మనందరి కృషికి నిదర్శనమని తెలిపారు. జిల్లాలో దాదాపు 2,900 చెరువులను గుర్తించి, వాటి చుట్టూ ఆక్రమణలు జరగకుండా ఉపాధి హామీ పథకం కింద ఫెన్సింగ్ వేయడం, చుట్టూ మొక్కలు నాటడం వంటి పనులు చేపట్టనున్నామని, దీనివల్ల చెరువుల సరిహద్దులు స్పష్టంగా తెలియడమే కాకుండా, పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ, సాగునీటి వనరుల సమర్థ వినియోగమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. దేశానికి వెన్నెముక అయిన రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. "రైతు ఉంటేనే ఏదైనా సాధించగలం" అనే నినాదంతో, ప్రతి నీటి సంఘం బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా చెరువుల పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం మరియు ఎండిపోయిన వనరులను పునరుద్ధరించడంపై తక్షణమే దృష్టి సారించాలని సూచించారు. ?నీటి సంఘాల చైర్మన్లు తమ పరిధిలోని సాగునీటి వనరులను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ కాలువలతో పాటు చెక్ డ్యామ్‌ల మరమ్మతులపై కూడా ప్రత్యేక నివేదికలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శాసన సభ్యులు బొనెల విజయచంద్ర మాట్లాడుతూ జిల్లాలోని జల వనరులను పునరుద్ధరించడం మరియు భూగర్భ జలమట్టాన్ని పెంచడమే లక్ష్యంగా 'వంద రోజులు – నీటి భద్రత' అనే వినూత్న కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రజా ప్రతినిధులు, నీటి సంఘాల చైర్మన్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు. ?ఉత్తరాంధ్ర సంస్కృతిలో భాగమైన 'గొలుసుకట్టు చెరువుల' వ్యవస్థను మళ్ళీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టిని ప్రస్తావిస్తూ, రాబోయే 20 ఏళ్ల అవసరాలను గుర్తించి ఆయన ప్రణాళికలు రచిస్తున్నారని కొనియాడారు. కలెక్టర్ నేతృత్వంలో నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, నీటి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రత్నంపేటలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం : జెండా ఆవిష్కరించిన రీమల చంద్రరావు



**కొయ్యూరు , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం రత్నంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు "మన ఊరు - మన జెండా'' నినాదంతో ఘనంగా నిర్వహించారు. మాజీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు, పిసిసి డైరెక్టర్ రీమల చంద్రరావు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సేవ, సుపరిపాలన, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ స్థాపకులకు, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి 'అంత్యోదయ' సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న బిజెపి, ప్రజల విశ్వాసాన్ని మరింతగా గెలుచుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బురదల రమేష్, దూరి శివ, మాజీ సర్పంచ్ దిబ్బ శంకర్రావు, పాటి దేవుడు, మామిడి సంతోష్, సత్యనారాయణ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోష్ మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు 38 సంవత్సరాలు పూర్తి



**మాకవరపాలెం,ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండలంలోని జి.కోడూరు గ్రామంలో శ్రీ సంతోష్ మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు 38 సంవత్సరాలు పూర్తయిన పుణ్య సందర్భంగా ఆలయం భక్తి పారవశ్యంతో కళకళలాడుతోంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శిం చుకుంటున్నారు. "జై సంతోషి మాత" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగుతూ, భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక ఆనందం నింపుతోంది. ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహిస్తూ భక్తులు అమ్మవారి కృప కోసం ప్రార్థనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు జయ బాబు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్న సమా రాధన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కూడా టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు జయ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ప్రేమతో ప్రసాద వితరణ చేస్తూ సేవా భావాన్ని చాటు తున్నారు. ఈ మహోత్సవాన్ని శ్రీ సంతోషి దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు సమిష్టిగా నిర్వహిస్తూ భక్తి, ఐక్యతను ప్రతిబిం బిస్తున్నారు. ఆలయం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, గ్రామం మొత్తం పండుగలా మారింది.

## పంట కాలువల్లో కాంక్రీట్ వాల్ నిర్మాణ పనులు తక్షణమే ఆపండి

**మునగపాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మునగపాక తోటాడ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ రైతులు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ను ఆమె చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట పాత్రికేయులతో రైతులు మాట్లాడారు. మునగపాక-పూడిమడక రోడ్డు విస్తరణలో భాగంగా గంగాదేవిపేట జంక్షన్ నుంచి మునగపాక పెద్ద మధుము జంక్షన్ వరకూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ పంట కాలువలను పూర్తిగా మూసివేసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇది వ్యవసాయ రైతులకు ఎంతో నష్టం చేకూరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలువలు ద్వారా గతంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తుఫాన్లు సంభవించినప్పుడు ఈ సాగునీటి కాలువల ద్వారానే నీరు పంట పొలాల నుండి బయటకు పోయేదని, అయితే ఇప్పుడు చావునీటి కాలువలను పూర్తిగా కప్పేసి కాంక్రీట్ రక్షణ గోడలు నిర్మించడం ఎంతవరకు సబబు అనే ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి రైతులకు అన్యాయం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# సృష్టి క్షేత్ర నిర్మాణానికి తొలగనున్న విఘ్నాలు

### - పైడిపాల వామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా విశేష పూజలు



**మాకవరపాలెం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** నర్సీపట్నం పెద్ద చెరువులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 108 అడుగుల శివపార్వతుల 'సృష్టి క్షేత్రం' నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కలగకూడదని ఆకాంక్షిస్తూ మండలం లోని పైడిపాల గ్రామంలో సోమవారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ శ్రీ శ్రీ స్వయంభు శ్రీ పార్వతి వామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గౌరవ శాసనసభ స్పీకర్ చొరవతో ప్రారంభమైన ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్విఘ్నంగా పూర్తి కావాలని ప్రార్థిస్తూ టీడీపీ నాయకులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ ఆర్.వై. పాత్రుడు, సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామ నాయుడు, గంగవరం సర్పంచ్ ఎస్.వి. రమణ, భీమబోయినపాలెం సర్పంచ్ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నర్సీపట్నం పెద్ద చెరువును కేవలం పర్యాటక కేంద్రంగా కాకుండా ప్రపంచ స్థాయి మహా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయాలని స్పీకర్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. చారిత్రక బలిఘట్టం క్షేత్రం తరహాలోనే భవిష్యత్తులో ఈ ప్రాంతం ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. అంతటి పవిత్రమైన దైవకార్యానికి ఆటంకాలు కలిగించే ప్రయత్నాలను వారు తీవ్రంగా ఖండించారు. సృష్టి క్షేత్ర నిర్మాణాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించే దుష్టశక్తులు తమ చర్యల ఫలితాన్ని అనుభవించక తప్పదని హెచ్చరించారు. మంచి పనులకు సహకరించాలే గానీ, కావాలని అడ్డంకులు సృష్టించవద్దని సూచించారు. 'హర హర మహాదేవ శంభో శంకర' నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కే. చిరంజీవి, ఎస్.వి. రమణ, ఎస్. శ్రీను, ఎస్. గౌరి శంకర్, ఎల్. శ్రీను, టీ. గోవింద, లాలం రాము, మళ్ల జయబాబు, కోసూరి శ్రీను, ఎల్. గోవింద, పి. రాధాకృష్ణ, బోలెం సన్నిబాబు, ట్రాక్టర్ శ్రీను తదితరులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెడ్ గంగవరం పంచాయితీలో ఉపాధి పనుల ప్రారంభం..సేవలో ముందున్న టిడిపి నాయకులు



**మాకవరపాలెం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం జెడ్ గంగవరం పంచాయితీలో గ్రామాభివృద్ధికి కొత్త దిశగా ఉపాధి హామీ పథకం కింద వికసిత్ భారత్ జీ రామ్ జీ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ దుంగల వెంకటరమణ, ఉపాధ్యక్షుడు కచ్చల అప్పలనాయుడు నాయకత్వం వహించారు. "గ్రామం అభివృద్ధి చెందాలి అంటే ప్రజలకు ఉపాధి ఉండాలి" అనే భావనతో టిడిపి నాయకులు నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకుని, వాటికి అనుగుణంగా పనులు ప్రారంభించడం ద్వారా నిజమైన ప్రజా సేవ ఎలా ఉండాలో వారు చూపిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ పనుల ద్వారా గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు, పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా టిడిపి నాయకులు చేస్తున్న సేవలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని నాయకుల సేవలను అభినందించారు. ఉపాధి పనుల ప్రారంభంతో జెడ్ గంగవరం పంచాయితీ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ నార్త్ శాసనసభ్యులు పెనుమత్స విష్ణు కుమార్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రులతో మాట్లాడి, ప్రజలకు మరియు పార్టీ కార్యకర్తలందరికీ 47వ ఆవిర్భావ దినోత్సవం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రేణులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి వై జంక్షన్ వద్ద ఉన్న అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహం దాకా బైక్ ర్యాలీ చేసుకుంటూ వెళ్లి పార్టీ శ్రేణులతో కలిసి భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మరియు జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ మాట్లాడుతూభారతీయ జనతా పార్టీ అంటే, అది కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని అది ఒక ఉద్యమం, ఒక ఆదర్శం, ఒక సంకల్పం. 1980 ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, నానాజీ దేశ్‌ముఖ్ వంటి మహనీయుల కలలతో ఏర్పడిన ఈ పార్టీ, నేడు భారతదేశ రాజకీయాల్లో ఒక శక్తిగా ఎదిగిందని గుర్తు చేశారు. మన పార్టీ సిద్ధాంతాలు, మన పార్టీ ఆదర్శాలు, మన పార్టీ లక్ష్యాలు - ఇవన్నీ భారతదేశ పునర్నిర్మాణానికి, భారత ప్రజల శ్రేయస్సుకు అంకితం చేయబడ్డాయి. మన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు - అందరూ కలిసి, భారతదేశాన్ని ఒక శక్తివంతమైన, సమృద్ధిగల, సుఖసంతోషాలతో నిండిన దేశంగా మార్చడానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరియు పార్టీ పెద్దల స్ఫూర్తితో, భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారు. స్వచ్ఛ భారత్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి అనేక కార్యక్రమాల ద్వారా, భారతదేశాన్ని ఒక నూతన శక్తిగా మారుస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, రాష్ట్ర నాగవంశ డైరెక్టర్ కొండల శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంబరం లక్ష్మీనరసింహ, గోపాల రెడ్డి, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా నాయకులు, జిల్లా ,నియోజకవర్గ ,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భర్త చేతిలో భార్య హత్య



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మద్యం మత్తులో తగాదాకు దిగిన భార్య భర్తలు, భార్య ముఖంపై పిడుగుద్దు గుద్దడం, నెలకు తల కొట్టడంతో తీవ్ర రక్తస్రావంతో అస్వస్థకు గురైన భార్య వంతల కుమారి 40 ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు ఇన్చార్జి డిఎస్పి బి మోహన్ రావు తెలిపారు. ఈ విషయంపై విలేకరులతో మోహన్ రావు మాట్లాడుతూ మృతురాలు అల్లూరు జిల్లా జిమాడుగుల మండలం, బొడ్డ పుట్టు గ్రామ వాషిని అల్లూరు జిల్లా పాడేరు మండలం చీడిమెట్ల కు చెందిన మర్రి కామేష్ పెళ్లి చేసుకొని,కొద్దికాలంగా ఎలమంచిలి సమీపంలో స్క్రాప్ షాపులో కాళీ మద్యం సీసాలు వేరు చేసే పనిలో ఉన్నారు. వీరికి షాప్ యజమాని అప్పారావు ప్రతి ఆదివారం వెయ్యి రూపాయలు ఖర్చులకి ఇస్తుండగా ఇద్దరు మద్యం సేవించే అలవాటు ఉండటంతో ఆదివారం రాత్రి కూడాఇద్దరు పూర్తిగా తాగి గొడబ పడటంతో భర్త కామేష్, కుమారి ముఖంపై పిడికిలితో గుద్దడం తల నేలకు పట్టడంతో అస్వస్థ గురికావడం అప్పారావు సహకారంతో హాస్పిటల్ తరలించగా మృతి అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారణ చేశారనీ తెలిపారు. అనకాపల్లి క్లూస్ టీమ్ తో సంఘటన స్థలాన్ని పరిశీలించి నిందితున్ని అన్ని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని, నిందితుడు నారారోపణ అంగీకరించడంతో అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అన్నారు. మృతురాలు శభాపంచనామాకు కుటుంబ సభ్యులకు కబురు చేయడం జరిగిందని వారు వచ్చాక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ దర్యాప్తులో ఇన్చార్జి సీఐ నర్సింగరావు, టౌన్ ఎస్ఐ సావిత్రి పాల్గొన్నారు.



# ద్రాక్షిణ గ్రామానికి రోడ్డు మంజూరు చేయండి



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** జియ్యమ్మవలస మండలం కొండచిలకాం పంచాయతీ ద్రాక్షిణి గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందించినట్లు గిరిజనాభ్యుదయ సంఘ అధ్యక్షులు ఆరిక శేఖర్ తెలిపారు. ద్రాక్షిణి గ్రామంలో 120 గిరిజనుల కుటుంబాలు కొన్ని ఏళ్లక్రిందట నుండి నివాసం ఉంటున్నారని, ప్రభుత్వాలు మారినా ,నేటికీ ఆ గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అనారోగ్యం వస్తే డోలీ మోతలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు మంజూరు చేయాలని ఆ గ్రామస్తులతో డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మెల్లక సీతారాం, మండంగి ఆలీబాబు, హిమరిక శ్రీనివాసరావు, మండగి చంటి, సుబ్బారావు, యమ్. చంద్రమ్మ,. ముసరమ్మ, సత్యవతి, గుతులమ్మ ఏ.సుజాత గిరిజన సంఘాల నాయకులు, ఐ. రామకృష్ణ, దుక్క సీతారాం పాల్గొన్నారని చెప్పారు.

# నర్సీపట్నంలో వేసవి చలివేంద్రాలు ప్రారంభం

### - ఎస్‌హెచ్‌జి మహిళలకు ఉపాధి కల్పిస్తూ కూటమి ప్రభుత్వ నిర్ణయం



**నర్సీపట్నం రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సోమవారం ఉదయం చలివేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి ఈ చలివేంద్రాలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందు గానే వీటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వివిధ గ్రామాల నుంచి నర్సీపట్నం వచ్చే వ్యాపారస్తులకు, స్థానిక పాదచారులకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో చలివేంద్రాల నిర్వహణను నామినేటెడ్ పద్ధతిలో నచ్చిన వారికి అప్పగించేవారని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిం దని పద్మావతి స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో ఎస్ హెచ్ జి మహిళలకు వీటి నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గత సంవత్సరం తరహాలోనే ఈ ఏడాది కూడా ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను ఎస్హెచ్‌జీ మహిళలకు ఉపాధి కల్పిస్తూ మొత్తం ఆరు కేంద్రాలను మంజూరు చేశామన్నారు. బలిఘట్టం, శారదానగర్, పెద్దబొడ్డేపల్లి, అబీద్ సెంటర్, ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంతాలతో పాటు రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద ఉన్న వినాయక ఆలయం వద్ద ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. ?ఇదే క్రమంలో పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పద్మావతి పిలుపునిచ్చారు. చలివేంద్రాల నిర్వహణ లోనూ, దైనందిన జీవితంలోనూ ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణహితమైన విధానాలను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని కాపాడుకోవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైల గోవింద్, చింటూ, మార్కెట్ రాజా, లాలం మురళి, చౌదరి శ్రీను, శ్రీను, కన్నయ్య నాయుడు, రాజులు నాయుడు, బాబులు నాయుడు, దశరథరామ్, పోతురాజు, దాసులతో పాటు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పిజిఆర్ఎస్ సమర్థవంతమైన వేదికని జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళ్యాణ్ చక్రవర్తితో కలిసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుంచి అందుతున్న పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేకంగా ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను గుర్తించి వాటిపై సమగ్రంగా పరిశీలన చేసి పరిష్కారం చూపాలని తెలిపారు. పిజిఆర్ఎస్‌లో నమోదైన ఫిర్యాదులకు సరైన పరిష్కారంతో పాటు, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యతాయుత చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు స్పందించాలని, ప్రతి శాఖాధికారి పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. పిజిఆర్ఎస్ కు 88, రెవిన్యూ క్లినిక్ కు 25 వినతులు వచ్చాయి పిజిఆర్ఎస్ కు వచ్చిన వినతులల్లో కొన్ని కురుపాం మండలం నాయుడుగూడ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామానికి కొత్తగా సిసి రోడ్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయవలసిందిగా వి.మన్మధరావు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. పార్వతీపురం మండలం పెద్దబొండపల్లి పంచాయతీలో మధుర గదబవలస గ్రామంలో స్మశాన వాటిక లో మౌలిక వసతులు లేనందున అంతిక్రియలు నిర్వహించిన సమయంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని మౌలిక వసతులు కల్పించమని గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. రెవిన్యూ క్లినిక్ కు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి సబ్ కలెక్టర్ వైశాలితో కలసి దరఖాస్తులు స్వీకరించారు. రెవిన్యూ క్లినిక్ కు వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని సాలూరు మండలం గుమడాం గ్రామానికి చెందిన చింతగడ. పార్వతి సర్వేనెంబర్ 323/1లో యం 0.50 సెంట్లు భూమిని దౌర్జన్యంగా ఆక్రమణ చేసిన వారిపై తగు చర్యలు తీసుకొని తన భూమి అప్పగించాలని దరఖాస్తు అందజేశారు. జియ్యమ్మవలస మండలంబ అలమండ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 177 లో బంజరు భూమి లో సైనికుల కోటా కింద స్థలం ఇప్పించవలసిందిగా కోరుతూ శిఖబడి గ్రామానికి చెందిన గొట్టాపు.మన్మధరావు వినతిపత్రం సమర్పించారు. పాచిపెంట మండలం కర్రివలస గ్రామంలో సర్వే నంబర్ 1లో 19.00 ఎకరాలు సర్వేనెంబర్ 3లో 75 ఎకరాలు భూమిని వేరే వారు కబ్జా చేయుటకు పోర్జరీ పత్రాలు సృష్టించి వేరొకరికి విక్రయించడం జరిగిందని భూ రికార్డులను పరిశీలన జరిపించి మా భూములను కాపాడాలని సిగిరిశెట్టి. శంకర్రావు అర్జీ అందజేశారు. గరుగుబిల్లి మండలం శివ్వం గ్రామంలో వ్యవసాయ భూములు మధ్య లో రైస్ మిల్లు నిర్మించేందుకు మిషనరీ ద్వారా పనులు ప్రారంభిస్తున్నారని, పంట భూములకు కాలుష్యం కాకుండా భూములను సంరక్షించి రైస్ మిల్ నిర్మాణ పనులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, పి. జయరాం కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణంకు 50 వేల రూపాయలు విరాళం



**ఎన్. రాయవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండలంలోని పెనుగొల్లు గ్రామంలో నిర్మాణం లో ఉన్న శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవాలయం కు కలిగట్ల రామగోవిందు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు యాభై వేల రూపాయిలును ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందచేసారు. ధర్మవరం గ్రామానికి చెందిన సియ్యాదుల అచ్యుత్ కుమార్(నాని) చేతులు మీదుగా ఈ మొత్తాన్ని శివాలయ కమిటీ సభ్యుడు ఇంద్రగంటి వెంకటరత్నం (బాబి)కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిగట్ల సతీష్, ధర్మవరం తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు,శివాలయ కమిటీ సభ్యులు కొవ్వూరు చిన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఐఎస్ ఇంటర్న్‌షిప్ అవకాశాలు ప్రారంభం



**నర్సీపట్నం రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లాలోని యువతీ, యువకులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు తెలిపారు. ఈ పథకం మూడో దశ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన యువత వెంటనే ఆన్‌లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటర్న్ షిప్ ద్వారా యువతకు ప్రాక్టికల్ అనుభవంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించబడు తుంద న్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ లేదా పీజీ అర్హత కలిగిన వారు దీనికి అర్హులని పేర్కొన్నారు. అలాగే కుటుంబ వార్షిక ఆదాయం రూ. 12 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన వారికి నెలకు రూ. 9,000 వరకు స్టైపెండ్ అందించ బడు తుం దని, అందులో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 6,000 నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందని వివరించారు. ఇంటర్న్‌షిప్ కాలం 6 నుంచి 9 నెలల వరకు ఉంటుందని, దీని ద్వారా ప్రాక్టికల్ వర్క్ మరియు స్కిల్ ట్రైనింగ్ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్: 1800 116 090 లేదా స్థానిక జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ప్రెస్ అక్రిడేషన్లపై విచారణ కమిటీని రద్దు చేయాలి

- అక్రిడేషన్ల జారీలో స్థానిక పత్రికలకు అన్యాయం
- పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**కంచరపాలెం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ప్రెస్ అక్రిడేషన్ల మంజూరులో స్థానిక పత్రికలకు అన్యాయం జరుగుతుందని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం అభిశిష్ఠ కిషోర్ కు సోమవారం పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలసి సమస్యలను వివరించారు. నేషనల్ న్యూస్ ఎక్స్ ప్రెస్ దినపత్రిక ప్రెస్ అక్రిడేషన్ కొరకు దరఖాస్తు చేసుకోగా దానిపై వచ్చిన తప్పుడు ఫిర్యాదును ఆసరాగా చేసుకుని ఆర్డిఓ, ఎస్ డిసి, డీడీలతో విచారణ కమిటీ వేయడం నిబంధనలకు విరుద్ధమని ఆయనకు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ గత కలెక్టర్ కు తప్పుడు సమాచారం ఇచ్చారని, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు ఆమోదం లేకుండానే ఈ విచారణ కమిటీ వేశారని తెలిపారు. ప్రెస్ రిజిస్ట్రేషన్ అండ్ పిరియాడికల్స్ యాక్ట్ 2023, ప్రెస్ అక్రెడిటేషన్ జీవో 84 /2025కు ఇది వ్యతిరేకమని, మీడియా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని తెలిపారు.

కంబాల చిన వాసు అనే భూకబ్జాదారుడు స్టీల్ ప్లాంట్ భూములను కబ్జా చేస్తూ తప్పుడు పట్టాలు సృష్టిస్తున్నాడని అదే వ్యక్తి ఆ పత్రిక ప్రచురణ, ముద్రణ చిరునామాలు తేడా ఉన్నాయంటూ, ఆ పత్రిక అక్రిడేషన్లు రద్దు చేయాలని పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశాడన్నారు. దానిపై ప్రెస్ అక్రిడేషన్ కమిటీ పరిశీలిస్తే ఎవరికి అభ్యంతరం లేదని, రెవెన్యూ అధికారులతో కమిటీ వేయడం ఏమిటని ప్రశ్నించారు. పలు స్థానిక దినపత్రికలకు ఉద్దేశపూర్వకంగా సమాచార శాఖ డిడి అక్రిడేషన్లను నిలుపుదల చేశారని కలెక్టర్ కు తెలిపారు. స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ ను కలిసిన వారిలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి .సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ అధ్యక్షుడు కొయ్యలాడ పరుశురాం, ఏ ఎస్ ఎం ఎన్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్ బి. నారాయణరావు, రామరాజు, సన్నీ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమంలో అమలు కానీ కార్మిక చట్టాలు

- కార్మికుల శ్రమను దోచుకుంటున్న గుత్తేదారులు
- కార్మిక సంఘాల పేరుతో దోపిడి
- దందాలకు పాల్పడుతున్న రౌడీ మూకలు
- కొత్తగా వెలుగులోకి వస్తున్న కుల సంఘాలు
- హెచ్పిసిఎల్ యాజమాన్యం మెతక వైఖరి
- చోద్యం చూస్తున్న స్థానిక పోలీసులు
- పట్టించుకోని కార్మిక శాఖ ప్రభుత్వ అధికారులు
- బలైపోతున్న అసంఘటిత కార్మికులు



**మల్కాపురం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** విశాఖ పారిశ్రామిక వడ హిందుస్థాన్ షిప్ యార్డ్, కోరమండల్ ఇంటర్నేషనల్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఇలా చాలా భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ అతి ముఖ్యంగా హెచ్పిసిఎల్ కర్మాగారంలో పనికి తగ్గ సమాన వేతనం చెల్లించకపోవడం తో పాటు కార్మిక చట్టాలను కూడా తుంగలోకి తొక్కి పరిశ్రమ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై పలువురు పెదవి విరుస్తున్నారు ..ఈ కర్మాగారంలో కొన్ని వేలమంది అసంఘటిత కార్మికులు విధులు నిర్వహిస్తుండగా కార్మిక చట్టంలో సూచిస్తున్న నిబంధనలు ఏవి కూడా ఇక్కడ అమలు కాకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ముఖ్యంగా గుత్తేదారులు అసంఘటిత కార్మికుల కష్టపడి పనిచేస్తున్న చెమటను దోచుకుంటూ పనికి తగ్గ సమాన వేతనం చెల్లించకుండా అరకొరక చెల్లింపులతో కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను ఏవి కూడా అమలు పరచకపోవడం దానికి యాజమాన్యం కూడా వత్తాసు పలకడంతో కార్మికుల ఆర్థిక జీవన పరిస్థితి మరింత కుదేలవుతుంది.

**కార్మిక సంఘాల పేరుతో దోపిడి....**

పారిశ్రామిక ప్రాంతంలో ఎటువంటి అర్హత గుర్తింపు లేని 30 కార్మిక సంఘాల ప్రతినిధుల తోపాటు, రౌడీ మూకలు, దళారీ వ్యవస్థ తమ హవాను కొనసాగిస్తూ కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపాధి పేరుతో నిరుద్యోగ యువతకు మొండి చేయి చూపుతూ గుత్తేదారులను బెదిరిస్తూ అధిక మొత్తంలో నెలవారీగా అందినంత దోచుకోవడం ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల బట్టి జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

**కొత్తగా వెలుగులోకి వస్తున్న కుల సంఘాలు..**

ఇప్పటికే కార్మిక సంఘాల మాటున దోచుకుంటున్న దళారీ వ్యవస్థ ఒకవైపు అయితే మరోవైపు ఈ కర్మాగారంలో మాకు సంబంధించిన భూములు ఉన్నాయంటూ మా తాతలు తరాలు ఈ భూముల్లో నివసించే వారమంటూ ఈ కర్మాగార స్థలం మాది అంటూ ఈ మధ్యకాలంలో కుల సంఘాలు ఏర్పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.

**కర్మాగార యాజమాన్యం మెతక వైఖరి....**

హెచ్పిసిఎల్ యాజమాన్యం ప్రభుత్వ కార్మిక చట్టాలను అమలు చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికీ ఆ దిశగా యాజమాన్య వైకిరిపై అసహనం వ్యక్తం అవుతుంది. కొందరు అధికారుల ధన దాహానికి గుత్తేదారులు ఏకమై వారికి వత్తాసు పలుకుతూ అసంఘటిత కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు

**స్థానిక పోలీసుల వైఫల్యం......**

హెచ్పిసిఎల్ కర్మాగారంలో ఇటువంటి గుర్తింపు లేని కార్మిక సంఘాలు మాటున జరుగుతున్న అక్రమ దందాలపై దృష్టి సారించకపోవడం పూర్తిగా స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారులు విఫలమయ్యారని చెప్పవచ్చు ఇక్కడ ప్రతిరోజు జరుగుతున్న విషయాలను ఉన్నతాధికారులకు తెలియజేయవలసిన అవసరం ఉన్నప్పటికీ అవేవీ జరగకపోవడం పోలీస్ వైఫల్యానికి తార్కానంగా నిలవడమే కాకుండా పలు అనుమానాలకు తావిస్తుంది..?

**ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులు ఏం చేస్తున్నారు...?**

ప్రభుత్వ కార్మిక శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అసంఘటిత కార్మికులు బలైపోతున్నారన్న వాదనలు గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ కార్మిక శాఖ అధికారులు వేతనాల చట్టాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కర్మాగారాల్లో పర్యవేక్షించి గుత్తేదారుల వద్ద నుంచి వివరాలను సేకరించి కనీస వేతనాలు అమలు అవుతున్నాయా లేదా చూడవలసిన బాధ్యత ఉన్నప్పటికీ కేవలం గుత్తేదారులు ఇస్తున్న ముడుపులతో సరిపెట్టుకుని కేవలం కార్యాలయ కుర్చీకే పరిమితమై వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# జిల్లా లో జగనన్న కాలనీ ఇండ్లకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలి : కాంగ్రెస్ పార్టీ డిమాండ్



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** జిల్లావ్యాప్తంగా గత ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన ప్రభుత్వ నివాస గృహాలకు ( టి డ్కో గృహాలకు ), మండల రూరల్ ప్రాంతాలలో గృహ సముదాయానికి మౌలిక వసతులు కల్పించాలని , అర్థాంతరంగా నిలిచిపోయిన ఇండ్లకు నిధులు మంజూరీ చేయాలని పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బత్తిన మోహన్ కోరారు. సోమవారం నాడు పార్వతీపురం మండల పరిధిలో గోపాలపురం, గ్రీన్ ఫీల్డ్ కాలనీలో పర్యటించి జగనన్న కాలనీ ప్రస్తుత పరిస్థితిని, మౌలిక వసతుల సదుపాయాలని పరిశీలించారు ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న పేదలకు ఇచ్చినటువంటి ఇండ్లపై శీత కన్ను వేయడం తగదని తక్షణమే నిర్మాణాలు పూర్తయ్య విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పేదల నివాస గృహాలకు ఉచిత మీటర్లు అందజేయా లని రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్వతిపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు,మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, పాలక రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ కృత్రిమ కొరతను అరికట్టండి..ధరలను అదుపు చేయండి

## ఆందోళన చేపట్టిన ప్రజా విజయం పార్టీ

**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని బూచిగా చూపించి కృత్రిమ కొరతను సృష్టించి,గ్యాస్, నిత్యవసర వస్తువులు ధరలను పెంచుతున్న వ్యాపారులను అరికట్టాలని ప్రజా విజయం పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు పి. షణ్ముఖరావు, సిహెచ్ బంగారు రాజులు విజ్ఞప్తి చేశారు. కృత్రిమ కొరతను అరికట్టాలని, ధరలను అదుపు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా విజయం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం వ్యక్తం చేసిన అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధాన్ని వంకగా చూపించి కృత్రిమ కొరతను సృష్టించిన కారణంగా గ్యాస్ దొరక్క చిన్న చిన్న హోటల్స్ మూతపడి పేద ప్రజలు ఉపాధి అవకాశం కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం పేరుతో నిత్యావసర వస్తువులు ధరలను అదుపు లేకుండా పెంచుతున్న వ్యాపారులపై



చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యుద్ధం ముసుగులో ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులను అరికట్టకపోతే ధరలు మరింత పెరిగిపోయే ప్రమాదం ఉ ఒదని, ప్రభుత్వం స్పందించి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యదర్శి టీవీ దుర్గారావు, ఆటోరిక్షా యూనియన్ అధ్యక్షుడు పైడిరాజు, జై భారత్ నాయకులు సిహెచ్ దుర్గారావు, డిహెచ్పి ఎస్ నాయకులు ఆర్.సంతోష్,ఎస్. ఆదిలక్ష్మి, ఎస్.తారకేశు ,ఎన్.గురు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని నాతవరం శివాలయం వద్ద అభిషేకాలు, ప్రత్యేక పూజలు

**నాతవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** నర్సీపట్నం పెద్ద చెరువు వద్ద స్పీకర్ అయ్యన్న పాత్రుడు 'సృష్టి క్షేత్రం' పేరిట ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన 108 అడుగుల శివపార్వతుల విగ్రహాల నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని కోరుతూ నాతవరం తాండవ ఇరిగేషన్ కార్యాలయం నుండి తాండవ కాలువ వద్ద ఉన్న శివాలయం వరకు పాదయాత్రగా వెళ్లి శివాలయంలో కొబ్బరికాయలు కొట్టి శివుడి విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాతవరం మండల నాయకులు మరియు నియోజకవర్గం నాయకులు. ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గణేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు అని, నర్సీపట్నం సుందరీ కరణ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నం



చేస్తున్నాడు అని, ఇది మంచి పని కాదు అని, హుస్సేన్ సాగర్ లో కూడా బుద్ధుడి విగ్రహం ఉంది అని, విగ్రహాలు ఆవిష్కరణ జరిగిన తర్వాత నర్సీపట్నం టూరిజం డెవలప్మెంట్ కి కూడా దోహదపడుతుంది అని,ఆ విషయం ఇతను మర్చిపోయి నట్టున్నాడు అని, ఆనాడు సరుగుడు వెళ్తూ గుమ్మడిగొండ బ్రిడ్జి దగ్గర ఆగి అక్కడ నల్లకొండమ్మ గుడి నేనున్నానని ఏట్లో కట్టించాడు అని, ఇప్పటికీ సగం సగం పూర్తయిన గుడి అక్కడ అలాగే ఉంది అని, నువ్వు అధికారంలో ఉన్నప్పుడు ఏమేమి చేసావో ఒకసారి గుర్తు చేసుకుంటే మంచిదని మాజీ ఎమ్మెల్యేని ఉద్దేశించి అన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన అనకాపల్లి జిల్లా హాకీ జట్టు

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ఈ నెల 16 17 18 తేదీలలో చిత్తూరులో జరుగు స్టేట్ గవర్నమెంట్ లకు అనకాపల్లి జిల్లా నుండి ఒక జట్టు ఎంపికైనట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కోటార్ నరేష్ తెలిపారు. ఎలమంచిలిలో జరిగిన జూనియర్ విమెన్ హాకీ సెలెక్షన్స్ ట్రయల్స్ కి 25 మంది పాల్గొనగా ఈ సెలెక్షన్స్ ట్రయల్స్ లో 18 మందిని సెలెక్ట్ చేయటం జరిగి ందనీ సెలెక్ట్ అయిన బాలికలు ఈ



నెల 16,17,18 వ తేదీ చిత్తూరు లో జరిగే స్టేట్ హాకీ టోర్నమెంట్ లో జిల్లా హాకీజట్టు పాల్గొంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కోచ్ శెట్టి రమేష్ అసోసియేషన్ సభ్యులు జీ వి రెడ్డి, రాంబాబు, ఎస్ రమేష్, డి మహేష్ పాల్గొన్నారు.

# వాడ వాడల బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పండుగలా జరుపుకున్న బిజెపి శ్రేణులు
- అనకాపల్లిలో ప్లే కార్డ్స్ తో బిజెపి జిందాబాద్ నినాదాలతో భారీ ర్యాలీ
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు, పారిశ్రామికవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అనకాపల్లి పట్టణ, పరిసర ప్రాంతాలలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పండుగలా బిజెపి శ్రేణులు సోమవారం జరుపుకున్నారు. జండా ఆవిష్కరణలు జరిగే ప్రాంతాలను సుందరంగా అలంకరించుకొని ముస్తాబు చేశారు. అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో ముడుపెన్నడూ లేని విధంగా అత్యంత ఘనంగా వాడ వాడల జరగడం గొప్ప విషయం. ప్రధానంగా అనకాపల్లి జిల్లాలో సోమవారం ఉదయం 9 గంటలకు అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో పతాక ఆవిష్కరణ,9:30 గంటలకు వేల్పుల వీధిలో పతాక ఆవిష్కరణ, 10 గంటలకు మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్పేయి విగ్రహానికి పుష్పాంజలి మరియు పతాక ఆవిష్కరణ, 10:15 గంటలకు బైపాస్ రోడ్డు లో ఉన్న ఎంపీ సీఎం రమేష్ క్యాంపు కార్యాలయంలో బిజెపి పతాక ఆవిష్కరణ, 10:30 గంటలకు మార్టూరు గ్రామంలో బిజెపి పతాక ఆవిష్కరణ, 11 గంటలకు చోడవరంలో ప్రముఖ సంఘ సేవకులు,పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) కార్యాలయ ఆవరణలో శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వర



రావు ముఖ్యఅతిథిగా భారీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా బిజెపి పార్టీ జిల్లా కార్యాలయం, స్థానిక ఎంపీ సీఎం రమేష్ క్యాంప్ కార్యాలయం, జాతీయ రహదారి కూడలిలో ఉన్న మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహం వద్ద నిర్వహించిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎచ్చర్ల ఎమ్మెల్యే ఎన్ ఈశ్వరరావు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరయోధుల ఆశయాల మేరకు, ప్రపంచంలో అతి ప్రాచీన భారత్ సంస్కృతిని అనుసరిస్తూ, క్రమశిక్షణ, విలువలకు అధిక ప్రాధాన్యత ఈయడంతో పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం గల నెంబర్ వన్ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. పార్టీ స్థాపకుల ఆలోచనలు, సిద్ధాంతాల ప్రకారం దేశానికి సేవ చేయాలని వారు పిలుపునిచ్చారు. బీజేపీ ముఖ్యంగా జాతీయత, సాంస్కృతిక వారసత్వం, వికాసం ప్రధాన అజెండా ముందుకు వెళుతుందన్నారు. ఉదయాన్నే ఎంవిఆర్ యువసేన మరియు బిజెపి కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. బిజెపి కండువాలు ధరించి, బ్యానర్లు, ప్లే కార్డ్స్, జెండాలు పట్టుకొని బిజెపి జిందాబాద్, మోడీ జి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో హోరెత్తించారు. పట్టణంలో ఎక్కడ చూసినా బిజెపి జండాలు, కాషాయ జెండాలే దర్శనమిచ్చాయి. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పొన్నగంటి అప్పారావు, బొడ్డేడ నాగేశ్వరరావు, ఈర్లే శ్రీరామమూర్తి, ఓరుగంటి నాగమణి, పొలమరశెట్టి నాగేశ్వరరావు, కొణతాల రాజాబాబు, గల్లా రాజేశ్వరరావు,ఉడా రమేష్, కొణతాల అప్పలరాజు, మారిశెట్టి భాస్కరరావు, పలక రవి, కర్రి రామకృష్ణ, నర్సింగ్ యాదవ్, అనురాధ, గేదెల స్వరూప్, బొడ్డేడ భాస్కరరావు, జి భానుమతి, గైపూరి రాజు, కార్యకర్తలు, అభిమానులు, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** ప్రజా దర్బార్లో వచ్చిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్లో ప్రజలు విన్నవించిన పలు వినతులను ఆయన స్వీకరించారు. ఇళ్ల స్థలాలు, ఇల్లు, పెన్షన్లు, సీఎం రిలీఫ్ ఫండ్స్, ఉద్యోగాలు, భూ సమస్యలు వంటి సమస్యలపై ప్రజలు వినతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ప్రతి వినతిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మరి కొన్ని సమస్యలను ఆయా శాఖల అధికారులతో తక్షణమే మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలధార కార్యక్రమానికి శ్రీకారం

**- నీటి భద్రతకు సాగునీటి సంఘాలే భరోసా : జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** జిల్లాలో నీటి వనరుల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార – 100 రోజుల కార్యక్రమం కు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, స్థానిక నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శ్రీకారం చుట్టారు. భోగాపురం మండలం, చెరువు కొమ్ము గొల్లపేట గ్రామంలోని రాజు చెరువు వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో నీటి భద్రతను సాధించాలంటే సాగునీటి సంఘాలు కీలక పాత్ర పోషించాలన్నారు. చెరువుల మరమ్మ త్తులు, రీస్టోరేషన్, బండ్ స్ట్రెంథనింగ్ వంటి పనులను శాస్త్రీయంగా చేపట్టడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చున్నారు. ఈనెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లాలో చేపట్టవలసిన పనులను ప్రాధా న్యత క్రమంలో గుర్తించి అమలు చేయాలని అధికారు లను ఆదేశించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, జలధార కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని, చెరువులు పునరుద్ధరిం చబడితే భూగర్భ జలాల స్థాయి పెరిగి వ్యవసాయానికి బలం చేకూరుతుందని తెలిపారు. ప్రజలు, సాగునీటి సంఘాలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రభుత్వం చేపట్టిన చర్యలను విజయ వంతం చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కర్రో తు బంగారు రాజు, నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్ కె ఎస్ స్వర్ణ కుమార్, నీటి సంఘాల అధ్యక్షులు వరబుల గిరి, ఇరిగేషన్ శాఖ ఈఈ ఎంవి రమణ, డీఈఈ ఏం గోవిందరావు, ఎంపీడీవో, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అరకులోయ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అరకులోయ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజుజిల్లాఅరకులోయ మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ ( బిజెపి)ఆవిర్భావ దినోత్సవంఘనంగానిర్వహించారు. బిజెపి కార్యకర్తలు పాల్గొని బిజెపి జెండా ఆవిష్కరణ చేసి ఉత్సాహం తో స్వీట్స్, చాకోలెట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి కార్యదర్శిరామచంద్ర మరియు దేవా దాసులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 46 సంవత్సరాలనుండి దేశం, దేశ ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తూ ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ గా బిజెపి అవతరించ్చిందన్నారు. వికసిత్ భారత్ గా మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసే విదంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం గిరిజనులకు దేశ అత్యున్నత పదవితో పాటు గిరిజన ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషిచేస్తుం దన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డోంబు నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ బలరాం, మండల అధ్యక్షులు మురళి, సీనియర్ నాయకులు మూర్తి, రమేష్, బలరాం, జైరాం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం



**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** భారతీయ జనతా పార్టీ 47వ ఆయుర్భావ దినోత్సవాన్ని సోమవారం నాడు ఎలమంచిలి పట్నంలో తులసి నగర్ భూలోకమాంబా గుడి వద్ద జాతీయ కౌన్సిల్ మెంబర్ పిల్లా రమాకుమారి బిజెపి జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమా కుమారి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే భారతీయ జనతా పార్టీ పరిపాలన విధానాన్ని మార్పులు చేస్తూ దేశాభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందని, ఇటువంటి పార్టీను ప్రతి రాష్ట్రంలోనూ అధికారంలో తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శివ, పప్పు ఈశ్వరరావు, పిట్ట దాసు, నక్క శివ శంకర్, మల్ల కొండబాబు, పందురీ హరినాథ్, కర్రీ జానకిరామ్, అత్తిలి నూకరాజు, రాజాన సత్యనారాయణ,ఆడారి పూరి జగన్నాథం,సుందరపు బాబ్జి, బేగం, పిల్ల స్వామి, సత్తిబాబు , సిద్దిళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** ఐ.పి.ఎల్. క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బెట్టింగు రాయుళ్ళును, ఆన్లైను, ఆఫ్ లైను బెట్టింగు ముఠాలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు. బెట్టింగు లకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకు ంటున్న యువతను సన్మార్గంలో పెట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, మొబైల్ ఫోన్లలో బెట్టింగు యాప్ లు నిక్షిప్తమై ఉంటే వాటిని తొలగించి, యువతకు కౌన్సిలింగు నిర్వహించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ ఐపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా యువత క్రికెట్ బెట్టింగులకు పాల్పడి పెద్ద మొత్తంలో డబ్బు లు నష్టపోవడంతోపాటు, వారి చదువులను నిర్లక్ష్యం చేస్తూ విలువైన సమయాన్ని కోల్పోతూ, యువత లక్ష్యాలకు దూరమవు తున్నారన్నారు. క్రికెట్ బెట్టింగులను నియంత్రించేందుకు పోలీసు అధికారులు తమ స్టేషను పరిధిలోని లాడ్జిలు, హాస్టల్స్, విద్యార్థులు, యువత ఎక్కువగా గుమిగూడే కళాశాలలు, శివారు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. తనిఖీలు సమయంలో యువత మొబైల్ ఫోన్లను తనిఖీ చేయాలని, మొబైల్స్ ఫోన్లలో బెట్టింగు యాప్స్ నిక్షిప్తమై ఉంటే వాటిని తొలగిం చాలన్నారు. బెట్టింగులకు పాల్పడడం వలన కలిగే అనర్ధాలను యువతకు వివరిం చాలన్నారు. బెట్టింగులకు పాల్పడటం వలన ఆర్థికంగా నష్ట పోవడమే కాకుండా విద్యాభ్యానం దెబ్బతింటుందన్న విషయం పట్ల యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో యువత బెట్టింగు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ, డబ్బులను తిరిగి పొందేందుకు అనధికార లోన్ యాప్ లను ఆశ్రయిస్తున్నారన్నారు. లోన్ యాప్ ద్వారా రుణాలు తీసుకొని, వాటిని తిరిగి చెల్లించలేక మానసిక ఒత్తిడికి గురవుతూ, దురదృష్టవసాత్తు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల సూచనలు పాటిస్తూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మంచి లక్ష్యాలతో ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆన్ లైను క్రికెట్ బెట్టింగు యాప్ తో డబ్బులు సంపాదించడం సాధ్యం కాదని, యాప్ తయారీదార్లు డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతోనే యాప్ లను రూపొందించి, యువతను ఆకర్షిస్తారన్నారు. క్రికెట్ బెట్టింగులకు పాల్పడి, పోలీసులకు పట్టుబడి, పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైతే, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉండదన్న వాస్తవాన్ని యువత గుర్తించాలన్నారు. కావున, జీవితాలను నాశనం చేసే ఆన్ లైను/ఆఫ్ లైను బెట్టింగుల జోలికి పోవద్దని ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగును తీవ్రమైన నేరంగా పరిగణించి, నిఘా వ్యవస్థను బలోపేతం చేసి, సమాచారం సేకరించి, ఆకస్మిక దాడులు నిర్వహించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అవసరమైతే సిసి కెమెరాల ఫుటేజ్ లను పరిశీలించాలని, డ్రోన్స్ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇందుకోసం విరివిగా వినియోగించాలన్నారు. క్రికెట్ బెట్టింగులకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసు అధికారులకు అందించాలని ప్రజలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు.

## ప్రజా ఫిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కరించాలి

**- జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర రెడ్డి, ఐపీఎస్**
**- ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో 61 వినతులు స్వీకరణ**



**శ్రీకాకుళం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో చట్ట పరిధిలో పరిష్కరించాలి అని అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధితుల కు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశించారు .సోమ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ మొత్తం 61 మంది ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వాటిని సమగ్రంగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.స్వీకరించిన అర్జీలు మరియు వివరాలను జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి,చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ సూచించారు. ఈ క్రమంలో ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత కాలంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు.మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు 61 కాగా, వాటిలో కుటుంబ సమస్యలు, మోసపూరిత కేసులు, ఆస్తి వివాదాలు, సివిల్ , సైబర్ , ఇతర అంశాలకు సంబంధించినవి ఉన్నాయి.

**బీజేపీ సీనియర్ నాయకులు చొక్కాకులు వెంకటరావు ఆధ్వర్యంలో**

## అంతకాపల్లి లో బిజెపి 46 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవము



**సబ్బవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొంది 3 వ సారి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి ను ప్రధాన మంత్రి చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ కే దక్కుతుందని పెందుర్తి నియోజక వర్గం బిజెపి సీనియర్ నేత చొక్కాకుల వెంకటరావు అన్నారు. మన ఊరు బి మన జెండా " కార్య క్రమంలో భాగంగా సోమవారం ఆయన సొంత గ్రామం అంతకాపల్లిలో 46 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 20 రాష్ట్రాల్లో అధికారంలో కి. రావటంతో పాటు మరో సారి ప్రధాని నరేంద్ర మోడీ నీ ఎన్నుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో మారూ మూల గ్రామాల నుంచి జాతీయ రహదారుల వరకు రోడ్లు నిర్మిస్తున్న ప్రభుత్వం గా పేరు తెచ్చుకోవటం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా 150 మంది నీ కండువాలు కప్పి బిజెపి లో చేర్చుకున్నట్లు వెంకట రావు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా ఏర్పాట్లు చేసిన నా సోదరుడు ఎంపీటీసీ చొక్కాకుల గోవింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు అనకాపల్లి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు శరగడం శంకరరావు మాట్లాడుతూ, సమాజం లో అన్ని వర్గాల ప్రజలు కు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న గా ఘనత బిజెపి కే దక్కుతుందన్నారు.

ఈ నెల 7 వ తేదీ న పెద యాతపాలెంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి ఎం రమేష్ ముఖ్య అతిథిగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతకపల్లి ఎంపిటీసీ సభ్యులు చొక్కకుల గోవింద్ లు సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ మా అన్నయ్య వెంకటరావు సహకారంతో పార్టీని ఎంతో బలోపేతం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గొర్లి రామునాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గొంప నరసింగరావు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గొ టివాడ సామ్రాట్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మండల చక్రవర్తి స్వామి, అప్పల కొండ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని శివాలయాలలో విశేష పూజలు

**- ప్రపంచ స్థాయి పుణ్యక్షేత్రంగా నర్సీపట్నం పెద్ద చెరువు**
**- దేవుడి పనులను అడ్డుకోవడం దుర్మార్గం : నర్సీపట్నం జడ్పీటీసీ సుకల రమణమ్మ**



**నర్సీపట్నం రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** నర్సీపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఆటంకాలు తొలగాలని ఆకాంక్షిస్తూ చెట్టుపల్లిలోని శ్రీ ఐశ్వర్యాంబికా సమేత అనంతేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ సుకల రమణమ్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, మహారుద్రాభిషే కాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. గౌరవ స్పీకర్ నర్సీపట్నం పెద్ద చెరువులో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 108 అడుగుల శివపార్వతుల సృష్టి క్షేత్రం నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగాలని ఈ సందర్భంగా స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సుకల రమణమ్మ మాట్లాడుతూ.. నర్సీపట్నం పెద్ద చెరువును ఒక పర్యాటక కేంద్రంగా, మహా పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు గౌరవ స్పీకర్ ఎంతో పకడ్బందీగా ఈ పనులను చేపట్టారని కొనియాడారు. బలిఘట్టానికి ఉన్న పేరు ప్రఖ్యాతల తరహాలోనే నర్సీపట్నం పెద్ద చెరువు కూడా ప్రపంచంలోనే అరుదైన పుణ్యక్షేత్రంగా నిలవబోతోందని ఆమె పేర్కొన్నారు. అయితే, ఈ బృహత్తర కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆమె మండిపడ్డారు. దేవుడి కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం నాశనానికి నాంది అని అన్నారు., చేతనైతే మంచి పనులకు సహకరించాలని అన్నారు. దేవుడి కార్యక్రమాలకు ఎవరూ ఆటంకం కలిగించవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. మరో ఏడాది కాలంలోనే సృష్టి క్షేత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా జరుపుకోబోతున్నామని, అప్పటివరకు ఎటువంటి విఘ్నాలు కలగకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండలం టీడీపీ అధ్యక్షుడు అప్పలనాయుడు, చెట్టుపల్లి టీడీపీ కార్యకర్తలు, యువ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజం లో ఆరోగ్యకరమైన మార్పుకు క్రీడలు దోహదం

**- మై భారత్ డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరరావు**



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** సమాజంలో ఆరోగ్యకరమైన మార్పు రావాలంటే క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ 'మై భారత్ డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక జార్జ్ క్లబ్ ప్రాంగణంలో రామచంద్రా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత శరగడం మహాలక్ష్మి జయంతి ని పురస్కరించుకుని రెండు రోజులుగా జరిగిన షటిల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, జిమ్ ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.ముఖ్యఅతిథి మహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 'మై భారత' పోర్టల్ ద్వారా యువతలోని నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేస్తోందని వివరించారు. క్రీడా స్ఫూర్తి అనేది కేవలం ఆటలకే పరిమితం కాకుండా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తోడ్పడుతుందని చెప్పారు. జిమ్ వంటి విభాగాల్లో యువత చూపుతున్న ఆసక్తి వారి శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో కూడా ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తుందని గుర్తు చేశారు. క్రమశిక్షణ, అంకితభావం అనేవి క్రీడల ద్వారా అలవడే గొప్ప లక్షణాలని ఆయన ఉద్ఘాటించారు. జార్జి క్లబ్ అధ్యక్షులు బి.ఎస్.ఎం.కె. జోగినాయుడు మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడలను తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విజేతలకు మహేశ్వరరావు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ సాధారణంగా ఎవరైనా తమకు ప్రియమైన వారి జ్ఞాపకార్థం అన్నదానాలు లేదా పూజలు చేస్తుంటారు. కానీ, సమాజానికి ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చే క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా శ్రీరామచంద్రమూర్తి కొత్త ఒరవడిని సృష్టించారన్నారు. పోటీల నిర్వహకులు, సభాధ్యక్షులు దాడి ఈశ్వరరావు మాట్లాడుతూ యువతలో మరియు క్రీడాభిమానులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ కె.విష్ణుమూర్తి, జార్జి క్లబ్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు కొల్లి శ్రీనివాస్, మళ్ల చంద్రశేఖర్, చవితిన నర్సింగరావు, దాడి బుజ్జి, దిబ్బవీధి క్రీడా సంఘం అధ్యక్షులు ఎల్లపు గోవింద, నేషనల్ వాలీబాల్ రిఫరీ బీశెట్టి శ్రీనివాసరావు, ఆడారి హరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌనిక మృతిపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి : పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతి




**కంచరపాలెం,ఏప్రిల్ 06 (మనసులో మాట) :** నేవీ ఉద్యోగి రవీంద్ర చేతిలో దారుణ హత్యకు గురైన దళిత మహిళ పోలిపల్లి మౌనిక ఘటనపై జ్యూడిషియల్ విచారణ జరిపించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మీ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బాధితులు, మహిళా, ప్రజా, దళిత సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దర్యాప్తు అధికారి అయిన ఏసిపి మీడియా సమా వేశంలో నిందితునికి నేరచరిత్ర లేదని, మర్డర్ చేశాక ఏమి చేయాలో తెలియక శవాన్ని ముక్కలు చేశాడని, నిందితుడిని వెనక వేసుకుని వస్తున్నారని మండి పడ్డారు. మహిళల హత్య కేసుల్లో పోలీ సులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఉదాహరణగా అయేషా మీరా కేసును ఉదాహరణ గా చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జ్యూడి షల్ విచారణ త్వరిత గతిన నిర్వహించి నిందితునికి కఠిన శిక్ష పడేలా చూసి, బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆమె హెచ్చరించారు. సీనియర్ అడ్వకేట్ పీవీ గిరిధర్ మాట్లాడుతూ మీడియాలో పోలీసులు పద్ధతిగా మాట్లాడితే బాగుం టుందన్నారు. పోలీస్ శాఖ హత్య కేసుల్లో ప్రొసీజర్ పద్ధతులను స్కిప్ చేస్తున్నారని, దీనివలన నిందితులు తప్పించు కుంటున్నారు అన్నారు. నేరం గురించి కొంత సమాచారం మాత్రమే ఇవ్వాలని, పోలీసులే కేసులను డిసైడ్ చేయడం, ఎన్కౌంటర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాపర్ ఇన్వెస్టిగేషన్ పోలీసులు చేయకపోవడం వలన నిందితులు పెట్రేగిపోతున్నారని తెలిపారు. మర్డర్ కు గురైన బాధితురాలు దళిత కావడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబల్యూ అధ్యక్షులు కే వనజాక్షి, ఐద్వా నేతలు వై సత్యవతి జిపి మణి, మౌనిక తండ్రి వేణుగోపాల్, న్యాయవాదులు సయ్యద్ ఆయేషా సిద్దిక, యు మహేష్, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ పోస్టర్ ఆవిష్కరించిన డిఇఓ



**ఎన్. రాయవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ఈనెల 8వ తేదీ నుండి పిఅర్టీయు ఎస్. రాయవరం శాఖ అధ్వర్యంలో నిర్వహించినున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ పోస్టరును జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు సోమవారం అవిష్కరించారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విద్యాశాఖ అధికారి నాయుడు సూచించారు. పిఅర్టియు ఎస్ రాయవరం ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వారి ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను అడ్డురోడ్డులోని ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించనున్నట్లు పిఅర్టీయు మండలశాఖ అధ్యక్షుడు బాలప్రభు కుమార్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలునుండి 5 గంటలవరకు కోచింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో పిఅర్ టి యు నాయుకులు సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హుకుంపేటలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**హుకుంపేట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండలంలో భారతీయ జనతా పార్టీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా హుకుంపేటలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుకుంపేట మండల అధ్యక్షులు, ఎంపీటీసీ సాంబే బాలకృష్ణ అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, బీజేపీ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి, సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ వంతాల గాసన్న మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. సంక్షేమం, పారదర్శక పాలనలో బీజేపీ ప్రత్యేకత ఉందని చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్యరాజు, యువమోర్చా అధ్యక్షుడు పాంగి రామచంద్రమూర్తి తదితరులు మాట్లాడుతూ, యువత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని బీజేపీని మరింత బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి బాలన్న, పాంగి గణేష్, బోయిన సింహాచలం, వెన్నెల సింహాద్రి, బద్నాయిని అప్పన్న, పాంగి రాజారావు, బోయపల్లి మచ్చరాజు, తాపుల అప్పలకొండ బాబు, ధనసాని రామలింగం, కోర్ర ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 2,500 ఎకరాలతో ల్యాండ్ బ్యాంక్



**కోటవురట్ల , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోటవురట్ల మండలంలో 2,500 ఎకరాలతో ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ తిరుమల బాబు సోమవారం తెలిపారు. కోడవటిపూడి, చినబొడ్డేపల్లి గ్రామాల పరిధిలో ల్యాండ్ బ్యాంక్ కోసం భూసేకరణ చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారన్నారు. మరో 10 రోజుల్లో సర్వే పూర్తవుతుందన్నారు.కాగా ముందు రక్షణ పరిశోధన సంస్థకు చెందిన కార్యాలయంవస్తుందని భావించారు. అయితే ఆయా గ్రామాల ప్రజలు రక్షణ పరి శోధన సంస్థ ఇక్కడికి వస్తే తాము అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హోంమంత్రికి మొరపెట్టుకున్నారు. దీంతో ఆ సంస్థ వచ్చే అవకాశాలు లేవు ఒక పరిశ్రమ వచ్చే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు

## నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యతపై అవగాహన సదస్సు



**అరకులోయ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అరకులోయ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్. దొన్ను దొర, మండల ప్రెసిడెంట్ ఎల్. మహాదేవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యు యు ఏ) సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి రాబోయే 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సుదీర్ఘంగా చర్చించారు. సాగునీటి వనరుల సంరక్షణ, కాలువల పూడికతీత మరియు ఆయకట్టు రైతులకు నీటి సరఫరా క్రమబద్ధీకరణలో సంఘాలబాధ్యతను వివరించారు. ఈ సమావేశంలో ఎం.పి.డి.ఓ ఎ. లవరాజు, జలవనరుల శాఖ డి.ఈ.ఈ ఎస్. జనార్దన, వివిధ శాఖకుచెందినమండలఅధికారులు మరియు సాగునీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లాలో 'కన్స్యూమర్ క్లినిక్' ఒక ఆదర్శవంతమైన అడుగు!

**- రాష్ట్రంలోనే ప్రథమంగా..కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి వినూత్న ఆలోచన**




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** పరిపాలనలో మానవీయ కోణాన్ని ఆవిష్కరిస్తూ, సామాన్య పౌరుడి హక్కులకు భరోసా కల్పించడంలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచింది. ఒక వస్తువును కొనుగోలు చేసినా లేదా ఒక సేవను పొందినా, అందులో మోసపోయిన సామాన్యుడికి తక్షణమే న్యాయం అందించాలనే గొప్ప సంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పార్వతీపురం మన్యం జిల్లాలో 'కన్స్యూమర్ క్లినిక్' ఏర్పాటు చేయబడింది. సోమవారం జిల్లా కలెక్టరేట్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ..ఈ వినూత్న కేంద్రాన్ని ప్రారంభించి, జిల్లా ప్రజల హక్కుల పరిరక్షణలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు.

### సామాన్యుడికి రక్షణ

సాధారణంగా వినియోగదారుల సమస్యలు అంటే సంక్లిష్టమైన చట్టాలు, కోర్టుల చుట్టూ తిరగడం అనే భయం ప్రజల్లో ఉంటుంది. అయితే, ఆ అపోహను తొలగించి, బాధితులకు ప్రభుత్వమే అండగా ఉండాలనేది కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి ప్రధాన ఉద్దేశ్యం. ఆయన వ్యక్తిగత చొరవ మరియు ప్రత్యేక ఆసక్తితో రూపుదిద్దుకున్న ఈ 'కన్స్యూమర్ క్లినిక్', రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు కూడా ఒక రోల్ మోడల్‌గా నిలవబోతోంది. "వినియోగదారుల హక్కుల పరిరక్షణ మరియు వారిలో చైతన్యం కల్పించడమే మా లక్ష్యం" అని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రకటించడం, జిల్లా వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇచ్చింది.

### గ్రామ స్థాయి నుంచి మండలం స్థాయి వరకు

ఈ క్లినిక్ కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా, ప్రతి మండలం మరియు గ్రామ స్థాయి వరకు విస్తరించనుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసి, వాటిని మరింత బలోపేతం చేయనున్నారు. నకిలీ వస్తువులు, నాణ్యత లేని సేవలు, మరియు అధిక ధరల బారిన పడి నష్టపోయిన వినియోగదారులకు ఈ క్లినిక్ ఒక పరిష్కార వేదికగా మారుతుంది. క్లిష్టమైన సమస్యలు ఎదురైనప్పుడు, బాధితులకు అవసరమైన న్యాయ సలహాలు అందించడంతో పాటు, వారి తరపున వినియోగదారుల ఫోరమ్‌లో పోరాడేందుకు కూడా ఈ క్లినిక్ అండగా నిలుస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

### మీ చెంతకే.. సేవలు..

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారానే మోసాలను అరికట్టగలమని పేర్కొన్నారు. డి.సి.ఐ.సి ఇంచార్జ్ పి. నాగమణి మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం ఇంతటి గొప్ప సేవలను ప్రజల వద్దకే తీసుకువచ్చిందని, దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ చారిత్రాత్మక ప్రారంభోత్సవంలో జనరల్ సెక్రెటరీ దీప్తి, వైస్ చైర్మన్ టి. జోగారావు, జాయింట్ సెక్రెటరీ ఆర్. ఊర్మిళ, సభ్యులు కే. గౌరమ్మ, శ్రీహరి, టీ. ప్రభాకర్ రావు, వి. రంగారావు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### పార్వతీపురం మన్యం జిల్లా చైతన్యానికి మారుపేరు

కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల సామాన్య ప్రజల నుంచి, మేధావుల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది. రాష్ట్రంలోనే తొలిసారిగా ఇటువంటి వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా, పార్వతీపురం మన్యం జిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేసింది. ఇకపై ఈ జిల్లాలో వినియోగదారుడు ఎక్కడా మోసపోకుండా, సగర్వంగా తన హక్కులను పొందే అవకాశం కలిగింది. ఈ 'కన్స్యూమర్ క్లినిక్' కేవలం ఒక కార్యాలయం కాదు, ఇది బాధితుల పక్షాన నిలబడే ఒక గొప్ప ఆయుధం.

## కోణం పంచాయతీ కి రీ సర్వే ప్రారంభం చేయాలి : గిరిజన సంఘం డిమాండ్



**చీడికాడ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండలంలో కోణం పంచాయతీలో 16 గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలందరూ వాళ్ళ తాత తండ్రి నుండి భూముల్లో సాగు చేసుకుని జీవన ఉపాధి సాగించుకుంటున్నారని గిరిజన సంఘం మండల నాయకులు ఆర్ దేముడు నాయుడు అన్నారు చీడికాడ తహసిల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులు సోమవారం ఆందోళన చేశారు ఈ సందర్భంగా దేముడు నాయుడు మాట్లాడుతూ వీళ్లు తాత తండ్రి నుండి ఈ భూములు సాగు చేసుకుని వాళ్ళ పిల్లలు వాళ్ళు పిల్లలు వాళ్ళ తాతలు ముత్తాతలు బతికామని ఈ భూములు సర్వే చేసి మా పేర్లు అడంగల్ లో నమోదు చేసి మాకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు మారిన కోణం పంచాయతీలో ఉన్న ప్రజల బతుకు మారలేదని ఇప్పటికైనా మా బతుకు మారేలా ప్రభుత్వం గుర్తించి రీ సర్వే చేసి మా అందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాము చీడికాడ మండలంలో 23 పంచాయతీలు గాను 21 పంచాయతీ రి సర్వేలు జరిపేశారు కేవలం మా కోణం పంచాయతీ మాత్రమే రీ సర్వే చేయడం లేదు గత గవర్నమెంట్లో సర్వే చేస్తామని చెప్పి పుణ్యకాలం పూర్తయిపోయింది అని ఆరోపించారు ఈ గవర్నమెంట్ లో మా అందరికీ న్యాయం జరిగేలా సర్వే చేసి పట్టాలు మాకు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ ఏ రాంబాబు టిడిపి ఎస్టిఎల్ కమిటీ చైర్మన్ టి కృష్ణారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సిహెచ్ భీమి నాయుడు నూకాలమ్మ రాజలక్ష్మి అప్పలకొండమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూములను కాపాడాలి : పిజిఆర్ఎస్ లో వినతి పత్రం



**కంచరపాలెం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** జోడుగుళ్లపాలెం గ్రామం, సర్వే నం.147/3లో 22ఏ లోని ప్రభుత్వ భూము లను కాపాడాలని వైసీపీ పార్టీ తూర్పు నియోజ కవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నూకరాజు అను వ్యక్తి జోడుగుళ్లపాలెం గ్రామం, సర్వే నం.147/3లో 22ఏ జాబితాలో ఉన్న 84సెంట్లు ఖాళీ స్థలమును కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నూకరాజు తన కుటుంబ సభ్యుల పేరుతో పేరుతో సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా జీవో నెంబర్ 30 కింద భూమిని రెగ్యులరైజ్ చేయించుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.సదరు భూమి రెగ్యులర్ చేయకుండా ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్ ఉమ్మడి జ్యోతి, ఉమ్మడి దాసు, గ్రామస్తులు ఉన్నారు.

## నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యతపై అవగాహన సదస్సు

**అరకులోయ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అరకులోయ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్. దొన్ను దొర, మండల ప్రెసిడెంట్ ఎల్. మహాదేవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాగునీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యు యు ఏ) సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి రాబోయే 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై సుదీర్ఘంగా చర్చించారు. సాగునీటి వనరుల సంరక్షణ, కాలువల పూడికతీత మరియు ఆయకట్టు రైతులకు నీటి సరఫరా క్రమబద్ధీకరణలో సంఘాలబాధ్యతనువివరించారు.?ఈ సమావేశంలో ఎం.పి.డి.ఓ ఎ. లవరాజు, జలవనరుల శాఖ డి.ఈ.ఈ ఎస్. జనార్దన, వివిధ శాఖకుచెందినమండలఅధికారులు మరియు సాగునీటి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెదబయలు ప్రధాన రహదారి అధ్వానం..మురుగు కాలువ తొలగింపుతో అవస్థలు



**పెదబయలు , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గోతులతో అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొం టున్నారు. గతంలో ఉన్న డ్రైనేజీని రోడ్డు వెడల్పు చేసే సమయంలో కాలువను మూసివేశారు. ప్రస్తుతం రహదారికి ఇరువైపులా సరైన డ్రైనేజీ కాలువలు లేక చిన్నపాటి వర్షానికే వరద నీరు పోటెత్తి రహదారి చెరువును తలపిస్తోంది. స్థానిక మాంసం దకాణాల సముదాయం పరిసరాల్లో పరిస్థితి మ రింత అధ్వానంగా ఉంది. ఇళ్లలోని నుంచి వాడుక నీరు వర్షపు నీటితో కలిసి రోడ్డుమీద నిలిచిపోవడంతో భారీ గుంతలు పడ్డా యి. ఇటీవల రోజూ వర్షం పడుతోంది. దీంతో వాహనదారులు, స్థా నికుల అవస్థలు వర్ణనాతీతం. గుంతల్లో నిలిచిపోయిన నీటితో కొత్తగా ఇటువై పుగా వచ్చే వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. కార్లు, ఆటోలు వంటి ఎత్తు తక్కువ గల వాహనాలు ధ్వంసమవు తున్నాయి. ఈ రోడ్డు క్ర మంగా కోతకు గురై పెద్ద గుంతలుగా మారుతోంది. బురద, మురుగు నీటితో ఈ ప్రాంతంలో దుర్వాసన, దోమల పెరుగుదలకు కారణమవుతోంది. దీని వల్లఆరోగ్యంపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తోనే తమకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. రహదారి విస్తరణ సమయంలో పూడ్చివేసిన స్థానంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయక పోవడం తగదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా, సంబంధిత ఆర్అండ్ బీ అధికారులు స్పం దించి సమ స్యను పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు ముగ్గులు పోటీలు



**గాజువాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని కేంద్రం ప్రకటించిన సందర్భంగా గాజువాక నియోజవర్గ తెలుగు మహిళ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ముగ్గుల పోటీని నిర్వహించారు.గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రారంభంలో నియోజకవర్గంలో తెలుగు మహిళా సోదరీమణులు పోటిలో పాల్గొని అమరావతికి సంఘీభావంగా అద్భుతమైన ముగ్గులు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇప్పటికైనా వైసీపీ నాయకులు జ్ఞానోదయం తెచ్చుకుని రాష్ట్ర రాజధాని అమరావతిని గౌరవించాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పిల్ల చేష్టలు చూసి దేశమంతా నవ్వుకుంటున్నారని విమర్శించారు. మూడు రాజధానులతో వైసిపి పాడిన గ్రామాలను ప్రజలు చెదరించారని అందుకే 11 స్థానాలకు పరిమితం చేసి ప్రతిపక్ష పాత్ర కూడా లేకుండా వైసిపి బుద్ధి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని. జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి సమ్మిడి ఉమా, జనసేన 68 వార్డు ఇన్చార్జ మాకా శాలిని .జిల్లా పార్టీ కార్యదర్శి కనితి సన్యాసమ్మ .గాజువాక మహిళ కార్యదర్శి. గంధం యజ్ఞప్రియ. 69 మహిళా అధ్యక్షురాలు చందు . టిడిపి నాయకులు వార్డ్ అధ్యక్షులు కర్రి దసేంద్ర రట్టి వాసు వాణిజ్య విభాగ అధ్యక్షులు . ఎస్ మురళి మరి అధిక సంఖ్యలో మహిళా సోదర పాల్గొన్నారు.

## "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత



**హుకుంపేట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** "నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత" అనే అంశంపై సోమవారం అడ్డుమండ పంచాయతీ సన్యాసంపాలెం గ్రామంలో మరియు కొట్నాపల్లి పంచాయతీ పెద్దగరువు గ్రామంలో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇరిగేషన్ శాఖ ఎస్ఎంఐ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఎంఐ డీఈ ఎం. రాజేంద్ర కుమార్, విశాఖపట్నం ఎస్ఎంఐ ప్రతినిధి ఎం. రామంజి, హుకుంపేట మండల వ్యవసాయ అధికారి సుధాకర్, టిడిపి మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు, నీటి సంఘాల అధ్యక్షులు కైలాస్ రావు, కిల్లో కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ, నీటి వనరుల పరిరక్షణలో సాగునీటి సంఘాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. రైతులు నీటిని అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కాలువలు మరియు చెక్‌డ్యామ్‌ల సంరక్షణకు గ్రామస్థులు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చెక్‌డ్యామ్‌లు మరియు సాగునీటి వనరులు సక్రమంగా నిర్వహించబడితే భూగర్భ జలాలు పెరుగుతాయని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఈ సమావేశం ద్వారా రైతులకు నీటి పొదుపు, నిర్వహణ పద్ధతులపై స్పష్టమైన అవగాహన కలిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యాంమ్, బాకురు సర్పంచ్ వెంకటరమణ. టిడిపి నాయకులు పాడి బాలన్న, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పి శంకర్, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత"



**హుకుంపేట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** "నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత" అనే అంశంపై సోమవారం అడ్డుమండ పంచాయతీ సన్యాసంపాలెం గ్రామంలో మరియు కొట్నాపల్లి పంచాయతీ పెద్దగరువు గ్రామంలో అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇరిగేషన్ శాఖ ఎస్ఎంఐ డివిజన్ ఆధ్వర్యంలో చేపట్టారు.

### సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఎంఐ డీఈ

ఎం. రాజేంద్ర కుమార్, విశాఖపట్నం ఎస్ఎంఐ ప్రతినిధి ఎం.రామంజి, హుకుంపేట మండల వ్యవసాయ అధికారి సుధాకర్, టిడిపి మండల అధ్యక్షుడు శతక బొంజు బాబు, నీటి సంఘాల అధ్యక్షులు కైలాస్ రావు, కిల్లో కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నీటి వనరుల పరిరక్షణలో సాగునీటి సంఘాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. రైతులు నీటిని అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కాలువలు మరియు చెక్‌డ్యామ్‌ల సంరక్షణకు గ్రామస్థులు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చెక్‌డ్యామ్‌లు మరియు సాగునీటి వనరులు సక్రమంగా నిర్వహించబడితే భూగర్భ జలాలు పెరుగుతాయని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఈ సమావేశం ద్వారా రైతులకు నీటి పొదుపు, నిర్వహణ పద్ధతులపై స్పష్టమైన అవగాహన కలిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యాంమ్, బాకురు సర్పంచ్ వెంకటరమణ. ఎంపీటీసీ సాంబే బాలకృష్ణ, టిడిపి నాయకులు పాడి బాలన్న, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పి శంకర్, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# దేశంలో బలమైన శక్తిగా బీజేపీ

బిజెపి స్థాపనా దినోత్సవం..పాత గాజువాక కూడలిలో కేఎన్ఆర్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ



**గాజువాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** దేశంలో బలమైన శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతోందని బీజేపీ ఏపీ మీడియా ప్యానలిస్ట్,గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు.భాజపా 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.పాత గాజువాక కూడలిలో సీనియర్ కార్యకర్త బాటా శ్రీనివాస్ చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరింపజేసి అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.మిఠాయిలు పంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి ఆలోచనా విధానాలతో పార్టీని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీకి ఎనలేని ఆదరణ లభిస్తోందన్నారు.2029 ఎన్నికల నాటికి మరింతగా పుంజుకుంటుంది అన్నారు.మోదీ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు పేద వర్గాల కళ్ళల్లో ఆనందాన్ని నింపాయని చెప్పారు.అన్ని వార్డుల్లోను జెండాలను ఏర్పాటు చేసి అక్కడే క్యూ ఆర్ కోడ్ స్టిక్కర్లు అంటించామని దానిని మొబైల్ లో స్కాన్ చేస్తే ఆ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, సద్వినియోగం తదితర వివరాలన్నీ తెలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో నాయకులు సోంబాబు, ఎల్లాజీ రావు, రంగనాయకులు, కృష్ణంరాజు ,అనిత,వరలక్ష్మి,పేర్ల అప్పారావు, భువనేశ్వరి ,పేర్ల సత్యారావు, గరికిన పైడిరాజు,మాధవి, ఈశ్వరరావు ,మనోహర్, నాగరాజు ,మహేష్, కృష్ణారెడ్డి, బాబూరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివితేనే భవిష్యత్తు



**చీడికాడ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ప్రభుత్వ పాఠశాలలో చదివితేనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని పాఠశాల ప్రధానోపా ధ్యా యులు సత్యనారాయణ అన్నారు మండలంలో దిబ్బ పాలెం గ్రామంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ హై స్కూలు, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ కార్పురేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివితే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అన్ని విద్యార్థులు పొందవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో హై స్కూలు, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలి

**రోలుగుంట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పూర్తయిన ఎలాంటి అభివృద్ధి చెందలేదని వైయస్సార్ పార్టీ అనకాపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ గొంది సిద్దు రోలుగుంట మండలం బి బి పట్నం గ్రామంలో పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం కక్ష రాజకీయాల తప్ప ప్రజల పట్ల గాని అభివృద్ధిని నోచుకోలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల్లో గ్రాడ్యువేషన్ చేసిన ప్రతి విద్యార్థికి నిరుద్యోగ భృతి నెలకు రూ 3 వేలు 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ 1500 మరెన్నో పథకల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు.అలాగే వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తానని పూర్తిగా వ్యవస్థని రద్దు చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సన్నాహాలు వేగవంతం

- జులై లేదా ఆగష్టు లో ప్రారంభానికి అవకాశం
- జూన్ 2026 సిద్ధతకు 98.74% పురోగతి
- రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మాత్యులు జనార్ధన్ రెడ్డి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** రాష్ట్రంలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభానికి సంబంధించి సన్నాహాలు వేగంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మాత్యులు జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని జూలై 5, 8 లేదా ఆగస్టు 17, 19 తేదీలలో ఏదో ఒక రోజున ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి అపాయింట్మెంట్, ఆ రోజులలో మంచి రోజు చూసి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేసారు. ఆదివారం మంత్రివర్యులు ఎం ఎస్ ఎం ఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలసి భోగాపురం లోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రాయం పనులను పరిశీలించిన అనంతరం పాత్రికేయ సమావేశం లో మంత్రి మాట్లాడారు. 2014లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినప్పటికీ, గత ప్రభుత్వ కాలంలో పనులు మందగించాయని విమర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా సమీక్షించి సమస్యలను పరిష్కరించడంతో పనులు వేగవంతమయ్యాయని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి క్రెడిట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేసారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు సుమారు 97 శాతం పూర్తయ్యాయని ఎర్త్ రన్‌వే పనులు 100% పూర్తయ్యాయని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ATC) 95% పూర్తయ్యాయని మంత్రి వివరించారు. ఈ విమానాశ్రయం 6 మిలియన్ ప్రయాణికుల సామర్థ్యంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా GMR సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి పనులు కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన కనెక్టివిటీ రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే రాష్ట్రంలో మరో 6 కొత్త ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణం చేపడుతున్నామని, శ్రీకాకుళం, నెల్లూరు, పుట్టపర్తి తదితర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి జరుగు తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తరు వాత ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి తోడ్పడటంతో పాటు, విశాఖపట్నం ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయి పర్యాటకులను



ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించనుందన్నారు. జూన్ 2026 నాటికి 98.71 లక్ష్యంగా ప్రణాళిక చేసినప్పటికీ ఇప్పటికే 98.74% పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. ప్రాజెక్ట్‌లో ప్రధాన భాగాల పురోగతిని వివరిస్తూ, ఎర్త్ వర్క్స్, రన్‌వే, టాక్సీవే పనులు 100% పూర్తి, ప్యాసింజర్ టెర్మినల్ బిల్డింగ్ (గ్రూదీ) - 98.76%, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ATC) - 95.75%, అనుబంధ భవనాలు - 93. 54%, మెయిన్ యాక్సెస్ రోడ్ - 90% పూర్తయ్యాయని వివరించారు. అదేవిధంగా, ఆరు మిలియన్ ప్రయాణికులు చెక్-ఇన్ కౌంటర్లు 40, డిజి యాత్ర పాడ్స్ 12, ఇమ్మిగ్రేషన్ కౌంటర్లు 26, రన్‌వే 3,800 మీటర్లు, ఏప్రాన్ 18 విమానాల నిలుపుదల సామర్థ్యం ఏర్పాటు చేశామన్నారు. ట్రంపెట్ ఇంటర్‌చేంజ్ పనులు కొనసాగుతున్నాయన్నారు. విశాఖపట్నం నుండి 7 ప్రాధాన్య రహదారుల అభివృద్ధి పనులు ప్రగతిలో ఉండగా, ఆనందపురం జంక్షన్ వద్ద ఎలివేటెడ్ రోడ్ ఙ్రూ= తయారీ జరుగుతోందని తెలిపారు. బీచ్ రోడ్ కారిడార్ అలైన్‌మెంట్ ఫైనలైజేషన్ పూర్తయిందన్నారు. ఏరోడ్రోమ్ లైసెన్స్, దీజూరూ భద్రతా అనుమతులు ప్రాసెస్‌లో ఉన్నాయని, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ నోటిఫికేషన్లు పొందేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

**భోగాపురం విమానాశ్రయం - కనెక్టివిటీ అభివృద్ధి : ఎంఎస్ఎంఇ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాన్**

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించానని, విమానాశ్రయానికి అనుసంధాన రహదారుల అభివృద్ధిపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలిపారు. విశాఖపట్నం నగరం నుండి విమానాశ్రయానికి సులభ రాకపోకల కోసం చేపడుతున్న రోడ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించామన్నారు. విమానాశ్రయం ప్రారంభానికి అవసరమైన మౌలిక వసతులు మరియు కనెక్టివిటీ పనులను సమయానికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనంగా, కేంద్ర సంస్థల అనుమతులు మరియు ఇతర అవసరమైన క్లియరెన్సులు పొందేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్రకు మణిహారమని అన్నారు. ముఖ్యమంత్రి దూరపు చూపుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి తో పాటు స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం మాధవి, విజయనగరం శాసనసభ్యులు అదితి గజపతి రాజు మరిన్ని వివరాలు తెలిపారు. పాత్రికేయల సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి, ఎయిర్పోర్ట్ ఆథారిటీ ఎండి ప్రవీణ్ ఆదిత్య, మార్కుఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, ఎయిర్పోర్ట్ సి ఇ ఒ అన్వర్ బీర్ సింగ్ కార్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం

మండల బిజెపి అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు ఆధ్వర్యంలో



**మునగపాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** బిజెపి మండల రాష్ట్ర పార్టీ పిలుపువేరకు పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మరియు జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వర రావు ఆదేశాలతో పార్టీ ఆవిర్భావ దినోత్సవ పక్షోత్సవాలు జరుగును. ఇందులో భాగంగా మండల అధ్యక్షులు మళ్ల కాళీశ్వరరావు ఆధ్వర్యంలో మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా కాళీశ్వరరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ ఆరున కీర్తిశేషులు వాజ్పేయి మరియు ఎల్కేఅద్వానీ స్థాపించి అంచెలంచెలుగా ఎదిగి దేశంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించి ఇప్పుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందరికీ చేరాలని ఉద్దేశంతో పరిపాలన సాగుతుందన్నారు. పక్షోత్సవంలో భాగంగా సోమవారం వాడ్రాపల్లి ,తిమ్మరాజుపేట మూలపేట తోటాడ గ్రామాల్లో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వేగి అప్పలనాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పేతకంశెట్టి రాజు నాయుడు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు దొడ్డి సాంబశివరావు, డొక్కా రాజు మరియు కూటమి నాయకులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం చేయాలి

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక విజయ రెసిడెన్సి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం, విపత్తుల బాధితుల సేవలు, సామాజిక సేవలతో దేశ వ్యాప్తంగా మన సంస్థ గుర్తింపు పొందిందన్నారు. మంచి గుర్తింపు పొందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అనకాపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పాటు అయిన కార్యవర్గం మరింత విస్తృతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ చైర్మన్ వై డి రామారావు కోరారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్



సొసైటీ సేవల అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జిల్లా కేంద్రం అనకాపల్లిలో శాశ్వత భవన్ నిర్మాణం చేపట్టే విధంగా కమిటీ కృషి చేయాలని ఆయన కోరారు. అనకాపల్లిలో రక్త నిధి కేంద్రం, ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రంలతో పాటు క్యాన్సర్, తలసీమియా, మూత్రపిండాలు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు, సామాజిక రంగంలో అవసరమైన వారికి సామాజిక సేవలుఅందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా అనకాపల్లి జిల్లా శాఖ పనిచేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులుగా ఉన్న జిల్లా కలెక్టర్ ను సంప్రదిస్తే అన్ని విధాలా సహకరిస్తారన్నారు. అలాగే రాష్ట్ర శాఖతో పాటు సమీపంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న కాకినాడ శాఖ కూడాసహకరిస్తుందన్నారు. నీతి, నిజాయితీలు, నిబద్ధతతో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందించే ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీకి అన్ని విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, సామాజిక సేవకులు అందరూ సహకరిస్తారన్నారు. నూతన కమిటీలో సమర్థులు ఉన్నారని ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా ఉండేటట్లు కృషి చేయాలని రామారావు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా చైర్మన్ డాక్టర్ జి శేషు కుమార్ అధ్యక్షతన జరిగినసమావేశంలో వైస్ చైర్మన్ పప్పల సురేష్, కోశాధికారి పెనుమత్స కృష్ణంరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ గౌరీపతి, కేవీపీఎస్ ప్రకాష్ రావు, బొగ్గారపు సర్వారావు, కే వీరభద్రరావు, కేఎల్ఎన్ కుమార్, సానా త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ వై డి రామారావును జిల్లా కార్యవర్గం ఘనంగా సత్కరించారు.

# సెంట్రల్ పార్క్ వద్ద తొలగించిన నైట్ ఫుడ్ కోర్టును తక్షణం తెరిపించాలి : పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**కంచరపాలెం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** నగరంలోని సెంట్రల్ పార్క్ వద్ద ఆరు నెలల క్రితం తొలగించిన నైట్ ఫుడ్ కోర్టును తక్షణం తెరిపించాలని విశాఖ తోపుడు బండ్లు చిల్లర వర్తకుల కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ఏ సింహాచలం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా సెంట్రల్ పార్కు ఆనుకొని గత పది సంవత్సరాల నుండి నైట్ ఫుడ్ కోర్ట్ నడుస్తుందన్నారు. సుమారు 150 మంది వీధి విక్రయదారులు ఈ ఫుడ్ కోర్ట్ లో వివిధ చిల్లర వ్యాపారాలు చేసుకుంటూ వచ్చే ఆదాయంతో బ్రతుకుతున్నాయని తెలిపారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ మొత్తం దీనిపై ఆధారపడి ఉన్నాయన్నారు. స్ట్రీట్ వెండర్స్ చట్టానికి లోబడి వెండింగ్ కార్డులు కూడా ఇచ్చారని తెలిపారు. చట్ట ప్రకారంగా కొనసాగుతున్న నైట్ ఫుడ్ కోర్టును తొలగించడం వలన ఫుడ్ కోర్ట్ కుటుంబాలు రోడ్డున పడ్డాయిని చెప్పారు. గత ఏడాది సెప్టెంబర్ 19న ఉదయమే ఏ రకమైన సమాచారం లేకుండా ఫుడ్ కోర్టును తొలగించారని, దీనిపై వీధివిక్రయదారులు నిరసన తెలియజేయగా జోన్ 4 జోనల్ కమిషనర్ పది రోజులలో అర్హులను గుర్తించి ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జోనల్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో 97 మందితో అర్హుల లిస్టును కూడా ప్రకటించగా, ఇంకా 31 మంది అర్హులు ఉన్నప్పటికీ వారి పేర్లు లిస్టులో చేర్చలేదని తెలిపారు. నైట్ ఫుడ్ కోర్ట్ తొలగించి ఇప్పటికీ సుమారు 7 నెలలు కావస్తున్న ఫుడ్ కోర్టును ప్రారంభించకపోవడంతో, ఉన్న ఉపాధి కోల్పోవడం వలన ముగ్గురు వీధి విక్రయదారులు చనిపోయారు అన్నారు. దీనిపై ఏడీసీ సత్య వేణికి వివరించి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని, త్వరగా తెరిపించాలని కోరమన్నారు. శంకుస్థాపన చేసినట్టు, గతంలో అక్కడ నైట్ ఫుడ్ కోర్ట్ ఉన్నట్టు రికార్డుల్లో లేవని పేర్కొనడం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. గతంలో ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఉద్యోగిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నియమిస్తే, పేదల చిరు వ్యాపారుల సమస్య పట్ల బాధ్యత ఏముంటుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడు రోజుల్లో ఫుడ్ కోర్ట్ తెరిపించాలని, లేనిపక్షంలో తోపుడు బండ్లు, దుకాణాలు పెట్టి తామే తెరిపిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నేత కే చంద్రశేఖర్, అసోసియేషన్ అధ్యక్షులు కె శ్రీకాంత్, ఎం ప్రసాద్, కార్యదర్శి ఎం.లలిత కుమారి, సభ్యులు దుంగ శ్రీను, బొగ్గు శ్యామ్ ,లక్ష్మీ, ఫుడ్ కోర్టు వ్యాపారులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

- భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమె పరిష్కరించాలి
- పిజిఆర్.ఎస్ కు-131, రెవెన్యూ క్లినిక్ కు 150- అర్జీలు : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1, 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.ఆర్వో., వై. సత్యన్నారాయణ రావు లు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి



అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారు నికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలి పారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించా లని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖ కు సంబంధిం చిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.అర్.ఎస్ లో 131, రెవెన్యూ క్లినిక్ లో 150 అర్జీలు మొత్తం 281 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ ఎస్, ఎన్ఎచ్, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్. సుబ్బలక్ష్మి, మనోరమ, ఐసిడిఎస్ పి డి సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, సి పి ఓ జి. రామారావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా, జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'మీ భూమి – మీ హక్కు : ఉర్రడ గ్రామంలో రైతులకు పట్టాల పంపిణీ"

**హుకుంపేట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండలం తాడిపుట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉర్రడ గ్రామంలో రైతులకు పట్టాదారుల పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సోవేలి సత్యవతి, సూకూరు సెగ్మెంట్ ఎంపీటీసీ కిలగడ సింహాచలం ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమం కింద పట్టాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు భూ హక్కులను



రక్షించే చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫోటోతో పట్టాలను అందించగా, ప్రస్తుతం ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేసి, ప్రభుత్వ రాజముద్రతో పాటు పట్టాదారుల ఫోటోతో పాసుపుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. రైతుల హక్కులు కాపాడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ పొట్టంగి మోహన్ రావు, ఆర్ఐ సీతమ్మ, వీఆర్వో లక్ష్మి, సచివాలయ సర్వేయర్ పట్టబోయిన రవిశంకర్, పీసా ఉపాధ్యక్షులు ఆడేరి రాంబాబు, టీడీపీ నాయకులు సోమేలి లక్ష్మయ్య, వార్డు సభ్యులు సిదారి రాజారావు, మాజీ ఎంపీటీసీ వెన్నెల్ దేవుళ్ళు, మాజీ సర్పంచ్ తూబురు దేవన్ రాజు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

## ఏప్రిల్ 9వ తేదీన జాబ్ మేళా

**- 1960 ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ**

**- డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి**

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** గ్రామీణాభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఏ) మరియు సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైజస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (SEEDAP) వారి ద్వారా వివిధ కంపెనీల నందు ఉపాధి కొరకు 1960 ఉద్యోగ అవకాశాలతో జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పథకసంచాలకులు, శ్రీనివాస్ పాణి ఒక ప్రకటనలో తెలిపారు. తేది 09-04-2026 గురువారం ఉదయం గం 9.00 నుండి స్థానిక టి టి డి సి, మహిళా ప్రాంగణం నందు ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుందని అయన తెలిపారు. అభ్యర్థులకు కావల్సిన అర్హతలు,ఇతర వివరములు, సమాచారము కొరకు డి . తిరుమలరావు 8712495526 మరియు ఎస్. సాయి కిషోర్ -8712495524 ఫోన్ నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియకు హాజరు కాగల అభ్యర్థులు ఆధార్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ మరియు బయెా డేటతో సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**ఉద్యోగాలు వివరాలు**

రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీ, చెన్నై లో 50 ఉద్యోగాలకు బిఇ/బి.టెక్ (మెకానికల్/ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఌ సంబంధిత విభాగాలు/డిప్లొమా డిగ్రీ/ఐటిఐ) చదివిన పురుష అభ్యర్థులు వాల్టాస్, గుమ్మిడిపూండి శ్రీ సిటీ, నెల్లూరు నందు 70 ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి/ఇంటర్/డిగ్రీ డిప్లొమా చదివిన పురుషులు, హెటిరో, హైదరాబాద్ లో 70 ఉద్యోగాలకు బి.ఎస్సీ కెమిస్ట్రీ, ఎమ్.ఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఐ టి ఐ ఫిట్టర్ చదివిన పురుషులు జిఎంఆర్ రాక్సా, హైదరాబాద్ నందు 100 సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలకు పురుష అభ్యర్థులు డెక్కన్ ఫైన్ కెమికల్స్, తుని నందు 150 ఉద్యోగాలకు బి.ఎస్సీ కెమిస్ట్రీ, డిప్లొమా మెకానికల్ (ఫ్రెషర్స్) చదివిన పురుష అభ్యర్థులు సెంట్రల్ ఫార్మసీ, విశాఖపట్నం నందు 20 (10పురుషులు ం10 మహిళలు) ఉద్యోగాలకు ఇంటర్ ఫార్మసిస్ట్ చేసిన అభ్యర్థులు డబ్ల్యూ. ఎన్. ఎస్. (WNS), విశాఖపట్నం నందు 100 ఉద్యోగాలకు డి /బి ఫార్మసీ చేసిన మహిళా/పురుష అభ్యర్థులు కియా వుయంగ్ డి ఎస్ సి హ్మాసేంగ్ (Wooyoung DSC Hmaseung, BISA), బెంగళూరు, చెన్నై లలో 600 ఉద్యోగాలకు (వసతి, భోజనం ఉచితం) ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్, ఎం.టెక్ చదివిన పురుష అభ్యర్థులు బిగ్ బాస్కెట్ (కేఎల్ టెక్నికల్ సర్వీస్) నందు 200 ఉద్యోగాలకు ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ చదివిన స్త్రీ, పురుష అభ్యర్థులు డాజిల్ స్పోర్ట్ స్వేర్ (ప్రై) లిమిటెడ్, హైదరాబాద్ నందు 50 ఉద్యోగాలకు (వసతి, భోజనం ఉచితం, 12 గంటల షిఫ్ట్) 5వ తరగతి, ఎస్ ఎస్ సి చదివి బేసిక్ కుట్టు మెషిన్ అనుభవం కలిగిన స్త్రీ అభ్యర్థులు గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ఇండియా ప్రైవేట్ లిమిటెడ్., హైదరాబాద్ నందు 550 ఉద్యోగాలకు (వసతి, భోజనం ఉచితం) ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్ (మెకానికల్) చదివిన అభ్యర్థులు ఉద్యోగాల ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## షావుకారు నూకరాజు జ్ఞాపకార్థం ఉపాధి శ్రామికులకు మజ్జిగ పంపిణీ

**- మజ్జిగ పంపిణీ చేస్తున్న బాపూజీ గ్రామీణ సంక్షేమ సంఘం అధ్యక్షులు మొల్లేటి వెంకట భోగేశ్వర రావు**



**మునగపాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మండలంలోని పాటి పల్లి లో మొల్లేటి నూకరాజు (షావుకారు) నేటికీ 21వ వర్ధంతి, కావస్తున్న, సందర్భంగా ఆ మహనీయుడు పేరు మీద, అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా, పాటిపల్లి లో మునగపాక, మూలపేట, పాటిపల్లి మంగళ వారి పేట,నేడు ఉపాధి హామీ శ్రామికులు, సుమారుగా, 500 మందికి, చల్లటి మజ్జిగ, బాపూజీ గ్రామీణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మొల్లేటి వెంకట భోగేశ్వర ఆధ్వర్యంలో, ఇవ్వడం జరిగింది. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న భోగేశ్వరరావు ఇటీవల తన పాప జీవన సింధూర పుట్టినరోజు సందర్భంగా ఉపాధికులకు సుమారు వందమందికి భోజనాలు ఏర్పాటు చేశారు. భోగేశ్వరరావు ఏ సందర్భంగా ఆయన, ప్రజల మధ్య మమేకమై, సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో, పి.మూర్తి, కే.లక్ష్మణరావు, ఆర్. అప్పలనాయుడు, ఏ .భాస్కర్ రావు, పి. సన్యాసి రావు,డి. రామచంద్ర రావు, కే. పరశురాంపూర్ణ చంద్రరావు, మెట్స్ అందరూ పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ / రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో సత్ఫలిస్తున్న జిల్లా యంత్రాంగం కృషి

- అర్జీదారుల సంతృప్తి మేరకు వినతుల పరిష్కారం దిశగా చర్యలు
- పరిష్కారంపై అర్జీదారుల్లో పెరుగుతున్న సంతృప్తి
- పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్కు 228 వినతులు
- రెవెన్యుకు సంబంధించిన 89 వినతులు
- పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలి
- జిల్లా కలక్టరు ఎం .రాం సుందరరెడ్డి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06 :** సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రా+=వా) మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్కలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు.

అర్జీదారు నుండి నేరుగా వినతి పత్రం స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎం .రాం సుందరరెడ్డి: జిల్లా కలెక్టర్ ఎం.రాంసుందరరెడ్డి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం వినతుల సంతృప్తికర పరిష్కారం దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వినతులు పరిష్కారం జరుగుతున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కలక్టరేటు పోర్టియో దగ్గరకు జిల్లా కలక్టరు స్వయం వెళ్లి కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడైన సబ్బవరపు పోతురాజు వద్ద వినతి పత్రం స్వీకరించి దివ్యాంగ పెన్షను ను రూ.6,000 నుండి రూ.15,000 మెడికల్ కారణాలపై పెంపు కోసం పెట్టుకున్న ధరఖాస్తును వెంటనే పరిశీలించి పరిష్కారించాలని డిసిహెచ్ / మెడికల్ / విభిన్నా ప్రతిభావంతుల శాఖల అధికారులను జిల్లా కలక్టరు ఆదేశించి తన మానవత్వన్ని నిరూపించుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అర్జీదారులతో నేరుగా జిల్లా కలక్టరు మాట్లాడి వారి వినతులు సంతృప్తికరమైన రీతిలో పరిష్కారమయ్యాయలా చర్యలు చేపడుతున్నారు.

**అర్జీదారులకు వసతుల కల్పన :**

వీటితో పాటు జిల్లా స్థాయిలో ప్రజావినతుల పరిష్కార వేదిక/రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వినతులు అందించడానికి దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి ప్రత్యేక రిసెప్షన్ కౌంటర్లను కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికాది తదితరుల వద్ద వినతులు ఇచ్చేవారు కూర్చొని తమ సమస్యను వివరించేందుకు అవకాశం కల్పిస్తూ కుర్చీలు కూడా ఏర్పాటు చేశారు. విభిన్నప్రతిభావంతులైన వారు వినతులు అందించేందుకు వస్తే వారికి సౌకర్యవంతంగా వుండేందుకు మూడు చక్రాల సైకిళ్ల ద్వారా లోనికి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. అర్జీదారులకు తాగునీరు తదితర వసతులు కూడా కల్పించారు. పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్ వినతులపై ఫోకస్: పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్కు అందిన మొత్తం 228 వినతుల్లో అత్యధికంగా 89 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా కలక్టరు ఎస్ రాంసుందరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను అన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 89, డిఆర్డిఎ-35, పంచాయతీ రాజ్: 28, మున్సిపల్-9, విద్యుత్ శాఖ-5, హౌసింగు-3, డి.సి.హెచ్.ఎస్.-4, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-6, గ్రామ సచివాలయ శాఖ-5, విద్య శాఖ-3, ఇతర శాఖలు-40 వినతులు వచ్చాయి. పి.జి.ఆర్.ఎస్. పై డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పి.జి.ఆర్.ఎస్ పురోగతిపై స్వయంగా సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. పిజిఆర్ఎస్ పై ముఖ్యమంత్రి / సి.ఎస్. ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నందున అధికారులు జాగురతతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. జిల్లా యంత్రాగం జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూకి సంబంధించిన వినతులు, అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు, రైతుల వినతులపై ఆరాతీసి వెను వెంటనే పరిష్కరిస్తున్నందున ప్రజలు ,రైతుల నుండి విశేష స్పందన లభిస్తున్నది. రెవెన్యు వినతులను సత్వరం పరిష్కారిస్తున్నందున ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఇ.మురళి, కళావతి, రాజేశ్వరి, ఎస్. వెంకటేశ్వరరావు, చీపురుపలి, బొబ్బిలి ఆర్.డి.ఓ లు, సిపిఒ బాలాజి, జిల్లా సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ పాణి, హౌసింగు పిడి మురళీధర్, మైక్రో ఇరిగేషను పిడి లక్ష్మీనారాయణ, జెడ్పీ సిఇఒ సత్యనారాయణ, మార్క్ పెడ్ మేనేజరు డి.వెంకటేశ్వరరావు, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణమ్మ, వ్యవసాయ శాఖ జె.డి.రామారావు, డి.ఎం.హెచ్.ఒ. డా.జీవనరాణి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి. సత్యనారాయణ, జిల్లా అధికారులు, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏ ల జీతాలు చెల్లించాలి



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** చిరు ఉద్యోగులకు నెల నెలా జీతాలు ఇవ్వక పోతే ఆ కుటుంబాలు వీధిన పడతాయి. రెవెన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు (విఆర్ఎలు) జీతాలు వెంటనే చెల్లించాలని మన్యం జిల్లా విఆర్ఏ ల సంఘ జిల్లా అధ్యక్షుడు జి. ఈశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా కురుపాం లో ఆయను పత్రిక విలేఖరులతో మాట్లాడతూ జీతాలు అందకపోవడం తో విఆర్ఎల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.

రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో నెలకు రూ.11,000 జీతంతో కుటుంబాన్ని పోషించడం కష్టమైందన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా జీతాలు పెంచకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా, ముఖ్యంగా తెలంగాణలో అమలవుతున్న విధంగా పే స్కేల్ జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా విఆర్ఎలపై నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు వేస్తూ అదనపు పని భారం మోపుతున్నారని, వాటికి ప్రయాణ భత్యాలు కూడా ఇవ్వకపోవడం వల్ల ప్రతి నెలా అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మార్చి నెల జీతాలు విడుదల చేయడంతో పాటు పే స్కేల్ అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా ను జయప్రదం చేయండి : సీఐటీయూ

**అచ్యుతాపురం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమ నాయుడు సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతూ, సిమెంట్ బస్తాకి 50, ఇనుము టన్ను కి 10000 రూపాయలు పెరిగాయి దీంతో పనులు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు వెంటనే పెంచిన నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధి బోర్డు నుండి అమలు కావలసిన ప్రమాద బీమా 5 లక్షలు, కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు రద్దుకు వ్యతిరేకంగా




ఈనెల 7 అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నా జరుగుతుందని ,కార్మికులు పోరాడి 1996 భవన నిర్మాణ సంక్షేమ నిధి చట్టాన్ని సాధించుకున్నారు. ఈ చట్టం ప్రకారం నిర్మాణదారుల నుండి ఒక శాతం కార్మిక సంక్షేమ నిధి చేస్తున్న వసూలు చేసి, 32 రకాల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రమాద బీమా, ప్రసూతి, కార్మికులు పిల్లలకి స్కాలర్షిప్లు, పనిముట్లు గృహ నిర్మాణాలకు రుణ సౌకర్యాలు కల్పించడం దేని ప్రధాన ఉద్దేశం. నేడు కేంద్ర ప్రభుత్వం బిజెపి భవనిర్మాణ కాంక్షేమనిది చట్టాన్ని రద్దుచేసి కార్మికులకు అన్యాయం చేస్తుంది. ఈ చట్టం రద్దుకు రాష్ట్రంలో టిడిపి, వైసిపి ఎంపీలు పార్లమెంట్లో మద్దతు ఇచ్చారన్నారు. కావున ఈ చట్టం పునరుద్ధరణకు, గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాల అమలుకు జరుగుతున్న ఈ ధర్నాను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు రాజన అప్పలనాయుడు, రమేష్, పలపాల రాజు ,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పరాజును తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి : ప్రజా సంఘాల డిమాండ్

**పాడేరు రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజును తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని అల్లూరి జిల్లా ప్రజా సంఘాలు మంగళవారం డిమాండ్ చేశాయి. పాడేరులో పలు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజన మహిళా ఉద్యోగిని వేధింపులకు గురిచేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఉమెన్ వింగ్ నాయకురాలు కాంగ్ చిన్ని, మెడికల్ హెల్త్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నాగరాజు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి సుందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్



తదితరులు మాట్లాడుతూ, గర్సింగి సచివాలయంలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త గుజేలి రాజ్యలక్ష్మిని అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న పుష్పరాజు కులం పేరుతో దూషిస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేశారని ఆరోపించారు. ఈ వేధింపులను తట్టుకోలేక రాజ్యలక్ష్మి ఏప్రిల్ 3న రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి ఆమెను పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై మీడియాల్లో వార్తలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పుష్పరాజు సుమారు 25 సంవత్సరాలుగా అదే ఆసుపత్రిలో పనిచేస్తూ ఇతర ఉద్యోగులను బెదిరిస్తూ, అనుచిత ప్రవర్తన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితుడిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికు 96 దరఖాస్తులు

**రంపచోడవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కా రం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పోలవరం జిల్లా జాయిం ట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్,ఎపిఓ జనరల్ డివిన్వి రమణ,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగ పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ వారం సుమారు 96 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు.వివిధ సమస్యలకు సంబంధిం చిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీ లించి దరఖాస్తుదారుల అర్హతలను బట్టి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంప చోడవరం మండలం పెద్ద గెద్దాడ గ్రామ పంచాయతీలోని సుమారు 100 ఎకరాలకు సాగునీరు అందించే నిమ్మల కాలవ డ్యాంకు మరమ్మతులు చేయించాలని కడవాల ఈశ్వరరావు,ముర్ల గంగిరెడ్డి,ముర్ల చిరంజీవి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం చింతలపూడి పంచాయతీలోని



కొత్తూరు గ్రామంలో గత సంవత్సరంలో పీఎం జన్మన్ ద్వారా వి. లచ్చి రెడ్డికి, కే సుబ్బమ్మకు , కే బుల్లియమ్మకు పివిటిజి లకు గృహాలు మంజూరైన వాటికి బిల్లులు చెల్లించాలని దరఖాస్తు సమర్పించారు.రాజవొమ్మంగి మండలం కొండ లింగంపర్తి గ్రామంలోని కోలగడ్డ రిజర్వాయర్ సూయిస్ నుండి ప్రధాన పంటకాలకు ఖండీలు పూర్చుట చెరువులోని పూడికతీత బాగు చేయించాలని గడుతూరి ముసలి, దబ్బా రాజమోహన్ దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం రామన్నపాలెం పంచాయతీలోని వెలగపల్లి ఆర్ అండర్ఆర్ కాలనీలోని ఆర్ అండ్ ఆర్ పునవాస ఇల్లు మంజూరై నిర్మించుకొనుటకు అకౌంట్లో డబ్బులు జమ చేయాలని పండా సోమన్న దొర దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం చింతలపూడి గ్రామంలో పంట కాలువల ద్వారా వ్యవసాయం చేసుకుంటున్నామని చెక్ డ్యాము ప్రధాన పంటకాలువ మరమ్మత్తులు చేయించాలని అలాగే కొత్తూరు గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని రేవుల బొర్రం రెడ్డి, కత్తుల భూమి రెడ్డి దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ అనూష,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్,డిఎం అండ్ హెచ్ఓపి.సరిత,డిఆర్డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ దాసరి రత్నాకరరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం,ఏడిఏ సావిత్రి,పిఏఓ. ఎల్.రాంబాబు,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్,జిల్లా నైపుణ్యాధికారి గంట సుధాకర్,తాసిల్దార్లు పి.బాలాజీ,వేణుగోపాల్, సిహెచ్ శ్రీనివాసరావు, కరక సత్యనారాయణ, ఏ సత్యనారాయణ, అమ్మాజీ,ఎంపీడీవో ప్రసాద్,బాపన్న దొర, కుమార్,యాదగిరి ఈశ్వరరావు, సాల్మన్ రాజ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.వి రమణ, ఐ శ్రీనివాసరావు, సుబ్బయ్య, సత్యనారాయణ, రవికుమార్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, మల్లికార్జునరావు, సుబ్బారావు,భవాని, వైద్యాధికారీ స్పందన, హాస్పటల్ సూపర్డెంట్ సూర్య ప్రకాష్ రావు, డివిజనల్ సివిల్ సప్లై అధికారి విజయ భాస్కర్,డి ఎల్ పి ఓ రామకృష్ణ,డిప్యూటీ తహసిల్దార్లు రవీంద్రబాబు,స్వామి, సునీత,శ్రీధర్,జిసిసి డిఎం జయశ్రీ, సిడిపివోలు చూచరిత, క్రాంతి కుమారి,శాంతి, ఏడిఏ సావిత్రి,సబ్ రిజిస్టర్ ఉపేంద్ర, పీఎంయు అధికారులు చంద్రకళ,సూపర్డెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రోలుగుంట పిహెచ్‌సీలో కొత్త మెడికల్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జీ.కుమారస్వామి

**రోలుగుంట , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్త మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ జీ. కుమారస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సిబ్బంది ఆయనకు ఆహ్వానం పలికి, స్వాగతించారు. అనంతరం రోలుగుంట పిహెచ్‌సీలో జరుగుతున్న వైద్య సేవలు, ప్రజారోగ్య కార్యక్రమాల పై వివరాలు చెప్పినట్లు సమాచారం క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కొత్త మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, ఎం పి హెచ్ ఈ ఓ లు గోవిందు ,కృష్ణ సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, హెచ్ ఎస్ సాజహన్ తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

# శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం

- అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా
- ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనే భవిష్యత్తు
- గంటా శ్రీనివాసరావు హామీ

**మల్కాపురం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించి పండించిన పంటలే తాను ఆహారం గా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్, ప్లేట్లు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండుగగా ఉంది అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. నివిఖ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు. విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్బవతులకు" కులాకార్" బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి వి ఎం సి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మండపాటి రామరాజు, దేవస్థానం ఇఓ జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగోమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, తదితరులు పాల్గొన్నారు

# లంబసింగి సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం



**చింతపల్లి , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** మన్యపు కాశ్మీరం లంబసింగి పంచాయతీ అభివృద్ధి లో తమదైన ముద్ర వేసిన సర్పంచ్ శాంతి కుమారి, రఘునాథ్ దంపతులను గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ ఘనంగా సత్కరిం చారు. ఇటీవల సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో, గడచిన ఐదేళ్ల కాలంలో వారు అందిం చిన సేవలను గుర్తిస్తూ ఈ గౌరవ వందనం సమర్పి ంచారు. ఈ సందర్భంగా లంబసింగిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జల్లి సుధాకర్ మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్య ఉ ంటూ, గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన శాంతి కుమారి దంపతుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం సర్పంచ్ దంపతులకు ఆయన దుస్సాలువా కప్పి, స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల ఆదరాభిమానాలు పొందడమే అసలైన గౌరవమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావుల నాగమణి, విశాఖ కమిటీ ఉపాధ్యక్షులు రాహుల్, నూకరాజు, సెక్రెటరీ కుర్ర బలరాం పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ సరమండ నాగరాజు, దేపూరి గిరిబాబులతో పాటు పార్టీ నాయకులు తిరుపతి, రమణ, చంటి, ధారబాబు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సర్పంచ్ దంపతులకు అభినందనలు తెలియజేశారు. తమ సేవలను గుర్తించి సన్మానించినందుకు శాంతి కుమారి, రఘునాథ్ దంపతులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత'కు శ్రీకారం





**రంపచోడవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** పోలవరం జిల్లాలో పకృతి నీటి వనరులు కాపాడుకోవడం అదేవిధంగా నీటిని వృధా కాకుండా కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమ సమావేశానికి పోలవరం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ .బొజ్జి రెడ్డి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, శుభం నొక్వాల్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ పోలవరం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే ఉద్దేశంతో 100 రోజుల ప్రోగ్రాం ఈనెల ఆరవ తారీఖు నుండి జులై నెల 14 తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం జిల్లాలో ప్రతి రైతు భూగర్భ జలాలు పెంచే విధంగా ప్రతి రైతు ముందుకు రావాలని ఆయన అన్నారు. జల వనరులను రక్షించుకోవడం నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తులో మానవాళికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. జల వనరులను కాపాడుకొనే విధంగా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో భూగర్భ జలాలు రెండు మూడు మీటర్లు పెంచే విధంగా అందరు కృషి చేయాలని ఆయన అన్నారు. జిల్లాలోని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో సాగునీటి సంఘాలకు సంబంధించిన కమిటీలు ఉంటాయని ఆయన అన్నారు. జిల్లాలోని నీటి కుంటలకు, చెరువులకు కాలువల నుండి, చెరువులకు నీరు వచ్చే విధంగా ఎక్కడికి అక్కడ మరమ్మతులకు సంబంధించిన నివేదికలు తయారుచేసి సమర్పించిన ఎడల నిబంధనల ప్రకారం మరమ్మతులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సాగునీటి సంఘానికి సంబంధించిన మరమ్మత్తులు లైన్ శాఖల ద్వారా వంద రోజులలో ప్రభుత్వ నిబంధన ప్రకారం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సాగునీటి సంఘాలకు సంబంధించిన మరమత్తు పనులకు వాటర్ బడ్జెట్ ద్వారా ప్రతిపాదన తయారు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో చెరువులు కాలువలు తదితరవి కమిటీలు గుర్తించిన వాటిని గ్రామ స్థాయిలో పంచాయతీల ద్వారా తీర్మానాలు చేసి నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో పీడర్ ఛానల్ మరమ్మతులకు కమిటీల ద్వారా నివేదికల ద్వారా మరమ్మతులు చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. కమిటీలు గుర్తించిన మరమ్మత్తుల పనులు అన్నిటికీ మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏ ఏ మండలానికి ఏ అధికారిని ఈ కార్యక్రమానికి నియమించినది నీటి సంఘాలకు తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో నీటి వనరులకు సంబంధించిన పనులను ఒక యాక్షన్ ప్లాన్ ద్వారా చేయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా ఎత్తిపోతల పథకాల మోటర్లను మరమ్మతులు ఉన్న వాటిని మరమ్మతులు చేయించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి నీటి సంఘానికి మరమ్మతులు ఉన్న వాటిని తెలియజేసే విధంగా ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి, మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కాన్సెప్ట్ తో రైతులకు సాగునీరు ఏర్పాటు చేయుటకు వంద రోజుల ప్రోగ్రాం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి గ్రామంలో నీటి వనరులు ఏర్పాటుకు కమిటీల ద్వారా గుర్తించిన వాటిని ఐదు రోజులలో మంజూరు కొరకు అధికారులకు నివేదికలు సమర్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడం జరిగిందని ఆమె అన్నారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారు నీరు చెట్టు ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ ప్రోగ్రాం ద్వారా నీటి నిలువలు గతంలో బాగా పెరిగాయని ఆమె అన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కొరకు వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. ఈ ప్రాంత రైతులు నీటి సమస్యలు లేకుండా చేయడమే మా యొక్క ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు. ఈ ప్రోగ్రాం ద్వారా మన పోలవరం జిల్లా నూటికి నూరు శాతం వ్యవసాయ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని ఆమె అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ .బొజ్జిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కాన్సెప్ట్ తో వంద రోజులు ప్రోగ్రాం ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి రైతు నీటిని పొదుపుగా వాడుకోవడం అదేవిధంగా భూగర్భ జలాలను పెంచడంలో మనమందరం బాగా స్వాములు కావాలని నీటి సంఘాల సభ్యులను ఆయన కోరారు. పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో 53 నీటి సంఘాలకు గాను 49 నీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయని అదేవిధంగా ఇంకా నాలుగు గ్రామాలలో నీటి సంఘాల అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో వివిధ రకాలైన నీటి వనరులను ఉపయోగించుకునే విధంగా మరమ్మతులు ఉన్న వాటిని గుర్తించి గ్రామ సభల ద్వారా తీర్మానాలతో నివేదికల సమర్పించాలని ఆయన అన్నారు. చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాలు పెంచే విధంగా అదేవిధంగా రైతులకు సాగు నీటికి ఇబ్బంది లేకుండా వచ్చే తొలకరి నాటికి చెరువులకు కాలువలకు అదేవిధంగా నీటి కుంటలకు మరమ్మతులు గుర్తించి గ్రామసభల ద్వారా తీర్మానం చేసి నివేదికలు సమర్పించాలని ఆయన అన్నారు.రాష్ట్ర ఎస్టీ కమిషన్ నెంబర్ గొర్లె సునీత మాట్లాడుతూ నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత మన ముఖ్యమంత్రివర్యులు విజనున్న మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో నీటి వనరులు సమస్యలు రాకుండా ఈ వంద రోజులు ప్రోగ్రాం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. గతంలో మన ముఖ్యమంత్రివర్యులు భూగర్భ జలాలు పెంచే విధంగా ప్రతి ఇంటిలో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి సంవత్సరం నీటిని వృధా కాకుండా కాపాడుకోవడం అదేవిధంగా భూగర్భ జలాలు పెంచే విధంగా మనమందరం కలిసి ముందుకు సాగాలని ఆమె అన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఉమ్మడి ప్రభుత్వం వివిధ రకాలైన పథకాలు రైతుల కొరకు ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం సిరిగిందలపాడు గ్రామ సమీపంలోని సీత పల్లి వాగు ద్వారా 500 ఎకరాలకు సాగునీరు అందించే చెక్ డాంను పరిశీలించి మరమ్మత్తులకు సంబంధించి పనులకు ప్రాజెక్ట్ అధికారి , జిల్లా జాయింట్ కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి పూజ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ అనుష, మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి పి. దేవదానం. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, ఎంపీపీ శ్రీమతి బంధం శ్రీదేవి, జడ్పిటిసి శ్రీమతి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కే. బాలకృష్ణ, డి ఎల్ డి ఓ రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఈ ఈ ఐ శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏబిడి శ్రీనివాస్ విశ్వనాథ్,పిఏఓ రాంబాబు, ఎస్ఎంఐ అధికారులు కనకేశ్వరరావు, శ్రీనివాస్, సీతారామశాస్త్రి, ఏ ఈలు హరి, పెద్దిరాజు, స్థానిక నాయకులు పి అనంత మోహన్, బుద్ధ వెంకన్న బాబు, కారం సింహాచలం, మాజీ సర్పంచ్ వై నిరంజని దేవి, ఎంపీడీవోలు ప్రసాద్, సాల్మన్ రాజ్, కుమార్, బాపన్న దొర, లక్ష్మణ్, యాదగిరి ఈశ్వరరావు, వివిధ గ్రామాలకు సంబంధించిన సాగునీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# పాడేరులో రంగవల్లులతో అమరావతి సంబరాలు

- గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేస్తున్న టీడీపీ పాడేరు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి




**పాడేరు రూరల్ , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత లభించడంపై పాడేరులో సోమవారం సంబరాలు నిర్వహించారు. ఇంటిముందు రంగవల్లులు వేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కుమ్మరి పుట్టులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. దానికి ముందు జై అమరావతి అంటూ ముగ్గులు వేశారు. రంగవల్లులు ముగ్గులు వేసిన మహిళలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాడేరు ఇంచార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఆంధ్రుల కలల స్వప్నం రాజధాని అమరావతి కోసం చేసిన పోరాటం ఫలించి శాశ్వత రాజధానిగా ఏర్పడిన నేపథ్యంలో ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , యువ నాయకుడు నారా లోకేష్ సహకారంతో పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత లభించడం శుభసూచకమన్నారు.

ఇక ఆంధ్రప్రదేశ్ లో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ప్రసక్తే ఉండదని శాశ్వత రాజధానిగా అమరావతి ఉండబోతుందని ఆమె చెప్పారు. ఐదు కోట్ల ఆంధ్రుడు అమరావతిని రాజధానిగా చేయాలని బలంగా కోరుకున్నారు. అందుకే ఈరోజు దానికి చట్టబద్ధత లభించిందని చెప్పారు. అమరావతి కోసం తపించిన గుండు లేదని మూడుముక్కలాటాడుతున్న సమయంలో బాధపడని మనిషి లేదని అన్నారు. అందుకే ఆనాడు దేవతలు రాజధాని అయిన అమరావతి నేడు ఆంధ్రులకు రాజధాని చేయాలనే పట్టుదలతో మోడీ గారు చంద్రబాబు నాయుడు గారు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్ర విజయ రాణి , టిడిపి సీనియర్ నాయకులు జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు , పి ఎస్ సి ఎస్ చైర్మన్ డప్పోడి వెంకటరమణ , వైస్ ఎంపీపీ శివ కుమార్ , సర్పంచ్ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

# సబ్బవరం ప్రతిభా విద్యాలయం కు "సిబిఎస్ ఇ" అఫిలియేషన్



**సబ్బవరం , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** సబ్బవరం మండల కేంద్రంలో నీ ప్రతిభ విద్యాలయానికి "సిబిఎస్ ఇ" గుర్తింపు లభించిందని ఆ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ తెలిపారు. ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ గుర్తింపు పొంది అత్యధిక సంఖ్యలో విద్యార్థుల గల ఇక్కడి ప్రతిభా విద్యాలయం ఇకపై సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ గుర్తింపు తో జాతీయ స్థాయి విద్యా సంస్థ గా గుర్తింపు లభించినట్లు అయిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రతిభా విద్యాలయం లో "లిటిల్ అచీవర్స్‌బి డే" 2026 ను శనివారం రాత్రి విశాలమైన ప్రాంగణంలో విద్యార్థుల, వారి తల్లి దండ్రుల కేరింతల మధ్య ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రతిభా విద్యాలయం ఆవరణలో యుకెజి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్,లాంటి మేధో శక్తిని పెంచే వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. అనంతరం ఈ విద్యాసంస్థ యాజమాన్యం ఆదిరెడ్డి రమణ,ఆదిరెడ్డి శరత్ తేజ, విష్ణు తేజ్ లు జ్యోతి ప్రజ్వల న చేసిన అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మీడియా తో మాట్లాడుతూ ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న సిబిఎస్ ఇ" అఫిలియేషన్ లభించటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఈ యేడాది ఆంధ్ర ప్రదేశ్ లో తమ విద్యాలయం తో పాటు మరో స్కూల్ కు లభించిందని గుర్తు చేశారు. బోర్డు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభా విద్యాలయం డైరెక్టర్ ఆదిరెడ్డి శరత్ తేజ మాట్లాడుతూ, సిబిఎస్ఇ గుర్తింపు తో రెట్టింపు ఉత్సాహం తో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా సంస్థలు ప్రత్యేక గుర్తింపు కోశం పనిచేస్తామని వివరించారు. ఈ వేదికపై చిన్నారులకు" కిడ్స్ గ్రాడ్యుయేషన్‌బి డే " గెటప్ తో సత్కరించారు. కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ కనక మహలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు,పి. ఇ. టీలు పాల్గొన్నారు.



# రెండు దశాబ్దాల తర్వాత యారాడలో ఐదు శాఖల సంయుక్త పరిశీలన జెట్టి నిర్మాణానికి మళ్లీ ఊపిరి

- మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక , ఏప్రిల్ 06 (మనసులో మాట) :** యారాడ తీరప్రాంతంలో ప్రతిపాదిత ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణంపై బహుళ శాఖల సంయుక్త పరిశీలన ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ స్థాయిలో ఐదు శాఖలు సమన్వయంతో నిర్వహించిన ఈ పరిశీలన మత్స్యకారుల అభ్యున్నతికి కీలక మలుపుగా మారుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు తెలిపారు. యారాడ వద్ద గంగవరం, దిబ్బపాలెం ప్రాంతాల మత్స్యకారులకు ఫిషింగ్ జెట్టీ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేపట్టిన సందర్భంగా, స్థానిక మత్స్యకారుల అవసరాలు, బోట్ల సంఖ్య, జీవనోపాధి పరిస్థితులపై పల్లా శ్రీనివాసరావు ప్రత్యక్షంగా ఆరా తీశారు. ఈ సంయుక్త పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ సముద్ర మండలి ప్రధాన ఇంజినీర్ పద్మశ్రీ, మండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, విశాఖ పోర్ట్ ఆథారిటీ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, గంగవరం పోర్టు జనరల్ మేనేజర్ బాపూజీ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, గంగవరం, దిబ్బపాలెం మత్స్యకార ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ యారాడలో ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణం మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే కీలక మౌలిక సదుపాయమని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడంతో పాటు భద్రతను పెంచడంలో ఈ ప్రాజెక్టు ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. అలాగే సంబంధిత అధికారులు తక్షణమే సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించి, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీరప్రాంత అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం పట్ల కట్టుబడి పనిచేస్తోందని పల్లా గారు పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను పునరుద్ధరించి, శాఖల సమన్వయంతో వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. బహుళ శాఖల సమిష్టి కృషితో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపు వస్తోందని అన్నారు. యారాడ ప్రాంతాన్ని మత్స్యకార రంగంలో అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 7 ఏప్రిల్ 2026


## ఇదిగో క్లారిటీ..

# అమరావతే రాజధాని

- ▸▸ అమరావతి రాజధానికి పార్లమెంట్ ఆమోదం
- ▸▸ రాష్ట్ర భవిష్యత్తుకు వైసీపీ అడ్డంకి
- ▸▸ వైసీపీవి అర్థం పర్థం లేని ప్రకటనలు..చేతకాని మాటలు
- ▸▸ టూరిజం.. స్పోర్ట్స్ హబ్‌గా రాజమండ్రి
- ▸▸ వేగంగా అభివృద్ధి పనులు
- ▸▸ నగరంలో రూ.7 కోట్ల సీఎస్ఆర్ అభివృద్ధి పనులు
- ▸▸ సీఎంఆర్ఎఫ్ ద్వారా కోట్ల రూపాయల సహాయం
- ▸▸ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ▸▸ 21 మందికి రూ.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** రాష్ట్ర రాజధానిపై ఎటువంటి కన్ఫ్యూజన్ లేకుండా అమరావతే మన రాజధాని అని తమ కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని పంపిన తీర్మానానికి పార్లమెంట్ కూడా ఆమోదం తెలపటం రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక గోదావరి గట్టున ఉన్న వైఎంవీఏ హాల్లో 19 మందికి సీఎంఆరఎఫ్ చెక్కులు, ఇద్దరికి ఎలఓసీలను మొత్తం రూ. 32,01,762 విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. ఈ రోజు నియోజకవర్గంలో 20 చెక్కులు, 2 ఎలఓసీల రూపంలో సుమారు రూ. 32 లక్షలకు పైగా సహాయం అందించామని చెప్పారు. నగరంలో ఇప్పటి వరకూ మొత్తం 532 మందికి రూ. 4,68,40,255 విలువైన చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఇంకా 150 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

**సీఎం సహాయ నిధి పేదలకు వరం..**

ప్రజల సమస్యలను అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. ఈ సహాయం అందించే కార్యక్రమంలో భాగస్వామి కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

**అమరావతి... శాశ్వత రాజధాని..**

గత వైసీపీ ప్రభుత్వంలో రాజధాని విషయంలో తీవ్ర గందరగోళం నెలకొన్నదని విమర్శించారు. ఒకటా, మూడా, ఆరా అంటూ ప్రజలను అయోమయంలోకి నెట్టారని ఆక్షేపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయంతో అమరావతిని శాశ్వత రాజధానిగా నిర్ణయించి చట్టబద్ధత కల్పించిందని తెలిపారు. రాజధానికి విషయంలో ఒక స్పష్టత తీసుకువచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

**వైసీపీపై ఘాటు వ్యాఖ్యలు..**

రాజధాని అంశంలో వైసీపీ నేతల మాటల్లో స్థిరత్వం లేదని విమర్శించారు. గతంలో అమరావతిలో ఇల్లు కట్టుకున్నామని చెప్పి, తర్వాత మూడు రాజధానులు అంటూ జగన్ ప్రభుత్వం ప్రజలను గందరగోళంలోకి నెట్టారని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలు గట్టిగా తిరస్కరించినా మార్పు రాలేదని ఎద్దేవా చేశారు. ఇలాంటి పార్టీ ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించడం మన దౌర్భాగ్యమన్నారు. ఇప్పుడు పిచ్చి పరాకాష్టకు చేరిందని, మళ్లీ కొత్తపేరు కొత్త ప్రతిపాదన తీసుకువచ్చారన్నారు. మచిలీపట్నంలో "మా", విజయవాడలోని "వి", గుంటూరులోని "గన్" కలిసి 'మావిగన్' అంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ పిచ్చి ఇలాగే కొనసాగితే 2029 నాటికి కాకినాడలో "కా", జగ్గంపేటలోని "జా" కలిపి "కాజా" చెయ్యాలంటారేమోనని చమత్కరించారు. జగన్ ఇలా ఉంటే ఆయన శిష్యులు మరోలా ఉన్నారని, గురుడు తానా అంకే శిష్యులు తందానా అంటున్నారని చమత్కరించారు.

**అభివృద్ధే మా సమాధానం..**

ప్రతిపక్ష విమర్శలకు అభివృద్ధి తోనే తాము సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. సుమారు రూ. 7 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేశామని, ఇంకా చేస్తున్నామన్నారు. నగరాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. అందుకు సంబంధించిన పనులు 45 శాతం పూర్తయ్యాయన్నారు. మరో రెండు మూడు నెలల్లో గోదావరి రివర్ ఫ్రంట్ పనులు పూర్తయి ప్రారంభించనున్నామన్నారు.

**స్పోర్ట్స్ హబ్‌గా రాజమండ్రి..**

క్రీడా రంగానికి తమ ప్రభుత్వం పెద్ద పీట చేస్తోందన్నారు. నగరంలో ఇప్పటికే అనేక జాతీయ స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఖేలో ఇండియాలో భాగంగా మంజూరైన రూ. 14 కోట్లతో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కాబోతోందన్నారు.

**క్వారీ ప్రాంతానికి శాశ్వత నీటి పరిష్కారం..**

క్వారీ ప్రాంత ప్రజల నీటి సమస్య పరిష్కారానికి రూ. 95 కోట్లతో భారీ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. 30 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్మెంట్ సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నిర్మించనున్నామన్నారు. ఇది పూర్తయితే క్వారీ ఏరియాలోని ఐదు వార్డులకు రోజుకు రెండు పూటల సమృద్ధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. టెండర్లు పూర్తయ్యాయి, పనులు ప్రారంభంకావాల్సి ఉందన్నారు.

**దేవాలయాల అభివృద్ధికి రూ. 9.10 కోట్లు..**

ఎండోమెంట్స్ నిధుల ద్వారా నగరంలోని పలు దేవాలయాలు, సత్రాలు అభివృద్ధికి రూ. 9.10 కోట్లు మంజూరైనట్టు తెలిపారు.

**ఇంటర్నేషనల్ ఈవెంట్‌కు రాజమండ్రి వేదిక..**

త్వరలో రాజమహేంద్రవరం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందబోతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ ఈవెంట్‌కు 25 దేశాల నుంచి క్రీడాకారులు హాజరవుతారని తెలిపారు. ఈ ఈవెంట్‌కు సంబంధించిన వివరాలను హోటల్ మంజీరలో మంగళవారం అధికారికంగా వెల్లడిస్తామన్నారు. ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని, విమర్శలు నిర్మాణాత్మకంగా ఉంటే స్వాగతిస్తామని ఎమ్మెల్యే అన్నారు. "మా పనితీరే విమర్శకులకు తమ సమాధానం" అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు వర్రే శ్రీనివాసరావు, యిన్నమూరి దీపు, అత్తి సత్యనారాయణ, వై శ్రీను, ఉప్పులూరి జానకీ రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, నిమ్మలపూడి గోవింద్, తావ్వా రాజా తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి రివర్ ఫ్రంట్

# పనుల పురోగతి పరిశీలన

**- త్వరితగతిన పూర్తి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదేశం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** గోదావరి రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా కలిసి పర్యవేక్షించారు. పనులు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించి, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ జారీ చేశారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి మే, జూన్ నెలల నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే వాసు సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఈ రీటా, ఈఈ మదర్సా అలీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వేట్లపాలెం బాణాసంచా ప్రమాద ఘటనపై

# జాతీయ బృందం దర్యాప్తు



**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 6;** సామర్లకోట మండలం వేట్లపాలెం బాణాసంచా పరిశ్రమ ప్రమాద ఘటనపై సోమవారం ప్రత్యేక దర్యాప్తు నిర్వహించారు. ఎండిఎంఏ నుండి డాక్టర్ వినోద్ కుమార్, నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ హేమంత్ బర్వాని వేట్లపాలెంలో ఫిబ్రవరి 28 జరిగిన బాణాసంచా పరిశ్రమ ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. పెద్దాపురం ఆర్డీవో శ్రీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ఇతర అధికారులు జాతీయ బృందం వెంట పాల్గొన్నారు. విపత్తు జరిగిన వెంటనే చేపట్టిన చర్యలు, ప్రమాదంలో మృతి చెందిన 28 మంది పోస్టుమార్టం నివేదికలు, కార్మిక చట్టాలు, ఫైర్ వర్క్స్ లో అమలు చేసిన ప్రభుత్వాన్ని నిబంధనలు తదితర అంశాలపై పరిశీలన చేశారు. ప్రమాదంలో 28 మంది మృతి చెందటం పట్ల జాతీయ విపత్తు నివారణ బృందం సభ్యులు తీవ్ర ఆశ్చర్యం, ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ ప్రమాద ఘటనకు సంబంధించి ఇద్దరు సభ్యుల సీట్ బృందం దర్యాప్తు చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి కొందరు అధికారులపై సస్పెన్షన్ వేటు కూడా వేసారు. ఇటువంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక అధికారి యంత్రంగాన్ని జాతీయ బృందం ఆదేశించింది. వేట్లపాలెం లోనే తరచూ ఈ ప్రమాదాలు సంభవించటం పై కూడా దర్యాప్తు చేపట్టాలని జాతీయ బృందం జిల్లా స్థాయి అధికారులను ఆదేశించినట్లు తెలియ వచ్చింది.అనంతరం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# యానాంలో నువ్వా నేనా




- రసవత్తరంగా మారిన ఎన్నికలు
- గొల్లపల్లి, మల్లాడి మధ్యే ప్రధాన పోటీ
- ఎవరు గెలిచినా మూడంకెల మెజారిటీనే..!
- నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం
- నేతల భవితవ్యంపై సర్వత్రా చర్చ





**యానాం, (మనసులో మాట) ఏప్రిల్ 06:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఏప్రిల్ 9న జరుగనున్న ఎన్నికల కోసం అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహించారు. బరిలో 13 మంది అభ్యర్థులు వున్నప్పటికీ ప్రధానంగా ఇండియా కూటమి అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎన్ డి ఏ అభ్యర్థి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు మద్యే పోటీ జరుగనుంది. ఈ నేపథ్యంలో గొల్లపల్లి, మల్లాడి హోరా హోరీగా ప్రచారం చేసారు. గత ఎన్నికలలో సీఎం అభ్యర్థి రంగస్వామి, స్వతంత్ర అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మధ్య హోరాహోరి పోరు జరిగే చివరకు 655 ఓట్ల మెజారిటీతో గొల్లపల్లి విజయం సాధించారు. అదే మాదిరిగా ప్రస్తుతం యానాం లో అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరువురికి సమానబలాబలాలు ఉండడంతో ఎవరు గెలిచినా మూడు అంకెల మెజారిటీనే సాధించవచ్చని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీన గొల్లపల్లి, మల్లాడి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**నేడు ప్రచారానికి ఆఖరి రోజు**

యానాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకుంది. 7వ తేది సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారానికి తెర పడనుంది. దీంతో అభ్యర్థులు తెర వెనుక పనులను ముమ్మరం చేశారు. ప్రచారంలో ఎవరికి వారు అనేక హామీలు గుప్పిస్తున్నారు. ఈ ఎన్నికలలో ఘన విజయం సాధించి పుదుచెర్రిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని వైద్యలింగం ముఖ్యమంత్రి అవుతారని గొల్లపల్లి ధీమా వ్యక్తం చేస్తున్నారు. యానాం ప్రజలు తనను గెలిపిస్తే తాను ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఇండ్ల పట్టాలు అందజేస్తానని అదేవిధంగా విద్యా, వైద్యంపై అధిక దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, మెరుగైన వైద్యశీ అందేలా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తానని, యానాం యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇస్తున్నారు. అలాగే రీజెన్సీ పరిశ్రమను పునః ప్రారంభించి యానాంకు పూర్వ వైభవం తీసుకొస్తానని చెబుతున్నారు. అదేవిధంగా మల్లాడి తనను గెలిపిస్తే యానాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, ముఖ్యంగా నిరుపేదలకు పట్టాలు, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.

**మల్లాడి అనుకూల, వ్యతిరేక ఓట్ల మద్యే పోటీ**

యానాం అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్ధుల కంటే మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు అనుకూల, వ్యతిరేక వర్గాల ఓట్ల మద్యే ప్రధాన పోటీ జరగనుంది. సుమారు మూడు దశాబ్దాల పాటు మల్లాడి కృష్ణారావు యానాంను ఏకఛత్రాధిపత్యంగా ఏలారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో యానాం నియోజకవర్గాన్ని అభివృద్ధిపర్చారు. వివిధ పట్టణాలలో వున్న అభివృద్ధిని యానాంకు తీసుకు వచ్చి ఆకట్టుకున్నారు. పుదుచ్చేరి నుంచే అధిక నిధులను తీసుకువచ్చి యానాం అభివృద్ధికి పాటుపడ్డారు. ప్రజలకు భారీగా ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చారు. అయితే గత పది ఏళ్ల కాలంలో ఆయన తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా యానాం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సొంత సామాజికవర్గానికే ఆయన ప్రాధాన్యత కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలతో పాటు, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో తన సామాజిక వర్గం వారికే అవకాశం ఇవ్వడంతో, మిగిలిన సామాజికవర్గాల ఆగ్రహానికి కారణమైంది. సొంత కోటరీని ఏర్పాటు చేసుకుని అటు ప్రజలను ఇటు ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం పై తీవ్ర వ్యతిరేకత ఉంది. అలాగే పుదుచ్చేరితోపాటు ఢిల్లీ నుంచి తీసుకువచ్చిన అనేక అభివృద్ధి పథకాలకు సంబంధించి నిధులు దుర్వినియోగం మల్లాడికి ప్రధాన తలనొప్పిగా మారింది. ఆయా పథకాల వల్ల ప్రజలకు మేలు జరగకపోగా, కోట్లాది రూపాయలు పక్కదారి పట్టాయన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అటు సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి అందిన పరిహారంలో కూడా నిధులను మళ్లించి స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఉండగా ప్రతి ఎన్నికల సమయంలోను, తానిక పోటీ చేసేది లేదని ప్రకటించడం, ఆనక అనుచరులు, సహచరులు పట్టణంలోని ప్రముఖులతో బ్రతిమలాడించుకొని బరిలో దిగడం పై కూడా విమర్శలు వస్తున్నాయి. దీంతో ఆయన వెంట నడిచిన ముఖ్య అనుచారులు కూడా దూరం కావడం మల్లాడికి పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పాలి. ఆయా పరిస్థితుల్లో మల్లాడి గెలుపు అవకాశాలపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

**కాంగ్రెస్ టిక్కెట్ రాకతో గొల్లపల్లి విజయావకాశాలు పైపైకి..**

యానం రాజకీయాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తనదైన ముద్ర వేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు దివంగత గొల్లపల్లి గంగాధర ప్రతాప్ కుమారుడైన గొల్లపల్లి గత ఎన్నికలలో అనూహ్యంగా యానం ఎన్నికల బరిలో నిలిచారు. సరైన ప్రత్యర్థులేని కారణంగా మూడు దశాబ్దాల పాటు యానాంను దిగ్విజయంగా ఏలిన మల్లాడికి, గొల్లపల్లి కొరకరాని కొయ్యగా తయారయ్యారు. పుదుచ్చేరి రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలోనే అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలుపొంది అశోక్ రికార్డు సృష్టించారు. యానం యువత, మహిళల ఆదరణ చూరగొని యువతరంగంలా గొల్లపల్లి యానాం రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోయారు, ప్రజలకు అందుబాటులో లేరనే ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ ఐదేళ్లపాటు ఎన్ ఆర్ కాంగ్రెస్, బిజెపి కూటమికి మద్దతుగానే ఉన్న గొల్లపల్లిని దూరం చేస్తూ ఆ కూటమి తీసుకున్న నిర్ణయం, ఐదేళ్లపాటు గొల్లపల్లి చేయాలనుకున్న పనులకు మల్లాడి రంగస్వాములు అడ్డు తగలడం కారణంగా యానాం ప్రజల్లో గొల్లపల్లికి తారాస్థాయిలో సానుభూతిని తెచ్చి పెట్టింది. బిజెపి అభ్యర్థిగా బరిలో దిగుదామనుకున్న అశోక్ కు, ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ దక్కించుకుని మల్లాడి చెక్ పెట్టారు. అయితే చిన్న వయసులోనే రాజకీయాలను వంట పట్టించుకున్న గొల్లపల్లి అవకాశం కోసం ఎదురు చూశారు. ఒకపక్క తన సామాజిక వర్గశీ, మరోప్రక్క అంతకంటే ఎక్కువైన అభిమానుల మద్దతు గొల్లపల్లి కి ఉంది. దీనికి అధికార ఎన్డీఏ కూటమి చేసిన మోసంతో ప్రజల సానుభూతి తోడైంది. దీంతో పుదుచ్చేరి కాంగ్రెస్ నాయకుల చూపు అశోక్ పై పడింది. అక్కడి నుంచి వచ్చిన పిలుపుతో ఏమాత్రం ఆలోచించకుండా గొల్లపల్లి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్నారు. దీంతో అతని విజయవకాశాలు మెరుగయ్యాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి అభ్యర్థిపైనే విజయం సాధించిన గొల్లపల్లికి మల్లాడి లెక్క అంటూ పలువురు బహిరంగంగా చర్చించుకోవడం గమనార్హం. దీంతో నేతల భవితవ్యం పై సర్వత్రా చర్చ జరుగుతుంది.

## అభివృద్ధి, ఉపాధి అవకాశాల

# విస్తరణ పై సహకారం అందించండి

**మంత్రి లోకేష్ని కలిసి విజ్ఞప్తి చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల**



**ప్రత్తిపాడు (మనసులో మాట) ఏప్రిల్ 6..** విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని విజయవాడ, ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యల గురించి ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా వివరించి సహకరించగలరని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వరుపుల మంత్రి లోకేష్ తో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం లో రోడ్లు, తాగునీటి సదుపాయాలు, విద్యా వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అలాగే స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వాటికి తక్షణ పరిష్కారాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వరుపుల ఆయన్ని కోరినట్లు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, తగిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఆ ప్రకటన లో వివరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# నేడు జాబ్ మేళా

- రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో నేటి (మంగళవారం ) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కే హరీష్ చంద్ర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో సన్ రైస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్, అర్ ఎస్ ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్రెడ్ రైయిట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, ఫ్లిప్కార్ట్, వేరహౌజ్, డీమర్ట్, కంపెనీలోని రాజమండ్రి పరిసర ప్రాంతంలో గల పలు రకాల పోస్టల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆయన తెలిపారు. టెన్త్, ఐటీఐ, డిప్లమా, ఇంజనీరింగ్ నుండి ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన, ఎంబీఏ పూర్తి చేసి అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా వఎజూశ్రీశీఎవత్.ఖజూ.స్త్రశీజ.అలలింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమ్, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నెంబర్ లో సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

# ఆయుర్వేద కళాశాల తరలింపు

- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కు తెలియదు...
- కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనువాస్
- కాకినాడ ఆయుర్వేద కళాశాలను తరలిస్తే దశలు వారి పోరాటం...
- ఎంపీ ఎమ్మెల్యేలను కలిసిన అఖిలపక్షం...




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ గర్ల్స్ పాలిటెక్నిక్ అనుకుని ఉన్న కాకినాడ ఆయుర్వేద ఆసుపత్రి పక్కనే కళాశాల నిర్మించాలని అక్కడ పిఠాపురంనకు తరలిస్తే అఖిలపక్షం వివిధ ప్రజా సంఘాలు విద్యార్థులతో దశలు వారి పోరాటం నిర్వహిస్తామని ప్రముఖ న్యాయవాది ఆయుర్వేద కాకినాడ ఆయుర్వేద కళాశాల నిర్మాణ పోరాట కమిటీ కన్వీనర్ డాక్టర్ జవహర్ అలీ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనవాడి వెంకటేశ్వరరావు కొండబాబు ని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడ జిల్లా కాకినాడ చీడిగ పోరగర్ల్స్ పాలిటెక్నిక్ ప్రాంగానికి అనుకొని ఏడు ఎకరాల ప్రభుత్వం భూమి ఉందని, అందులో రెండు ఎకరాల ఆయుర్వేద హాస్పిటల్ నిర్మించారాణి నిబంధనల ప్రకారం హాస్పటల్ ఉన్నచోటనే కళాశాల నిర్మించాలని, సుమారు 15 కోట్లతో 50 పడకల ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యిందని, ఇంకా ఐదు ఎకరాల భూమి మిగిలి ఉన్నదని అందులో కళాశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పూర్తి అయినాయని, ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ 70 కోట్లతో కళాశాల కోసం నిధులు విడుదల కోసం కృషి చేశారని అవి మంజూరు కూడా అయ్యాయని మధు అన్నారు.

ప్రముఖ న్యాయవాది జవహర్ హాలి మాట్లాడుతూ మొదటి దఫగా ఈ ఆర్థిక సంవత్సరంలోపే మార్చి 31వ తేదీ లోపు ఏడు కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాలని కానీ ఆ కళాశాల భూమిపై భూ కసారుల కన్ను పడిందని దీంతో ఆస్పత్రి కూడా ప్రారంభం కాలేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందం రావు మాట్లాడుతూ ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో ఎస్ వి ఎస్ ఎన్ వర్మకు రెండు కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తి ప్రభుత్వ భూమిని అప్పనంగా ఒక ప్రైవేటు వ్యక్తికి అప్పగించడం చాలా హేయమైన చర్య అని అసలు అక్కడ నిర్మించేది తాజ్ హోటల్ కాదని వర్మ వ్యక్తిగత కళ్యాణ మండపం అని కన్వెన్షన్ హాల్ మాత్రమే నిర్మించుకోవడానికి తాజ్ ఇంటర్నేషనల్ కాకినాడలో నిర్మించడానికి ఎవరికి అభ్యంతరం లేదని కాకినాడలో కావలసిన స్థలాలు ఉన్నాయని వాటిని కనుగొన చేసి హోటల్ కట్టుకోవచ్చని ఆయన అన్నారు.

అమ్ ఆద్మీ పార్టీ నాయకులు నరాల శివ మాట్లాడుతూ పిఠాపురంలో గత ప్రభుత్వం పేదల కోసం మన్యం భూమిలో 20040 మందికి పేదల ఇళ్ల స్థలాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ కూడా చేశారని ఆ స్థలాన్ని ఇప్పుడు ఆయుర్వేద జూనియర్ కళాశాలకు నిర్మించడానికి నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారని పేదవాడి భూమిని లాక్కుని వాడి నోట్లో మట్టు కొడుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామారెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎన్టియూసీ ఏపీ అండ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూరి రాజు, ధారా రామకృష్ణ, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని, కే అరుణ, బి . పావని తదితరులు పాల్గొన్నారు

## పెరుగు తున్న వ్యర్థాల సమస్యకు

# ప్లాస్మాటెక్నాలజీ ఒక శాశ్వత పరిష్కారం

- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం(మనసులోమాట) ఏప్రిల్ 6:** అమలాపురం వంటి డెల్టా ప్రాంతాలలో డంపింగ్ యార్డులు నిర్వహణకు స్థలాలు కొరత ఉన్నచోట్ల పెరుగు తున్న వ్యర్థాల సమస్యకు ప్లాస్మాటెక్నాలజీ ఒక శాశ్వత పరిష్కార మని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక డంపింగ్ యార్డును సందర్శించి ప్లాస్మా టెక్నాలజీతో తడి పొడి చెత్తలను ప్రాసెసింగ్ చేసే యూనిట్ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజు లలో యూనిట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని గుత్తేదారు డు సందీప్ రెడ్డినీ కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాంతం లో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీరు బి రాజే శ్వరిని ఆదేశించారు. పర్యావ రణానికి హాని చేయకుండా ఉన్న ఈ టెక్నాలజీ విధానం భవిష్యత్తులో మరింత కీలకం కానుందన్నారు. ప్లాస్మా టెక్నాలజీ ద్వారా తడి పొడి చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యంత సమర్థవంతమైన మార్గాల్లో ఒకటన్నారు. సాధారణ పద్ధతుల్లాగా ఇక్కడ చెత్తను వేరు చేయాల్సిన అవసరం పెద్దగా ఉండదని చెత్తను పారబోయడానికి ఎక్కువ స్థలం అవసరం ఉండదని ఇది 95% వరకు చెత్త పరిమాణాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీ నిర్మల్ కుమార్ మున్సిపల్ ఇంజనీర్లు తాసిల్దార్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- కమిషనర్ రాహుల్ మీనా - పీజీఆర్ఎస్ ద్వారా 17 అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 17 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్ కి సంబంధించి 6, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 5, పబ్లిక్ హెల్త్ కి సంబంధించి 2, పింఛన్లకు సంబంధించి 2, టిడ్కోకు సంబంధించి ఒకటి ఉన్నాయి. అర్జీలపై సత్వర విచారణ చేపట్టి, సమగ్రమైన మరియు సంతృప్తికర పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి.. వేగవంతంగా పరిష్కరించాలన్నారు. సమస్యలు పునరావృతం కాకుండా మూల కారణాలను గుర్తించి, దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని.. అలాగే ప్రతి అర్జీని ఆడిట్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సెక్రటరీ శైలజవల్లి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ వయో వందన కార్డులకు

# వైద్య సదుపాయాలు అందించాలి..

- పీజీఆర్ఎస్ లో జనతా వారధిలో వచ్చిన సమస్యలను విన్నవించిన బీజేపీ నేతలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** ఆయుష్మాన్ వయో వందన కార్డులకు వైద్య సదుపాయాలు అందించాలని బీజేపీ 'జనతా వారధి' జిల్లా కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణంరాజు, కో కన్వీనర్ యానాపు ఏసు, స్వామి సూర్యకిరణ్, మద్దిపట్ల రజిని తదితరులు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఉద్దేశించిన 'జనతా వారధి' కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీ కోసం' (పీజీఆర్ఎస్), అలాగే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో సోమవారం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం 70 సంవత్సరాలు పైబడిన వారికి సంవత్సరానికి 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే ఆయుష్మాన్ వయో వందన కార్డులను రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు తప్పని సరిగా అంగీకరించేలా తగు ఆదేశాలు జారీ చేయాలని, వృద్ధుల సంక్షేమంపై ఆలోచన చేయాలని వినతి పత్రంలో కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని జీవో నెం 49/02.04.2025 ప్రకారం ఏబీపీఎం జెఏవై కుటుంబాలకు, ఇతర కుటుంబాలకు అందించేలా నిర్ణయించిందని, కొన్ని జిల్లాలలో సీనియర్ సిటిజన్ కార్డులను జారీ చేశారని వారు గుర్తుచేశారు. అయినా సరే, వాటికి ప్రాధాన్యత లభించడం లేదని వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు. అందుకే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తద్వారా వృద్ధ పౌరుల గౌరవం ఆరోగ్యం భద్రత కల్పించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్డులను నిరాకరించే సంస్థలపై తగిన చర్యలు తీసుకునే విధంగా మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారులు నియమించి, వృద్ధులకు సకాలంలో సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పెరుగుతున్న వృద్ధాశ్రమాలపై నిఘా పెంచాలని, అవసరమైన కుటుంబాలకు కౌన్సెలింగ్ నిర్వహించే వ్యవస్థ ఉండేలా చూడాలని కోరారు. . కొటికలపూడి వెంకటేశ్వర రావు, నాగులపల్లి వీరబాబు, వట్టికూటి వెంకట రమణ, తాళాబత్తుల భవానీ భాస్కర్, బొప్పన లోవరాజు, మల్లు వలస రాంబాబు, నాగల శివకుమార్, పీ కమల కుమారి, వై రోహిణి బాల తదితర బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రహదారుల నాణ్యతను పరిశీలించిన కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** రోడ్ల నిర్మాణం, నిర్వహణ, నాణ్యతా ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఆదర్స్ నగర్ తో పాటు మహాలక్ష్మి టెంపుల్ పార్క్ వద్ద పూర్తి చేసిన రహదారుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అభివృద్ధి పనుల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు కచ్చితంగా చెక్ చేయాలని సూచించారు. పర్యవేక్షణ చేసే ఇంజనీర్లు కూడా పూర్తి జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. లెవెల్స్ సరి చూసుకుంటూ రాబోవు కాలంలో నగర వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వీఎల్ పురం ఆల్ బ్యాంక్ కాలనీలో పూడ్చిన గుంతలను పరిశీలించారు. ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణించేలా.. గుంతలు లేని రహదారులను తీర్చిదిద్దడమే అత్యంత ప్రాధాన్యతాంశంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ పర్యటనలో ఎస్ఈ రీటా, డీఈ లోవరాజు, ఏఈ దుర్గాప్రసాద్, ఇతర ఇంజనీరింగ్, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది ఉన్నారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి

- కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** వర్షపు నీటి సంరక్షణతో భూగర్భ జలాలు పెరుగుతాయని కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. జేఎస్జేబీ-2.0 లో భాగంగా ఎల్బీ నగర్ వాటర్ ట్యాంకు పరిసరాలలో ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో భూగర్భ జలాలది కీలకపాత్ర అన్నారు. కనుక వర్షపు నీటి సంరక్షణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశముందో ఆయా ప్రాంతాలను ముందుగానే గుర్తించి.. సమీపంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కనుక జలం పరంగా భవిష్యత్తులో ఎటువంటి ముప్పు రాకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా వాననీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించిన వారవుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఈఈ మాధవి, ఏఈ వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి

- వర్షపు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. జేఎస్జేబీ-2.0 కార్యక్రమంలో భాగంగా నారాయణపురం వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను పూడ్చే కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నీటి ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఆహార భద్రతకు భరోసా కల్పించడంలో భూగర్భ జలాలది కీలక పాత్ర అన్నారు. అందు వల్ల వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎక్కడైతే వర్షపు నీరు నిల్వ ఉండే అవకాశం ఉంటుందో అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి సమీపంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత సమస్యలు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వాననీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇలా చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణం, నీటి వనరులు అందించిన వారమవుతామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు పీజీఆర్ఎస్ లో 25 ఫిర్యాదులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 25 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ డీ నరసింహ కిషోర్ స్వీకరించారు.

# ఏపీ కబడ్డీ టీం కెప్టెన్ గా రాజమండ్రి క్రీడాకారుడు దుర్గారావు

- అభినందించిన స్వామి వివేకానంద మెమోరీ స్పోర్ట్స్ క్లబ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఏప్రిల్ 6:** 72వ నేషనల్ కబడ్డీ పోటీలకు ఆంధ్ర కబడ్డీ జట్టు కెప్టెన్‌గా రాజమండ్రి కి చెందిన పిట్ట దుర్గారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద మొబైల్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ రీడింగ్ రూమ్ ఆధ్వర్యంలో అన్నపూర్ణమ్మ పేటలోని స్వామి వివేకానంద మెమోరీ స్పోర్ట్స్ క్లబ్‌లో అభినందన సత్కార సభ జరిగింది. స్పోర్ట్స్ క్లబ్ సీనియర్ క్రీడాకారులు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, కబడ్డీ క్రీడాకారులు సన్మానించారు. సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడ కూడా ఒక భాగమని అన్నారు. స్పోర్ట్స్ క్లబ్ సభ్యుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లిబాబు మాట్లాడుతూ దుర్గారావు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని, రాజమండ్రి వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ కు మంచి పేరు తేవాలని ప్రశంసించారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు చీర గంగాధరం మాట్లాడుతూ శ్రీ స్వామి వివేకానంద మెమోరీ స్పోర్ట్స్ లో రాజమండ్రిలో కబడ్డీకి మంచి పేరున్న సంస్థని, ఈ సంస్థలో దుర్గారావు మంచి ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు నాగరాజు, ఎస్ఎస్వీఎం స్పోర్ట్స్ క్లబ్ కబడ్డీ సీనియర్ క్రీడాకారులు వీ శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, కే సత్తిబాబు, ఎస్ వీరబాబు, బీ ఏలియా, కే వీర్రాజు, ఎస్ కుమార్, సురేష్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారని బురిడి త్రిమూర్తులు తెలిపారు.

# టౌన్ ప్లానింగ్ విభాగం ఆకస్మిక తనిఖీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** నగరపాలక సంస్థ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని సోమవారం కమిషనర్ రాహుల్ మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు ఫైళ్లు, రికార్డులను పరిశీలించారు. జనగణన (సెన్సస్) ప్రోగ్రెస్ అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎన్యుమరేషన్ బ్లాక్ లను గుర్తించింది..? ఎంతమంది ఎన్యుమరేటర్లను నియమించింది.? డిస్ ప్లే డివైజ్ ఫీజు (అడ్వర్టైజ్ మెంట్) డిమాండ్ ఎంత ఉంది..? వసూళు ఎంత జరిగింది..? ఆరా తీశారు. అలాగే నగర పరిధిలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేయడానికి రూపొందించిన రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ (ఆర్డీపీ)లను పరిశీలించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఫైళ్లు ఏ దశలోనూ పెండింగ్ లేకుండా, ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలన్నారు. విధులలో బాధ్యతగా వ్యవహరించాలని, అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ట్రాఫిక్ పోలీస్ కృషి పట్ల ప్రయాణికులు హర్షం

**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 6.** సామర్లకోట ట్రాఫిక్ పోలీసుల కృషి పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఒక మహిళ విలువైన నగలు, నగదుతో బ్యాగ్ ను సామర్లకోటలోఆటోలో మర్చిపోయారు. బ్యాగు ఆటోలో మిస్ అయిన విషయాన్ని ట్రాఫిక్ అడపా గారగా రావుకు ఫిర్యాదు చేశారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సి సి ఫుటేజ్ పరిశీలించి, స్థానిక ఆటో డ్రైవర్ల సహకారంతో ఆటో ను గుర్తించారు. అప్పటికే ఆటో అమలాపురం వరకు వెళ్ళింది. ట్రాఫిక్ ఎస్ఐ గారగా రావు పరిస్థితిని ఆటో డ్రైవర్కు ఫోన్ ద్వారా వివరించారు. సదరు డ్రైవర్ సైతం వెనక్కి వచ్చి పోలీసులకు బ్యాగు అందించారు. ట్రాఫిక్ ఎస్ఐ గరగా రావు బాధిత కుటుంబానికి బ్యాగును అప్పగించారు. విలువైన నగలు పట్టు చీరలతో బ్యాగు లభించడం పట్ల మహిళ హర్షం వ్యక్తం చేశారు. ఇతర ప్రయాణికులు పోలీసులను అభినందించారు.

## కాకినాడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల రైతుబజారును పరిరక్షించాలి

- రైతుల ఉపాధిని, వినియోగదారుల సంక్షేమాన్ని కాపాడాలి...
- రైతుల పైన, ఎస్టేట్ అధికారుల పైన దౌర్జన్యాలు చేస్తూ...
- బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్న మాకిరెడ్డి భాస్కర్ గణేష్‌ను అరెస్టు చేయాలి...
- కలెక్టరేట్ వద్ద ఏ.ఐ.కే.ఎం.ఎస్ (ఐ. ఎఫ్.టీ. యు) ధర్నా



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల రైతు బజార్ రైతులు, వినియోగదారులు ధర్నా చేశారు.

రైతు బజారును పరిరక్షించాలని, 200 మంది రైతుల ఉపాధిని కాపాడాలని, వినియోగదారుల సంక్షేమాన్ని పరిరక్షించాలని, రైతు బజార్ స్థలాన్ని ఆక్రమించిన మాకిరెడ్డి భాస్కర్ గణేష్, తదితరులపై చర్యలు తీసుకోవాలని, రైతు బజార్ స్థలాన్ని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా చేశారు. ధర్నా అనంతరం కలెక్టరేట్లో డిఆర్ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ ధర్నాను ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 93 కులాల బీసీ ఐక్యవేదిక పేరుతో మాకిరెడ్డి భాస్కర్ గణేష్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని, రైతుల పైన, రైతు బజార్ అధికారుల పైన తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారని విమర్శించారు. మాకిరెడ్డి భాస్కర్ గణేష్ తదితరులు రైతు బజార్ స్థలాన్ని ఆక్రమించి రైతు బజారు పైనే తప్పుడు ఆరోపణలు సాగిస్తున్నారని విమర్శించారు. 2014 లో మాకిరెడ్డి భాస్కర్ గణేష్ ఎస్టేట్ అధికారులను ఆఫీసులో నిర్బంధించి తాళం వేసాదని, ఆచర్య కారణంగా భాస్కర్ గణేష్ కు కోర్టు జరిమానా వేసారని, ఆ తర్వాత రైతులపై సాగించిన దౌర్జన్యాలకు టూ టౌన్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, క్షమాపణ కోరడంతో వదిలిపెట్టారని వెంకటేశ్వర్లు గుర్తు చేశారు. రైతు బజార్ ను ఆనుకొని ఉన్న తన స్థలానికి డిమాండ్ పెంచుకోవడానికి రైతు బజార్ పై తప్పుడు ఆరోపణలు చేసి, దాన్ని ఇక్కడి నుంచి లేపేయడానికి కుట్రలు సాగిస్తున్నాడని విమర్శించారు. జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మార్కెటింగ్ అధికారులు రైతు బజారును సర్వే చేయించి, ఆక్రమణలు తొలగించాలని, రైతుల పైన, రైతు బజార్ అధికారుల పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్న భాస్కర్ గణేష్ పై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు జి బాలరాజు, ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి జి ఆదినారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ రఘువులు, రైతు నాయకులు కే కనకారావు, కె వీర్రాజు, ఏళ్ల సత్తిబాబు, కూరకాకుల కొండరాజు, బొజ్జ మాణిక్యం, పుల్లా రాఘవ, కర్రి ముత్తారావు, షేక్ అమీనా బిబి తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

### సత్రం భూములపై అక్రమ వసూలు చేస్తున్న

# పందిరి ఆనంద్ పై చర్యలు తీసుకోవాలి

### పేదలు దగ్గర వసూలు చేసిన సొమ్ము వెనక్కి ఇవ్వాలి - కర్నాకుల డిమాండ్



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి శ్రీ పానుగంటి లక్ష్మీ వెంకయ్యమ్మ దేవదాయ శాఖకు సంబంధించిన సుమారు 150 ఎకరాల భూమి జగ్గంపేటలో కలదు.ఆ భూమిని 25 సంవత్సరాల నుంచి జగ్గంపేట, గుర్రప్పాలెం, రామవరం, గోనేడ, సోమరాయునిపేట గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలు శిస్తులు కట్టి జీవనం సాగిస్తున్నారని,ఆ భూమికి పట్టా పాసుబుక్కులు ఇప్పిస్తామని ఎంవి ప్రసాద్ వర్గానికి చెందిన పందిరి ఆనంద్ అనే వ్యక్తి మరియు వారి వర్గం అమాయక ప్రజలు ఒక్కొక్కరు వద్ద నుంచి 15వేలు రూపాయలు అడ్వాన్స్ గా వసూలు చేస్తున్నారని, పట్టాలు వచ్చిన తర్వాత మరొక 15 వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకపోతే ఆ భూమిలోంచి మీ వాటా తీసేస్తామని, భయభ్రాంతులకు గురిచేసి సుమారు 65 లక్షల రూపాయలు ప్రస్తుతానికి వసూలు చేశారని , ఆ వసూళ్లను, బెదిరింపులను వెంటనే ఆపాలని, వసూలు చేసిన సొమ్మును పేద ప్రజలకు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు జగ్గంపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఎం వి ప్రసాద్ మేము కలిసి ఉన్నప్పుడు కాట్రావులపల్లి ధర్మ సత్రానికి సంబంధించిన భూమిని అగ్రవర్ణ భూస్వాములు ఆక్రమించుకుంటే జెండాలు వేసి, పోరాటం చేసి,కేసులు అనుభవిస్తూ, అది స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచిపెట్టడం జరిగింది . తర్వాత ఎంవి ప్రసాద్ కి మాకు విభేదాలు రావడం వల్ల విడిపోవడం జరిగింది. అప్పటినుండి ఆ భూమిని ఎం వి ప్రసాద్ చేతిలోనే ఉంది. ఆయన చనిపోయిన తర్వాత ఆ వర్గానికి చెందిన పందిరి ఆనంద్ అనే వ్యక్తి మరియు వారి వర్గం శిస్తులు కట్టించుకుంటూ కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఈ భూమిపై ఉంటున్న పేద ప్రజలకు పట్టా పాసు పుస్తకాలు ఇప్పిస్తామని చెప్పి వారి దగ్గర నుండి 30 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని,ఈ అక్రమ వసూళ్లను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక ప్రక్క ఎండోమెంట్ అధికారుల రూల్స్ ప్రకారం ఇలాంటి భూములకు ఎలాంటి హక్కు కలగదని,పట్టా పాస్ పుస్తకాలు అలాంటివి ఏమి రావని, ఎవరైనా భూములు చేసుకుంటే వారు బహిరంగ పాటల్లో పాల్గొని ఆ భూములకు శిస్తు చెల్లించడమే తప్ప మరి ఏమి చేయకూడదని అధికారులు తెలియజేస్తున్నారు. అలాంటి భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఎట్లా ఇప్పిస్తానని అంటున్నారని ఆయన ప్రశ్నించారు. అసలు పేదల వద్ద నుండి వసూలు చేస్తున్న శిస్తూ ఎండోమెంట్ శాఖకు వెళుతుందా? లేదా? అనే అనుమానం కూడా ఉందని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు ఎండోమెంట్ అధికారులు స్పందించి సత్రం భూములు చేసుకుంటున్న పేదల వద్ద నుంచి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పిస్తామని వసూలు చేస్తున్న సొమ్మును రికవరీ చేసి పేద ప్రజలకే తిరిగి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ విషయంలో పేదలు ఇటువంటి మాయమాటలు నమ్మి వారికి సొమ్ములు ఇవ్వద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పి డి యస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కే సతీష్, జిల్లా నాయకులు కే. రామలింగేశ్వర రావు పాల్గొన్నారు.

## జగ్గంపేట హైస్కూల్ లోఅంతర్జాతీయ క్రీడా దినోత్సవ సంబరాలు



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 6..** జగ్గంపేట హైస్కూల్ లో అంతర్జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు.అంతర్జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పులి ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీనియర్ క్రీడాకారులు ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ టి వి ఎస్ రంగారావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మార్పును ప్రపంచంలో శాంతిని తీసుకువచ్చే శక్తి క్రీడలకు మాత్రమే ఉందని అన్నారు ఏటా ఏప్రిల్ 6న ఈ క్రీడా దినోత్సవం జరుపుకుంటారని "అభివృద్ధి మరియు శాంతి కోసం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం" క్రీడల ద్వారా సామాజిక మార్పు, శాంతి మరియు ఐక్యతను పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తుందని క్రీడల ద్వారా శాంతి, అభివృద్ధి, సమానత్వం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం,ఇది సంస్కృతుల మధ్య అడ్డంకులను తొలగించి, అవగాహన పెంచుతుందని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దీనిని 2013 సంవత్సరంలో అధికారికంగా గుర్తించిందని,ఈ రోజున అంతర్జాతీయ శాంతి దినోత్సవం కూడా జరుపుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయురాలు జి నాగమణి,రామ వరలక్ష్మి లను ఈ దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరిగింది.

## జగ్గంపేట అన్నాక్యాంటీన్ లో ఉచిత అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 6..** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత పెద్దాపురం వాస్తవ్యులు స్వర్గీయ పిల్ల సూరిబాబు జ్ఞాపకార్థం జగ్గంపేటకు చెందిన వారి అల్లుడు కుమార్తె జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్ (జగ్గంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్) పద్మావతి దంపతుల ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగింది.ఈ అన్న క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు జీనుమణి బాబు ముఖ్య అతిథిగా హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బుదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నా క్యాంటీన్లు రద్దు చేయటాన్ని నిరసిస్తూ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈవారం మా మామయ్య పిల్లా సూరిబాబు జ్ఞాపకార్థం మా దంపతుల ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని తొందర్లోనే ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభమవుతుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాలి శెట్టి సతీష్, సూరపరెడ్డి నరేష్, వేములకొండ జోగారావు, పిలా మహేష్, లోకనాథ మంజు, కళ్యాణి, సుజిని తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా ప్రారంభమైన శ్రీ తలంపులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



**తుని, మనసులో మాట, ఏప్రియల్ 6..** కాకినాడ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ప్రకృతి ఒడిలో ముగ్ధమనోహరంగా విరాజిల్లుతున్న లోవ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ తలంపులమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు కు ఆదివారం అత్యంత వైభవంగా అంకురార్పణ జరిగింది. ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా లోవ కొత్తూరు నుంచి గరగలను పుట్టదారకు చేర్చి, అక్కడ శాస్త్రోక్తంగా శుద్ధి ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం అర్చక స్వాములు, ఆలయ కార్యనిర్వహణాధికారి, గ్రామ పెద్దల సమక్షంలో మంగళవాయిద్యాల నడుమ గరగలను గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకువచ్చారు. లోక రక్షిణిగా, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కొలవబడే అమ్మవారి ఈ ఉత్సవ శోభ ఈ రోజు నుండి 17వ తేదీ వరకు చుట్టుపక్కల గ్రామాలలో కనువిందు చేయనుంది. పక్షం రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా భక్తులకు కనువిందు చేసే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. జాతర మొదటి రోజే భక్తజనం పోటెత్తడంతో ఆలయ పరిసరాలు 'జయహో తలుపులమ్మ' స్మరణలతో మారుమోగాయి. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎండ వేడి నుండి ఉపశమనం కలిగించేలా ఉచిత మజ్జిగ, మంచినీరు మరియు అన్నప్రసాద వితరణను ఆలయ అధికారులు సిద్ధం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా అసౌకర్యం కలగకుండా పోలీసు యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకల ప్రారంభోత్సవం లో తుని రూరల్ ఎస్.ఐ తో పాటు దూలం మాణిక్యం, వంగలపూడి నాగేశ్వరరావు, లంక కృపానందం వంటి ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధి గాంచిన అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపాకటాక్షాలను పొందాలని ఆలయ యంత్రాంగం కోరుతోంది.

**మొదటి రోజే పోటెత్తిన భక్తజనం – గణనీయంగా ఆదాయం:**

జాతర ప్రారంభమైన తొలిరోజే (ఏప్రిల్ 5, ఆదివారం) సుమారు 25,000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రసాదాల విక్రయం, పూజా టిక్కెట్లు, కేశఖండన మరియు ఇతర సేవల ద్వారా ఆలయానికి మొత్తం రూ. 5,61,653/-లు ఆదాయం చేకూరిందని కార్యనిర్వహణాధికారి విశ్వనాధ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు.

## వరుపుల దుర్గావేణిని పరామర్శించిన బర్లపూడి క్రాంతి




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 6..** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు నివాసానికి జనసేన మహిళా నాయకురాలు బర్లపూడి క్రాంతి (ముద్రగడ పద్మనాభరెడ్డి కుమార్తె) సోమవారం వెళ్లి తమ్మయ్య బాబు సతీమణి దుర్గావేణి ని,ఆమె కుమారుడు సాయికిరణ్ లను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భం గా దుర్గవేణి, క్రాంతి సుమారు రెండు గంటలసేపు మాట్లాడుకుని అక్కడికి చేరుకున్న జనసేన నాయకులను కార్యకర్తలను అభిమానులను జనసైనికులను పలకరించారు. అనంతరం తమ్మయ్య బాబు చిత్రపటానికి ఆమె నివాళు లర్పించరు.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 6;** యావత్తు భారతదేశంలోని పరిస్థితి చెందిన సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. సోమవారం ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా వేసవిలో సామర్లకోట భీమేశ్వర్ స్వామి ఆలయానికి వచ్చే భక్తులు, యాత్రికులు, ప్రజల కోసం మజ్జిగ మంచినీటి చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో బల్ల నీలకంఠం తెలిపారు. ఎండలు దడ పుట్టిస్తున్న తరుణంలో మజ్జిగ మంచినీటిని అందించటానికి చలివేంద్రం ఏర్పాటు చేయటం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు వేద పండితుల వేదమంత్రాల మధ్య ప్రత్యేక చలివేంద్రాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాథ్, పార్టీ టౌన్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, సీనియర్ నేత అడబాల కుమారస్వామి, యూత్ నేతలు నిమ్మకాయల కిరణ్, వల్లూరి శివశంకర్ (దొరబాబు) పాలకవర్గ సభ్యులు జైన్, చీమల కొండ ప్రసాద్, సుష్మా మోహిని, బుల్లెమ్మ, గోల్టి సత్యనారాయణ,పార్టీ నేతలు బలుసు వాసు, నిడదవోలు వీర్రాజు, ఆలయ సూపర్డెంట్ ఈశ్వరరావు, అన్నదానం సూపర్వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కోనసీమలో భారీ వర్షం




**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 6 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం చుట్టు ప్రక్కల ప్రాంతం లో సోమవారం ఉదయం అకస్మాత్తుగా వాతావరణంలో మార్పు చెంది దట్టమైన మేఘాలతో కారుమబ్బులు కమ్మకుంది. వాతావరణంలో అకాల మార్పు తో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తర్వాత ఈదురుగాలితో కూడిన భారీ వర్షం గంటసేపు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది.దీంతో పాటు పెద్దపెద్ద శబ్దాల తో ఉరుములు మెరుపులతో కూడిన జడవాన కురిసింది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వరిచేలు ఈనక దశలో ఉన్నాయి. ఈ అకాల వర్షం వలన వరి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గంటసేపు పాటు కురిసిన ఈ భారీ వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒకపక్క గృహ నిర్మాణాలు చేపట్టేవారు అలాగే వివాహ శుభకార్యలు చేసుకునే వారికి ఈ అకాల వర్షం వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది.

## పప్పల దొంగబ్బాయి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్



**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 6..** జగ్గంపేట నియోజకవర్గం టిడిపి కార్యాలయ సహాయకుడు నున్నగుప్పల సత్యనారాయణ ( అబ్బు) మేనమామ జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన పప్పల దొంగబ్బాయి ఇటీవల మరణించారు. సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ దొంగబ్బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దొంగబ్బాయి కుమారుడు పప్పల బుజ్జిని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పప్పల బుజ్జి, నున్నగుప్పల సత్యనారాయణ (అబ్బు) కేశవరపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి కమిటీ వేయాలి

### ఐ ఆర్ 30 శాతం ప్రకటించాలి - ఫ్యాప్టో కాకినాడ జిల్లా శాఖ




**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** ఫ్యాప్టో మలిదశ కార్యాచరణ లో భాగంగా ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం కాకినాడ ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో స్పాట్ డ్యూటీలు పడిన ఉపాధ్యాయు లందరికీ నల్ల రిబ్బన్ లు పంపిణీ చేసి స్పాట్ జరుగుతున్న ఏప్రిల్ 6 నుండి 15 వరకూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపే కార్యక్రమం చేపట్టడం జరిగింది.పీ ఆర్. సి కమిషన్ వేయాలని, × ఆర్ 30 శాతం ప్రకటించాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుపరచాలని మొదలగు డిమాండ్లతో స్పాట్ లో ఉన్న 1200 మంది ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆర్థిక డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి మెమోరెండం ఇవ్వడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో ఫ్యాప్టో కాకినాడ జిల్లా చైర్మన్ కె. కాశి విశ్వనాథ్, సెక్రటరీ జనరల్ సి హెచ్ సూరిబాబు, ఎం శ్రీనివాస్, కె.పెద్దిరాజు ఎస్.ఎస్.ఆర్. కె. ప్రసాద్ వి.సోనీ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# 10న నన్నయ యూనివర్సిటీ స్నాతకోత్సవం

- గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పట్టాల ప్రదానం
- హాజరుకానున్న జాతీయ భద్రతా సలహా మండలి సభ్యుడు, జేఎన్ యూ ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా
- నన్నయ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 16, 17వ స్నాతకోత్సవాలు ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం విశ్వ విద్యాలయంలో స్నాతకోత్సవానికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేశారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో స్నాతకోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్, గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పట్టాల ప్రదానం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త, భారత ప్రభుత్వానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'జాతీయ భద్రతా సలహా మండలి'లో సభ్యుడు, భారత దేశంలోని సిక్కిం విశ్వ విద్యాలయం వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్, జేఎన్ యూ సీనియర్ ప్రొఫెసర్ మహేంద్ర పీ లామా హాజరవుతున్నారని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో 2022-23, 2023-24 విద్యా సంవత్సరానికి చెందిన పీహెచ్డీ, పీజీ, పీజీ డిప్లొమా, యూజీ అండ్ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు అందిస్తామన్నారు. ఈ 16, 17వ స్నాతకోత్సవానికి వివిధ కోర్సులకు చెందిన 722 మంది విద్యార్థులు అప్లై చేసుకున్నారని చెప్పారు. ఈ 722 మందిలో పీహెచ్డీ 21, గోల్డ్ మెడల్స్ 14, ప్రైజ్ 10, మిగిలిన వారు పీజీ కోర్సులు ఎంఏ, ఎంకామ్, ఎంబీఏ, ఎల్ఎల్ఎం, ఎంఎస్సీ, ఎంసీఏ, ఎంఈడీ, ఎల్ఎల్బీ., బీఈడీ వంటి కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని తెలిపారు. రెండు విద్యా సంవత్సరాలలో విశ్వ విద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 6113 మంది, అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 45337 మంది విద్యార్థుల పట్టాలు ఆమోదిస్తారని తెలియజేశారు. అతిథులుగా యాప్సి చైర్మన్ ఆచార్య కే మధుమూర్తి, ఉన్నతాధికారులు, విశ్వ విద్యాలయ ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. స్నాతకోత్సవానికి సంబంధించి విశ్వ విద్యాలయంలోని అధికారులు, అధ్యాపకులచే ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పనులు వేగవంతంగా చేస్తున్నామన్నారు. విశ్వ విద్యాలయంలో విద్యాపరమైన అతిపెద్ద పండుగ స్నాతకోత్సవం కాబట్టి దీనిని అందరూ కలసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జల సంరక్షణతోనే భావితరాలకు భద్రత..

- 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రారంభం



**పిఠాపురం /గొల్లప్రోలు (మనసులో మాట) ఏప్రిల్ 06 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమం గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో సోమవారం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి తాడిపత్రిలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించగా, ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ పరిధిలో కాకినాడ ఎంపీ, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్,పాడా పీడీ శివరాం ప్రసాద్ తదితర నాయకులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏప్రిల్ 6 నుండి జూలై 15 వరకు 100 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

46 చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు

ఈ సందర్భంగా కాకినాడ ఎంపీ, పాడా పీడీ మాట్లాడుతూ.. పిఠాపురం నియోజకవర్గంలోని 46 ఇరిగేషన్ చెరువుల అభివృద్ధికి 10 రోజుల్లో ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి 5 రోజుల్లో నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల ద్వారా సాగునీటి సరఫరా మెరుగుదల, ఫీడర్ ఛానల్ల శుభ్రత వంటి పనుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి భూగర్భ జలాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు గోదావరి డెల్టా చైర్మన్, మురాలశెట్టి సునీల్ కుమార్ కూటమి నాయకులు, నీటి సంఘాల అధ్యక్షులు, రైతులు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల సంరక్షణ, పచ్చదనం అభివృద్ధి ద్వారా శాశ్వత నీటి భద్రత కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## వేట్లపాలెం బాణాసంచా తయారు కేంద్రంలో జరిగిన భారీ విస్ఫోటనం సంఘటనపై

# పోస్ట్ ఇన్సిడెంట్ అనాలసిస్

- జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ నుండి ఇరువురు సభ్యులకు బృందం
- కాకినాడ లో ప్రభుత్వ ఉన్నత అధికారులతో సమావేశం
- శాస్త్రవేత్తలు డాక్టర్ వినోద్ కుమార్ డాక్టర్ హేమంత్ బర్వాని



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** గత ఫిబ్రవరి 28వ తేదీన సామర్లకోట మండలం, వేట్ల పాలెంలోని శ్రీ సూర్య ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ విస్ఫోటనం సంఘటనపై పోస్ట్ ఇన్సిడెంట్ అనాలసిస్ నిర్వహించేందుకు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ నుండి విచ్చేసిన ఇరువురు సభ్యుల బృందం ఈ నెల 6,7 తేదీలలో జిల్లాలో పర్యటిస్తోంది.

ఇందులో భాగంగా సీనియర్ శాస్త్రవేతలు ఎన్డిఎంఏ నుండి డా.వినోద్ కుమార్, నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుండి డా.హేమంత్ భర్వాని లతో కూడిన ఈ బృందం సోమవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో సదరు విపత్తు నిర్వహణలో పాల్గొన్న ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. వేట్లపాలెం ఫైర్ వర్క్స్ దుర్ఘటనకు దారి తీసిన కారణాలను విశ్లేషించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేపట్ట వలసిన శాస్త్రీయమైన నివారణ కార్యాచరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచిస్తామని బృందం ఈ సందర్భంగా తెలియజేశింది.

ఈ ఫైర్ వర్క్ దుర్ఘటన పూర్వాపరాలను, బాణాసంచా యూనిట్ నిర్వహణకు జారీ చేసిన అనుమతులు, యూనిట్ నిర్వహణపై ప్రభుత్వ శాఖలు జరిపిన షెడ్యూల్డ్, సర్ ప్రైజ్ తనిఖీలు, యూనిట్ లో పాటించిన విపత్తు నివారణ జాగ్రత్తలు, సంఘటనకు దారితీసిన పరిస్థితులు, సంఘటన అనంతరం వివిధ శాఖలు చేపట్టిన రక్షణ, వైద్య, సహాయక చర్యలు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అలాగే విపత్తు జరిగిన వెంటనే పరిసర ప్రాంతంలో సేకరించిన గాలి,నీరు, నేల శాంపిల్ల విశ్లేషణ నివేదికలను అందజేయాలని పర్యావరణ శాఖను కోరారు. సంఘటన కారణంగా జరిగిన 28 మరణాలకు సంబంధించిన పోస్ట్ మార్టమ్, ఫోర్స్ నిక్ నివేదికలను వైద్య ఆరోగ్య శాఖ నుండి కోరారు. ఫైర్, పోలీస్, రెన్యూ శాఖలు విపత్తు జరిగిన వెంటనే చేపట్టిన రక్షణ సహాయక చర్యలను బృందం అడిగి తెలుసుకుంది.

పారిశ్రామిక, కార్మిక చట్టాలు ఫైర్ వర్క్స్ యూనిట్ లో అమలైన తీరు, సదరు శాఖలు చేపట్టిన ఎన్ఫోర్స్ మెంట్ చర్యలు సమీక్షించింది. ఈ సంఘటనలో తక్షణం స్పందించి ఆయా శాఖలు చేపట్టిన విపత్తు నిర్వహణ చర్యలను ఎన్డీఎంఏ బృందం పత్యేకంగా అభినందించింది. జరిగిన ప్రాణ నష్టం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా విపత్తు నిర్వహణ శాఖలన్నీ మరింత అప్రమత్తతో సమిష్టిగా కృషి చేద్దామన్నారు. అనంతరం ఎన్డీఎంఏ బృందం, జిల్లా అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి నిశితంగా పరిశించారు. తదుపరి బృందం మరల కలెక్టరేట్ కు చేరుకుని పరిశీలించిన అంశాల ఆధారంగా మరోమారు అధికారులతో సమీక్ష నిర్వహించింది.

ఈ కార్యక్రమాలలో నోడల్ అధికారి బిసి కార్పొరేషన్ ఈడి ఏ.శ్రీనివాసరావు, పెద్దాపురం ఆర్డిఓ ఎస్.శ్రీధర్, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, ఎస్పి డిఎస్పి సత్యన్నారాయణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, డిఎంహెచ్ఓ డా.జె.నర్సింహనాయక్, కార్మిక శాఖ డిసి బుల్లిరాణి, ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ జివివిఎస్ నారాయణ, డివిజనల్ పంచాయితీ అధికారి పెద్దాపురం బాలామణి, జిజిహెచ్, పర్యావరణ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైములు

# ప్రభుత్వం విడుదల చేయాలి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** భవన నిర్మాణ కార్మికులకు 2020 సెప్టెంబర్ 7 వ తేది నుండి నిలువుదల చేసిన భవన కార్మికులకు క్లైములు పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని, 2020కి ముందు స్రూట్ ని అయిపోయిన క్లైమ్లకు పరిహారాలు ప్రభుత్వం విడుదల చేయాలని, 50 సంవత్సరాలు నిండిన భవన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని తదితరు డిమాండ్లతో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషుబాబ్జీ, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా మార్చి ఒకటి నుండి సంక్షేమ బోర్డు పథకాలు ప్రారంభిస్తూ జీవో విడుదల చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు . అయితే గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 2020 సెప్టెంబరు లోని 1214 మెమో ను తీసుకొచ్చి క్లైమ్ను అమలు కాకుండా చేశారని అప్పటి నుండి మార్చినాటి వరకు ఈ ఆరేళ్ల కాలంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ప్రమాదాలకు ,పెళ్లిళ్లు ,ప్రసూతి,సహజ మరణాలు వంటి క్లైములకు అర్హులై ఉన్నారని వాటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అలాంటి వారికి కూడా ప్రభుత్వం క్లైములు పెట్టుకోవడానికి ఒక్క అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు. అలాగే భవన కార్మికులు 50 సంవత్సరాలు వయస్సు దాటిన తర్వాత పని చేయాలేరని అటువంటి కార్మికులకు పెన్షన్ సంక్షేమ బోర్డు నుంచి ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడు తూ పెరిగిన ధరలను అనుగుణంగా ఇతర రాష్ట్రాల్లో వలె ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం నామా మాత్రంగా నాలుగు పథకాలు అమలు చేశారని మిగిలిన యాక్సిడెంట్ , శాశ్వత వైకల్యం స్కాలర్షిప్ల క్లైములు కూడా కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు . ఈ సమస్యల పరిష్కారం కోసం మే నెల 6వ తేది న ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వందలాదిగా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు ఇరువురు విజ్ఞప్తి చేసారు . ఈ కార్యక్రమం లో బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు గడికట్ల సత్తిబాబు, ఆకుల సత్యనారాయణ ,ఓరిగంట్టి నందీశ్వరరావు, జి.వీరబాబు, జి.రామకృష్ణ, ఎం.అరునాధ్ , మేడిశెట్టి రమణ పాల్గొన్నారు.

# కొత్తపేట లో బిజెపి 46 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 6 ..** బిజెపి 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొత్తపేట మండల పార్టీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం పాల్గొన్నారు. స్థానిక బోడి పాలెం వంతెన సెంటర్ వద్ద బిజెపి పార్టీ జెండా వందన సమర్పణ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పాలూరి మాట్లాడుతూ దేశసేవ ,దేశాభివృద్ధే ధ్యేయంగా, ప్రజాసేవే లక్ష్యంగా ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ. నేడు కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచిందనీ సిద్ధాంతం ,సేవ అనే మార్గదర్శకాలతో ముందుకు సాగుతూ, వాజపేయి,అద్వానీ, నరేంద్ర మోడీలాంటి నాయకులతో పాటూ అనేక మంది కార్యకర్తలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి పార్టీ సిద్ధాంతాల కు కృషి చేస్తున్నారన్నారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే మహత్తర సంకల్పంతో, గ్రామం నుండి దేశం వరకు ప్రతి భారతీయుడి జీవితంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో అభివృద్ధి, పారదర్శకత, సుస్థిరతకు కట్టుబడి పనిచేస్తున్న పార్టీ బిజెపి అన్నరు., పార్టీ స్థాపకులు, నాయకులకు.అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు హృదయ పూర్వకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొలకోటి వెంకటేశ్వరరావు, బిజెపి యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాష్ నారాయణ,బిజెపి సీనియర్ నాయకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, మండల ఉపాధ్యక్షుడు సబ్బవరపు సత్యనారాయణ, కముజు శివ , అన్యం సత్యనారాయణ, కిసాన్ మోర్చ నాయకులు ఉద్దరాజు ప్రసాదరాజు, కోటిపల్లి దామోదర్, యువమోర్చ మండల అధ్యక్షుడు వలపశెట్టి కిరణ్, మైనారిటీ మోర్చ మండల అధ్యక్షుడు అజ్జరపు సత్యనారాయణ, ముఖేష్, నాయకులు అభిమానులు పాల్గొన్నారు..

# 43 వ డివిజనులో బిజెపి 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ జిల్లా కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్రం 43 వ డివిజన్ ట్రెజరర్ కాలనీ ప్రతాప్ నగర్ నందు ఘనంగా బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సంబరాలు అంబరాన్ని తాకినాయి.శక్తి కేంద్ర ప్రముఖ పీసీహెచ్ సుబ్బారావు ఆధ్వర్యంలో ముందుగా జెండా వందనం నిర్వహించినారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసినారు.

తదనంతరం సేవాభారతి ఉచిత కుట్టు మిషన్ ఉపాధి కల్పనా కేంద్రం కొంత మంది మహిళలకు కుట్టుమిషన్ నేర్పించడం జరుగుతున్నది. మహిళల స్వయం ఉపాధి కోసం బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించడం కోసం పీసీహెచ్ సుబ్బారావు క్లాత్ సంచీలు కుట్టడానికి వస్త్రాన్ని మహిళలకు పంపిణీ చేశారు .

ఈ కార్యక్రమం లో హాజరైన పి. సిహెచ్. సుబ్బారావు బిజెపి సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ప్రముఖ,పెండెం శ్రీదేవి గుటురు పద్మ జిల్లా వైస్ ప్రెసిడెంట్లు బీజేపీ నాయకురాలు, దేవి శ్రీనివాస్ ధార్మిక విభాగం ప్రెసిడెంట్, కె.సతీష్, సిహెచ్.రమేష్, జె.ప్రసన్న కుమారీ, ఎం. సూర్య కళా, జి. వెంకట్, జీ.సత్యవతి, కె.సుధా రాణి,సిహెచ్.పార్వతి ఎం.భువనేశ్వరి ఎ.దీపికా ఫణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కోనసీమ తిరుమల ఆలయ నిత్య అన్నదాన పథకానికి

# రూ. లక్ష విరాళం

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 6..** ఏడు శనివారాల వెంకన్న గా పేరు పొందిన కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయ నిత్య అన్నదాన పథకానికి ఆలమూరు చెందిన రామచంద్ర మూర్తి, నాగమణి, కుటుంబ సభ్యులు రూ, లక్ష విరాళాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, చైర్మన్ ముదునూరు వెంకటరాజు లకు అందచేశారు. అర్చకులు దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం, అందజేశారు. ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం అందజేశారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం; గంగాధర్



పెదపూడి (మనసులో మాట) ఏప్రిల్ 6; ప్రజల కోసం నిరంతర సేవలు అందించే పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పెదపూడి మండల కూటమి కన్వీనర్ పుట్టా గంగాధర్ చౌదరి అన్నారు. సోమవారం పెదపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి డి.ప్రతాప్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం, కాస్మెటిక్స్, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. కార్మికులు నిరంతరం ప్రజలకు అందించడం, స్వచ్ఛ సంకల్పానికి కృషి చేయుట అభినందనీయమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ సంకల్ప లక్ష్యసాధనకు ప్రజలు, అధికారులు, సిబ్బంది సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి కోరారు. పారిశుద్ధ్య పనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రజలు తడి చెత్త పొడి చెత్త పద్ధతి కచ్చితంగా పాటించాలని సత్యనారాయణ రెడ్డి కోరారు. వనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెదపూడి మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు గంగాధర చౌదరి తెలిపారు. యూత్ నేత ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, సచివాలయ కార్యదర్శి సుధీర్ రెడ్డి, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# బి సి బాలికల వసతి గృహానికి విశ్రాంతి ఐఏఎస్ అధికారి

- చల్లా భీమేశ్వరరావు 10 లక్షల వితరణతో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడలోని ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ కళాశాల బాలికల వసతి గృహం-3లో ఈరోజు ప్రముఖ అతిథి చల్లా భీమేశ్వరరావు (విరమణ) సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది. అదేవిధంగా సుమారు 10 లక్షల విలువైన సదుపాయాలను విద్యార్థినులకు అందజేశారు. ఇందులో భాగంగా 190 పరుపులు (మట్రెస్సెస్ ) డైనింగ్ టేబుల్స్, కుర్చీలు సీసీటీవీ కెమెరాలు పెయింటింగ్స్ దోమజాలాలు ( మస్కిటో నెట్స్ ) టీవీ వాష్రూమ్ మరమ్మతులు రిఫ్రిజిరేటర్, కిచెన్ ఉపకరణాలు (కిచెన్ ఉటెన్సిల్స్ ), పోటీ పరీక్షల అధ్యయన సామగ్రి (కాంపిటీటివ్ స్టడీ మెటీరియల్ ) క్రీడా సామగ్రి (స్పోర్ట్స్ మెటీరియల్ ) కొత్త మోటార్ (న్యూ మోటార్ ) ట్యూబ్ లైట్లు (ట్యూబ్ లైట్స్ ) ఫ్యాన్లు (ఫాన్స్ ) వైర్లెస్ బ్లూటూత్ మైక్ సిస్టమ్ ఈ సదుపాయాలు విద్యార్థినుల నివాస, విద్య, ఆరోగ్యం మరియు భద్రతను మెరుగుపరచడానికి ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమానికి చల్లా నిర్మల, చల్లా భీమేశ్వరరావు తమ కుమార్తె పద్మ చల్లా (19662020) స్మారకార్థం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా వసతి గృహంలో విద్యార్థినుల సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడి, వారి విద్యాభివృద్ధికి మరియు భద్రతకు ఎంతో ఉపయోగ పడుతుందని అధికారులు తెలిపారు.

# జగ్గంపేట - ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మధ్య అవగాహనా ఒప్పందం




**జగ్గంపేట (మనసులో మాట) ఏప్రిల్ 6..** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మధ్య విద్యా పరమైన పరస్పర సహకారం మరియు విద్యార్థుల అకడమిక్ ప్రగతిని మెరుగుపరచడం లక్ష్యంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్నారు. జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. చెన్నా రావు మరియు ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సునీత ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా రెండు కళాశాలల మధ్య అధ్యాపకుల పరస్పర మార్పిడి,విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు,వర్క్ షాపులు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉత్తమ బోధనా పద్ధతుల పంచుకోలు వంటి అంశాలను అమలు చేయనున్నారు. అలాగే విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరియు ఫలితాలను మెరుగుపరచడానికి సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రెండు కళాశాలల అధ్యాపకులు, విభాగాధిపతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు మెరుగైన అకాడమిక్ సహాయం లభించి, వారి ప్రదర్శన మరింత మెరుగుపడుతుందని ప్రిన్సిపాల్స్ తెలిపారు.



## తమిళనాడులో బీజేపీకి పవన్ కళ్యాణ్ ప్రచారం...!

**కాకినాడ (మనసులో మాట( ఏప్రిల్ 6..** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన ఆది నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రచారం చేయనున్నారు. సోమవారం తమిళనాడులోని కన్యాకుమారి జిల్లా నాగర్ కోయిల్ నియోజకవర్గంలో ఆయన మెరుపు ప్రచారం నిర్వహించ నున్నారు. అక్కడ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎం.ఆర్. గాంధీకి మద్దతుగా పవన్ కళ్యాణ్ రోడ్ షో , బహిరంగ సభలో పాల్గొంటారు.

తమిళనాడులో తెలుగు మాట్లాడే ఓటర్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ ను రంగంలోకి దింపడం ద్వారా గెలుపు అవకాశాలను మెరుగు పరుచుకోవాలని ఎన్డీయే కూటమి భావిస్తోంది.

పవన్ కళ్యాణ్ పర్యటన కోసం నాగర్ కోయిల్‌లో భారీ ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా యువత , సినిమా అభిమానుల నుంచి ఆయనకు విశేష స్పందన లభిస్తుండటం తో, భద్రతా కారణాల దృష్ట్యా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఎం.ఆర్. గాంధీకి స్థానికంగా ఉన్న మంచి పేరుకు, పవన్ కళ్యాణ్ కరిష్మా తోడైతే ఫలితం సానుకూలంగా ఉంటుందని బీజేపీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన ప్రసంగంలో సనాతన ధర్మం, అభివృద్ధి , పొరుగు రాష్ట్రాల మధ్య ఉండాల్సిన సామరస్యం గురించి మాట్లాడే అవకాశం ఉంది.

కేవలం నాగర్ కోయిల్ మాత్రమే కాకుండా, హోసూరు , చెన్నై పరిసరాల్లోని మరికొన్ని నియోజకవర్గాల్లో కూడా పవన్ ప్రచారం చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం కోరినట్లు సమాచారం. ఏపీలో కూటమి విజయం సాధించడంలో పవన్ పోషించిన పాత్రను తమిళనాడులో కూడా ఉదహరిస్తూ, అక్కడ డీ.ఎం.కే విముక్త ప్రభుత్వాన్ని స్థాపించడమే లక్ష్యంగా ఆయన ప్రచారం సాగనుంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక బలమైన హిందూత్వ, అభివృద్ధి కోరుకునే నేతగా పవన్‌ను ప్రాజెక్ట్ చేయడం ద్వారా తమిళ రాజకీయాల్లో కూడా ఆయన ముద్ర వేసేందుకు ఈ పర్యటన దోహదపడనుంది.

## అవినీతి కంపును ఆరగిస్తున్న అధికారులు

- మామిడి పళ్ళు అంటూ మారిచు పళ్ళు విక్రయిస్తున్న అమ్మకం దారులు ..
- ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ఆవేదన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** పసుపు పచ్చగా అందమైన మామిడి పండ్లను కొని మోసపోకండి..తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురికాకండి అని హెచ్చరిస్తున్నారు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్. పచ్చి మామిడి పండ్ల మధ్య ఇథలిన్ రాసాయినిక పేపర్లను పెట్టి పండ్లను మగ్గ పెట్టి కృత్రిమంగా రంగు మార్చి వినియోగదారులకు పండ్లను విక్రయిస్తున్నారన్నారు. ఇంత బహాటంగా రాసాయనిక మామిడి పండ్లను మార్కెట్టులో విక్రయాలు జరుపుతున్నా సంబంధిత విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ , ఫుడ్ సేఫ్టీ, ఇతర ప్రభుత్వ శాఖలు అవినీతికి బానిసలుగా మారి చోద్యం చూస్తు ప్రభుత్వ విధులను హేళన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ శాఖలు వుండి ప్రజలకు ఉపయోగం లేకుండా పోతోందని, మగ్గపెట్టిన రసాయనిక పండ్లను ప్రజలకు విక్రయిస్తూ ఒక తరహా భయంకరమైన మోసం చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తు వారి అసమర్థత అవినీతిని చాటుకుంటున్నారని మేడా ధ్వజమెత్తారు. ప్రధాన కార్పొరేట్ మీడియాకు ఈ తరహా పాపాలు, మోసాలు కనపడక పోవటం బాధాకరమని అన్నారు. కార్పొరేట్ మీడియా ఆంధ్రప్రదేశ్ - తెలంగాణా రాష్ట్రాలకు మాదకద్రవ్యం వలే మారిందని, ఈ తరహా మీడియా విధులు సమాజానికి ఉగ్రవాదం కన్నా పెను ప్రమాదంగా గుర్తించాలని హెచ్చరించారు.

ఆహారం కలుషితం, ప్రభుత్వ విధులు అవినీతి మయం, పాలన మోసం, సామాజిక భద్రత ఆవిరి మయం..ప్రధాన కార్పొరేట్ మీడియా పాత్ర శూన్యం, ప్రజల జీవన మార్గం , భద్రత ఎలా అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడే దిశగా ప్రభుత్వ విధులు అమలు కాకపోతే ప్రజల ఆగ్రహానికి అవినీతి అధికారులు గురికాక తప్పదని ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ హెచ్చరించారు.

### రాజమండ్రిలో ఘనంగా

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

### - పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎంపీ పురంధరేశ్వరి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** తూర్పు గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో 47వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి విచ్చేసి పార్టీ జండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, కార్యకర్తలు, నాయకులు పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ గా వై జంక్షన్, అశోక థియేటర్, చర్చి, ముగ్గలపేట ప్రాంతం మీదుగా మాజీ ప్రధాని వాజపేయి విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భించి 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47 వ సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. 1980 సంవత్సరంలో జనసంఘ్ నుండి రాజకీయ విభాగంగా బిజెపి అవతరించిందని, ఈ రోజు బీజేపీ కార్యకర్తలు ఆ రోజు మహనీయులు చేసిన త్యాగాలు, ఆత్మబలిదానాలు గుర్తుచేసుకుంటున్నారన్నారు. ఎటువంటి లాభాపేక్షా లేకుండా పార్టీకి అంకిత భావంతో పనిచేసిన కార్యకర్తలను, మహానుభావులను స్మరించుకుంటూ తిరిగి బీజేపీ సేవ కు అంకితం అవుదామని సంకల్పించాల్సిన రోజు ఇది అన్నారు. బీజేపీ జనసంఘ్ ఉన్న సమయంలో కావచ్చు, బీజేపీ గా అవతరించిన తరువాత ఆ రోజు తీర్మానించిన నిర్ణయాలు మరవకుండా, నేటికీ పనిచేస్తున్న అంకితభావాన్ని ప్రజలు గమనించాలన్నారు. జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 ని రద్దుచేసి, బీజేపీ భారత్ దేశంలో అంతర్ భాగాన్ని చేసిందన్నారు. ముస్లిం మైనారిటీ సోదరీమణులకు న్యాయం చేస్తామని చెప్పినట్టే ప్రధాని నరేంద్ర మోదీ ట్రిపుల్ తలాక్ ను రద్దు చేశారని చెప్పారు. సమాజంలో ఎటువంటి సంక్షేమాన్ని అందుకోకుండా దూరంగా ఉన్న బడుగుబలహీన వర్గాలవారికి , పేదలకి సైతం న్యాయం చెయ్యాలని అంత్యోదయ మూల సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అనుసరిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 2014 వ సంవత్సరంలో అధికారం చేపట్టిన నుండి ఎన్డీఏ కూటమి చేసినట్టు వంటి అభివృద్ధి, ప్రవేశపెట్టిన ప్రతీ పథకం దేశంలో ఉన్న పేదవాళ్లకు న్యాయం చెయ్యాలన్న దిశగా వెళ్తున్నామని తెలిపారు. బీజేపీ రాజకీయాన్ని దృష్టిలో పెట్టుకుని వెళ్ళే పార్టీ కాదని, బీజేపీ కి ఓట్లతో సంబంధం లేదు కానీ.. ఈ దేశంలో ఉన్న ప్రజలకు న్యాయం చెయ్యాలి అన్న సంకల్పంతో ముందుకు ప్రధాని మోదీ వెళుతున్నారని ఎంపీ పురంధరేశ్వరి తెలియజేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వానికి, కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ, ఎవ్వరూ తొలగించలేని విధంగా, గతంలో మూడు రాజధానులు అని ఆట ఆడిన జగన్ కి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా చట్టబద్ధమైన స్థానం కల్పించిన ప్రధాని మోదీ, ఎన్డీఏ ప్రభుత్వానికి ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ బొమ్మల దత్తు, అడబాల రామకృష్ణ, నర్సిపల్లి హారిక, రేలంగి శ్రీదేవి పరిమి రాధా, ఏపీ ఆర్ చౌదరి, వీర వీరాంజనేయులు, యానాపు ఏసు, రవిశంకర్, మద్దిపాటి స్వర్ణ రజని, శ్రీవిద్య, సూర్య కిరణ్, తగరం సురేష్ బాబు, నరేష్ యాదవ్, పవన్, మోహిని, ఎర్ర నాగదేవి, కొల్లాపూర్ శీను, ఎమ్మెస్ కే రాజు, శెట్టిపల్లి శివ నాగరాజు, డాక్టర్ ఉమా, కాలేపు సత్య సాయిరాం, పడాల నాగరాజు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువుల పూడిక తీతతో భూగర్భ జలాల పెంపు లక్ష్యం

### - జలధార కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** జలధార కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం చెరువుల పూడిక తీత పనులను చేపట్టి, 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వాటిని పూర్తి చేసి భూగర్భ జలాల స్థాయిని పెంపొందించడం అని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో నిర్వహించిన "జలధార" కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో కలసి కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు. అనంతరం రైతులతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాల సగటు స్థాయి 78 మీటర్లు ఉండగా, తూర్పు గోదావరి జిల్లాలో అది సుమారు 21 మీటర్ల లోతులో ఉందని తెలిపారు. జిల్లాలో మెరక ప్రాంతాలు, సాఫ్ట్ సోయిల్ భూములు అధికంగా ఉండటం వల్ల భూగర్భ జలాలు దిగజారుతున్నాయని వివరించారు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో వాటిని పైకి తీయడానికి భారీగా విద్యుత్తు వినియోగం అవుతోందని, రాష్ట్ర వ్యాప్తంగా ఇందుకు రూ. 5000 కోట్ల వరకు ఖర్చు అవుతోందన్నారు. చెరువుల పూడిక తీత ద్వారా భూగర్భ జలాలను కాపాడగలిగితే విద్యుత్తు ఖర్చును తగ్గించి, ఆ వనరులను తిరిగి నీటి వనరుల అభివృద్ధికి వినియోగించవచ్చని తెలిపారు. చెరువుల పూడిక తీత ద్వారా కనీసం ఒక మీటరు మేర భూగర్భ జలాల స్థాయి పెరిగినా రైతులకు గణనీయమైన లాభం చేకూరుతుందని, సాగు సంఘాలు, స్థానిక ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. ఒక చెరువు నుంచి మరొక చెరువుకు నీరు చేరేలా చైన్ లింక్ వ్యవస్థ, కాలువల మరమ్మత్తులు, కేస్ కట్స్, గట్ల బలోపేతం వంటి అంశాలపై ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. వర్షాలు వచ్చినా నిండని చెరువులను గుర్తించి, వృథాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసేందుకు స్థానికుల అనుభవాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. సంప్రదాయ వ్యవసాయం చేస్తున్న రైతుల సూచనలు ఎంతో విలువైనవని అన్నారు. ఈ ప్రతిపాదనలను ఉపాధి హామీ పథకం కింద అమలు చేసే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సమపాళ్లలో అమలు అవుతున్నాయని తెలిపారు. నీటి భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రాంతంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం ఆందోళనకరమని అన్నారు. వర్షాకాలంలో వచ్చే నీటిని సక్రమంగా వినియోగించుకుంటే భూగర్భ జలాలను పెంచవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు జలధార కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. ఉపాధి హామీ పనుల్లో సాంకేతిక కారణాల వల్ల హాజరు నమోదు కాకపోవడంతో నియోజకవర్గంలో సుమారు 1200 మంది కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శ్రీరంగపట్నం గ్రామంలో బురద కాలువ సమస్యను పరిష్కరించాలని, సురంపాలెం ఉసురువల్లి రిజర్వాయర్ నుంచి ముందస్తు హెచ్చరికలు లేకుండా నీటిని విడుదల చేయడం వల్ల ముంపు సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. చెరువుల పూడిక తీత కనీసం ఒక మీటరు మేర చేయాలని, తూములు శుభ్రపరచడం, సెట్టర్లు మరమ్మత్తు చేయడం, చెరువు గట్లు, కాలువ గట్లు బలోపేతం చేయడం అత్యవసరమని సూచించారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ పీ చిన బాబు, ఎస్ఈ జీ శ్రీనివాస్ రావు, ఆర్డీఓ ఆర్ శివ రాముడు, అగ్రికల్చర్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ సుగుణ, ఎంపీడీఓ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఏఈ జగదీశ్, సీఐ సత్యనారాయణ మూర్తి, రైతు మద్దాల రమణ , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల స్థాయి అధికారులు, రైతులు, సాగు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

### అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి

### - మండల శాఖలు 24 సమీక్ష చేసినవి 6




**రౌతులపూడి (మనసులో మాట) ఏప్రియల్ 06:** రౌతులపూడి మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. మండలంలోని 24 శాఖలకు గాను ఆరు శాఖల కే సమీక్ష జరపడం గమనార్హం వ్యవసాయం, విద్య, విద్యుత్, పశు సంవర్ధక, ఉపాధి హామీ, వెలుగు, ఆర్డబ్ల్యూఎస్, శాకలపై సమీక్ష జరిపారు. విద్యుత్ పశు సంవర్ధక శాఖ సంబంధించిన వివరాలు వెల్లడించగా ఈ రెండు శాఖలకు సంబంధించిన అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు అంటూ జడ్పిటిసి గొల్లు లక్ష్మణ్ మూర్తి (చిన దివానం ) అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బలరాంపురం ఎంపీటీసీ సోమరౌతు రవి మాట్లాడుతూ జల జీవన్ మిషన్లో భాగంగా బలరాంపురం గ్రామంలో పైప్ లైన్లు సగం వేసి వదిలేసారని వేసవి దృశ్య మంచినీటి సమస్య లేకుండా అధికారులు చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి మాట్లాడుతూ మండలంలోని సచివాలయ శాఖలో అధికారుల సరిగా పనిచేయడం లేదంటూ డిఎంఎఫ్ ఫండ్ జిల్లాలోనే మనకు ఎక్కువ శాతం వస్తుందని దాన్ని వినియోగించుకోవడంలో మనం వెనకబడ్డామని ఈ డిఎంఎఫ్ ఫండ్ ద్వారా అనేక గ్రామాల్లో రోడ్లు, మంచినీటి సంబంధించిన పనులకు ఉపయోగించవచ్చు వచ్చునని, ఈ ఫండ్ నుంచి ప్రతి ఎంపీటీసీ కు కొంచెం అమౌంట్ కేటాయిస్తే గ్రామాల్లో ఉన్న కొన్ని సమస్యలు తీరుతాయని గొల్లు లక్ష్మణ్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి అధికారం లో ఉన్నప్పుడు అందరూ ఎంపీటీసీలకు గ్రాండ్లు ఇవ్వలేకపోయామని కానీ కూటమి ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా అందరూ ఎంపీటీసీలకు రెండుసార్లు గ్రాంట్లు అందించామని గంటి మల్ల రాజ్యలక్ష్మి తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి శాఖ అధికారి జి. శివ రామకృష్ణయ్య, వైస్ ఎంపీపీ వాసిరెడ్డి మంగలక్ష్మి, మండల ఎంపీటీసీలు యామల సురేష్, గాది రాజబాబు, కాకి సీతారామస్వామి, మండల విద్యాశాఖ అధికారి 2 గాడి కొండబాబు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ గౌతమ్ కుమార్, ములగపూడి పిహెచ్సి డాక్టర్ సౌందర్య, విద్యుత్ ఏఈ చిన్న బాబు, ఏపీవో కాంచన, మరియు మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## విద్యా భూషణ్ అవార్డు అందుకున్న రామారావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** కొవ్వూరు మండలం ఐ పంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగిన శ్రీరామారావు విద్యా భూషణ్ అవార్డు అందుకున్నారు. అ.ని.రా. ఛారిటబుల్ ట్రస్టు (గుంటూరు), మదర్ థెరిసా భవన్ లో జరిగిన కార్యక్రమం లో శ్రీహరికోట, నాసా లో పనిచేసిన అంతరిక్ష శాస్త్ర వేత్త చందు సాంబశివరావు, మాజీ మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిరా ఛారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ టీవీ కృష్ణారావు, ప్రముఖ విద్యా వేత్త టీవీ రాజు, రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీ డైరెక్టర్ జీవీ సుందర్, వశిష్ఠ స్కూల్ డైరెక్టర్ రెడ్డియ్య రాజు, ఎంకే విద్యా సంస్థల అధినేత ఎంకే బాబు, ఆంధ్ర యూనివర్సిటీ కౌన్సిల్ మెంబర్ సత్యానందం, రాష్ట్ర చిన్న పత్రికల వైస్ ప్రెసిడెంట్ జే రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

- కలెక్టరేట్ పీజీఆర్ఎస్ 187 అర్జీలు స్వీకరణ
- ప్రజా సమస్యలపై తక్షణ స్పందన

# శాశ్వత పరిష్కారాలే లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీలను అధికారులు సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సమస్యలు తిరిగి "రీ ఓపెన్" కాకుండా, మూల కారణాలను గుర్తించి పూర్తి స్థాయిలో పరిష్కారం కల్పించడం ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్థిక, ఆర్థికేతర అంశాల ప్రకారం విభజించి, నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి అర్జీపై అధికారులు చొరవ చూపాలని, సమగ్ర పరిష్కారం అందించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం అర్జీలు 187 అర్జీలు స్వీకరించామన్నారు. శాఖల వారీగా వచ్చిన అర్జీలలో రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్) 91, పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి 37, గృహ శాఖ 16, పాఠశాల విద్య (హ్యూమన్ రిసోర్సెస్) 8, మున్సిపల్ పరిపాలన 5, వ్యవసాయం- సహకారం 5, పశు సంవర్ధక, పాలు, మత్స్యశాఖ 4, పరిశ్రమలు - వాణిజ్యం 3, పౌర సరఫరాలు 3, మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమం 2, రవాణా - రోడ్లు 2, కార్మిక శాఖ 1, ఆరోగ్య శాఖ 1, ఉన్నత విద్య 1 అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) టీ సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎస్ భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

- పారదర్శక ఇసుక నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాన్సూన్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ లక్ష్యాన్ని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్‌లకు గడువు పొడిగింపు ఇవ్వడం, నాలుగు కొత్త పట్టా భూముల్లో ఇసుక రీచ్‌లను ఆమోదించడం వంటి నిర్ణయాలు తీసుకున్నామన్నారు. అలాగే మాన్సూన్ స్టాక్ యార్డులలో ఇసుక ధరలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వల నిర్వహణకు సంబంధించి పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టడం, పారదర్శకత పెంపు, సాంకేతికత వినియోగం ద్వారా పర్యవేక్షణ బలోపేతంపై దృష్టి సారించారు. ఇసుక రవాణాను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ఎంపిక చేసిన ఇసుక ర్యాంపుల వద్ద ఆటోమేటిక్ నబర్ ప్లేట్ రికగ్నేషన్ (ఏఎన్పీఆర్) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిటీ ఆమోదించింది. ఈ కెమెరాల ద్వారా వాహనాల నెంబర్ ప్లేట్లు స్వయంచాలకంగా గుర్తించి రియల్ టైమ్‌లో మానిటరింగ్ చేయడం ద్వారా అక్రమ రవాణాను అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. ప్రతి యూనిట్‌కు ఖర్చు, సాఫ్ట్‌వేర్, సర్వర్ ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. జిల్లాలో ఇసుక రీచ్‌ల వద్ద పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడానికి రెండు డ్రోన్లు కొనుగోలు చేయాలని కూడా నిర్ణయించారు. ఈ డ్రోన్ల ద్వారా అక్రమ తవ్వకాలు, రవాణా కార్యకలాపాలు, డీసిల్టేషన్ పనులను సమయానుకూలంగా పర్యవేక్షించవచ్చన్నారు. అలాగే డీసిల్టేషన్ ఇసుక అమ్మకాల కేంద్రాలలో వెయ్‌బ్రిడ్జ్‌ల ఏర్పాటు పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటికే ఆరు కేంద్రాల్లో వెయ్‌బ్రిడ్జ్‌లు ఏర్పాటు పూర్తి కాగా, మిగిలిన కేంద్రాల్లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

అదేవిధంగా ఎన్జీటీ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రీప్లెనిష్‌మెంట్ సర్వే నిర్వహణకు ఆమోదం తెలిపారు. గామన్ బ్రిడ్జి సహా ఇతర వంతెనల పరిధిలో 500 మీటర్ల లోపల ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక తవ్వకాలు జరగకుండా టాస్క్ ఫోర్స్, ఇరిగేషన్, మైన్స్ శాఖలు కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. అంతర్ రాష్ట్ర ఇసుక రవాణాపై ఇప్పటికే కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ శివరాముడు, కే ఆనందరావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వీ శాంతమణి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురం లో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 6 :** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు అమలాపురం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను అధ్యక్షతన అమలాపురం యర్రమెల్లి వారి వీధిలో పార్టి 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు యాళ్ల దొరబాబు లు పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు =.ఎ. నాయుడు, మోకా వెంకట సుబ్బారావు , విళ్ళ సత్యనారాణ వీరా ధన్వంతిరి సంసాని వెంకట రత్న కుమార్ బిజెపి జిల్లా ప్రధనకార్యదర్శి దత్తాత్రేయ బిజిఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గనిశెట్టి అరవింద్ జోనల్ ఇంచార్జి కొండేటి ఈశ్వర్ గౌడ్ చిట్టూ రి రాజశ్వరి కాసిన పనేంద్ర కట్టా నారాయణ మూర్తి దేవదాసు నాగార్జున ప్రసాద్ ఓలేటి పరమేష్ పరాబట్టుల సుబ్బారావు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

### 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

## భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

### అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి




**అనపర్తి, ( మనసులో మాట) ఏప్రిల్ 6:** అనపర్తి మండలం రామవరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనంతరం కార్యకర్తలకు స్వీట్స్ పంచి హర్షం వ్యక్తం చేసిన రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో గిరడా గంగ భవాని, గొల్లు హేమ తులసి, కర్రి శేషారత్నం, కర్రి చిన్నారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, తమలంపూడి సుధాకర్ రెడ్డి, మల్లిడి సురేందర్ రెడ్డి కర్రి బుల్లిరెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి, అనపర్తి మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జలధార నీటి భద్రత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, చైర్మన్ లీలాకృష్ణ



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 6..** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "జలధార నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" అనే లక్ష్యంతో సోమవారం మండపేట మండలం, ద్వారపూడి గ్రామంలోని పంగిడి చెరువు వద్ద 100 రోజుల ప్రణాళిక పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ లు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో భాగంగా పంగిడి చెరువు వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించి చేపట్టబోయే పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణ, కాలువల పూడికతీత, భూగర్భ జలాల పెంపు వంటి చర్యల ద్వారా సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీటి వనరులను సంరక్షిస్తూ, రైతులకు సమృద్ధిగా సాగునీరు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు. నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అందిన అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కారించాలి

### కాకినాడ పిజిఆర్ఎస్ కు 396 అర్జీలు - జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసు, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి , జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జేసీ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 396 అర్జీలు అందాయని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా జేసీ అపూర్వ భారత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యతను ఇచ్చి ప్రత్యేక దృష్టితో పరిస్కరించాలన్నారు. రీ ఓపెన్ చేసిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు. శాఖల వారిగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ అధికారులకు సూచించారు.

రెవెన్యూ క్లినిక్ కు 10 అర్జీలు..

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్ కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సర్వే అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం10 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్ రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహాశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శభాష్...ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి నాయకుల్లారా...

# ఏమీ ధైర్యం... ఏమీ సంపద...



**ప్రత్తిపాడు (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం లోని ప్రత్తిపాడు మండల కేంద్రానికి కుతంత దూరం లో ఉన్న (ఎన్. హెచ్.) 16 వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఉన్నా కొండ నుంచి కూటమి నాయకుల అండదండలతో యాదేచ్ఛగా గ్రావెల్ జె. సి. బి తో ట్రావ్వి ట్రాక్టర్ల తో తరలిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్న దానికి అర్థం పోస్తున్నట్లు పట్టపగలే ధైర్యంగా వారు గ్రావెల్ తరలిస్తున్న ఏ ఒక్క అధికారి అటువైపు కూడా చూడటం లేదు.

పట్టపగలు విచ్చల విడిగా రెచ్చిపోతున్న గ్రావెల్ అక్రమ రవాణా పై ప్రత్తిపాడు మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి గాని, జిల్లా భూగర్భ శాఖ అధికారులు గానీ పోలీస్ అధికారులు గానీ దృష్టి సారించకపోవడంలో అంతర్గమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో కొందరికి ప్రభుత్వం డి పట్టాలను మంజూరు చేసి ఇచ్చింది. ఈ భూముల్లో అనధికారంగా గ్రావల్ త్రవ్వుకు పోతున్న పట్టించుకోలేని దుస్థితి లో ప్రభుత్వ రెవెన్యూ యత్రాంగం ఉందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారులకు జేబులు నిండటం తో వారు నిమ్మకు నీరు ఎత్తి నట్లు వ్యవహిస్తుండటం తో వారే ప్రోత్సాహం బలంగా ఉందేమో అన్నా అనుమానాలు కల్గిస్తున్నాయి. ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమదారుల భరతం పట్టే అధికారి జిల్లా మొత్తం మీద ఉన్నాడా అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లో విరివిగా భూ గర్భ నిక్షేపాలు ఉండటం తో ఇటు అధికారులకు అటు రాజకీయ వర్గాలకు మూడు పువ్వులు ఆరు కాయలు గా వ్యవహారాలు నడుస్తున్నాయి. ఇక్కడ పరిస్థితి ని నిశతం గా గమనిస్తున్నా ప్రతిపక్షలకు చనువు ఇచ్చినట్లు అవుతుందని కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆస్తులను అక్రమంగా తరలించుకు పోతున్నా అధికార యంత్రాంగం ఏమీ పట్టనట్లు వ్యవహరించడం పై ప్రభుత్వం కనుదృష్టి పెట్టకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో అధికార పక్షం దెబ్బతినే పరిస్థితి ఉందని పరిశీలకులు అభిప్రాయా పడుతున్నారు.

# వంక నాగమణి అంత్యక్రియలు

### - తరలివచ్చిన రాజకీయ ప్రముఖులు



**తణుకు (మనసులో మాట) ఏప్రిల్ 6..** సీపీఐ,మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు వంక నాగమణి మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు మరియు ప్రముఖులు ఘన నివాళులర్పించారు. సోమవారం ఆమె పార్థివదేహాన్ని సందర్శించిన నాయకులు, పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. నాగమణి కినివాళులర్పించినవారిలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మదనపల్లె మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, వైసీపీ నాయకుడు చీర్ల రాధయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య జాతీయ సమితి సభ్యురాలు అక్కినేని వనజ, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవానీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగా ప్రభాకర్, దారిదీపం సంపాదకులు డివివియస్ వర్మ, సామాజిక ఉద్యమనేత సంకు మనోరమ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల సీపీఐ కార్యదర్శులు కోనాల భీమారావు, ఎం. కృష్ణ చైతన్య, సీపీఐ సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయరావు, బొద్దాని నాగరాజు, సికిలే పుష్పకుమారి, ఎం.సీతారాం ప్రసాద్ తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

**అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర..**

వంక నాగమణి అంతిమయాత్ర బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలుతో అత్యంత గౌరవప్రదంగా సాగింది.

తణుకులోని ఆమె నివాసం నుండి రాష్ట్రపతి రోడ్డు, కొండాలమ్మ పుంత రోడ్డు మీదుగా పూలతో అలంకరించిన వాహనంలో అంతిమయాత్ర నిర్వహించారు. "వంక నాగమణి అమర్ రహే", "జోహార్ నాగమణి" అంటూ సీపీఐ, మహిళా సమాఖ్య శ్రేణులు ఎర్రజెండాలతో నినాదాలు చేస్తూ యాత్రలో పాల్గొన్నారు. నాగమణి పెద్ద కుమారుడు డాక్టర్ వంక రామదాస్ పొలంలో అంత్యక్రియల ఏర్పాట్లు చేయగా చిన్న కుమారుడు ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అంతిమ సంస్కారాలు నిర్వహించి చితికి నిప్పంటించారు.

మహిళా అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

# నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - లొల్ల లాకుల వద్ద వంద రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించిన కలెక్టర్ మహేష్ కుమార్,ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 6..** నీటి భద్రత, సంరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం లొల్ల లాకులు వద్ద కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్,,ఆకుల రామకృష్ణ నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం లొల్ల లాకుల వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యంగా సీఎం.చంద్రబాబు కార్యక్రమాన్ని మొదలు పెట్టారని అన్నారు.నీటి భద్రత,సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశు సంవర్ధక శాఖలు కలిసి పాల్గొంటాయని,వంద రోజుల కార్యాచరణను నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా

ఏప్రిల్ 6 నుండి 15 వరకు పనుల గుర్తింపు
ఏప్రిల్ 16నుండి 20 పరిపాలనా అనుమతులు
ఏప్రిల్ 21జూలై 9: పనుల అమలు
జూలై 10నుండి 14 నివేదికలు సమర్పణ

జరుగుతుందన్నారు. సాగునీటి సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు.చెరువులు, కాల్వలు శుభ్రపరిచే పనులు,కాల్వలు, చెరువులు, చెక్ డ్యాంలను మరమ్మతులు చేసి తొలకరి నీటి నిల్వకు సిద్ధం చేయడం ముఖ్యంగా జరుగుతుందన్నారు. ఫీడర్ ఛానెల్స్ క్లియర్ చేయడం, పూడికలు తొలగించడం, గుర్రపు డెక్క ఆకులను తొలగించడం వంటి పనులు ఈ కార్యక్రమంలో భాగంగా చేపడతామన్నారు. దీంతో వరద ముప్పు తగ్గడంతో పాటు నీటి నిల్వ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు బండారు సంజయ్, చిలువూరి సతీష్ రాజు,వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరు వెంకటరాజు,ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం, జజ్జవరపు హరి, కూసంపూడి రామకృష్ణంరాజు, పుల్లంరాజు వర్మ, తదితరులు పాల్గొన్నారు.



## పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్ జగటాల వీరబాబు కు, వార్డు సభ్యుల కు సత్కారం

**కోటనందూరు(మనసులో మాట) ఏప్రియల్ 6..** కోటనందూరు మండలం, భీమవరపుకోట గ్రామ సర్పంచ్ జగటాల వీరబాబు కు, వార్డు సభ్యులకు గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. దళిత, మరియు వికలాంగ సర్పంచ్ అయిన జగటాలు వీరబాబు 2013 నుండి 2018 వరకు,మరియు 2021 నుండి 2026 వరకు వరుసగా వైయస్సార్ పార్టీ నుండిసర్పంచ్ గా పరిపాలన సాగించారు. ఆయన సేవలను గుర్తించి సచివాలయ సిబ్బంది, అభిమానులు, స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు పర్యాయాలు సర్పంచ్ గా పనిచేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అనేక గ్రామ సమస్యలు కూడా పరిష్కరించారని, పేదవారికి విద్య వైద్య సహకారాలు గొప్పగా చేసేవారని, మంచి నీటి ఎద్దడి లేకుండా చూసేవారిని, శానిటేషన్ విషయంలో గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నడిగట్ల అప్పలనరస, వార్డ్ సభ్యులు ఉద్దండపు రాజేష్, పెతకంశెట్టి బుచ్చిబాబు, తిరుమరెడ్డి సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ పృథ్వీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లోని యు. టీ. ఎఫ్ హోమ్ లో పాలటెక్నిక్ ఎంట్రన్స్ ఉచిత శిక్షణ ప్రారంభం



**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 6..** ఏపీ యు. టీ. ఎఫ్ ఏలేశ్వరం మండల్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన యు టీ ఎఫ్ హోమ్ నందు యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు అధ్యక్షతన సోమవారం పాలిటెక్నిక్ ఎంట్రాన్సు కు సంబంధించి ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించారు.50 మంది విద్యార్థులతో ఈ కోచింగ్ సెంటర్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని కోచింగ్ కు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ మొదటి రోజు విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో యు. టీ. ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి చక్రవర్తి , జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ జిల్లా అధ్యక్షులు సూరిబాబు , జిల్లా గౌరవ అధ్యక్షులు సాయిరాం, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రవివర్మ ,ఎం ఈ ఓ బి .అబ్బాయి మండల ప్రధాన కార్యదర్శి కే .రవి , సీనియర్ నాయకులు ఎం.రాంబాబు, గణపతి రావు ఏ.బీ.వీ.ప్రసాద్ మూర్తి , విశ్వనాథ్ రాజశేఖర్ మండల సెక్రటేరియట్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ... సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అధికారులకు ఆదేశాలు

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పాల్గొని మొత్తం 24 ఫిర్యాదులను అర్జీదరుల నుంచి సోమవారం స్వీకరించారు. వాటిలో భూ



తగాదాలు 7, కుటుంబ కలహాలు 9 ఇతర విభాగాలకు చెందినవి 8 గా గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలనికేవలం 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలని,అలాగే ఆ వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను విన్న ఎస్పీ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి శ్రద్ధ తో పని చేస్తున్నారని తెలిపారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 46 ఆవిర్భావ దినోత్సవ వేడుక

### - పాల్గొన్న మాజీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరు రాంకుమార్



**రౌతులపూడి,(మనసులో మాట) ఏప్రియల్ 06:** మండలంలోని బలరాంపురం ములగపూడి గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లవడు శ్రీను ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు చిలుకూరు రాంకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బలరాంపురం గ్రామంలో ఉన్న పార్టీ కార్యాలయంలో మరియు ములగపూడి లోని భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని రాబోయే స్థానిక ఎలా ఎన్నికలలో కూటమి గెలిపి లక్ష్యంగా పనిచేయాలని రామ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా పూర్వ అధ్యక్షులు చిట్రా పాపారావు, యనుముల రాజా, తంతపురెడ్డి మాణిక్యం, కొరుప్రోలు ఏసు, చింతకాయల గణేష్,అడిగర్ల రవి, దాసరి వీరబాబు, గొర్లి కోటీశ్వరరావు, రామ్ కుమార్, అప్పలనాయుడు, వనంబాబు తదితరులు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక




## గోనెడలో ఘనంగా 47 వ బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల బిజెపి అధ్యక్షుడు రాజబాబు

**కిర్లంపూడి (మనసులో మాట) ఏప్రిల్ 6..** ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఇంటిపైనా బిజెపి జెండా ఎగరడమే కాకుండా,గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో సీనియర్ బిజెపి నాయకుడు,మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు పిలుపునిచ్చారు.రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాలతో,జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల కృష్ణ వర్మ పర్యవేక్షణలో బిజెపి సీనియర్ నాయకుడు ,మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శరకణం రాజబాబు ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలకు మోడీ అందించిన పథకాలను వివరించారు.ప్రత్యక్ష,పరోక్ష రాజకీయాలను కూడా ప్రజలు మాట్లాడుకునే దిశ గా ఉన్నాయంటే మోడీ చలవే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనేటి శ్రీనివాసరావు,మండల ఓబిసి అధ్యక్షుడు పెంటకోట సత్యనారాయణ,మండల కార్యదర్శిలు భీమనాధులు వీరబాబు,ఆడారి రామచంద్రరావు,మండల ఉపాధ్యక్షుడు బుద్ధ సత్యనారాయణ,బిజెపి నాయకులు గోలి సుబ్బారావు, అరటా పెద్ద పోలీస్, బాలిమ్ రామకృష్ణ, అప్పారావు,వానపల్లి గంగాధర్,పలికిల సత్యనారాయణ, బొద్దేటి చిన్నబ్బాయి,పప్పుల రాంబాబు, బొద్దేటి బాబురావు,రాపేటి కోటేశ్వరరావు,నైదాన రవి,పిట్టా లోవ,కడియాల చిన్న,పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెదిరింపులతో స్వేచ్ఛాయుత ఎన్నికలకు భంగం...

- గ్రామాల్లో ప్రజలను బెదిరిస్తున్న మల్లాడి అనుచరులు..
- కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి






**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 6:** యానాం ఎన్.ఆర్.కాంగ్రెస్ అభ్యర్థి మల్లాడి కృష్ణారావు, అలాగే ఆయా గ్రామాల్లో ఆయన అనుచరులు, కార్యకర్తలు తమ పార్టీకి, ఇతర పార్టీలకు మద్దతుగా ఉన్న వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, పలు రకాలుగా భయపెడుతున్నారని సిటింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆరోపించారు. సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అంబేద్కర్ నగర్, గణపతి నగర్ లలో ముమ్మరంగా ప్రచారం చేశారు. అలాగే ఆయన సతీమణి లక్ష్మీ స్నేహ ఫెర్రీ రోడ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడడమంటే స్వేచ్ఛాయుత ఎన్నికలకు భంగం కలిగించడమే అన్నారు. ప్రజాస్వామ్యంలో నచ్చిన పార్టీకి మద్దతు ఇవ్వడానికి, నచ్చిన వ్యక్తికి ఓటు వేసే హక్కు, స్వేచ్ఛ ప్రజలకు ఉందని, ఇది రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. మల్లాడి అలాగే గ్రామాల్లో ఆయన అనుచరులు, కార్యకర్తలు చేస్తున్న బెదిరింపులు వల్ల ప్రజలు ఆందోళన తీవ్రంగా చెందుతున్నారని తెలిపారు. బెదిరింపులకు దిగేలా ఆయన కార్యకర్తలను,అనుచరులను ఎవరు ప్రోత్సాహిస్తున్నారో విజ్ఞులైన ప్రజలు గ్రహించాలన్నారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు.

# విధ్వంసం అహంకారం జగన్ నైజం..

### - వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మండిపడ్డ యనమల



**తుని, మనసులో మాట, ఏప్రియల్ 06..** విధ్వంసం,,, అహంకారం... జగన్ నైజమని అతనికి రాష్ట్ర ప్రయోజనాలపై ఇసుమంత ఆలోచన లేదని మాజీ ఆర్థిక మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ పై విషం చిమ్ముతున్న జగన్ మావిగన్‌తో మరో మారు అతని స్వరూపం బయట పడిందని యనమల ఎద్దేవా చేసారు.పునర్విభజన వల్ల దిశా దశా లేకుండా పోయిన నవ్యాంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేయింబవళ్ళు శ్రమిస్తుంటే జీర్ణించుకోలేక పోతున్న జగన్ రెడ్డి అడుగడుగునా మోకాలడ్డుతూ ఆంధ్ర ప్రదేశ్ కు తీరని ద్రోహం చేస్తున్నారని యనమల మండిపడ్డారు.న్యాయస్థానాలను చట్టసభలను గౌరవించకపోవటడం ద్వారా జగన్ నైజం, అహంకార ధోరణికి నిదర్శనమని యనమల ఎద్దేవా చేసారు. అధికార యావతో జగన్ 2019లో జగన్ ప్లాన్ ఏ తో ప్రజలను వంచించారని,ఒక్క అవకాశం నినాదంతో ప్రజలు జగన్ కు అధికారమిస్తే ఐదేళ్ళ పాటు విధ్వంసకర పాలనతో ఆంధ్ర ప్రదేశ్ ను అధోగతి పాలుజేసిన జగన్ కు 2024 లో బుద్ది చెప్పినా అతని వక్రబుద్ది మారలేదన్నారు.ఏపీకీ శాశ్వత రాజధాని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్ళి రాజధాని అమరావతికి చట్టబద్దత కల్పిస్తే దానిని జీర్ణించుకోలేక జగన్... మావిగన్ పేరుతో మరో జగన్నాటకానికి తెరలేపారని యనమల మండిపడ్డారు.ప్రజలు కనీసం ప్రతి పక్ష హోదా ఇవ్వకపోడంతో విషం కక్కుతున్న జగన్ ఏపీపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని యనమల రామకృష్ణుడు ఆరోపించారు. వైసీపీ మూడు రాజధానుల నినాదాన్ని గట్టిగా వ్యతిరేకించిన ప్రజలు ...సార్వత్రిక ఎన్నికల్లో జగన్ చెంప చెల్లుమనిపించినా గుణపాఠం నేర్వని అతడు మావిగన్ నినాదంతో అమరావతికి అడ్డుపడుతున్నారని మాజీ ఆర్థిక మంత్రి ఆరోపించారు. శివరామకృష్ణ కమిటి నివేదిక ను తనకు అనుకూలంగా వాడుకున్నారని, శాసన మండలి నిర్ణయాలును గౌరవించ కుండా పెద్దల సభను అవమానించిన జగన్, మూడు రాజధానుల పై కోర్టులు మొట్టికాయలు వేసిందని గుర్తు చేసిన యనమల విధిలేకే మూడు రాజధానుల బిల్లులను వెనక్కి తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు .రాష్ట్ర అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన అమరావతి బిల్లును జగన్ అవమాన పరుస్తున్నాడని యనమల దుయ్యబట్టారు. రాజధాని విషయంలో తన సొంత పార్టీ నాయకుల అంతర్గత భావాలను సైతం గౌరవించని జగన్,రాజధాని వంటి కీలక అంశంలో ఏక పక్షంగా వ్యవహరిస్తున్న జగన్ అహంకారం అతని విధ్వంసకర సిద్దాంతానికి నిదర్శనమని యనమల పేర్కోన్నారు.ఏపీ ప్రతిష్టకు దెబ్బ తీయాలన్నద్దే జగన్ సిద్ధాంతంగా కనపడుతుందని వ్యాఖ్యానించిన యనమల ఇప్పుడు మావిగన్ నినాదం తెరపైకి తీసుకొచ్చారని ఇది రాష్ట్ర ఇమేజ్ ను మరింత దిగజార్చే ప్రమాదం ఉందని యనమల ఆందోళన వెలిబుచ్చారు.విధ్వంసం, అహంకారపూరిత నిర్ణయాలు తీసుకునే వ్యక్తి నాయకుడిగా ఉండడానికి జగన్ అనర్హుడని యనమల స్పష్టం చేశారు.

# వర్షపు నీటి సంరక్షణకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

- జిల్లాలోని కాలువలు, చెరువులు, ఫీడర్ చానెల్స్ తూడు తొలగించాలి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి
- వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జల మట్టాలను పెంచాలి- ప్రభుత్వం నుండి రాయితీలు పొందే ఉద్యానవన రైతులు తమ క్షేత్రాలలో తప్పనిసరిగా ఫామ్ పాండ్స్ ఏర్పాటుచేసుకోవాలి
- దెందులూరు నియోజకవర్గం సోమవరప్పాడులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి






**ఏలూరు/ దెందులూరు, ఏప్రిల్, 6(మనసులో మాట)..** జిల్లాలో నీటి సంరక్షణ పనులు పూర్తిచేసేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. దెందులూరు మండలం సోమవరప్పాడు లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ నీటి చుక్కని సంరక్షించేందుకు రాబోయే 100 రోజులలో తీసుకోవలసిన చర్యలపై ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో గ్రామ, మండలాల వారీగా ఉన్న చెరువులు, కాలువలు, ఫీడర్ చానెల్స్ లను గుర్తించి వాటికి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యాన్ని గుర్తించి నీటి ప్రవాహానికి తూడు, గుర్రపుడెక్క వంటిని అడ్డంకులు తొలగించడానికి, చెరువులలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు పూడికతీత, పునర్నిర్మాణం, ఆక్రమణల తొలగింపు తదితర పనులపై ఈనెల 15వ తేదీలోగా ప్రతిపాదనలను ఇంజనీరింగ్ శాఖ అధికారులు రూపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రతిపాదించే పనులకు సంబంధించి 10 రోజులలోగా పరిపాలనా ఆమోదం అందించడం జరుగుతుం దన్నారు. పనులను 70 రోజులలోగా పూర్తిచేసి, జులై, 14వ తేదీలోగా బిల్లులు సమర్పించేలా 100 రోజుల ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రతిపాదనలు రూపొందించడంలో స్థానిక ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.వర్షపు నీటి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు ప్రధాన లక్ష్యంగా, జిల్లాలో భూగర్భ జల మట్టాలు వేసవి లో 6 మీటర్లు, వర్షాకాలం అనంతరం 3 మీటర్లకు చేరుకునేలా 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వం నుండి రాయితీలను పొందుతున్న ఉద్యానవన పంటల రైతులు తమ క్షేత్రంలో తప్పనిసరిగా ఫామ్ పాండ్స్ ఏర్పాటుచేసుకోవాలన్నారు. దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కురిసిన ప్రతీ వర్షపు చుక్కని పరిరక్షించడంతో పాటు భూగర్భ జలమట్టాలను పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దెందు లూరు నియోజకవర్గం గోదావరి, కృష్ణా డెల్టాలకు శివారు ప్రాంతంగా ఉందని, నాగార్జునసాగర్ కాలువ ద్వారా తమ నియోజకవర్గానికి సాగునీరు సరఫరాను నిర్దేశించినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదన్నారు. కావున 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం దెందులూరు నియోజకవర్గానికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 44 సాగునీటి సంఘాలు, 4 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు , 209 చెరువులు ఉన్నాయని 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంను దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అన్ని చెరువులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నీటితో కళకళ లాడేలా జిల్లాలోని ప్రతీ సాగునీటి సంఘాల ప్రతినిధులు రైతులను సమాయత్తం చేసి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా చూస్తామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాలువ నీటిని వినియోగించి తన నియోజకవర్గంలో 15 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. 2014-19 కాలంలో దెందులూరు నియోజకవర్గంలో చెరువులు, కాల్వలు, చెక్ డాం లు మరమ్మత్తులు, అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించానని, వాటిని ప్రస్తుత రేట్లకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి సమర్పిస్తానని, వాటిని మంజూరు చేయాలనీ కోరారు.

### జిత్ మోహన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో.. డాక్టర్ గిరజాల సోమరాజునాయుడికి

# 'కళా సేవా మిత్ర' పురస్కారం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** రాజమహేంద్రవరానికి చెందిన అమ్మ ఫిజియోథెరపి హాస్పిటల్ వైద్యుడు, నటుడు, గాయకుడు, రచయిత డాక్టర్ గిరజాల సోమరాజునాయుడికి "కళా సేవా మిత్ర" పురస్కారం లభించింది. ఆదివారం సాయంత్రం స్థానిక గోకవరం బస్టాండు వద్ద గల 'జిత్ మోహన్ మిత్ర కళావేదిక'లో ఎంతో వైభవంగా ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఆర్కెస్ట్రా పితామహుడు, శ్రీపాద జిత్ మోహన్ మిత్ర, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన మిత్ర బృందం 23 వ వార్షికోత్సవం కార్యక్రమానికి జిత్ మోహన్ మిత్ర అధ్యక్షత వహించారు. తన పేరుతొ ఏర్పాటు చేసిన మిత్ర బృందం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ 23ఏళ్ళు పూర్తిచేసుకుందన్నారు. ఈ సందర్భంగా నటుడు, గాయకుడు, రచయితగా గత 9 సంవత్సరాలుగా కళా సేవా రంగాల్లో డాక్టర్ గిరజాల సోమరాజునాయుడు చేస్తున్న విశేష కృషిని గుర్తించి, ప్రోత్సాహిస్తూ ఈ అభినందన సత్కారం ఏర్పాటు చేశామన్నారు. ముఖ్య అతిథులుగా పీవీఎస్ కృష్ణారావు, వీ జగపతి రావు, బోడపాటి సీతారామారావు, జీమా అధ్యక్షుడు డీఎస్ఎస్ శ్రీనివాసరావు, సుక్కిరెడ్డి శ్రీనివాస్, పిరాట్ల శ్రీహరి, రామకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడుతూ గిరజాల సోమరాజు నాయుడు నటుడిగా, గాయకుడిగా, రచయితగా, వైద్యునిగా అందిస్తున్న సేవలు అద్వితీయమన్నారు. కార్యక్రమానికి నూజెళ్ల సూరిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నటుడిగా, గాయకుడిగా, రచయితగా కళా రంగంలో డాక్టర్ గిరజాల సోమరాజునాయుడు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి వారిని "కళా సేవా మిత్ర" బిరుదుతో సత్కరించి, పూల మాలలతో అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీపాద జిత్ మోహన్ మిత్ర మాట్లాడుతూ.. "వైద్య వృత్తిలో ఎంతో బాధ్యతాయుతంగా ఉంటూనే, కళా రంగంపై ఉన్న మమకారంతో నటుడిగా, గాయకుడిగా, రచయితగా సోమరాజునాయుడు సాగిస్తున్న తొమ్మిదేళ్ల ప్రస్థానం ఎంతో అభినందనీయం" అని కొనియాడారు. పురస్కార గ్రహీత డాక్టర్ గిరజాల సోమరాజు నాయుడు మాట్లాడుతూ జిత్ మోహన్ మిత్ర అన్ని విధాలా తనను ప్రోత్సహించారని, వారి వలన ఎందరో ప్రముఖులతో పరిచయ భాగ్యం కల్గిందన్నారు. మిత్ర బృందం తనను సొంత బిడ్డగా ఆదరిస్తోందని అన్నారు. ఈ పురస్కారం తనకు మరిన్ని కళాత్మక బాధ్యతలను పెంచిందని, భవిష్యత్తులో కూడా కళా రంగానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. తన కళా సేవలను గుర్తించి, పెద్దల సమక్షంలో ఈ గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు, హాజరైన సాహితీ, కళా రంగ ప్రముఖులకు, మిత్ర బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరానికి చెందిన వివిధ సాహిత్య, స్వర, సంగీత, సాంస్కృతిక, కళా రంగాల ప్రముఖులు, జీమా సంస్థ తరపున మహేష్ తేజ్, పిచ్చుక మహేష్ బాబు, రామసాయి, పవన్, రవి, సురేంద్ర, వీ శ్రీనివాస్, రవీంద్ర , చలం, గుడాల సూరిబాబు, సాన నరేంద్ర, గుమ్మడి రత్నరాజు, గుంటూరి శ్రీనివాసరావు, పోస్టల్ ప్రసాద్, బీ రామ్ మోహన్, కేవీపీ మూర్తి, సామ్రాట్ అక్కినేని, కేవన్ మూర్తి, స్వాతి హోటల్ సత్యనారాయణ, జీవీఎస్ లక్ష్మి తులసి, బీఎస్ఎన్ఎల్ మూర్తి, సూర్య కుమారి, మూర్తి, సీహెచ్ విశ్వనాథ్. మురుకుట్ల కృష్ణ , డాక్టర్ హరి, సత్యకృష్ణ, రేవతి, వడ్డాది నాగేంద్ర, మంగళంపల్లి సోమయాజులు, ప్రసాద్ , రిమ్మలపూడి రామ్, శ్రీపాద శంకర రావు, బషీర్, కృత్తివెంటి ఫణి, బషీర్, సూర్య సిద్ధాంతి, షాజహాన్ , సుదర్శన బాబు, ఉప్పు సుబ్రహ్మణ్యం, కే వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, అడబాల రామకృష్ణ, డాక్టర్ గిరజాల చిన్నారామ్, రాజమహేంద్రవరానికి చెందిన వివిధ సాహిత్య, స్వర, సంగీత, సాంస్కృతిక, కళా రంగాల ప్రముఖులు, సభ్యులు పాల్గొని డాక్టర్ సోమరాజునాయుడును ఆత్మీయంగా అభినందించారు. తొలుత డాక్టర్ వంక బాలకృష్ణ ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది.



### బాలల హక్కుల ఉల్లంఘన బాధ్యులపై

# కఠిన చర్యలు తప్పవు

**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 6:** అంబాజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సిహెచ్ మణికంఠ చేత పాఠశాల ఆవరణలో గోతులు తీసే పనిలో పాల్గొనాల్సిందిగా ఉపాధ్యాయ డు చెప్పారని, దీంతో గోతులు తీసే క్రమంలో గుణపం తగిలి మధ్య వేలు తీవ్రంగా గాయపడిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోందని రాష్ట్ర బాలలహక్కుల కమీషన్ డైరెక్టర్ డాక్టర్ మానస అన్నారు. గాయపడిన విద్యార్థి అమలాపురంలో ఒక ప్రైయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆ బాలుడు ని సోమవారం నాగ మానస పరామర్శించారు. ఈ సందర్భంగా బాలుడితో ఆమె మాట్లాడుతూ ఎవరు ఈ పనులు చేయించారు? ఎందుకు చేయించారు?" అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టారు. విచారణలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడిందని. బాలుడిని ప్రమాదకరమైన పనుల్లో పాల్గొనేటట్లు ప్రేరేపించడం ద్వారా బాలల భద్రత పట్ల ఘోరమైన నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు తేటతెల్లమైందన్నారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం స్పష్టంగా కనిపిస్తోందని పాఠశాల పరిధిలో బాలల చేత ఇలాంటి పనులు చేయించడం చట్టవిరుద్ధమని, ఇది బాలల హక్కులపై ప్రత్యక్ష దాడి అని కమిషన్ సభ్యురాలు స్పష్టం చేశారు. ఈ ఘటనపై సమగ్ర నివేదిక తయారు చేసి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులు పాఠశాల విద్యకు మాత్రమే పరిమితం కావాలని బాలల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# రాష్ట్రానికి వెన్నెముక వ్యవసాయం

### ఆత్రేయపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు, కలెక్టర్ మహేష్ కుమార్



**కొత్తపేట (మనసులో మాట )ఏప్రిల్ 6..** రైతే రాజని, వ్యవసాయమే మన వెన్నుముకని, మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రమని, వ్యవసాయమే, మన రాష్ట్ర అభివృద్ధి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురంలో సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఆకుల రామకృష్ణ, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వాడపల్లి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు,పాలూరి సత్యానందం,సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులతో కలిసి రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్రేయపురంలో ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యంలో తేమశాతాన్ని పరీక్షించారు. కొనుగోలు విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల మెట్రిక్ తనుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసిందన్నారు. ధాన్యాన్ని రవాణా చేసేందుకు 17,200 లారీలు సిద్ధం చేసిందన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాకు రూ. 2,389లు,సాధారణ రకం ధాన్యానికి రూ. 2,369లు చెల్లిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ధాన్యం అమ్ముకుంటే డబ్బులు వస్తాయో, రావో, ఎప్పుడు వస్తాయో తెలియని దౌర్భాగ్య పరిస్థితి, బరకాలు లేని పరిస్థితి, గిట్టుబాటు ధరలు లేని పరిస్థితులు, ఈ కేవైసీ జరగని పరిస్థితులు అప్పుడు ఉండేవన్నారు. అటువంటి పరిస్థితులు సరిదిద్దుకుని, రైతులు అమ్ముకున్న ధాన్యానికి ఆరు గంటల్లోనే డబ్బులు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం.ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకవరంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 6 :** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని గోకవరం గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో ఉన్నటువంటి బిజెపి జండా స్తూపం వద్ద గోకవరం మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మట్టా మంగరాజు, మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆదివిష్ణు మాట్లాడుతూ బిజెపి సైద్ధాంతిక బలం కలిగిన పార్టీ అని, దేశం కోసం ధర్మం కోసం నిరంతరం పనిచేసే వేలాదిమంది నాయకులు కలిగిన పార్టీ అని, నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్, అంటే దేశానికి ప్రథమ ప్రాధాన్యత పార్టీకి రెండో ప్రాధాన్యత వ్యక్తిగతానికి మూడవ ప్రాధాన్యత ఇచ్చే లక్షలాదిమంది కార్యకర్తలు కలిగిన పార్టీ బిజెపి అన్నారు. భారతదేశంలో అతిపెద్ద పార్టీ, అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ బిజెపి అన్నారు. అత్యధిక రోజులు ప్రధాని పదవిని నిర్వహిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. దేశాన్ని శక్తివంతమైన దేశంగా విశ్వగురుగా నిలబెట్టడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, బిజెపి అజెండాలోని మూడు ముఖ్యాంశాలలో ఇప్పటికే రెండు పూర్తి చేయడం జరిగిందని అందులో అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణము, కాశ్మీర్ లో 370 అధికరణము రద్దు, ఇప్పటికే పూర్తయ్యాయని ఇక ఉమ్మడి పౌరస్మృతి కూడా అమలులోకి తెచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఒక ఛాయ్ వాలా కూడా ప్రధానమంత్రి పదవిని అధిష్టించే అవకాశం ఒక్క భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉంటుందని, సన్యాసి కూడా అతిపెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం బిజెపిలో మాత్రమే ఉంటుందని, బిజెపిలో వారసత్వం ఉండదని, అనువంశిక పాలన ఉండదని, సామాన్య కార్యకర్త కూడా ఉన్నత స్థానానికి ఎదగగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు, రైల్వే బోర్డు నెంబర్ బత్తుల వెంకన్న బాబు, జిల్లా బిజెపి కార్యదర్శి కోన వెంకట సురేష్, తామర్ల రాంబాబు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు దాసరి నరసింహారావు, కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ, పీతా సత్యనారాయణ, మార్గాని వెంకటేష్, పిల్లా సత్యనారాయణ, పిల్లా గంగాధరం, సబ్బిళ్ళ రామారెడ్డి, అడపా సతీష్, నరాల శెట్టి తాతయ్యలు తదితరులు పాల్గొన్నారు



## నాయిబ్రాహ్మణులపై కుల వివక్ష చూపిన అప్పనపల్లి ఆలయ అసిస్టెంట్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

**ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య డిమాండ్**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** డా .బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు రెడ్డి నాయిబ్రాహ్మణ కులాన్ని కించపరుస్తూ, ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి వి.వి.ఎస్. గోపాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కాకినాడలోని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ ని కలిసి ఈ మేరకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

గత ఏప్రిల్ 4 వ తేది శనివారం అప్పనపల్లి దేవస్థానంలో తలనీలాలు సమర్పించిన ఒక భక్తుని వద్దకు వెళ్ళిన అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు రెడ్డి, బహిరంగంగా ప్రభుత్వం నిషేధించిన కుల వివక్షతో కూడిన పదజాలాన్ని (మంగళోడు, మంగలి వంటి పదాలు) వాడుతూ నాయిబ్రాహ్మణులను అవమానించారు. అంతటితో ఆగకుండా, ఆ దృశ్యాన్ని వీడియో తీయించి సుమారు వెయ్యికి పైగా సభ్యులున్న "బాల తిరుపతి సమాచారం 1 అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశారు. ప్రధాన డిమాండ్లు జి .ఓ 50 ఉల్లంఘన చేస్తూ నాయిబ్రాహ్మణులను తక్కువ చేస్తూ మాట్లాడటం చట్టరీత్యా నేరమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఒక బాధ్యతాయుతమైన అధికారి ఇలా ప్రవర్తించడం ఆక్షేపనీయమని గోపాలకృష్ణ ధ్వజమెత్తారు.

అధికారి తొలగింపు కుల వివక్షకు పాల్పడిన సదరు అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు రెడ్డిని తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

గ్రూప్ అడ్మిన్లపై చర్యలు సామాజిక వర్గాన్ని కించపరిచే వీడియోను వైరల్ చేసిన సోషల్ మీడియా గ్రూపు అడ్మిన్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయిబ్రాహ్మణ సమాజపు ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు బి.సి. కమిషన్ సభ్యులకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధులు అంబేద్కర్ కోనసీమ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ర్యాలీ లోవరాజు కాకినాడ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మెలిపాక నాగ సత్యనారాయణ ( నాగబాబు) కాకినాడ సిటీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వేపాడ శ్రీనివాసరావు కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెదురుపావులూరి నాని జిల్లా కార్యదర్శి అగినాడ కృష్ణ మోహన్ జిల్లా కోశాధికారి తమిరి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మూడు రెట్లు లాభం ఆశచూపి మోసాలకు పాల్పడుతున్న నకిలీ నోట్ల ముఠా అరెస్ట్

**రూ. 2 కోట్ల విలువైన డమ్మీ కరెన్సీ స్వాధీనం**




**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 6 :** పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., ఆదేశాల మేరకు, భీమవరం డీఎస్పీ రఘువీర్ విష్ణు పర్యవేక్షణలో, భీమవరం వన్ టౌన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక నకిలీ నోట్ల ముఠాను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను భీమవరం వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**కేసు పూర్వాపరాలు:**

నిందితులు అమాయక ప్రజలకు మూడు రెట్లు అధిక లాభం వస్తుందని ఆశ చూపి, 'చిల్డ్రన్ బ్యాంక్' అని ముద్రించిన డమ్మీ నోట్లను అసలైనవిగా నమ్మించి వంచించేవారు. ఈ క్రమంలో భీమవరానికి చెందిన ఒక వ్యక్తి నుండి రూ. 3 లక్షలు కాజేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, ఏఎంసీ మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్ సమీపంలో ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు, ఎస్సైలు బి.వై. కిరణ్ కుమార్, ఎస్.వి.వి.ఎస్. కృష్ణాజి మరియు సిబ్బందితో కలిసి నిందితులను వల పన్ని పట్టుకున్నారు. ఈ కేసులో అరెస్ట్ అయిన వారిలో బిక్కవోలు మండలానికి చెందిన కొవ్వూరి గోపి చంద్ర రెడ్డి (23), జంగారెడ్డి గూడెంకు చెందిన వేముల మోహన సాయి (26) మరియు బర్రె సుధీర్ ఉన్నారు.

నిందితుల వద్ద నుండి సుమారు రూ. 2 కోట్ల విలువైన డమ్మీ కరెన్సీ (400 బండిల్స్), 18 డమ్మీ నోట్ల కట్టలు, ఎనిమిది 500 రూపాయల అసలు నోట్లు, నేరానికి ఉపయోగించిన కారు మరియు రెండు నకిలీ నంబర్ ప్లేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జతీ చీశీ: 81/2026, ఖ/o 318(4), 179 దీచీ కింద కేసు నమోదు చేసి, నిందితులను కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి 15 రోజుల రిమాండ్ విధించింది. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ప్రలోభాలకు లోనై ప్రజలు మోసపోవద్దని, ఇటువంటి అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 6:** ప్రజల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రమాదాలను గణనీయంగా తగ్గించడానికి కమిటీ సభ్యులు సమన్వ యంతో పాటుపడాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ బ్లాక్ స్పాట్స్ గుర్తించి స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించాల న్నారు.జాతీయ రహదారులు, గ్రామీణ రోడ్ల కలయికల వద్ద స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేయాలన్నారు.అతి వేగం, డ్రంక్ డ్రైవింగ్, హెల్మెట్, సీట్ బెల్ట్ పాటింపులపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కార్యక్ర మాలు విస్తృతంగా చేపట్టాల న్నారు. గత సమావేశ మినిట్స్ పై తీసుకున్న చర్యలను సమీక్షించి గత ఏడాది కాలంలో ప్రమాదాల సంఖ్య, సంభవించిన మరణాలు ,విధించిన జరిమానాలు అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. వైద్య ఆరోగ్యశాఖ ట్రామా కేర్ సెంటర్లు ఆసుపత్రి వైద్య సేవల ద్వారా ఎంత మంది రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందించింది చర్చించారు. ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకోవ లసిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నివారించదగిన రోడ్డు ప్రమాదాలను తగ్గించ డానికి అన్ని విభాగాలు కలిసి చర్యలు తీసుకోవాలన్నారు ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యత అన్నారు రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ట్రాఫిక్ భద్రతను మెరుగు పరచాలన్నారు. జరిగిన ప్రతి రోడ్డు ప్రమాదాలను విశ్లేషించి ప్రమాదాలు సంభ వించడానికి గల కారణాలను బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నా రు అతి వేగం, మద్యం సేవించి డ్రైవింగ్, హెల్మెట్/సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తు న్నాయ న్నారు.ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలన్నా రు.పాఠశాలలు, కాలేజీలలో రోడ్ సేఫ్టీ అవగాహనడ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. అత్యవసర సేవల స్పందన అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, ట్రామా కేర్ సెంటర్ల లో సౌకర్యాలు, ప్రమాదం జరిగినప్పుడు తక్షణ చికిత్స అందుబాటు ఉంచాలన్నారు. రోడ్డు మౌలిక సదుపాయాల మెరుగుదలకు మరమ్మ త్తులు, గుంతల పూడ్చివేత ,స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయాల న్నారు.పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్‌లు, ఫుట్‌పాత్ లు నిర్మించాలన్నారు.పోలీస్, రోడ్డు & భవన శాఖ , ట్రాన్స్‌పోర్ట్ శాఖ, ఆరోగ్య శాఖల మధ్య సమన్వ యం తప్పనిసరన్నారు. జిల్లా స్థాయిలో రహదారి ప్రమాదా లను తగ్గించడానికి మరియు ప్రయాణీకుల భద్రతను మెరుగు పరచడానికి నిర్వహించే అత్యంత కీలకమైన సమా వేశమన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వైద్యం అందే లా చూడటం.ప్రమాదం జరిగిన మొదటి (గోల్డెన్ అవర్) గంటలోపు బాధి తుడిని ఆసుపత్రికి చేర్చడం.హైవేల వెంట అంబులెన్స్‌ల అందు బాటును పర్యవేక్షించడం. ట్రామా కేర్ కేంద్ర ఆసుపత్రులలో అత్యవసర వైద్య సేవలు అందాలన్నారు. జొన్నాడ ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల తాకిడి పెరగడంతో రావులపాలెం జంక్షన్ కు జనాభా తాకిడి పెరిగిందని జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సర్వీసు రోడ్లు కూడా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఎస్పీ రాహుల్ మీనా, జాతీయ రహదా రులు విభాగం ప్రాజెక్టు డైరెక్టర్ బి కృష్ణమూర్తి జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు జాతీయ రహదా రులు ఏఈ వెంకటరమణ ఆర్ అండ్ బి ఎస్ ఈ బి రాము, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఎం ఎం హెచ్ ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంతిలక్ష్మి మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 6..** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం కాజులూరు మండలంలో పలు గ్రామాల్లో సంబరాలుగా పండుగ వాతావరణంలో కార్యకర్తలు ప్రజలతో కలిసి మమేకమై జరుపుకున్నారు, ఈ కార్యక్రమాలకి మండల అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మన ఊరు మన జెండా జిల్లా కో కన్వీనర్ సలాదివీరబాబు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సలాది వీరబాబు మాట్లాడుతూ దేశంలో 1950 నాటి పరిస్థితులు దృష్ట్యా, అప్పటి పార్లమెంట్లో కాంగ్రెస్ దుశ్చర్యలు అంబేద్కర్ గారికి జరిగిన అవమానం, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశాన్ని యూనిటీ చేసిన విధానాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోవడం ఇందిరాగాంధీ ఎమర్జెన్సీతో ప్రజల్ని ఇబ్బందికర పరిస్థితిలోకి నెట్టే ప్రయత్నం,, ఇలాంటి నాటి పరిస్థితులను బట్టి, దేశానికి ప్రత్యామ్నాయ పార్టీ దేశం కోసం పనిచేసే పార్టీ కావాలని అప్పుడు పెద్దలు నిర్ణయించుకోవడం జనసంఘ్ ఏర్పడి తరువాత అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో 1980లో భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించి భారతదేశ ప్రజల మన్ననలను పొందడంలో, పటిష్టమైన పునాది ఏర్పరుచుకుని,, ఈ రోజున ప్రియతమ ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాలకు దిక్సూచిగా భారత్ విశ్వగురువుగా, వికసిత భారత్ 2047 నినాదంతో ముందుకు దూసుకెళ్తుందన్నారు, దేశం ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్, అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్తా క్రమశిక్షణతో పని చేయడం, ఆ జెండాకు గౌరవివ్వడంలో ఏ ఒక్కరు తగ్గనివారిగా పార్టీ జెండా నీడలో క్రమశిక్షణతో పని చేయడం ద్వారానే, ఇంత అభివృద్ధి సాధ్యమయ్యిందని అలాగే కాజులూరు మండలం లో కూడా ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని రాబోయే రోజుల్లో ఆశీర్వదించాలని మండల అధ్యక్షుడు కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్, దేవు పట్టాభి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ పైడికొండల రామకృష్ణ, మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎం ఏడుకొండలు, యువమోర్చా నాయకులు పుణ్యమంతుల నరేంద్ర, పైడికొండల సత్తిబాబు తదితర కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పిఠాపురంలో పేదల 'గూడు'పై కూటమి సర్కారు కన్ను!

**- మసీదు మాన్యం లేఅవుట్‌లో వైసీపీ భారీ ఆందోళన - ఆయుష్ కళాశాల ప్రతిపాదనపై వంగా గీత నిప్పులు..**



**పిఠాపురం, ( మనసులో మాట) ఏప్రిల్ 6 :** పిఠాపురం పట్టణంలోని పేద లబ్ధిదారుల సొంతింటి కలలను కూటమి ప్రభుత్వం చెదరగొడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ధ్వజమెత్తారు. పట్టణం లో చిత్రాడ రోడ్డు లోగ ల మసీదు మాన్యం లేఅవుట్‌లో గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను, ఇప్పుడు ఆయుష్ కళాశాల నిర్మాణం పేరుతో లాక్కునేందుకు జరుగుతున్న ప్రయత్నాలను నిరసిస్తూ సోమవారం వైసీపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన నిర్వహించారు.

**జనసంద్రమైన పాదయాత్ర**

మసీదు మాన్యం లేఅవుట్ వద్ద వందలాది మంది మహిళా లబ్ధిదారులతో కలిసి వైసీపీ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం అక్కడ నుండి పట్టణ ప్రధాన రహదారి గుండా 'పాడ' కార్యాలయం వరకు భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులన్నీ నిరసనకారులతో నిండి జనసంద్రంగా మారాయి. కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

**ఎవరి లబ్ధి కోసం ఈ ప్రతిపాదన?**

ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పిఠాపురం పట్టణంలో వేలాది మంది పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, వారి పేరున స్థలాలను రిజిస్ట్రేషన్ కూడా చేశామని గుర్తు చేశారు. "రిజిస్ట్రేషన్లు పూర్తయిన భూములను ఇప్పుడు ఆయుష్ కళాశాల పేరుతో మళ్లించడం ఎవరి లబ్ధి కోసం?" అని ఆమె ప్రశ్నించారు. పేదలకు దక్కిన గూడును లాక్కోవడం సమంజసం కాదని, తక్షణమే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**మౌలిక సదుపాయాలు కల్పించాలి**

కేవలం మసీదు మాన్యం లేఅవుట్ మాత్రమే కాకుండా, పట్టణంలోని ఇతర లేఅవుట్లలో కూడా లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మహిళలు డిమాండ్ చేశారు. లేఅవుట్లలో తక్షణమే రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, గృహ నిర్మాణాలు ప్రారంభించేందుకు వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పాదయాత్ర అనంతరం పాడ కార్యాలయంలో పీడీ శివరాం ప్రసాద్‌ను కలిసి వైసీపీ నేతలు, ఇళ్ల స్థలాల లబ్ధిదారు మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబి, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, పట్టణ అధ్యక్షుడు రావుల మాధవరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్లు బొజ్జా రామయ్య, బోను దేవా, తలిశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్. లలితాదేవి, చెల్లూరి లోవరాజు, పెదపాటి రాజేష్ కుమార్, నాయకులు వజ్రపు వీరేషు, బత్తిన రాజశేఖర్, కొతెం దత్తుడు, పితాని కాశీ విశ్వనాథ్, ఆలీ, మొహియుద్దీన్, గుల్లపల్లి గణేష్, ఖండవల్లి చిన్న లోవరాజు, మేడిశెట్టి ఉమామహేశ్వరరావు, బత్తుల నాగ సాయి రామ్, ఉలవల భూషణం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తక్షణమే మసీదు మాన్యం ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టి పేదలకు అనువుగా స్థలాలు సిద్ధం చేయాలని లేకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కోనలోవ లో ఇల్లు కాలిపోయిన కుటుంబస్తులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**రంపచోడవరం మనసులో మాట ఏప్రిల్ 6..**
అడ్డతీగల మండలం. కోన లోవ గ్రామంలో అగ్నికి ఆహుతైన ఎస్సీ కాలనీలో విద్యుత్ షార్క్ సర్క్యూట్తో 4 నివాస గృహాలు పూర్తిగా కాలి బూడిద అయ్యి నిలువ నీడ లేక తినడానికి తిండి లేక కట్టుకోవడానికి గుడ్డ లేక నిరుపేద ఎస్సీ 6 కుటుంబాలు రోడ్డున పడి ఆశ్రయం కోసం ఎ ద ం ం చ ా స ా విలవిలలాడుతున్నారన్నారు.ఇదే సమయంలో వారికి ధైర్యం చెప్పి వారిలో మనోధైర్యం నింపడం కోసం ఎంఆర్పీఎస్ నాయకత్వం ముందుకు వచ్చి వారిని పరామర్శించి వారందరిని తీసుకొని రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ని కలిసి వారికి న్యాయం చేసే విధంగా త్వరత గతిన శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు పోవాలని మిరియాల శిరీష దేవిని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి. ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ ఉమ్మడి అల్లూరి జిల్లా ఎమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు మాదిగ ఉపాధ్యక్షులు వేమగిరి అర్జున్ మాదిగ సీనియర్ నాయకులు బోడపాటి కామరాజు మాదిగ అయినవిల్లి అనిల్ మాదిగ మోర్త లాజరు తదితరులు పాల్గొన్నారు



## సీఎం సహాయ నిధి పేదలకు వరం

**56 మందికి లబ్ధిదారులకు రూ 27 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 6 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో 56 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి రూ 27,77,339 చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఇప్పటివరకు 39వ విడతలో 693 మంది లబ్ధిదారులకు రూ 5,39,62,516 లను అందించడం జరిగిందన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి - సీఐ జి. శ్రీనివాస్



**పిఠాపురం (మనసులో మాట) ఏప్రిల్ 6..** గొల్లప్రోలులో పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్, ఎస్ఐ ఎన్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రహదారి నిబంధనలపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఈ సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. అనంతరం ఆటో కార్మికులకు నూతన ఖాకీ షర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులతో పాటు గొల్లప్రోలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ



**పాలకొల్లు, (మనసులో మాట) ఏప్రిల్ 5 :** బిజెపి సిద్ధాంతకర్త, మహనీయులు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను కార్యకర్తల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో, పాలకొల్లు రూరల్ మండల అధ్యక్షులు వాసా మహేష్ ఆధ్వర్యంలో బల్లిపాడులోని క్షత్రియ కళ్యాణమండపంలో "పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి, పార్టీ బలోపేతం, సిద్ధాంతాలు మరియు భావజాలంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు : ఐనంపూడి శ్రీదేవి (బిజెపి జిల్లా అధ్యక్షురాలు), అల్లూరి పద్మావర్మ (బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు), కోరా రామ్మూర్తి (బిజెపి సీనియర్ నాయకులు), పి.వి. రాఘవులు (బిజెపి సీనియర్ నాయకులు), దత్తు ప్రసాద్ (జిల్లా ప్రధాన కార్యదర్శి), తోట గంగరాజు (జిల్లా ప్రధాన కార్యదర్శి), ఉన్నమట్ల కబర్ది (రాష్ట్ర అధికార ప్రతినిధి), వాసా మహేష్ (పాలకొల్లు రూరల్ మండల అధ్యక్షులు) ఈ శిక్షణ కార్యక్రమంలో పాలకొల్లు రూరల్ మండల బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర అవగాహన పొందారు.

## కొత్తపల్లి లో అందరి సమక్షంలో దిండి పుట్టినరోజు వేడుకలు



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 6 :**గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు దిండి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు, అభిమానులు. స్నేహితులు, కూటమి నాయకులు. చిన్నారుల సమక్షంలో కేక్ కటింగ్ తో అంగరంగ వైభవంగా వెంకటేశ్వరరావు స్వగృహంలో జరిగాయని కూటమి మహిళ టిడిపి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి తెలిపారు. దిండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు అందరి సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వెంకటేశ్వరరావు అభిమానులు. స్నేహితులు, బంధువులు. కూటమి నాయకులు, కార్యకర్తలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకా' తప్పనిసరి - సీఐ జి. శ్రీనివాస్

**అల్లు అర్జున్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ**




**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 06:** మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకా ఎంతో కీలకమని పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ "ప్రతి సంవత్సరం ఒక మంచి పని" చొరవలో భాగంగా అల్లు అర్జున్ అభిమానుల సంఘం రూపొందించిన అవగాహన పోస్టర్లను సోమవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రాణాంతకమైన క్యాన్సర్ నుండి రక్షణ పొందేందుకు 9 నుండి 26 ఏళ్ల లోపు బాలికలు, మహిళలు ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ టీకా ఉచితంగా లభిస్తుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అభిమాన సంఘాలు ఇలాంటి సామాజిక బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు అద్దంకి వీర రాఘవ, సోటుసింగ్ పలువురు అభిమానులు పాల్గొన్నారు.



# భారీ వర్షం

- కూలిన చెట్లు....
- విద్యుత్ వైర్లపై కొమ్మలు...
- కరెంట్ సరఫరా కు అంతరాయం....
- వరి పంట కు తీవ్ర నష్టం...

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 6..** మండపేట నియోజకవర్గం ప్రాంతాల్లో సోమవారం ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల చెట్లు నేల కొరిగాయి. చెట్ల కొమ్మలు విద్యుత్ వైరులు పై పడ్డాయి. దీంతో కరెంట్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. భారీ గా గాలులు వీచాయి. మెరుపులు ఉరుములు తో భారీ వర్షం కురిసింది. గాలులు ఉధృతి కి ఇప్పుడిప్పుడే పూలు పూసి న మామిడి పూత మొత్తం రాలిపోయింది. ఈ ప్రాంతంలో వరి కోత దశ కు వచ్చింది. కొత్త అమావాస్య అనంతరం అంటే ఉగాది పండుగ తర్వాత నుండి కోతలు కోస్తారు. కాగా మరో పది రోజులలో మొత్తం పంట కోత లు ఆరంభించే పరిస్థితి. ఈ దశలో అకాల వర్షం రైతు నడ్డి విరిచింది. వరి గింజలు గాలి వాన కు రాలిపోయాయి. ఇది పంటల దిగుబడి పై ప్రభావం చూపనుందని రైతులు చెబుతున్నారు.

మండపేట బస్ స్టాండ్ సమీపంలో కృష్ణ టాకీస్ ఎదురుగా ఉన్న రజకుల చెరువుల్లో అనుకొని ఉన్న భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో రోడ్ కు అడ్డంగా కొమ్మలు పడ్డాయి. ఇటీవల పుర పాలక సంఘం ఆధ్వర్యంలో అక్కడ డ్రైన్ నిర్మించారు. ఆ సమయంలో చెట్ల వేర్లు నరికేయడం వల్ల అవి బలహీన పడి ఇప్పుడు వీచిన గాలులకు పడిపోయాయని స్థానికులు చెపుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నీడ ఇచ్చే ఈ చెట్లు కూలిపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. కాగా వర్షం నీరు డ్రైన్ నుండి పొంగి రోడ్ పై ప్రవహించింది. డ్రెయిన్ల లో ప్లాస్టిక్ వ్యర్థాలు అడ్డు ఉండడం తో డ్రైన్ లు నీరు లాగడం లేదు. కాగా కొద్ది సేపు కురిసిన వర్షం ఆగిపోవడం తో తిరిగి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉష్ణోగ్రత ఒక్కసారిగా పెరిగింది. రేపటి నుండి విపరీతమైన ఎండలు ఉక్కపోత ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

### శుభ కార్యానికి వెళ్ళి తిరిగి వస్తూ

# తిరిగిరాని లోకాలకు పయనం

- కాల్వ లోకి దూసుకువెళ్ళిన కారు
- భార్యభర్త మృతి
- తల్లిదండ్రులు, చిన్నారులను రక్షించిన స్థానికులు.



**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 6..** మండపేట మండలం తాపేశ్వరం శివారు పేకేటి పాకలు సమీపంలో సోమవారం తెల్లవారుజామున పెద్ద కాల్వ లోకి కారు దూసుకుపోయింది. ఈ ఘటన లో వెలగతోడు కు చెందిన భార్య,భర్త అక్కడికక్కడే మృతి చెందారు. కారు వెనుక సీటు లో ఉన్న మృతుడి తల్లీ తండ్రి, ఇద్దరు కుమారులు ను స్థానిక యువకులు రక్షించారు. ఈ నేపథ్యంలో మృతుల సొంత గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మండపేట రూరల్ సి ఐ దొరరాజు, ఎస్ ఐ కిషోర్ ల కథనం మేరకు

మండపేట మండలం వెలగ తోడు కు చెందిన బోగిళ్ల వీర వెంకట సతీష్ (40) రాజమహేంద్రవరం లోని పేపర్ మిల్లు లో ఎలక్ట్రికల్ ఇంజినీర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 3 న కాకినాడ లో జరిగే వివాహ వేడుకలు కు వెళ్ళారు. అక్కడ నుండి ఆదివారం రాత్రి సొంత గ్రామం వెలగ తోడు కు కారు లో బయలు దేరారు. కారు డ్రైవింగ్ సతీష్ చేస్తున్నారు. ముందు సీట్లో ఆయన పక్కన భార్య పద్మ(36) వెనుక సీట్లు లో సతీష్ తండ్రి వెంకట్రావు, తల్లి పద్మ, కుమారులు మోక్షజ్ఞ, జితేష్ లు కూర్చున్నారు. మండపేట నుండి పేకేటి పాకలు రోడ్ లో వెలగ తోడు వెళుతుండగా పేకేటి పాకలు సమీపంలో పెద్ద కాల్వ లోనికి అదుపు తప్పి దూసుకుపోయింది. ఈ నేపథ్యంలో కారు ముందు భాగం నీటిలో కూరుకు. వెనక భాగం పైన ఉంది. ప్రమాద సమయంలో అక్కడ ఉన్న స్థానిక యువకులు తక్షణమే చొరవ చూపి కారు లో ఉన్న వృద్ధులు, చిన్నారులను పైకి తీసుకొని వచ్చారు. కాగా నీటిలో మునిగి భార్య భర్త ఇద్దరు చనిపోయారు. రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని క్రేన్ సహాయం తో మృత దేహాలు వెలికి తీశారు. మండపేట ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్ట్ మార్టం కు తరలించారు. దీనిపై రూరల్ ఎస్ ఐ కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ దొరరాజు పేర్కొన్నారు. కాగా తమ గ్రామానికి చెందిన ఇద్దరు ప్రమాదం లో మృతి చెందటం తో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# పిఠాపురం రైల్వే స్టేషన్ కి మహర్దశ

### - 37.25 కోట్లతో పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి - ఫలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి






**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 06:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో ఢిల్లీ పర్యటనలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి పిఠాపురం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించి, స్టేషన్ అభివృద్ధిని కోరారు. ఆయన అభ్యర్థన మేరకు రూ. 37.25 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో స్టేషన్ భవనం, ముఖద్వారం, ప్లాట్‌ఫారమ్స్, షెల్టర్లు, అత్యాధునిక టాయిలెట్లు దివ్యాంగుల కోసం ప్రత్యేక వసతులు కల్పించనున్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సీఎం చంద్రబాబు నాయుడులకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి అడుగులు పడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భూగర్భ జలాలు స్థాయిని పెంచే

# బాధ్యత మనందరిపై ఉంది

### "నీటి భద్రత సాగునీటి సంఘాలు బాధ్యత" కార్యక్రమానికి శ్రీకారం - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




**ఏలూరు/నూజివీడు, ఏప్రియల్ 06(మనసులో మాట)..** నూజివీడు పట్టణంలోని పెద్ద చెరువు వద్ద సోమవారం "నీటి భద్రత సాగునీటి సంఘాలు బాధ్యత" కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు రాష్ట్రంలో భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం, నీటి వనరులు సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా "నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" పేరుతో వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం దృష్ట్యా ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అధికారులకు, సాగునీటి సంఘాలు అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు సంఘ నాయకులు, రైతులతో సుదీర్ఘంగా సమీక్షించి మంత్రి కొలుసు పార్థసారథి పలుసూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను సంరక్షించడం భూగర్భ జలాలు స్థాయిని పెంచడం మనందరి బాధ్యత అన్నారు. నీటి వృథాను నివారించడం సమర్థ వంతమైన వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నూజివీడు నియోజకవర్గం 4 మండలాలో యంఐ ట్యాంకులు 68, పంచాయతీరాజ్ ట్యాంకులు 300 ఉన్నాయని తెలిపారు. కెపాసిటీ ఇన్ యంసియఫ్టి 4,117.852 , రిజిస్ట్రేషన్ ఆయకట్టు 25,947.09 ఎకరాలు ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజులు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని సాగునీటి కాలువలు, చెరువులు, జలాశయాలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సాగునీటి కాలువలు, చెరువులు గట్లను బలోపేతం చేయడం, కాలువల పూడికతీత, లాక్స్ మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ప్రజలు భాగస్వామ్యం ఉంటేనే పనులు వేగవంతంగా, నాణ్యతగా జరుగుతాయని అన్నారు. జలవనరులు శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందని తెలిపారు. కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 615 పనులు గుర్తింపు, కాలువల శుభ్రపరచడం, పూడికతీత పనులు జరుగుతాయని అన్నారు. ఏప్రిల్ 1620 పరిపాలనా అనుమతులు, ఏప్రిల్ 21జూలై 9 పనుల అమలు జూలై 1014 తుది నివేదిక సమర్పణ ఉంటుందన్నారు. ప్రజలు భాగస్వామ్యంతో నాణ్యమైన పనులు చేపట్టి, సాగునీరు శివారు భూములు వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలువలు, బోదుల ఆక్రమణలను తొలగించే దిశగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు మేరకు పనులను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు.

# బాలలపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

### - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ - మందాల గంగా సూర్య నారాయణ



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ మందాల గంగా సూర్య నారాయణ , ప్రాజెక్టు డైరెక్టర్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, కాకినాడ జిల్లా సి హెచ్. లక్ష్మీ , జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి హెచ్ వెంకట రావు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కాకినాడ నందు సర్జికల్ డిపార్ట్మెంట్, ఆర్ యు ఆర్ ఐ -1 నందు చికిత్స పొందుతున్న పెండ్యాల నిహాల్ ను పరామర్శించి అతని యొక్క యోగా క్షేమాలు అడిగి తెలుసుకోవడం మరియు బాబు యొక్క ఆరోగ్య స్థితి పై డాక్టర్ లను అడిగి తెలుసుకోవడం జరిగినది, దీనిలో భాగంగా బాలుని యొక్క వివరాలు తెలుసుకోగా బాబుది కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి గ్రామమని తన 8 సంవత్సరాల పెండ్యాల నిహాల్ తో ఓమ్మంగి గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవించడం జరుగుతుందని బాబు యొక్క తల్లి అతని 2 నెలల వయసులో చనిపోవడం తో చంద్రయ్య నే బాబుని పెంచడం జరుగుతుందని, పెండ్యాల నిహాల్ స్థానిక గవర్నమెంట్ స్కూల్ నందు 3 వ తరగతి చదువు కుంటున్నాడు నిహాల్ పక్క ఇంటి వారి ఆటో యొక్క సీటు కవర్ చింపి వేశాడు. వారు నిహాల్ యొక్క తండ్రి కి పిర్యాదు చేయగా నిహాల్ యొక్క తండ్రి చంద్రయ్య మద్యం మత్తులో విచక్షణ మరిచి బాబు నిహాల్ ని విచక్షణా రహితంగా ఇనుప చువ్వతో కొట్టి, అట్ల కాడతో వాతలు పెట్టడం జరిగినదని, తదుపరి అతను పరార్ అవ్వడం తో ఇంటి పక్క వారు తలుపులు తీసి బాబు స్పృహ లేకుండా ఉండటం గమనించి స్థానిక ఆసుపత్రి కి తరలించడం జరిగింది. తదుపరి స్థానిక ప్రత్తిపాడు సెక్షన్ 118 (1) బి ఎన్ ఎస్ క్రింద కేసు నమోదు చేసి బాబుని మెరుగైన చికిత్స కొరకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కాకినాడ నందు సర్జికల్ డిపార్ట్మెంట్, ఆర్ ఐ సి యు -1 నందు ఉంచి చికిత్స చేయించడం జరుగుతుంది అని ప్రత్తిపాడు సి ఐ ద్వారా తెలుసు కోవడం జరిగినది. దీనిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ మెంబర్ మందాల గంగా సూర్య నారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలల బాలికలను రక్షించుటలో ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. నిహాల్ యొక్క ఆరోగ్య పరిరక్షణ కొరకు అయ్యే ఖర్చు అంతయు ప్రభుత్వమే భరిస్తుంది అని ఇంతటి దారుణానికి వడి గట్టిన బాబు యొక్క తండ్రి ని చట్టపరంగా ఖటిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటివి సభ్య సమాజం ఖండించాలని అన్నారు. ప్రభుత్వం తరుపున, డిపార్ట్మెంట్ తరుపున బాబుకి అండగా నిలబడతామన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే వారు ఎంతటి వారు అయినా సరే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకో బడుతాయన్నారు.

అనంతరం కాకినాడ ప్రాజెక్టు డైరెక్టర్ మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖాధికారి సి. హెచ్ లక్ష్మీ మాట్లాడుతూ బాబు యొక్క ఆరోగ్య స్థితి ప్రస్తుతానికి నిలకడగా ఉందన్నారు. ఇంక బాబు ని అబ్జర్వేషన్ లో ఉంచడం జరిగినదని బాబు యొక్క ఆరోగ్యం మెరుగు అయిన తరువాత జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాబు యొక్క సంరక్షణ భాద్యతలు డిపార్ట్మెంట్ పర్యవేక్షిస్తుందన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ లు కే . శ్రీనివాస రావు జె .విజయ. పాల్గొనడం జరిగినది.

# కొత్తపల్లి రామాలయం వద్ద భారీ అన్న ప్రసాద వితరణ



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 6 :** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని పెద్ద వీధి రామాలయం దగ్గర అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. సోమవారం జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి భారీగా భక్తులు వచ్చారు. శ్రీ రామ నవమి ఉత్సవాలు రామాలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు



# గొల్లపల్లిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### - అమలాపురం మాజీ ఎంపీ హర్ష కుమార్ పిలుపు

**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 6:** ఈ నెల తొమ్మిదవ తేదీన జరుగనున్న యానాం అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జీవీ హర్ష కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్‌కు మద్దతు ప్రకటించేందుకు యానం వచ్చారు. స్థానిక ఆనంద రీజెన్సీలో జీవీ హర్షకుమార్, గొల్లపల్లి ని కలిసి పార్టీ కండువా కప్పి అభినందించారు. ఒక కీలక రాజకీయ పరిణామంలో, గతంలో యానాం ఉపాధ్యక్షుడిగా పనిచేసి ప్రస్తుతం ఇండిపెండెంట్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన తిరుకోటి ఆదిమూర్తి హర్షకుమార్ పై ఉన్న గౌరవంతో పోటీ నుంచి తప్పుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్‌కు ఆయన తన పూర్తి మద్దతును అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీకి సంబంధించి యానాం ప్రజలకు అశోక్ ఒక కీలక హామీ ఇచ్చారు. మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు వల్లే ఫ్యాక్టరీ నాశనమైందని ఆరోపించారు. ఫ్యాక్టరీ చైర్మన్ జి.ఎన్. నాయుడు, హర్షకుమార్ ని కలిశారని, వారి నాయకత్వంలో ఫ్యాక్టరీని తిరిగి పునర్నిర్మించి, పునరుద్ధరిస్తామని ప్రజలకు మాటిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొన్నారు.

# మంగరౌతు కుటుంబాన్ని పరామర్శించిన కాకినాడ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**గోకవరం (మనసులో మాట), ఏప్రిల్ 6 :** గోకవరం గ్రామానికి చెందిన మంగరౌతు వెంకటరమణ కుటుంబాన్ని కాకినాడ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు , మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మంగరౌతు వెంకటరమణ మృతి చెందారు. సోమవారం మంగరౌతు వెంకటరమణ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించి , ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ , సొసైటీ చైర్మన్ గాజింగం సత్యనారాయణ, మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి(చంటిబాబు), నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యుడు మంగరౌతు రామకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, దాసరి సీతారామకృష్ణ, బద్దిరెడ్డి బాబి, మండిగ గంగాధర్, మంగరౌతు శ్రీను, మంగరౌతు వాసు, మంగరౌతు చందు, నలమహారాజు, మోటపర్తి ఆనంద్, గోపీనాథ్ గుప్తా, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు

# పిజిఆర్ఎస్ విజ్ఞప్తులు రీఓపెను కాకుండా పరిష్కారానికి చర్యలు



**ఏలూరు, ఏప్రిల్, 6 (మనసులో మాట)..** పీజిఆర్ ఎస్ ద్వారా అందిన విజ్ఞప్తులు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో అందిన అర్జీలను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పీజిఆర్ ఎస్ ద్వారా అందిన విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. సోమవారం పీజిఆర్ ఎస్ లో 238 విజ్ఞప్తులు అందాయి.

# అంబేద్కర్ జయంతిని 'డ్రై డే'గా ప్రకటించాలి

### - ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం..- ప్రభుత్వానికి విజ్ఞప్తి



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 06:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా మద్యం, మాదకద్రవ్యాలకు సెలవు (డ్రై డే) ప్రకటించాలని ప్రజా మరియు దళిత సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సోమవారం స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు మాట్లాడుతూ.. గాంధీ జయంతి తరహాలోనే అంబేద్కర్ జయంతి రోజున కూడా మద్యనిషేధం అమలు చేయాలన్నారు. మద్యం వల్ల అనేక కుటుంబాలు ఛిన్నభిన్నమవుతున్నాయని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూరాకుల సింహాచలం, శాఖ రామకృష్ణ, పెదపాటి రాజేష్ కుమార్, ఉలవల భూషణం తదితర దళిత, బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొని, స్వీయ మద్యనిషేధంపై విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## తీపర్రులో మంత్రి కందుల దుర్గేష్ పర్యటన

**- మరణించిన బాధిత కుటుంబాలకు పరామర్శ**

నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 6. నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం తీపర్రులో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘానికి ఎన్నో సేవలు అందించి పరమపదించిన నిడదవోలు ఆర్యవైశ్య సంఘం టౌన్ అధ్యక్షులు పచ్చిపులుసు వీరభద్రంరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం తీపర్రు గ్రామంలో జనసేన కార్యకర్త మాచవరపు సుబ్బారావు మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ తర్వాత అదే గ్రామానికి చెందిన వెలగా శంకరం భార్య అనసూయ ప్రభావతి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల వద్దకు వెళ్లి అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. అంతకుముందు ఉసులుమర్రులో స్వామీజీ కాకరపర్తి వీర రాఘవేంద్ర కుమార్ ను కలిసి వస్త్రదానం చేశారు.

## అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

**- మోరంపూడి పోలేరమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి దుర్గేష్**
**- శోభిత్ వర్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కళాకారులకు సేవా పురస్కారాల ప్రదానం**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 6:** రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. సోమవారం రాజమహేంద్రవరంలోని మోరంపూడి గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ 12వ వార్షిక జాతర మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. భక్తిభావం సమాజంలో ఐక్యతను పెంచుతుందని, జాతరలు మన సంస్కృతికి ప్రతీకలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రి దుర్గేష్ కి ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు.

**కళాకారులకు గౌరవం - సేవా పురస్కారాల ప్రదానం..**

అనంతరం రాజమహేంద్రవరంలోని జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద శోభిత్ వర్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు చల్లగాలి శ్రీనివాస్ వర్మ, వెంకట రమా కళ్యాణి, అక్షర, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో పలువురు కళాకారులను మంత్రి కందుల దుర్గేష్ జ్ఞాపికలతో సత్కరించారు. సమాజ సేవలోను, కళా రంగంలోనూ రాణిస్తున్న పలువురు ప్రతిభావంతులకు 'సేవా పురస్కారాలను' అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రి దుర్గేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కళలను ఆదరించడం, కళాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యతని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ట్రస్టు సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, కళాకారులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యమానికి తీరని లోటు - వంకా నాగమణి కి ఘన వీడ్కోలు



**తణుకు (మనసులో మాట), ఏప్రిల్ 6:** సీపీఐ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు వంకా నాగమణి అంత్యక్రియలు సోమవారం తణుకులో అశ్రునయనాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆమె మృతి పట్ల పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు నివాళులర్పించారు. నాగమణి పార్థివ దేహాన్ని సందర్శించిన ప్రముఖులు పూలమాలలు అర్పించి, ఆమె మహిళా అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, వైసీపీ నాయకుడు చీర్ల రాధయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యురాలు అక్కినేని వనజ, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవానీ, తదితరులు ఉన్నారు. ఈ అంతిమయాత్ర సందర్భంగా సీపీఐ, మహిళా సమాఖ్య శ్రేణులు ఎర్రజెండాలతో "వంకా నాగమణి అమర్ రహే", "జోహార్ నాగమణి" అంటూ నినదించారు. నాగమణి పెద్ద కుమారుడు డాక్టర్ వంకా రామదాస్ ఆధ్వర్యంలో అంత్యక్రియల ఏర్పాట్లు జరిగాయి. చిన్న కుమారుడు ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళా హక్కుల సాధనలో, సామాజిక ఉద్యమాల్లో నాగమణి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె మరణం పార్టీకి, మహిళా ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.

# 'జలధార'తో ప్రతి ఎకరాకు సాగునీరు

## చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భజలాల పెంపు లక్ష్యంగా 4 దశల్లో కార్యక్రమం - మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు (మనసులో మాట) ఏప్రియల్ 6..** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన 100 రోజుల 'నీటి సంరక్షణ – జలవనరుల పరిరక్షణ' యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిడదవోలు నియోజకవర్గంలో 'జలధార' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం పెరవలి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు, సాగునీటి సంఘాల ప్రతినిధులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు నిర్వహించే ఈ 100 రోజుల కార్యాచరణలో భాగంగా చెరువుల పూడికతీత, కాలువల మరమ్మతులు, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా 4 దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని చెరువులన్నీ నింపి, భూగర్భ జలమట్టాన్ని కనీసం 1.5 మీటర్ల మేర పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని, ఆ మేరకు నియోజకవర్గంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువులను అనుసంధానం చేసే చైన్ లింక్ విధానం ద్వారా నీటి నిల్వలను పెంచి, వేసవిలో తాగు, సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నీటి భద్రత అంశంలో రైతులను, ప్రజలను భాగస్వామ్యం చేయాలని.. ప్రతి నీటి చుక్కను పొదుపు చేద్దాం– ప్రతి ఎకరాకు నీరందిద్దాం అనే నినాదంతో అవగాహన కల్పించి ముందుకు వెళ్లాలన్నారు. గ్రామ, మండల స్థాయి కమిటీల ప్రతిపాదనలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి పంపాలన్నారు. "నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత" అనే నినాదంతో సాగునీటి సంఘాలు క్షేత్రస్థాయిలో డ్రైవింగ్ ఫోర్స్‌గా పనిచేయాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిడదవోలు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కనూ సంరక్షించడం, ప్రతి ఎకరాకు నీరందించడం, ప్రతి రైతుకు భరోసానివ్వడమే కార్యక్రమం ఉద్దేశమని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వాటర్ బాడీస్ ఉండే చోట నీరు అడుగంటి పోకుండా అందుబాటులో ఉన్న నీటిని సంరక్షించుకోవాలని దిశానిర్దేశం చేశారు. రైతాంగానికి ఉపయోగపడే సాగునీటిని, ఇతరత్రా ఉపయోగపడే నీటిని తప్పకుండా అందించాలని తెలిపారు. ఈ క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మంత్రి దుర్గేష్ వివరించారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీ ఉంటుందని, నియోజకవర్గాల్లో ప్రతి మండలానికి ఎంపీడీవో అధ్యక్షతన మండల కమిటీలు, గ్రామాల్లో గ్రామ కమిటీలు ఉంటాయన్నారు.

ఇందులో నీటి సంఘాలతో పాటు గ్రామ పంచాయతీలు, స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలన్నారు.

పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. తొలుత స్థానిక నాయకత్వం, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా తొలుత ఏప్రిల్ 6 నుండి 15 వరకు పనులు గుర్తించాలన్నారు. ఏప్రిల్ 16 నుండి 20 వరకు ఏయే పనులు చేపట్టాలి, వాటికి అనుమతులు ఎలా సాధించాలి అంశంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఏప్రిల్ 21 నుండి జులై 9 వరకు మంజూరైన పనులను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జులై 10 నుండి 14 వరకు సిద్ధం చేసుకున్న యాక్షన్ ప్లాన్ ను ఏమేర సాధించామో సంబంధిత నివేదికను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ నియోజకవర్గంలో ఉన్న చిన్న సాగు నీటి చెరువుల పునరుద్ధరణ వాటిని సక్రమంగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు..చెరువులోకి నీరు చేరే కాలువలను శుభ్రపరచాలన్నారు. చెరువుల కట్టను బలోపేతం చేయాలన్నారు. సమీపంలోని కాలువలను చెరువులతో అనుసంధానం చేయాలన్నారు. వరద నీరు, వర్షపు నీరు ను చెరువుల్లోకి మళ్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి మరియు నేల తేమ సంరక్షణ నిర్మాణాలను పెంచాలన్నారు. తద్వారా భూగర్భజలాల పెంపు జరుగుతుందన్నారు. నీటి సంరక్షణ విధానాన్ని కచ్చితంగా అమలు చేసి తీరాలన్నారు. పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలన్నారు. కొత్త నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామానికి నీటి భద్రత ప్రణాళిక, ప్రత్యేక నీటి బడ్జెట్ ను సిద్ధం చేయాలన్నారు. వీటన్నింటిని పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాగునీటి శాఖ, వ్యవసాయ, ఉద్యాన, అటవీ, భూగర్భ జల తదితర శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఇది ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం అని తెలిపారు. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణను సాధించే దిశగా కృషి చేద్దామన్నారు. కేవలం కాగితాల మీద ప్రణాళికలు కాకుండా, క్షేత్రస్థాయిలో పనులు కనిపించాలని చెప్పారు. సాగునీటి సంఘాల ప్రతినిధులు కేవలం పర్యవేక్షకులుగా కాకుండా, ఈ యజ్ఞంలో భాగస్వాములుగా మారి రైతులకు అండగా నిలవాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రతి నీటి వనరును గుర్తించి, వాటిని పునరుద్ధరించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి పేర్కొన్నారు. నీటి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. ప్రజల సహకారం ఉంటేనే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమం విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ సమావేశంలో పెరవలి ఎంపీడీవో కేయుఆర్ఎల్ పద్మజ, పెరవలి తహసిల్దార్ నిరంజన్, ఉండ్రాజవరం ఎంపీడీవో ఉమా రాజ్యలక్ష్మీ పద్మజ, తహసిల్దార్ ప్రసాద్, నిడదవోలు ఎంపీడీవో జగన్నాథ్ రావు మరియు తహసిల్దార్ నాయక్ పాల్గొన్నారు. వీరితో పాటు మూడు మండలాల నీటి సంఘాల ప్రెసిడెంట్లు సురేంద్ర, పుల్లా శేఖర్, సత్యనారాయణ, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జలవనరుల శాఖ డీఈఈ జి. మనోజ్ కుమార్, నరసాపురం ఇరిగేషన్ డీఈఈ సీహెచ్ వెంకటనారాయణ, ఇతర అధికారులు, కూటమి నాయకులు, మండలాల అధ్యక్షులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**కాకినాడ టు వైజాగ్ భీమిలి 45 నిమిషాల్లోనే..**

## సముద్రం పై ప్రయాణం

**- టికెట్ రేటు 200 రూపాయలు...!**

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తేవడానికి ఇది ఆలంబనగా నిలవబోతోందా...? అంటే అవుననే అంచనా వేస్తున్నారు. ఐఐటి మద్రాస్ స్టార్టప్ రూపొందించిన సీగ్లైడర్ సాంకేతికత అందుబాటు లోకి వస్తే కాకినాడ నుండి వైజాగ్ లేదా భీమిలికి ప్రయాణం అత్యంత వేగంగా అతి తక్కువ ఖర్చుతో పూర్తవుతుంది. కోల్‌కతా నుండి చెన్నై వరకు సుమారు 1668 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రూ.600 రూపాయలతో 3 గంటల్లో చేరుకోగలిగే ఈ టెక్నాలజీ ఏపీ తీరప్రాంతానికి సరికొత్త రూపును ఎందుకు ఇవ్వదు అనేదే అందరి ఆలోచన ఈ సీగ్లైడర్లు విమానాల మాదిరిగా కాకుండా సముద్ర ఉపరితలానికి కేవలం 4 మీటర్ల ఎత్తులో వింగ్–ఇన్–గ్రౌండ్ (డబ్ల్యూఐజీ) ఎఫెక్ట్‌తో ప్రయాణిస్తాయి. దీనివల్ల గాలి రాపిడి తగ్గి ఇంధన వినియోగం భారీగా తగ్గుతుంది. కాకినాడ నుండి భీమిలి వరకు ఉన్న సుమారు 200 కిలోమీటర్ల లోపు దూరాన్ని ఈ వాహనంలో ప్రయాణిస్తే టికెట్ ధర రూ.200 రూపాయలు కంటే తక్కువగానే ఇవ్వొచ్చని కూడా చర్చ సాగుతోంది. ఇది సామాన్య ప్రయాణికులకు ఒక వరం లా మారే వీలుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం రవాణాకే కాకుండా పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- అదుపు తప్పి వంతెనను ఢీకొట్టిన లారీ**



**తణుకు (మనసులో మాట), ఏప్రిల్ 6:** పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం తేతలి జాతీయ రహదారిపై సోమవారం ఉదయం లారీ అదుపుతప్పి వంతెనను ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. రావులపాలెం నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది. అదృష్టవశాత్తు ప్రమాద సమయంలో వంతెనపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో వంతెనకు నష్టం కలగడంతో పాటు లారీ ముందు భాగం తీవ్రంగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పిఠాపురం రైల్వే స్టేషన్ ని సందర్శించిన డీజీఎం శ్రీనివాస్

**- రూ. 37.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడి**
**- డీజీఎం ఎం శ్రీనివాస్ తనిఖీ**




**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 6:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్‌లో జరుగునున్న రూ. 37.25 కోట్ల అభివృద్ధి పనుల అంచనాల నిమిత్తం దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ సోమవారం రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్లాట్ ఫారమ్ వెడల్పు పెంచడం, పూర్తి స్థాయి షెల్టర్ల నిర్మాణం, వెయిటింగ్ హాళ్ల ఆధునికీకరణ పనులను ఆయన సమీక్షించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, వీఐపీ లాంజ్, రిటైరింగ్ రూమ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే స్థానిక ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు రత్నాచల్, జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల కోసం ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛనర్స్ ఆధ్వర్యంలో లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఘనంగా 119వ జయంతి...

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 6..** కాకినాడ ప్రభుత్వ పింఛనర్స్ అసోసియేషన్ నెల వారీ సమావేశం సంఘ అధ్యక్షులు కె. పద్మనాభం అధ్యక్షతన సోమవారం జరిగింది .మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీ వన్ రామ్ 119వ జయంతి సందర్భముగా ఆయన చిత్ర పఠమునకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను రాష్ట్ర సంఘ అధ్యక్షులు శాస్త్రి కొనియాడినారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పద్మనాభం, కార్యదర్శి నూకరాజు, కోశాధికారి శేషగిరి నివాళులు అర్పించినారు. ఈ నెలలో జన్మించిన ఇబ్రహీం, ఎన్. వెంకటరావు, శేషగిరి, ఎం. ఆదినారాయణ రావు, కె. పద్మనాభం వారలకు సంఘము తరపున శుభాకాంక్షలు తెలిపి ఉన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ని ప్రకటిస్తూ పార్లమెంటు చట్టము ఆమోధించి నందున అన్ని పార్టీ ల వారు మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి, నాయకులకు సంఘ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ అధ్యక్షులు పద్మనాభం, ఇతర నాయకులు కేక్ కట్ చేసి ఆనందం వెలిబుచ్చియున్నారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు శాస్త్రిని ఈహెచ్‌ఎస్ కమిటీ లో సభ్యునిగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలుపుచూ శాస్త్రిని ఉచిత రీతిని సత్కరించి సదరు పోస్టుకు సార్ధకత కల్పించవలసినదిగా సంఘము కోరివున్నది. కాకినాడ స్టార్ ఆసుపత్ర న్యూ రో సర్జన్ డాక్టర్ పవన్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ వి. గురు కిరణ్ మెడికల్ క్యాంపు నిర్వహించి రమారమి 150 మంది సంఘ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి వున్నారు. జనవరి 2026లో కొంతమంది కి 30 నెలల డిఆర్ బకాయిలు చెల్లించడమైనది. మిగిలిన సభ్యులకు కూడా తొందరిలో డిఆర్ బకాయిలు చెల్లించ వలసినదిగాను, పీఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేసి 30 శాతం ఇంటీరిమ్ రిలీఫ్ మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వం ను ఆర్థిస్తూ సంఘము ఏకగ్రీవంగా తీర్మానించి ఆగష్టు 2024 తరువాత పదవి విరమణ చేసిన వారికి గ్రట్యుటీ, లీవ్ సొమ్ము చెల్లించుటకు నిధులు విడుదల చేసి నందులకు ప్రభుత్వ మునకు సంఘము ధన్యవాదములు తెలిపారు . ఈ సమావేశంలో సుమారు 200 మంది సభ్యులు పాల్గొని యున్నారు.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 7 ఏప్రిల్ 2026


# రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**- సాగునీటి, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఇది సువర్ణావకాశం...**

**- అధికారులు నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచన..!**







**నెల్లూరు బ్యూరో (మనసులో మాట )ఏప్రిల్ 6:** కలిగిరి మండలం తూర్పు గుడ్లదొన గ్రామంలో చెరువు వద్ద నిర్వహించిన "నీటి భద్రత నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పాల్గొని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, రైతులు, అధికారులు, నాయకులతో కలిసి చెరువు పరిస్థితులను పరిశీలించి, నీటి నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష మాట్లాడుతూ, మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతులను కేంద్రబిందువుగా ఉంచుకుని "రైతు ప్రభుత్వం"గా పనిచేస్తోందని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి, చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి చర్యలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని వివరించారు. ఉదయగిరి నియోజకవర్గంలో మొత్తం 149 చెరువులకు 149 మంది నీటి సంఘ అధ్యక్షులను నియమించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ అధ్యక్షుల ఆధ్వర్యంలో చెరువుల మరమ్మత్తులు, పూడికతీత పనులు సమర్థవంతంగా చేపట్టబడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన 100 రోజుల గడువులో ఈ పనులను పూర్తి చేయడం ద్వారా నియోజకవర్గంలో తాగునీటి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే, అధికారులు, ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల అధ్యక్షులు అందరూ సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమస్యాత్మక చెరువులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి, సమయానికి పూర్తి చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని అన్నారు. చెరువులను కేవలం నీటి నిల్వ కేంద్రాలుగానే కాకుండా, గ్రామాల అభివృద్ధికి మూలాధారంగా మార్చాలని పిలుపునిచ్చారు.

అనంతరం తూర్పు గుడ్లదొన, పడమర గుడ్లదొన మరియు ఎరుకులరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన ఉమ్మడి చెరువు కట్ట విస్తరణ పనులను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించి, టెంకాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారతీయ జనతా పార్టీ మన ఊరు - మన జెండా



కోవూరు ,ఏప్రిల్-6(మనసులో మాట): భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు నితిన్ సిన్హా గారి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు పివిఎన్ మాధవ్ గారి ఆలోచనతో జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు ఎస్ వంశీధర్ రెడ్డి గారి పిలుపుమేరకు మేరకు భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ లో మన ఊరు - మన జెండా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జెండాలు ఎగరవేయడం జరిగింది.

బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఏరియాలోని రామచంద్రపురం20 వ వార్డులో స్థానికులు, భారతీయ జనతా పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర మన ఊరు మన జెండా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నూతన జెండా దిమ్మె కట్టి జెండా ఎగరవేయడంజరిగినది. ఇక్కడ జెండా ఆవిష్కరణ అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్, కోఆపరేటివ్ బ్యాంక్ సభ్యులు మాచవరం శ్రీనివాసులు గారు ఎగరవేసినారు

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, కోపరేటివ్ బ్యాంక్ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, ,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి మహేష్ నాయుడు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా బాలాజీ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి జడపల్లి రమణమ్మ, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మహిమలూరు ప్రవీణ్ కుమార్, అర్బన్ ఉపాధ్యక్షులు యరాసి రామారావు, టిడిపి 20వ వార్డు అధ్యక్షులు చలంచర్ల సునీల్, ఉపాధ్యక్షులు ఎరగల కోటయ్య, కృష్ణ చైతన్య బిజెపి అర్బన్ కార్యదర్శి గాదం శెట్టి సురేష్, కోణం శ్రీనివాసులు, కాసా వెంకట్ నాగార్జున, దీజేవీ అర్బన్ అధ్యక్షులు తనా మణికంఠ, అర్బన్ ప్రధాన కార్యదర్శి ఊకోటి శశికుమార్, ఓబీసీ మోర్చ నాయకులు శ్రీనివాసులు స్థానిక నాయకులు ఎరుకుల రవిచంద్ర, రావూరుశ్రీనివాసులు, గిరిజన మోర్చా అర్బన్ అధ్యక్షులు ఈగ శ్రీనివాసులు, యశ్వంత్, పోలిశెట్టి శ్రీనివాసులు మరియు స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షణికావేశాలతో కుటుంబాలను నాశనం చేసుకోవద్దు..

**- సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి. శశి కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్**



**నెల్లూరు /గూడూరు(మనసులో మాట )ఏప్రిల్ 6:** పాశ్చాత్య విషసంస్కృతికి బలి కావద్దు అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్ , సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్ లు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి, మద్యం విచ్చల విడిగా దొరుకుతూ ప్రజల ప్రాణాలను హరిస్తుందన్నారు. దీనిని కట్టడి చేయడంలో ప్రభుత్వం , అధికారులు పూర్తిగా విఫలమైనారన్నారు. ఇకనైనా ప్రభుత్వం మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి , ప్రజల ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు.

సమాజంలో నేడు జరుగుతున్న అమానియ ఘటనల పైన కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై క్షణకావేశాలతో కుటుంబాలను బలి చేసుకుంటున్నా నేటి సమాజంలో ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు .ఒకప్పుడు విదేశాల్లో ఉన్న పాశ్యాత్య సంస్కృతి నేడు భారతదేశంలోకి జొరబడి ప్రధాన నగరాల్లో ఉన్న ఈ సంస్కృతి చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరించి కుటుంబ వ్యవస్థ లో ఏర్పడిన చిన్న చిన్న విషయాల పైన కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నమై ముక్కుపచ్చలారని పిల్లలు రోడ్డున పడుతున్నారని ప్రధానంగా ఈ మధ్యకాలంలో చిన్న చిన్న గొడవలు మూలంగా భార్య భర్తను చంపడం భర్త భార్యని చంపడం షరా మామూలు అయిందని దీనిపైన ప్రభుత్వాలు ప్రజలకు పెద్ద ఎత్తున చైతన్యపరిచి కుటుంబ వ్యవస్థను పటిష్టపరచాల్సినటువంటి అవసరం ఉంద ని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రజలు కూడా సమాజం పైన అవగాహన పెంచుకోవాలని సోషల్ మీడియాలో వచ్చే రీల్స్ వివిధ వీడియోలు చూసి ప్రధానంగా యువత చెడు మార్గానికి వెళుతున్నారని దీనిలో మంచెంతో చెడు ఎంతో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ గా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ ఇలాంటి జరగరాని ఘటనలు జరిగినప్పుడు నిందితులపై కఠినంగా వ్యవహరించి మరల ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని వారికి విజ్ఞప్తి చేశారు .ఏది ఏమైనా ఇలాంటి ఘటనలు రోజు ఏదో ఒక ప్రాంతంలో జరిగి పత్రికల ద్వారా మీడియా ద్వారా చూసి కలత చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడికక్కడ హెల్ప్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన పెంచి ఇలాంటి ఘటనలు జరగకుండా సమాజంలో విపరీత దొరనులకు పాల్పడకుండా ఉండడానికి కావలసిన అవగాహన పెంచాలని తెలిపారు. యువత మత్తు పదార్థాల వైపు మొగ్గు చూపకుండా , సేవా కార్యక్రమాల పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , వెంకటయ్య , చైతన్య , అనూక్, విజయ భాస్కర్ రెడ్డి , జయరామి రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓ1 పై విచారణకు ఆదేశించాలి

**- ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్**

**కడప, (మనసులో మాట )ఏప్రిల్ 6:** కడప ఎంఈఓ 1 అవినీతి పై విచారణ జరపాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ ఎస్ యు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది...

ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ మాట్లాడుతూ ఏప్రిల్ 1తేది నుంచి కడప నగరం లో అనుమతులు లేని ప్లే స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని దశలవారీగా కడప విద్యాశాఖ కార్యాలయం ఎదుట అనేక ఆందోళనలు చేసి వినతి పత్రం అందజేయడం జరిగింది.. ఏమి ఫలితం లేదు ఎంఈఓ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని అడ్డం పెట్టుకొని నగరంలో అనుమతి లేకుండా నడుస్తున్న పదికి పైగా ప్లే స్కూల్స్ దగ్గర నుంచి అక్రమంగా లంచాల రూపంలో డబ్బులు ఎంఈఓ 1 వసూలు చేశారని కాబట్టే ఆయన స్పందించడం లేదని వారు తెలిపారు. ఆయనపై విచారణ కమిటీ వేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే నగరంలో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలను తక్షణమే మూత వేయించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విజయవాడ కేంద్రంగా డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు చత్రపతి తదితరులు పాల్గొన్నారు

# నీటి భద్రత మన అందరి సమిష్టి బాధ్యత

**- కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**






**కడప, (మనసులో మాట )ఏప్రిల్ 6:** " నీటి భద్రత" మన అందరి సమిష్టి బాధ్యత అని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు... జిల్లా లో మార్చి నెలలో సగటు భూగర్భ జలాల స్థాయి 9.15 మీటర్లుగా కలదన్నారు. జిల్లాలో నీటి సంరక్షణకు గ్రామస్థాయి నుండి అవగాహన కార్యక్రమాల నిర్వహణ తో పాటు జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ముందుకు వెళ్లాలన్నారు. జల సంరక్షణ కు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రధానం గా రెవెన్యూ,సర్వే శాఖల సహకారంతో చెరువుల ఆక్రమణ లను గుర్తించడం,వాటిని తొలగించడం, ప్రతి చెరువు చుట్టూ బౌండరీ ట్రెన్స్ ఏర్పాటు చేయడం,ప్రతి చెరువుకు గల తూముల లీకేజీ ఉన్న ఆ పనులను గుర్తించడం మొదట ప్రాధాన్యత అంశంగా చేయాలన్నారు. అర్బన్,సెమీ అర్బన్ పరిధిలో ఉన్న చెరువుల ఆక్రమణలను గుర్తించి వాటి తొలగింపునకు మున్సిపల్ కమిషనర్లు చర్యలు.. జిల్లాలో మూడు ఇరిగేషన్ కెనాల్ లు కలవని, జిఎన్ఎస్ఎస్,తెలుగు గంగ ప్రాజెక్టు,కేసీ కెనాల్ అని వీటితోపాటు తొమ్మిది రిజర్వాయర్లు,మూడు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు,పింఛా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు లతో పాటు 911 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో 75685.18 ఎకరాలు ఆయకట్టు సాగులో కలదు. నీటిని ఒక చెరువు నుండి మరో చెరువుకునింపేందుకు అనుసంధానంగా గల వాగులు,వంకలు వీటి మరమ్మతులను గుర్తించు పునరుద్ధరించాలన్నారు. పంచాయతీరాజ్,ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ పరిధిలో ఉన్న చెరువులలో కూడా ఆక్రమణలను గుర్తించి వాటి తొలగింపునకు చర్యలు చేపట్టాలన్నారు ప్రతి రైతు పొలంలో పడిన వర్షపు నీటిబొట్టును కాపాడేందుకు చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి రైతుకు అవగాహన పెంచాలన్నారు. 3 ఎకరాల నుండి 5 ఎకరాలు ఉన్న రైతుల పొలంలో ఫారం పాండ్లు ఏర్పాటుకు రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ,ఉద్యాన,డ్వామా శాఖలు సమన్వయం తో పనిచేయాలన్నారు.

దీనితోపాటు సరిహద్దు కందకాలు ఏర్పాటుకు చిన్న,సన్నకారు రైతుల కు ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులపై అవగాహన పెంచాలన్నారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో భారీ ఎత్తున ఫారం ఫాన్స్ ఏర్పాటుకు చర్యలు చేవట్టాలన్నారు. బిందు సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ ఆర్థిక లాభం పొందేందుకు రైతులకు అవగాహన. బిందు తుంపర్ల సేద్య పరికరాలను రైతులకు సబ్సిడీతో పంపిణీ జల సంరక్షణకు గ్రామస్థాయి నుండి మండల జిల్లా స్థాయి వరకు ఏర్పాటైన కమిటీలు ఈ అంశం నకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. జల సంరక్షణ చేపట్టడం ద్వారా భూగర్భ జలాల పెరుగుదల అంశంపై వాటర్ ఆడిట్ ను కూడా ప్రతి గ్రామం వారీగా అంద జేయాలన్నారు.



## పీజీఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**- కలెక్టర్ సుమిత్ కుమార్**

**గంగాధరనెల్లూరు, ఏప్రిల్ 6 (మనసులో మాట):** "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని అత్యంత నాణ్యతతో, నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలి" అని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం గంగాధరనెల్లూరులో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత సమస్యలపై ప్రజల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు వస్తున్నాయని గుర్తించారు. మండల స్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను అక్కడే పరిష్కరించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత లోపించకూడదని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 257 వినతులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 117 అర్జీలు రాగా, సర్వే సెటిల్మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో 50, పోలీస్ శాఖకు సంబంధించి 46 వినతులు వచ్చాయి. వీటితో పాటు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో 13, రూరల్ వాటర్ సప్లై, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ శాఖలకు చెరో 6 అర్జీలు అందాయి. అలాగే విద్యుత్ శాఖ 2, సెర్ఫ్ 2, వాటర్ రిసోర్స్ 2 విభాగాలతో పాటు ఎండోమెంట్, లీగల్ మెట్రాలజీ, రోడ్లు, భవనాలు, పబ్లిక్ హెల్త్, అనిమల్ హస్బెంద్రీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గనులు, భూగర్భ శాఖలకు సంబంధించి తలా ఒక అర్జీ నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వీయమ్ థామస్, జాయింట్ కలెక్టర్ ఏ. రాజేంద్రన్, డీఆర్.ఓ మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సురేష్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**ప్రయాణం సురక్షితంగా కొనసాగాలంటే ద్విచక్ర వాహనదారులు**

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి - ఎమ్మెల్యే



**పలమనేరు ఏప్రిల్ 6( మనసులో మాట):** పలమనేరు పట్టణంలోని మదర్ తెరిసా విద్యాసంస్థల ఆడిటోరియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కళాశాలలోని సిబ్బందికి విద్యార్థులకు, విలేకరులకు హెల్మెట్లు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. సుమారు 450 మందికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని దీనివలన ప్రమాదాలను నివారించవచ్చును. రోడ్డు భద్రతకు ఇది ఒక్కటే ముఖ్యమని అంతేకాకుండా అతివేగంగా ప్రయాణించడం మంచిది కాదని మీరు తలుచుకుంటే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చును. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, గంగవరం సీఐ రాంభూపాల్ మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో చాలామంది వాహనాలు అతివేగంగా నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవింగ్ చేసేటప్పుడు కుటుంబాన్ని గుర్తుపెట్టుకుని వాహనాన్ని నడపాలన్నారు. కుటుంబం పెద్ద ప్రమాదంలోమరణిస్తే ఆ కుటుంబం వీధిన పడుతుందన్నారు. దీనిని గుర్తు పెట్టుకొని డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు నిదానంగా నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, గంగవరం సీఐ రాంభూపాల్, కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి, మధుసూదన్ రావు, దివాకర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుంతను మరమ్మత్తులు చేయించండి

**- బాటసారులు, వాహనదారులు ఆవేదన**



**ధర్మవరం ఏప్రిల్ 06 (మనసులో మాట)..** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లోని గ్రంథాలయం వద్ద గుంతపైన గ్రిల్ వేసి ఉన్నారు. కానీ కొన్ని భారీ వాహనాలు పోవడంతో ఆ గ్రిల్ పూర్తిగా కట్ అయిపోయి, గుంత గా మారింది. ఈ సందర్భంగా పగలనకా రాత్రి అనక చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలలకు, కళాశాలలకు సైకిల్లో వెళ్లే విద్యార్థులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి ఓ కారులో చీరల కోసం వచ్చిన కుటుంబ సభ్యులు బాబు జగ్జీవన్ రామ్ నగర్ వీధికి రాగా అనుకోకుండా కారు టైరు ముందర ఇరుక్కొని పోయింది. దీంతో స్థానికులు తమ సహాయ సహకారాలు అందించి, సహాయం చేశారు. ధర్మవరంలో ఇలా పరిస్థితి ఉంటే ఎలా? అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు గమనించి ఆ గుంతకు గ్రిల్ ఏపించి శాశ్వత పరిష్కారం చూపించాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మనసులో మాట — సంచలన తెలుగు దిన పత్రిక — KANCHARLA



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టిడిపి నాయకులు కేశవ నాయుడు మృతి



**ధర్మవరం ఏప్రిల్ 06 (మనసులో మాట)..** ధర్మవరం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు నెట్టెం కేశవ నాయుడు (50) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వీరి స్వగ్రామం నెట్టశీ కేశవ నాయుడు స్వస్థలం తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలం సోమనపల్లి గ్రామానికి చెందినవారు కాగా 30 ఏళ్ల క్రితం ధర్మవరం పట్టణశీ శాంతినగర్ కు కుటుంబంతో వచ్చి ఇక్కడే స్థిరపడిపోయారు. బొలెరో వాహనం డ్రైవర్గా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడుగా పనిచేశారు. మార్చి నెల 31వ తేదీన తాడిపత్రి కి వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట వద్దకు రాగానే ద్విచక్ర వాహనం స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కింద పడ్డారు. తీవ్ర గాయాలైన కేశవ నాయుడును హుటా హుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. మృతి చెందారు అన వార్త తెలియగానే కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహాన్ని స్వగ్రామమైన సోమనపల్లికి తరలించారు. టిడిపి నాయకులు నంబూరి నాగరాజు తదితరులు మృతదేహానికి నివాళులర్పించారు. కాగా మృతుడు కేశవ నాయుడుకి భార్య మహేశ్వరి, ఇద్దరు కుమారులు కిషోర్, కిరణ్ ను ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**పలమనేరు ఏప్రిల్ 6 (మనసులో మాట):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన గంగవరం వైయస్సార్ సర్కిల్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా... గంగవరం మండలంలోని వైయస్సార్ జంక్షన్ వద్ద సోమవారం వేకుజమున బెంగళూరు నుండి తిరుపతికి కారులో 6 మంది వస్తుండగా వీరి వాహనం ముందర తమిళనాడు నుండి తిరుపతి వైపు వెళుతున్న లారీ సడన్గా బ్రేక్ వీరి వాహనం తగిలి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్ (36) కోర్ట్ జూనియర్ అసిస్టెంట్ యుగంధర్( 47) వీరు ఇద్దరూ మృతి చెందినారు. మిగిలిన నలుగురు స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. ఇద్దరు మృతి చెందిన వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను వారి కుటుంబీకులకు అప్పగించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గంగవరం పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ విషయం తెలిసిన వెంటనే పలమనేరు కోర్టు న్యాయాధికారులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు అక్కడికి వెళ్లారు. గంగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# ధర్మవరం 10వ వార్డులో ఘనంగా బీజేపీ జెండా ఆవిష్కరణ



**ధర్మవరం ఏప్రిల్ 06 (మనసులో మాట)** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని 10వ వార్డులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల బిజెపిజెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వార్డ్ ఇంచార్జ్ కృష్ణాపురం జమీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన మన ఊరు మన జెండా అనే ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష స్పందన లభించింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ జెండాలు, పార్టీ పతాకాలతో ప్రాంతం నిండిపోగా, బీజేపీ నినాదాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి దిశగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించారు. ప్రధాని నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వార్డ్ ఇంచార్జ్ కృష్ణాపురం జమీర్ అహ్మద్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా పని చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజల్లో బీజేపీపై విశ్వాసం పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో 10వ వార్డులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. బీజేపీ సిద్ధాంతాలు ప్రజలకు చేరువవుతున్నాయని, యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శకత, సేవ అనే లక్ష్యాలతో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అభిప్రాయపడ్డారు. 10వ వార్డులో బిజెపి పార్టీ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ధర్మవరం పట్టణంలో బీజేపీ బలోపేతానికి ఈ కార్యక్రమం మరో మైలురాయిగా నిలిచిందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శ్రీ సత్య సాయి జిల్లా మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం రియాజ్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్షా అహ్మద్, బిజెపి మైనారిటీ నాయకులు టిప్పు సుల్తాన్, మైనార్టీ నాయకులు బాబావలి, నందరం భాష, ఇంతియాజ్, వడ్డే శ్రీనివాసులు, బోయ నరసింహులు, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధర్మవరం మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిరసన




**ధర్మవరం, ఏప్రిల్ 6 (మనసులో మాట)..** ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈరోజు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నాయకులు ఈ ఆందోళనకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు మేకల బాబు, కార్యదర్శి ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, రెగ్యులర్ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, కార్యదర్శి పుల్లన్న మాట్లాడుతూ కార్మికుల పలు సమస్యలను వివరించారు. మున్సిపల్ పారిశుద్ధ్య విభాగానికి చెందిన అప్కాస్ కార్మికులకు మార్చి నెల జీతాలను వెంటనే చెల్లించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 'తల్లికి వందనం'తో సహా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం కింద నెలకు రూ.26,000 చెల్లించాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యకు వినిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి. ప్రసాద్, పోకిరి వెంకటేష్, సూరి, శీనా, రమేష్, చంద్రతో పాటు మహిళా కార్మికులు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

### - బత్తలపల్లిలో జెండా ఆవిష్కరణ



**బత్తలపల్లి, ఏప్రిల్ 06 (మనసులో మాట)..** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని "మన ఊరు – మన జెండా" కార్యక్రమంలో భాగంగా సోమవారం బత్తలపల్లి మండల కేంద్రంలో గంగమ్మ గుడి సమీపంలో పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, బత్తలపల్లి జెడ్పీటీసీ కోటి సుధా ప్రధానంగా హాజరై పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలపడేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మవరం నియోజకవర్గ మంత్రిగారి కార్యాలయం ఇంచార్జ్ కగ్గోలు హరీష్ బాబు మాట్లాడుతూ, బీజేపీ స్థాపన దినోత్సవం పార్టీ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత గలదని అన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ సాధించిన విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలు కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. "మన ఊరు – మన జెండా" కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో పార్టీ భావజాలాన్ని విస్తరింపజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ పతాకం కింద ఐక్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సాకే ఓబులపతి, ఆకులేటి వీరనారప్ప, ఆకులేటి భాస్కర్‌తో పాటు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా పంట నష్టపరిహార చెక్కుల పంపిణీ

### - 96 మందికి 6.67 లక్షలు అందజేత



పలమనేరు ఏప్రిల్ 6 ( మనసులో మాట) :పలమనేరు నియోజకవర్గ పరిధిలో ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు పరిహారపు చెక్కులను పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి సోమవారం పంపిణి చేశారు. నియోజకవర్గంలోని పలమనేరు మండలానికి చెందిన 62 మందికి రూ.4,35,350, గంగవరం మండలంలో 13 మందికి రూ.1.02.000, బంగారు పాళ్యం మండలంలోని 7 మందికి రూ. 38,750, బైరెడ్డిపల్లి మండలంలో 8 మందికి రూ. 66,700, వీ. కోట మండలంలోని 5 మంది రైతులకు రూ. 16,375, ఓ పాడిఆవు మృతికి రూ. 8 వేలతో కలిపి మొత్తం 96 మంది రైతులకు 6,67,175 రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ ఏడాది లో సుమారు 600 రైతులకు రూ. 47 లక్షలకు పైగా పరిహారాన్ని అందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డీఎఫ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ నారాయణ తో పాటు పలమనేరు అటవీ శాఖ రేంజ్ పరిధిలోని ఎఫ్ఎస్ వో లు, డిఆర్వో లు, ఎఫ్ బీ వో లతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, రాంబాబు, నాగరాజు రెడ్డి, జగదీష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్,చంద్ర శేఖర్ రెడ్డి, గుణశేఖర్, హరి, ఎస్ఎఫ్ఓలు సుకుమార్, రమేష్,తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో రాజ్యాంగ చైతన్యానికి శ్రీకారం

### - అంబేద్కర్ జయంతి కార్యక్రమాలకు నిధుల మంజూరు కోరుతూ వినతిపత్రం



**బత్తలపల్లి, ఏప్రిల్ 06 (మనసులో మాట)..** భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని గ్రామ స్థాయిలో రాజ్యాంగ అవగాహన మరియు సామాజిక చైతన్య కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బత్తలపల్లి మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కి ప్రజా సంఘాల ప్రతినిధులు సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ వినతిపత్రంలో గ్రామ పంచాయతీలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన స్వయంప్రతిపత్తి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం1994లోని సెక్షన్ 45, 54, 75 ప్రకారం నిధుల వినియోగానికి ఉన్న చట్టబద్ధ హక్కులను వివరించారు. అలాగే 15వ ఆర్థిక సంఘం మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులు (జి.ఓ.ఎంఎస్ నెం.31, 119) ప్రకారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయడం సముచితమని స్పష్టం చేశారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి రూ.25,000 చొప్పున నిధులు కేటాయించి, వెంటనే మండల స్థాయి సర్క్యులర్ జారీ చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో రాజ్యాంగ హక్కులు, పౌర బాధ్యతలు, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీడీఓ స్పందిస్తూ, గ్రామ పంచాయతీ సెక్రటరీలు వచ్చిన వినతులను పరిశీలించి, గ్రామ అవసరాల మేరకు నిధులు మంజూరు చేసే విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన స్టేజ్, సౌండ్ సిస్టమ్, బ్యానర్లు, అవగాహన సామాగ్రి వంటి ఏర్పాట్లకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యస్సీ జనసంగం రాష్ట్ర ఇంచార్జి మాల్యావంతం రాంప్రసాద్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో రాజ్యాంగంపై అవగాహన లోపించడం వల్లే సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లడం ద్వారా సమానత్వం, న్యాయం, హక్కులపై ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమ్మలా చంద్రశేఖర్ మాట్లాడుతూ, గతంలో "స్వచ్ఛ సంక్రాంతి" వంటి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ నిధులను వినియోగించిన దృష్టాంతాలు ఉన్నాయని గుర్తుచేశారు. అదే విధంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించే రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలకు కూడా నిధులు కేటాయించడం అవసరమని స్పష్టం చేశారు. ధర్మవరం బీఎస్పీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతిని కేవలం ఉత్సవంగా కాకుండా రాజ్యాంగ అవగాహన కార్యక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చట్టబద్ధ అధికారాలను వినియోగించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యస్సీ జనసంగం ధర్మవరం డివిజన్ ఇంచార్జి సంఘాల శ్రీనివాసులు, డీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, యస్సీ జనసంగం బాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో ఈ రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.



### ప్రభుత్వ నిబంధలు పాటించని నారాయణ విద్యాసంస్థలపై

# చర్యలు తీసుకోవాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జాల సుమంత్.

**కడప, (మనసులో మాట )ఏప్రిల్ 6:** కడప నగరంలోని నారాయణ సంస్థ లు ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా వేసవికాలం లో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నారాయణ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం ఎన్జీవో కాలనీలో నందు ఉన్న నారాయణ విద్యాసంస్థసాయంత్రం దాకా పాఠశాలలో నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలు అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్. వారి బృందం ఈ అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలంలో విద్యార్థుల ఆరోగ్యం కోసం ఒంటిపూట బడులు మార్చి 15 నుండి అమలు కావడం జరిగింది. కానీ కడప నగరంలో ఇష్టానుసారంగా అధికారం అనే అన్నకు నారాయణ విద్యా సంస్థలు ప్రభుత్వానికి నిబంధనలకు వ్యతిరేకంగా సాయంత్రం దాకా పాఠశాలను నడుపుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా కూడా ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఏమాత్రం ప్రభుత్వం ఇచ్చిన మాటలకి ఏమాత్రం లెక్కచేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఇలా ప్రతిరోజు వ్యతిరేకంగా నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న నారాయణ, చైతన్య,మరియు ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ధూమ్ చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు ఓంకార్, అఖిలేష్, కార్తీక్, నవీన్ పాల్గొన్నారు.

# గోవులకు కసువును విరాళంగా అందించిన డాక్టర్ మురుగన్



పలమనేరు ఏప్రిల్ 6( మనసులో మాట) : పలమనేరు రూరల్ మండలంలోని జగమర్ల పంచాయతీ పరిధిలో ఉన్న దేవళం పెంట గోశాలకు పశుగ్రాసంను తమిళనాడు నుండి తెప్పించిన ఒక లోడ్ పశుగ్రాసాన్నిగంటవూరు బీసీ కాలనీకి చెందిన శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ పార్వతి సమేత శ్రీ వందన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న స్వామి మాట్లాడుతూ... ఎంతోమందికి అన్నదానం చేస్తున్న డాక్టర్ మురుగన్ ను తాము గోవులకు పశుగ్రాసం కావాలని తెలపగా వెంటనే స్పందించి తమిళనాడు రాష్ట్రం నుండి ఒక లోడ్ పశుగ్రాసాన్ని తీసుకుని వెళ్లి ఆ గోవులకు పశుగ్రాసాన్ని అందించడం జరిగింది. శివ కేశవ అద్వేత గోశాలకు నంద వ్రజ గోలోక బృందావనం లో ఉన్న పశువులకు పశుగ్రాసాన్ని అందించినందుకు డాక్టర్ మురుగన్ కు వాళ్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

### జలధార కార్యక్రమంతో

# నీటి సంరక్షణకు శ్రీకారం

### - గొట్లూరులో పరిటాల శ్రీరామ్ పిలుపు



**ధర్మవరం, ఏప్రిల్ 06 (మనసులో మాట)..** "ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానం చేసి చూపించారుడ మనం వాగులు, వంకలు, చెరువులను అనుసంధానం చేద్దాం" అంటూ ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జలధార–నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని సోమవారం ధర్మవరం రూరల్ మండలం గొట్లూరు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం వందలాది మంది రైతులు, సాగునీటి సంఘాల సభ్యులు, టీడీపీ నాయకుల సమక్షంలో నిర్వహించబడింది. చెరువు వద్ద నిర్వహించిన సమావేశంలో వంద రోజుల నీటి ప్రణాళికపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం కలలు కన్నారని, ఆ ఆలోచనకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దిశగా కీలక చర్యలు తీసుకుని విజయవంతం చేశారని అన్నారు. పోలవరం వద్ద పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి జలాలను డెల్టా ప్రాంతాలకు అందించి, కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించే పరిస్థితిని సృష్టించారని పేర్కొన్నారు. శ్రీశైలం నుండి కృష్ణా జలాలు ముదిగుబ్బ వరకు చేరుకోవడం సీఎం కృషికి నిదర్శనమని తెలిపారు. ఈ నీటిని తీసుకురావడానికి ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని, బిస్లరీ నీటి కంటే కూడా అధిక వ్యయం జరుగుతోందని వ్యాఖ్యానించారు. అందువల్ల ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించి జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని భూమిలో నిల్వ చేయడం, చెరువులకు నీరు చేరే మార్గాలను పునరుద్ధరించడం, వాగులు, వంకలు, చెరువులను అనుసంధానం చేయడం ద్వారా నీటి వనరులను సంరక్షించవచ్చని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులను చేపట్టాలని, దీనిని ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే పది రోజుల్లో చెరువుల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక రూపొందించి, అనంతరం 90 రోజుల్లో పనులను పూర్తి చేయాలని సూచించారు. మొత్తం వంద రోజుల ప్రణాళికతో వచ్చే వర్షాకాలానికి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

# ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకుంటాం రైతన్నకు తోడుగా ఉంటాం

- ఆత్మకూరు నియోజకవర్గం సంగంలో రైతుల ఆనందోత్సాహాల మధ్య జలసిరి పండుగ
- రూ.84.75 లక్షలతో కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్‌లో పూడికతీత పనులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- జిల్లాలో జలసిరి ద్వారా జలవనరుల అభివృద్ధికి 1979 పనులకు రూ.62 కోట్లు మంజూరు



**నెల్లూరు బ్యూరో (మనసులో మాట )ఏప్రిల్ 6 :** ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకుంటాం రైతన్నకు తోడుగా ఉంటాం" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం గాంధీజనసంఘం వద్ద రైతుల ఆనందోత్సాహాల మధ్య జలసిరి పండుగ నిర్వహించారు. గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించిన అనంతరం రూ.84.75 లక్షలతో కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్‌లో పూడికతీత పనులను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం బ్యారేజ్ సమీపంలో నిర్వహించిన సభలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నీటిబొట్టును కాపాడడమే లక్ష్యంగా "జలసిరి" కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజకవర్గంలో అమలు చేస్తున్నామని తెలిపారు.
జల వనరుల సంరక్షణే ప్రధాన లక్ష్యంగా వంద రోజుల ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో కాలువలు, చెరువుల పూడికతీత, పంట కాలువల అభివృద్ధి వంటి 1979 పనులకు రూ.62 కోట్లు మంజూరు చేయగా, ఆత్మకూరుకు రూ.12 కోట్లు కేటాయించామని తెలిపారు. సోమశిల, కండలేరు జలాశయాలు జిల్లాకు వరాలుగా నిలిచాయని, ఈ రెండు జలాశయాల్లో నీటిని సమృద్ధిగా నిల్వ ఉంచితే మూడు సంవత్సరాలపాటు సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు.
తమ ప్రభుత్వ సమర్థవంతమైన నీటి భద్రత ప్రణాళిక వల్లే జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సంగం, నెల్లూరు పెన్నా బ్యారేజీల నిర్మాణాలు తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని, సంగం బ్యారేజ్‌లో పెండింగ్‌లో ఉన్న రూ.80 కోట్ల పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.
సోమశిల ఉత్తర, దక్షిణ కాలువల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి, ఉత్తర కాలువ ద్వారా రాళ్లపాడు వరకు నీటిని అందిస్తున్నామని తెలిపారు. సోమశిల హై లెవెల్ కాలువ ద్వారా మర్రిపాడు మండలానికి సాగునీరు అందించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. సంగం బ్యారేజ్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికే తమ ప్రభుత్వ హయాంలో ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.28 కోట్లతో 359 కాలువలు, చెరువుల ఇరిగేషన్ పనులు చేపట్టినట్లు తెలిపారు.
అన్నదాత సుఖీభవ పథకం ద్వారా జిల్లాలో రైతులకు సంవత్సరానికి ₹20,000 చొప్పున మొత్తం ₹372 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో జలాశయాలు, చెరువులు నిర్లక్ష్యంతో నీరులేక కళాహీనంగా మారాయని విమర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు గారి ఆలోచనతో జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించి భూగర్భ జలాలను భద్రపరచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
వంద రోజుల ప్రణాళికలో భాగంగా సాగునీటి సంఘాలతో చర్చించి చెరువులు, కాలువలు, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈనెల 15వ తేదీ వరకు అవసరమైన పనులను గుర్తించి, 70 రోజుల్లో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో మంజూరైన పనులను స్థానికులే పూర్తి చేసి ఫలితాలను అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రకృతి ఇచ్చిన ప్రతి నీటిబొట్టు రైతులకు ఉపయోగపడేలా చూసి సముద్రంలో వృథా కాకుండా జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తామని, ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సాగు, తాగునీటి సమృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సాగునీటి సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



# నీటి సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

- గంగవరం క్రాస్ రోడ్డు సదరన్ ఛానల్ వద్ద
- సాగు నీటి కాలువల నిర్వహణ మరియు నీటి పొదుపుపై అవగాహన సభ.
- నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి రైతు భాగస్వామి కావాలి
- విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని చాలా సాగునీటి కాలువలలో పూడిక తీశాం.
- పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి

కోవూరు, ఏప్రిల్-6(మనసులో మాట):ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం కోవూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు మండలం గంగవరం క్రాస్ రోడ్డు సదరన్ ఛానల్ వద్ద సాగునీటి సంఘాల నేతలు మరియు రైతులతో ర్యాలీ అనంతరం అవగాహన సదస్సు జరిగింది.
ఈ సందర్భంగా పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి జులై 5 2026 వరకు 4 దశల్లో సాగే 100 రోజుల కార్యక్రమంలో ప్రధానంగా శిథిలావస్థకు చేరిన చెరువులను బాగు చేయడం. చెరువు కట్టలు తెగకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. సాగు నీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేయడం ద్వారా సాగునీటి సరఫరాలో జరిగే వృధాను అరికట్టి చివరి ఆయకట్టు రైతుకు కూడా నీరు అందచేయవచ్చన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు ఎఫ్ డి ఆర్ నిధులతో ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని చాలా సాగునీటి కాలువలలో పూడిక తీయడం జరిగిందన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి రైతు మరియు సాగునీటి సంఘాల ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. సాగు నీటి కాలువల నిర్వహణ మరియు నీటి పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ 100 రోజుల లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఇ దేశి నాయక్, ఎఇ లు అలి, ప్రసాద్, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, పాశం శ్రీహరి రెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి లతో పాటు జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరువూరు అశోక్ రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి, ఎంపీటీసీ నాగరాజ, ఆదాల శివారెడ్డి రేబాల రమణారెడ్డి వెంకురెడ్డి మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కుక్కల బెడదపై అధికారులు పట్టించుకోలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు

- వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను ఆదేశించిన ఎమ్మెల్యే



**పలమనేరు ఏప్రిల్ 6 ( మనసులో మాట):** పలమనేరు పట్టణంలోని పాటపేట ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువైందని దీనిపై అధికారులకు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ రాధా బంగ్లా వాసులు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రధానంగా పట్టణంలోని రాధా బంగ్లా, గుడియాత్తం రోడ్డు, శ్రీనగర్ కాలనీ ప్రాంతాలలో కుక్కల బెడద అధికంగా ఉందని ఆయనకు తెలియజేశారు. దీంతో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయంగా ఉందని ముఖ్యంగా చిన్నారులు పాఠశాలలకు వెళ్లే సమయంలో కుక్కలు గుంపులు గుంపులుగా కరవడానికి వస్తున్నాయన్నారు. ఇప్పటిదాకా చాలామంది కుక్క కాటుకు గురికావడమే గాక పలువురు ద్విచక్ర వాహనదారులు సైతం ప్రమాదానికి గురైన సంఘటనలో ఉన్నాయని ఆయన ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డికి ఫోన్ చేసి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే కుక్కలకు వ్యాక్సినేషన్ వేయించడం జరిగిందని కమిషనర్ తెలియజేశా రు. అయినప్పటికీ వీధి కుక్కలను పట్టించి దూర ప్రాంతాలలో విడిచి పెట్టేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )ఏప్రిల్ 6:** గూడూరు పట్టణంలోని బిజెపి కార్యాలయంలో గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు కే దయాకర్ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు, అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గూడూరు పట్టణ వివిధ బిజెపి మోర్చా కమిటీల అధ్యక్షులను ప్రకటించారు. బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా కటకాల సురేష్ , యువ మోర్చా అధ్యక్షులుగా సిహెచ్ శివ మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా న్యాయవాది మహబూబ్ బాషా,ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా దట్టం మధుసూదన్, మహిళా మోర్చా అధ్యక్షులుగా బాలామణి కిసాన్ మోర్చార అధ్యక్షులుగా సతీష్ రెడ్డిలను లను ప్రకటించారు వారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారతదేశంలో సంక్షేమం అభివృద్ధి రక్షణ కరువైన కాంగ్రెస్ పార్టీ పాలనలో దానికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీని అటల్ బీహార్ వాజ్పేయి అద్వానీలు స్థాపించి 46 సంవత్సరాల పూర్తయింది అన్నారు. దేశంలో రెండు పార్లమెంట్ స్థానాలు సాధించిన బిజెపి నేడు వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ కొనసాగుతున్నారు. బిజెపి పాలన ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ ప్రభావం భారతదేశ మీద కించెత్తు కూడా పడకుండా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు ఎలాంటి భారం లేకుండా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు
అన్నారు అనంతరం మోర్చా అధ్యక్షులుగా ఎన్నికైన వారు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పార్టీ జెండాను ఎగరవేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ ఉపాధ్యక్షులు బల్లి ప్రభాకర్ జీవి నాయుడు నీలి ధనంజయ, ఇంద్ర వర్ధన్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అత్యవసర సేవలు కుప్పకూలాయి

- కాకాణి పూజిత





**సర్వేపల్లి /పొదలకూరు ఏప్రిల్ 6 (మనసులో మాట)..** కూటమి పాలనలో అత్యవసర సేవలు కుప్పకూలాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత తెలిపారు.పొదలకూరు లో ఇటీవల ప్రమాదానికి గురైన శ్రీను ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల ప్రకాశం జిల్లా,మార్కాపురం వద్ద ప్రమాదం జరిగి, బస్సు కాలిపోయిన సంఘటనలో మృతి చెందిన ముత్తంగి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు గ్రామ పంచాయతీ, వెంకటేశ్వర నగర్ లోని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్షాన లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని ముత్తంగి వెంకటేశ్వర్ల కుటుంబానికి అందజేసిన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ
ఆర్థిక సాయం ప్రాణాన్ని నిలబెట్ట లేకపోయినా, ఆ కుటుంబం ఒంటరిది కాదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడానికే ఇక్కడికి వచ్చామని తెలిపారు. ప్రైవేట్ వాహనాలు మరియు బస్సుల నిర్వహణపై ప్రభుత్వం సరైన నిబంధనలు అమలు చేయాలన్నారు. తనిఖీలు నిరంతరం జరగాలన్నారు .
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వరుసగా అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు.
డ్రైవర్ల నిర్లక్ష్యం లేదా వాహనాల్లోని సాంకేతిక లోపాలపై రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాల న్నారు.,భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని దేవున్ని వేడుకుంటున్నాన్నారు.
కూటమి పాలనలో ప్రమాదం జరిగినప్పుడు సమయానికి అంబులెన్స్ రాక అనేక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో 108 సేవలకు ఫోన్ చేస్తే 26 నిమిషాల వరకు ఎవరూ స్పందించని పరిస్థితి నెలకొందన్నారు.
అంబులెన్స్ సమయానికి వచ్చి, సరైన వైద్యం అంది ఉంటే ప్రమాద బాధితులలో కొంతమంది ప్రాణాలైనా దక్కేవన్నారు.
కూటమి ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం కంటే 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేయడమే ముఖ్యమైందని తెలిపారు.కేవలం వైఎస్ఆర్ సీపీ నాయకులపై కక్షసాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప, అభివృద్ధి, సంక్షేమం, అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు . అధికారులు,ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రతిపక్ష పార్టీ నేతలపై నిందలు వేయడంలో బిజీగా ఉండటం వల్ల రవాణా భద్రత, ప్రైవేట్ వాహనాల నిబంధనల తనిఖీ, వంటి కీలక అంశాలను గాలికొదిలేశారన్నారు .కూటమి ప్రభుత్వం కేవలం నష్టపరిహారం చెల్లించడం వల్ల ప్రయోజనం లేదు. ఇటువంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
జగనన్న హయాంలో ఎంతో వేగంగా అందిన 108 అంబులెన్స్ సేవలు, నేడు కూటమి పాలనలో ఎందుకు విఫలమవుతున్నాయో అర్థం కావడం లేదన్నారు .ఒక నిండు ప్రాణం కోల్పోయిన తర్వాత దానిని తిరిగి తీసుకురాలేము, ఈ ఘటన నన్ను ఎంతో కలిచివేసింది ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి, రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా చూడాలి మృతి చెందిన వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నా వెంకటేశ్వర్లు ని కోల్పోయిన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నారు కార్యక్రమంలో మండల వైసీపీ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# తమిళనాడులో ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారం

**ధర్మవరం ఏప్రిల్ 06 (మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ , తమిళనాడులో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో కృష్ణగిరి జిల్లా తళ్లి నియోజకవర్గంలో ఎన్‌డీఏ మద్దతుతో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి డాక్టర్ నాగేష్ కుమార్ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అన్న నగర్ నుంచి తాలూకా కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును ప్రకటించారు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం, ఎన్‌డీఏపై పెరుగుతున్న విశ్వాసాన్ని స్పష్టంగా చూపించింది. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్‌డీఏకు ప్రజల్లో విస్తృత ఆదరణ లభిస్తోందని మంత్రి తెలిపారు., తమిళనాడులో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, బీజేపీ అభ్యర్థులకు లభిస్తున్న ఆదరణ ఆ మార్పుకు నిదర్శనమని పేర్కొన్నారు. డాక్టర్ నాగేష్ కుమార్ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వస్తున్నారని, ప్రతి కుటుంబానికి చేరువగా ఉండే అభివృద్ధి కార్యక్రమాలను చేపడతానని హామీ ఇచ్చారు.భారీ జన సమూహం మధ్య నామినేషన్ దాఖలు కార్యక్రమం విజయవంతంగా పూర్తవడం, రాబోయే ఎన్నికల్లో ఎన్‌డీఏ బలాన్ని ప్రతిబింబించే కీలక ఘట్టంగా నిలిచింది అని తెలిపారు.

# విలేకరి రెడ్డి ప్రసాద్ కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే అమర్



పలమనేరు ఏప్రిల్ 6 ( మనసులో మాట) :పెద్దపంజాణి మండల ఆంధ్రప్రభ విలేకరి రెడ్డి ప్రసాద్ కుటుంబీకులను పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం పరామర్శించారు. పెద్దపంజాణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పనిచేస్తున్న రెడ్డి ప్రసాద్ తల్లి అనసూయమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వెళ్లి ఆమె భౌతిక సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్డి ప్రసాద్ తో పాటు వాళ్ళ కుటుంబీకులు పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి నాయకులు గిరిబాబు,కోటేశ్వర్, సురేష్, రమేష్, సుబ్బు,శ్రీనివాసులు, ఏరు గుత్తి బాలాజీ, శ్యామ్, వెంకీ, అనిల్, చంద్ర, భాష పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెల్వరాయ స్వామి ఆలయ పుషపల్లకి కార్యక్రమంలో ఎమ్మెల్యే



పలమనేరు ఏప్రిల్ 6( మనసులో మాట) :పలమనేరు మండలం కొలమాసనపల్లె గ్రామంలో వెలసి యుండు శ్రీ లక్ష్మి చెల్వరాయ స్వామి ఆలయ పుష్ప పల్లకి కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు మరియు అర్చకులు ఆయనను ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు రెడ్డి,గణేష్,జగదీష్ నాయుడు, వెంకట మునిరెడ్డి, పెద్దబ్బ, సెల్వరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఆకాష్ కోచింగ్ సెంటర్ కు అమ్ముడుపోయిన ఆర్ఐఓను

# తక్షణమే సస్పెండ్ చేయాలి

- నీట్ కోచింగ్ పేరుతో లక్షల రూపాయలు అక్రమ వసూలకు పాల్పడిన ఆకాష్ యాజమాన్యం
- విద్యార్థుల మోసం చేస్తున్న ఆకాష్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను వెంటనే అరెస్టు చేయాలి - ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్



**కడప, (మనసులో మాట )ఏప్రిల్ 6:** నీట్ కోచింగ్ పేరుతో లక్షల రూపాయలు అక్రమ వసూలకు పాల్పడుతూ విద్యార్థుల మోసం చేస్తున్న ఆకాష్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను వెంటనే అరెస్టు చేయాలని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప జిల్లా ఆర్ ఐ ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని =ాఖీ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలో గత ఐదు సంవత్సరాలుగా ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలతో పొత్తు పెట్టుకుని నీట్ కోచింగ్ పేరుతో విద్య వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు నీట్ పరీక్షల కోసం రూ.లక్షల ఫీజులు చెల్లించినప్పటికీ, నెల రోజులుగా సరైన ఫ్యాకల్టీ లేకుండా కేవలం స్టడీ అవర్స్ మాత్రమే నిర్వహిస్తున్నారని ఆరోపించారు. 4 సబ్జెక్టులకు బదులుగా కేవలం 2 సబ్జెక్టులకు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని, పరీక్షలకు నెలరోజులే మిగిలి ఉండగా ఆకాష్ నిర్వాహకులు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో వచ్చిన సీట్లను ఇక్కడ ప్రచార ఆర్భాటం చేసుకుంటూ కడప జిల్లా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు తెలిపారు తక్షణమే ఆకాష్ నిర్వాహకులపై చర్యలు తీసుకోని విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి వంశీ నాయకులు నీలకంఠ పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
మంగళవారం 07 ఏప్రిల్ 2026


# అక్రిడిటేషన్లకు లైన్ క్లియర్!

**ఈ నెల 10న రాష్ట్ర స్థాయి కమిటీ భేటీ**

**ఏప్రిల్ లోనే కొత్త కార్డుల పంపిణీ**

**దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం: ప్రియాంక**



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. అక్రిడిటేషన్ల జారీపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలను నమ్మి జర్నలిస్టులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను ఈ నెల 10న జరిగే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారు. అర్హులైన వారికి ఏప్రిల్ లోనే కొత్త కార్డులు అందజేస్తారు. అర్హత గల జర్నలిస్టులు వెంటనే ఆన్ లైన్ ద్వారా తమ దరఖాస్తులను అప్ లోడ్ చేసుకోవాలని ప్రియాంక సూచించారు. అదేవిధంగా జిల్లా స్థాయిలోనూ ఈ నెలలోనే జిల్లా కమిటీ సమావేశాలు నిర్వహించి అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. జిల్లా కేంద్రాల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో సమర్పించాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమం దృష్ట్యా ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# బాసర క్షేత్రానికి నూతన శోభ

## రూ.225 కోట్లతో పునర్నిర్మాణం

**మనవడికి అక్షరాభ్యాసం చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**శృంగేరి పీఠాధిపతుల సూచనలతో అద్భుత మాస్టర్ ప్లాన్**

- 62 వేల చదరపు అడుగులకు ఆలయ విస్తరణ
- వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పనులు పూర్తి
- 9 అంతస్తుల రాజగోపురం.. అధునాతన వసతులు

**నిర్మల్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** దక్షిణ భారతదేశంలో ఏకైక జ్ఞాన సరస్వతి క్షేత్రమైన బాసర దేవాలయం పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకున్న ఆయన.. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం రూ.225 కోట్లతో చేపట్టబోయే ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

### శృంగేరి పీఠాధిపతుల సూచనలతో మాస్టర్ ప్లాన్

బాసర ఆలయాన్ని ఆగమ శాస్త్రం, సంప్రదాయాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించింది. ఇందుకోసం అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదింపులు జరిపి వారి సూచనల మేరకు గర్భాలయం, రాజగోపురం, మాడ వీధుల నిర్మాణాలకు అనుమతులు తీసుకున్నారు. ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణం 20 వేల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెరగనుంది. ఆలయంలో ప్రతి నిర్మాణం శిలలతోనే జరగనుంది. ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అంతస్తుల గోపురాలు నిర్మిస్తారు.

### అధునాతన వసతులు.. క్యూ కాంప్లెక్స్

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 70 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 6 వేల మంది పట్టేలా అత్యాధునిక క్యూ కాంప్లెక్స్ లు నిర్మించనున్నారు. ఏకకాలంలో 200 మంది ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల్లో వంటశాల, భోజన శాలలు ఏర్పాటు చేస్తారు. దేవాలయానికి తూర్పు దిక్కున ఆధ్యాత్మిక తోరణాలు, సమాచార కేంద్రం, పుష్పవనం వంటివి ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం అండర్ పాస్, సోలార్ రూఫ్ టాప్ తో కూడిన వాహన పార్కింగ్, హెల్త్ సెంటర్ ను కూడా ఈ మాస్టర్ ప్లాన్ లో చేర్చారు.

### పుష్కరాల నాటికి సిద్ధం

వచ్చే ఏడాది జూన్ లో గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమయానికి లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వేద వ్యాస మహర్షి ప్రతిష్ఠించిన ఈ ముగ్గురమ్మల క్షేత్రం పునర్నిర్మాణంతో ప్రపంచస్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు భంగం కలగకుండా ప్రతి పని పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.



# ఆదిలాబాద్‌కు గోదావరి జలాలు

- తుమ్మిడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- జిల్లాకు యూనివర్సిటీ మంజూరు.. పర్యాటకానికి పెద్దపీట
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- పిప్రిలో రూ.695 కోట్ల పనులకు భూమిపూజ
- ప్రతిపక్ష ఎమ్మెల్యేలు శత్రువులు కాదు.. రాజకీయ ప్రత్యర్థులే
- సీఎం రేవంత్‌రెడ్డి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** గత పాలకులు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిని నిర్మించి జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో సోమవారం పర్యటించిన ఆయన.. రూ.695 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రగతి పాలన బహిరంగ సభలో మాట్లాడుతూ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేస్తామని వెల్లడించారు.

### అభివృద్ధిలో రాజకీయాలు లేవు

విపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రభుత్వం శత్రువులుగా చూడదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తమకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమేనని, అందుకే అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా ఆహ్వానించామని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు చేసి గృహనిర్బంధం చేసేవారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలకు నిధులు ఇస్తోందని చెప్పారు. 2029 వరకు జిల్లాలు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పిందని.. ఆ ఆంక్షలు తొలగిపోగానే పరిపాలన సౌలభ్యం కోసం హద్దులు మారుస్తామని వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

### సంక్షేమమే ధ్యేయం

రాష్ట్రంలో ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, గత ప్రభుత్వం ఇవ్వని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు. ఇందుకోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశామని వెల్లడించారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని గర్వంగా చెప్పారు. యువత మత్తు బాట వీడి మైదానాల బాట పట్టాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని గుర్తు చేశారు.

### పోరాట యోధుల గడ్డ

ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులని రేవంత్‌రెడ్డి కొనియాడారు. కుమురం భీం వంటి ఆదివాసీ యోధులు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గడ్డ ఇది అని ప్రశంసించారు. జిల్లాకు ఇంకా ఆధునిక విద్య, వైద్యం అందాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఎంపీ గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అనేక ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని పోరాడారని ముఖ్యమంత్రి అభినందించారు.

# హామీల అమలులో మాది ప్రత్యేక శైలి

- పీపుల్స్ మార్చ్ హామీలకు జీవోలతో కార్యరూపం
- 22,500 కోట్ల రుణమాఫీతో రైతులకు భరోసా
- ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- ప్రతి కుటుంబానికి 5 లక్షల ఇందిరమ్మ బీమా
- వ్యక్తిగత అజెండా లేదు.. ప్రజా సంక్షేమమే ముఖ్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పిప్రిలో ప్రారంభమైన తన యాత్ర ఖమ్మం వరకు కొనసాగిందని, ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నేడు జీవోలు జారీ చేశామని తెలిపారు. పిప్రి ప్రాంతంలో 1,238 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.

### పేదల సంక్షేమమే పరమావధి

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఒకే విడతలో 22,500 కోట్ల రుణమాఫీ చేసి రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మొదటి ఏడాదిలోనే 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ బీమా పథకం వర్తింపజేస్తున్నామని, ఇది ఇతర రాష్ట్రాల నేతలను కూడా ఆశ్చర్యపరుస్తోందని అన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తమకు పేదల కష్టాలు తెలుసని, తమకు ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు లేవని, కేవలం ప్రజా సంక్షేమమే లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ రాష్ట్రంలో పుట్టినందుకు ప్రతి పౌరుడు గర్వపడేలా పాలన సాగిస్తామని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

# గజ్వేల్ బంద్ సక్సెస్

- నిరసనగా రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు
- డిపోలకే పరిమితమైన బస్సులు.. మూతపడ్డ షాపులు
- కాంగ్రెస్ తీరుపై వంటేరు ప్రతాప్ రెడ్డి నిప్పులు
- వ్యాపారుల స్వచ్ఛంద మద్దతుతో బంద్ ప్రశాంతం
- ప్రతిపక్షాలపై దాడులు ఆపాలని డిమాండ్



**గజ్వేల్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** గజ్వేల్ ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా నియోజకవర్గంలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్, ప్రజ్ఞాపూర్ ప్రాంతాల్లో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోలకే పరిమితం కావడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున బైఠాయించి నిరసన తెలిపారు.

### ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం

బంద్ లో పాల్గొన్న నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ఈ దాడుల సమాచారం ఇంటెలిజెన్స్ విభాగానికి ముందే ఉందా లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని, అవి మరిచి ప్రతిపక్షాలపై దాడులకు తెగబడటం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు తమ ఆఫీసుల్లో మోదీ ఫోటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లో సీఎం ఫోటో పెట్టారా అని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఇలాంటి దాడులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# బంజారాలకు పార్టీలో సముచిత గౌరవం.. కవిత హామీ

**మాజీ ఐపీఎస్ డీటీ నాయక్ తో భేటీ**

**ఈ నెల 25న కొత్త పార్టీ ప్రకటనకు కసరత్తు**

**బంజారా ప్రముఖులతో కల్వకుంట్ల కవిత వ్యూహ ప్రతివ్యూహాలు**

**క్యాబినెట్ లో ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన**

**తమ పార్టీలోకి రావాలని బంజారా నేతలకు ఆహ్వానం**



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఆమె వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల సింగరేణి కార్మికులతో సమావేశమైన కవిత.. సోమవారం బంజారా నేతలతో భేటీ అయ్యారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో ఆమె చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత.. తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బంజారా సమాజం అభివృద్ధి కోసం పార్టీ పరంగా ఏం చేయాలో కూలంకషంగా చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడంపై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీలో ఈ సామాజిక వర్గానికి సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బంజారా ప్రముఖులు తన పార్టీకి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కవిత విజ్ఞప్తి చేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. వరుసగా వివిధ వర్గాల ప్రముఖులను కలుస్తుండటంతో కవిత కొత్త పార్టీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ భేటీ ద్వారా బంజారా ఓటు బ్యాంకును ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది.

# నేల తల్లి ఆరోగ్యం.. రైతులకు సౌభాగ్యం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**పటాన్‌చెరు, ఏప్రిల్ 06 (మనసులో మాట):** నేల తల్లిని కాపాడుకుంటేనే రైతుల భవిష్యత్తు బాగుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పటాన్‌చెరులోని ఇక్రిశాట్ ప్రధాన కార్యాలయంలో సాయిల్ హెల్త్ వాలంటీర్ల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేలే పౌష్టికాహారం, సమతుల్య పర్యావరణం, మానవాళి సంక్షేమానికి పునాది అని పేర్కొన్నారు. రసాయన ఎరువులపై ఆధారపడటం తగ్గించాలని మంత్రి రైతులకు సూచించారు. సాగు ఖర్చులు తగ్గించుకుని ఆదాయం పెంచుకోవడానికి సేంద్రియ, శాస్త్రీయ భూసార యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. ఇది 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047' లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని తెలిపారు. నేల సారాన్ని సహజంగా పెంచేందుకు జనుము, జీలుగా, పెసర వంటి పచ్చిరొట్ట ఎరువుల పంటలను సాగు చేయాలని సూచించారు.

## భూసార పరీక్షల లక్ష్యం పెంపు

భూసార పరీక్షల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని మంత్రి వివరించారు. గత ఏడాది 2 లక్షల నమూనాలను పరీక్షించి నివేదికలు అందించగా, ఈ ఏడాది ఆ సంఖ్యను 4 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో కలిపి మొత్తం 30 వేల మంది సాయిల్ హెల్త్ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గానికి చెందిన 120 మందికి పైగా రైతులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. పొలం నుంచి ప్రయోగశాల వరకు నమూనాల సేకరణ, భూసార కార్డుల ద్వారా అవసరమైన మేరకే ఎరువులు వాడటం, కంపోస్టింగ్, జీవ ఎరువుల వినియోగంపై వీరికి అవగాహన కల్పిస్తున్నారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటల నుంచి అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, కూరగాయల సాగు వైపు మళ్లాలని సూచించారు.

## మే నెలలో రైతు ఉత్సవాలు

ప్రజా పాలన 99 రోజుల పురోగతి ప్రణాళికలో భాగంగా మే 4 నుంచి 9 వరకు రైతు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఆదర్శ రైతుల విజయగాథలను వీడియోల ద్వారా ప్రదర్శించి ఇతరులకు స్ఫూర్తి నింపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శాస్త్రీయ పద్ధతులతో తెలంగాణను వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్, డెప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ ఐఏఎస్, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన!

- కేరళలో అబద్ధాల ప్రచారం.. ఇక్కడ ఆరు గ్యారెంటీలు గాలికి
- సీఎం స్థాయిని రేవంత్ రెడ్డి దిగజార్చుతున్నారు
- గజ్వేల్ క్యాంపు ఆఫీసుపై దాడి హేయం
- కడియం శ్రీహరివి ఊసరవెల్లి రాజకీయాలు
- హామీలు మరిచి దాడులతో డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నిప్పులు



**నల్లగొండ, ఏప్రిల్ 06 (మనసులో మాట):** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఇతర రాష్ట్రాల్లో అబద్ధాలు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఏ జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దుల వంటి కీలక చర్చలు జరుగుతున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం తెలంగాణ పరువు తీయడమేనని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఏ మేరకు అమలయ్యాయో గ్రామాలకు వెళ్లి ప్రజలను అడిగితే అసలు నిజాలు తెలుస్తాయని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సీఎం స్థాయిని దిగజార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కుట్రలు.. దాడుల రాజకీయం

బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్ పై బురదజల్లుతున్నాయని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గజ్వేల్ లోని మాజీ సీఎం క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఎన్నికల హామీలపై నిలదీస్తుంటే దిక్కుతోచక కాంగ్రెస్ దాడులకు తెగబడుతోందని, రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలను విస్మరించి దాడులతో ప్రజల దృష్టి మళ్లించే 'డైవర్షన్', 'కరప్షన్' రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి తెలంగాణ ప్రజలు ఎలా బుద్ధి చెప్పాలో తెలుసని హెచ్చరించారు.

## ఊసరవెల్లి రాజకీయం.. అధికారుల నిర్లక్ష్యం

స్టేషన్ ఘన్ పూర్ ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి తీరుపై జగదీశ్ రెడ్డి విరుచుకుపడ్డారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారో నియోజకవర్గంలో రెఫరెండం పెడితే తెలుస్తుందని, ఆయన చేస్తున్నది ఊసరవెల్లి రాజకీయమని ఎద్దేవా చేశారు. ఇక మేడారం జాతరలో నాసిరకం పనుల వల్ల ఒక బాలుడు కాలు కోల్పోవడం బాధాకరమని, దీనిపై తక్షణ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో సమృద్ధిగా ఉన్న భూగర్భ జలాలు ఇప్పుడు అడుగంటుతున్నాయని, సాగునీరు లేక రైతులు బావుల్లో పూడికలు తీసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని జగదీశ్ రెడ్డి విమర్శించారు.

# అకాల వర్షం.. అన్నదాతకు తీరని నష్టం

- వడగండ్ల వానతో నేలపాలైన పంటలు
- తడిసిన ధాన్యం.. కుప్పకూలిన విద్యుత్ స్తంభాలు
- షాక్ తో ఐదు గేదెల మృతి.. కన్నీరుమున్నీరవుతున్న రైతు
- ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వేముల డిమాండ్
- కలెక్టర్, అధికారులు స్పందించకపోవడంపై ఆగ్రహం
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వడగండ్ల బీభత్సం



**నిజామాబాద్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షం, వడగండ్ల వాన అన్నదాతను నిలువునా ముంచాయి. చేతికొచ్చిన వరి, మక్కజొన్న, అరటి, మామిడి పంటలు నేలపాలయ్యాయి. సాలూరా, ధర్పల్లి, నిజామాబాద్ రూరల్, సిరికొండ, బీర్కూర్ మండలాల్లో ప్రకృతి వైపరీత్యం బీభత్సం సృష్టించింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే రాలిపోతుంటే రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

## నేలకూలిన చెట్లు.. మూగజీవాల మృతి

ఈదురు గాలుల ధాటికి ధర్పల్లి, సిరికొండ మండలాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్ లో తీవ్ర విషాదం నెలకొంది. రామసాని కామయ్యకు చెందిన ఐదు గేదెలు విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాయి. ఈదురు గాలులకు చెట్టు కూలి విద్యుత్ తీగలు తెగి పడటంతో ఈ ప్రమాదం జరిగింది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఖాజాపూర్, హున్సా, దమ్మన్నపేట్, తాటిపల్లి వంటి అనేక గ్రామాల్లో పంట నష్టం తీవ్రంగా ఉంది.

## ప్రభుత్వ తీరుపై వేముల ఆగ్రహం

బాధిత పొలాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. రైతుల సంక్షేమం గురించి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లేదని విమర్శించారు. ఇంత పెద్ద ఎత్తున పంట నష్టం జరిగినా కలెక్టర్ లేదా సంబంధిత అధికారులు కనీసం స్పందించకపోవడం శోచనీయమని మండిపడ్డారు. గతంలో జరిగిన పంట నష్టానికి సంబంధించి వివరాలు సేకరించినా, ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కష్టాల్లో ఉన్న అన్నదాతలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత సర్కారుపై ఉందని స్పష్టం చేశారు.

# బెంగళూరులో 'ఐడియా అవార్డ్స్'.. ముఖ్యఅతిథిగా కేటీఆర్

**ఏప్రిల్ 16న ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం**

**దేశవ్యాప్త పారిశ్రామికవేత్తల సమక్షంలో ప్రసంగం**

**ఐటీ, పారిశ్రామిక రంగాల్లో సేవలకు అరుదైన ఆహ్వానం**

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (మనసులో మాట):**

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు అరుదైన ఆహ్వానం లభించింది. బెంగళూరు వేదికగా అత్యంత వైభవంగా జరగనున్న 'ఎంటర్ ప్రే న్యూర్ ఇండియా ఐడియా అవార్డ్ 2026' వేడుకకు ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. నవకల్పనలు, పారిశ్రామిక వృద్ధికి కేటీఆర్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. వచ్చే ఏప్రిల్ 16వ తేదీన బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని షెరటన్ గ్రాండ్ హోటల్ లో ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.

## 300 మంది దిగ్గజాలతో సదస్సు



ఈ మెగా ఈవెంట్ లో దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 300 మందికి పైగా అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లు, అంకుర సంస్థల (స్టార్టప్) వ్యవస్థాపకులు, వ్యాపార రంగ నిపుణులు ఒకే వేదికపైకి రానున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న దార్శనిక నాయకులను ఈ సందర్భంగా సత్కరించనున్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థికాభివృద్ధి రంగాల్లో కేటీఆర్ చూపిన డైనమిక్ నాయకత్వాన్ని నిర్వాహకులు కొనియాడారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ హయాంలో తీసుకువచ్చిన ప్రగతిశీల విధానాలు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి దేశవ్యాప్తంగా ఎంతోమంది యువ పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిచ్చాయని ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు.

## యువతకు స్ఫూర్తిగా కేటీఆర్ ప్రసంగం

ఈ సదస్సును ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించాలని, ఆయన మాటలు భావి పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని నిర్వాహక ప్రతినిధులు కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను ఇన్నోవేషన్ హబ్ గా మార్చడంలో కేటీఆర్ పోషించిన కీలక పాత్రకు, పారిశ్రామిక రంగంలో చేసిన కృషి నేపథ్యంతో ఈ ఆహ్వానం దక్కింది. దేశంలోని స్టార్టప్ రంగానికి కేటీఆర్ దిశానిర్దేశం చేస్తారని నిర్వాహకులు భావిస్తున్నారు. కేటీఆర్ పర్యటన బెంగళూరులోని పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# కార్పొరేటర్ కుమారుడి అరెస్ట్!

**చార్మినార్ వద్ద ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత**

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** పాతబస్తీ చార్మినార్ సమీపంలో ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ గౌస్ కుమారుడు మహమ్మద్ సాహిల్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదంతం స్థానికంగా కలకలం సృష్టించింది. చార్మినార్ పరిసరాల్లో ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించేందుకు జీహెచ్‌ఎంసీ అధికారులు పోలీసుల బందోబస్తుతో అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో అధికారుల పనిని అడ్డుకున్న సాహిల్.. వారితో తీవ్ర వాగ్వాదానికి దిగారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను, జీహెచ్‌ఎంసీ సిబ్బందిని తోసేస్తూ సాహిల్ అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన చోట.. ఒక ప్రజాప్రతినిధి కుమారుడై ఉండి అధికారులపైనే చేయి చేసుకోవడంపై పోలీసులు సీరియస్ అయ్యారు. అధికారుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా.. పోలీసులను తోసేస్తూ అసభ్యంగా ప్రవర్తించడంతో అక్కడి వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారుల పట్ల సాహిల్ ప్రవర్తించిన తీరుపై పోలీసులు తక్షణమే స్పందించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, అధికారులపై దాడికి ప్రయత్నించినందుకు సాహిల్ పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. ప్రభుత్వ విధులకు అడ్డుతగిలితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరించారు.

# వంటలో జాగ్రత్త.. వడ్డనలో నాణ్యత!

**హాస్టల్ సిబ్బందికి ఆహార భద్రతపై శిక్షణ**

**భూపాలపల్లి, ఏప్రిల్ 6 (మనసులో మాట):** ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించే చర్యల్లో భాగంగా ఆహార నిర్వహణ సిబ్బందికి భూపాలపల్లిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్ల వంట మనుషులు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. మొత్తం 150 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు.

## శుభ్రతే ప్రాధాన్యం

వంట చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాల సురక్షిత నిల్వ విధానాలపై సిబ్బందికి విస్తృతంగా వివరించారు. ఆహార భద్రత ప్రమాణాలు, పరిశుభ్రత, పోషకాల ప్రాముఖ్యతను నిపుణులు తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అధికారులు వెల్లడించారు. ఇదే క్రమంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు కూడా అందజేశారు. ఈ సర్టిఫికెట్ల ద్వారా కేంద్రాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని తెలిపారు.

## జవాబుదారీతనం అవసరం

ఆహార భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బందికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు పెంపొందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో రాజీ పడేది లేదని, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదూళ్ల విలీనం.. బాబు చేతుల్లోనే!

- భద్రాచలం అభివృద్ధికి ఆ గ్రామాలే కీలకం
- పోలవరం ముంపు నుంచి రక్షణకు విలీనం తప్పనిసరి
- కేంద్ర మంత్రి అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ
- ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయంపైనే సర్వత్రా ఆసక్తి
- దూరభారంతో గిరిజనుల అవస్థలు.. తీరని ఇబ్బందులు





**భద్రాచలం, ఏప్రిల్ 06 (మనసులో మాట):** భద్రాచలం ప్రాంత అభివృద్ధి, నీటి మునక గండం నుంచి శాశ్వత పరిష్కారం లభించాలంటే ఏపీలో కలిసిన ఐదు గ్రామాల విలీనం అనివార్యంగా మారింది. రాష్ట్ర విభజన సమయంలో యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలను ఏకపక్షంగా ఆంధ్రప్రదేశ్ లో కలిపారు. ఈ గ్రామాలు భద్రాచలానికి ఆనుకొనే ఉన్నప్పటికీ ఏపీలో ఉండటం వల్ల పరిపాలన పరంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యమని చెప్పే ఏపీ సీఎం చంద్రబాబు ఈ విషయంలో చొరవ చూపితే సమస్య చిటికెలో పరిష్కారం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### దూరభారం.. గిరిజనుల ఆవేదన

ఏపీలో కలిసిన ఈ గ్రామాల ప్రజలు తమ జిల్లా కేంద్రమైన పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా) వెళ్లాలంటే ఏకంగా 282 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి. ఇందుకోసం సుమారు 8 గంటల సమయం పడుతోంది. అదే తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. గంటలోనే అక్కడకు చేరుకోవచ్చు. సరిహద్దుల కారణంగా గిరిజనులకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదు. వ్యవసాయ, అటవీ ఉత్పత్తుల రవాణాలో తనిఖీల పేరిట అడ్డంకులు ఎదురవుతున్నాయి. శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఆ ఐదు గ్రామాలకు పోలవరం ముంపుతో సంబంధం లేకపోయినా ఏపీలో ఉంచడం అన్యాయమని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### దేవాలయ భూముల రక్షణే లక్ష్యం

భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయ భూములు పురుషోత్తపట్నం పరిధిలో ఉన్నాయి. గతంలో ఈ భూముల వ్యవహారంలో అక్కడికి వెళ్లిన మహిళా ఈవోపై దాడి జరిగిన సంఘటన శాంతిభద్రతల సమస్యను ప్రతిబింబిస్తోంది. ఆలయ భూములు తెలంగాణ సరిహద్దులో లేకపోవడం వల్ల నిర్వహణ కష్టంగా మారుతోంది. భద్రాచలం దేవస్థాన అభివృద్ధి ప్రణాళికలు సాఫీగా సాగాలంటే ఆ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

### కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ నెల 16 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో.. ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి చేర్చేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తేనే భద్రాచలానికి పూర్వ వైభవం వస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.

# ఎల్‌పీజీ కొరత, స్టిక్కర్ల దోపిడీపై బీఎంఎస్ నిరసన

- ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో భారీ ధర్నా
- ఎల్‌పీజీ కోసం గంటల తరబడి క్యూలో డ్రైవర్లు
- స్టిక్కర్ల పేరుతో 6 వేల కోట్ల దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- కార్పొరేట్ కంపెనీలతో అధికారులు కుమ్మక్కు
- పాత ధరలకే స్టిక్కర్లు వేయాలని డిమాండ్
- సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త పోరు




**హైదరాబాద్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** తెలంగాణలో ఆటో ఎల్‌పీజీ సరఫరా కొరతను నివారించాలని, రవాణా వాహనాలపై రేడియం స్టిక్కర్ల పేరిట జరుగుతున్న భారీ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు నిరసన చేపట్టారు. హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో సోమవారం నిర్వహించిన ఈ ఆందోళనలో భారీ సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు. ఆర్టీఓ కార్యాలయాల్లో రేడియం స్టిక్కర్ల పేరిట 6 వేల కోట్ల ఆర్థిక దోపిడీ సాగుతోందని, ఆటోలు, ట్యాక్సీల్లో ఎల్‌పీజీ గ్యాస్ బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని బీఎంఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీపీటీఎంఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, ఆటో యూనియన్ నేతలు నంద కిషోర్, పెంటయ్య గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, అశ్విన్ రాజు, హబీబ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎల్‌పీజీ కోసం నరకయాతన

గ్రేటర్ హైదరాబాద్ లో 90 శాతం ఆటోలు ఎల్‌పీజీతోనే నడుస్తున్నాయి. ఇరాన్, అమెరికా యుద్ధం వల్ల గ్యాస్ కొరత ఉందని చెబుతున్నా.. కేంద్ర ప్రభుత్వం మాత్రం కొరత లేదని అంటోంది. పెట్రో డీలర్స్ అసోసియేషన్ కూడా బంకుల్లో నిల్వలు ఉన్నాయని ప్రకటిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. గ్యాస్ కోసం ఆటోలు, ట్యాక్సీలు 3 కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. డ్రైవర్లు కనీసం 6 గంటల పాటు క్యూలో నిలబడాల్సి వస్తోంది. బంకు యజమానులు బ్లాక్ మార్కెట్ కు తెరలేపడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆదాయం కోల్పోయిన తమకు, గ్యాస్ దొరక్కపోవడం పుండు మీద కారం చల్లినట్లు ఉందని వాపోతున్నారు. పొరుగు రాష్ట్రాల్లో లేని కొరత ఇక్కడ ఎందుకు వస్తోందని, అధికారులు వెంటనే డీలర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

### స్టిక్కర్ల పేరిట 6 వేల కోట్ల స్కామ్?

రాష్ట్రవ్యాప్తంగా రవాణా వాహనాలకు వేసే రేడియం స్టిక్కర్ల ధరలను అమాంతం పెంచడంపై బీఎంఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. రోడ్డు భద్రత పేరుతో ఫిబ్రవరి 11న విడుదల చేసిన సర్క్యులర్ ద్వారా బయటి రాష్ట్రాల కార్పొరేట్ కంపెనీలకు టెండర్లు ఇచ్చి ధరలను రెట్టింపు చేశారని ఆరోపిస్తున్నారు. గతంలో ఆటో రేడియంకు 1000 రూపాయలు ఖర్చయితే, ఇప్పుడు గూడ్స్ వాహనానికి 5000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 2 కోట్ల వాహనాల ద్వారా సగటున 6 వేల కోట్ల రూపాయలను డ్రైవర్ల నుంచి గుంజుతున్నారని మండిపడుతున్నారు. రవాణా శాఖ అధికారులు కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కు అయ్యారని, గతంలో 2.50 కోట్లు ఉన్న ఆదాయాన్ని ఇప్పుడు అక్రమంగా వేల కోట్లకు పెంచారని ధ్వజమెత్తారు.

### బీఎంఎస్ ప్రధాన డిమాండ్లు

ఈ సమస్యల పరిష్కారానికి బీఎంఎస్ పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచింది. గ్రేటర్ హైదరాబాద్ లో ఆటోలకు ఎల్‌పీజీ సరఫరా కొరత లేకుండా చూడటంతో పాటు ఎల్‌పీజీ అవుట్లెట్లను పెంచాలని కోరింది. గ్యాస్ బ్లాక్ దందాను అరికట్టాలని, సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు ఫైనాన్సర్లు ఆటో కిస్తీల కోసం డ్రైవర్లను వేధించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాల్లో పెంచిన రేడియం స్టిక్కర్ల ధరలను వెంటనే పాత ధరలకు తగ్గించాలని, రేడియం స్టిక్కర్ల పేరుతో డ్రైవర్ల వద్ద జరుగుతున్న 6 వేల కోట్ల ఆర్థిక దోపిడీని ఆపేయాలని స్పష్టం చేసింది. అక్రమాలకు పాల్పడుతున్న కంపెనీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని బీఎంఎస్ అనుబంధ ఆటో, ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ హెచ్చరించింది.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- పర్వతగిరి, ఏనుగల్లులో కేంద్రాల ప్రారంభం
- క్వింటాల్ కు 2400 రూపాయల ధర
- దళారులను నమ్మి మోసపోవద్దన్న ఎమ్మెల్యే నాగరాజు

**సంగెం / పర్వతగిరి, ఏప్రిల్ 6 (మనసులో మాట):** రైతులకు తమ పంటకు సరైన ధర అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. వరంగల్ జిల్లా మార్క్ ఫెడ్ సహకారంతో పర్వతగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏనుగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేస్తోందని భరోసా ఇచ్చారు.

### దళారులను నమ్మి మోసపోవద్దు



ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను అమ్ముకుని మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ కేంద్రాల్లో మొక్కజొన్నకు క్వింటాల్ కు 2400 రూపాయల కనీస మద్దతు ధర లభిస్తుందని చెప్పారు. రైతులు ఎలాంటి అనుమానాలు లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకురావాలని కోరారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పంట తూకం, చెల్లింపులు పారదర్శకగా, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### రైతును రాజు చేయడమే ధ్యేయం

రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందుకోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, పంటలకు మద్దతు ధర కల్పించడం ద్వారా రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మార్క్ ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీ పో మోనే విజయన్

### అభివృద్ధిపై కేరళ ముఖ్యమంత్రితో చర్చకు సిద్ధం

### రేవంత్ రెడ్డి సవాల్



**హైదరాబాద్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలంటూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. సోమవారం హైదరాబాద్ లో మాట్లాడిన ఆయన.. విజయన్ చేసిన విమర్శలకు ధీటైన జవాబిచ్చారు. ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు.

### పాత గణాంకాలతో విమర్శలా?

విజయన్ పాత సమాచారంతో మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 2023 డిసెంబర్ నాటికే ఆ పాత కాలం ముగిసిందని గుర్తు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ 10.1 శాతం వృద్ధి రేటు సాధించిందని.. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ అగ్ర స్థానంలో ఉందని వివరించారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని.. దీనివల్ల 25.36 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 28 నెలల్లో 67,763 ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేశామని వెల్లడించారు. ఇదే సమయంలో కేరళలో మేధో వలసలు పెరిగిపోయాయని.. అక్కడ పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

### సినిమా డైలాగ్ తో వ్యంగ్యం

ప్రముఖ నటుడు మోహన్ లాల్ సినిమా డైలాగ్ ను గుర్తు చేస్తూ.. "నీ పో మోనే విజయన్" (వెళ్ళిపో విజయన్) అంటూ రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు విజయన్ స్పందించడంతో ఈ మాటల యుద్ధం మొదలైంది. త్వరలో అక్కడ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ చర్చ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది

# ఆడబిడ్డలకు చిలుకపచ్చ సారె!

### డిసెంబరులో నాణ్యమైన చీరల పంపిణీ

### పిప్రి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన

### గత పాలకుల నాణ్యత లేని చీరలకు స్వస్తి

### పుట్టింటి వారు ఇచ్చే పవిత్ర కానుకగా గుర్తింపు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు తీపి కబురు అందించారు. గత ప్రభుత్వాల హయాంలో పంపిణీ చేసిన చీరల రంగులు, నాణ్యతపై ప్రజల్లో అసంతృప్తి ఉండేదని ఆయన గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఆడబిడ్డల మనసు గెలుచుకునేలా నాణ్యమైన చీరలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని మహిళలకు ఇచ్చే ఈ చీరలు కేవలం వస్త్రాలు కావని.. పుట్టింటి వారు ప్రేమతో పెట్టే 'సారె' అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. గతంలో పాలపిట్ట రంగు చీరలు ఇచ్చేవారని.. ఈసారి మహిళలకు ఎంతో ఇష్టమైన 'చిలుక పచ్చ' రంగులో వీటిని అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ పంపిణీ ప్రక్రియను వచ్చే డిసెంబరు నెలలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. పండుగలు, శుభకార్యాల్లో ఆడబిడ్డలు గర్వంగా ధరించేలా అత్యంత నాణ్యతతో ఈ చీరలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదాయం పెంచి పేదలకు పంచడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని.. ఇప్పుడు నాణ్యమైన చీరల పంపిణీ ద్వారా ఆడబిడ్డల పట్ల తమకున్న అంకితభావాన్ని చాటుకుంటున్నామని చెప్పారు. మహిళా గౌరవాన్ని పెంచేలా, వారి ముఖాల్లో చిరునవ్వులు చూసేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. మహిళా శక్తిని గౌరవించడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు.

# భద్రతే ముఖ్యం.. పట్టాలపై నిరంతర నిఘా ఉంచండి!

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ సమీక్ష

### ఆరు డివిజన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

### కీమెన్లకు జీపీఎస్.. గూడ్స్ షెడ్లలో సీసీటీవీలు

### వేసవి దృష్ట్యా ట్రాక్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి



**సికింద్రాబాద్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో సోమవారం నాడు జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైళ్ల రాకపోకలు సజావుగా సాగాలంటే పట్టాల నిర్వహణ ఎంతో అవసరమని జనరల్ మేనేజర్ స్పష్టం చేశారు. ఈ నెలలో అధికారులు, సూపర్‌వైజర్లు చేపట్టిన భద్రతా తనిఖీల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పట్టాల పర్యవేక్షణ చేసే కీమెన్లు, పెట్రోల్‌మెన్ల వద్ద తప్పనిసరిగా జీపీఎస్ పరికరాలు ఉండాలని ఆదేశించారు. తద్వారా వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించవచ్చని తెలిపారు. ముంచుకొస్తున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్టేషన్లు, ట్రాక్ల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ సైడింగులు, గూడ్స్ షెడ్ల వద్ద నిఘా పెంచేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇంజనీరింగ్, సిగ్నల్, మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండాలని కోరారు. రక్షణ పనులు చేపట్టేటప్పుడు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు హితవు పలికారు. జోన్ వ్యాప్తంగా సాగుతున్న భద్రతా డ్రైవ్‌ల పురోగతిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.

# కేసీఆర్ కు వివాహ ఆహ్వానం..

**ఎర్రవెల్లిలో కలిసిన ఎమ్మెల్యే మాధవరం**

**సోదరుని కుమారుని పెళ్లికి రావాలని విజ్ఞప్తి**

**మర్యాదపూర్వకంగా భేటీ అయిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే**

**పాల్గొన్న విప్ కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీలు**



**ఎర్రవెల్లి, ఏప్రిల్ 06 (మనసులో మాట):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎర్రవెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన సోదరుని కుమారుని వివాహానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ను స్వయంగా కలిసి పెళ్లికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ విప్ కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి కుటుంబ వేడుకకు రావాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ ముఖ్య నేతలు కేసీఆర్ తో వివిధ అంశాలపై ముచ్చటించారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల వివాహ వేడుకకు సంబంధించిన వివరాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ నేతలు కేసీఆర్ యోగక్షేమాల గురించి చర్చించారు. మాధవరం కృష్ణారావు ఆహ్వానం పట్ల కేసీఆర్ సానుకూలంగా స్పందించారు.

# నాల్గవ అంతస్తు నుంచి పడి వాచ్‌మెన్ మృతి

**వనస్థలిపురం ద్వారకమై నగర్ లో ప్రమాదం**

**మహబూబాబాద్ జిల్లా వాసి మృత్యువాత**

**నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి జారిపడ్డ శ్రీరాములు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**వనస్థలిపురం, ఏప్రిల్ 06 (మనసులో మాట):** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్వారకమై నగర్ కాలనీలో విషాదం నెలకొంది. నూతనంగా నిర్మిస్తున్న ఓ భవనంపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి వాచ్‌మెన్ ప్రాణాలు కోల్పోయాడు. వనస్థలిపురం ఎస్‌హెచ్‌ఓ రవిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్ళపుసలపల్లి గ్రామానికి చెందిన మాదగాని శ్రీరాములు (44) ఇక్కడ కావలిగా పనిచేస్తున్నాడు. సోమవారం నాడు భవనం నాలుగో అంతస్తులో ఉండగా శ్రీరాములు ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స కోసం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు అప్పటికే శ్రీరాములు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# సర్కారు బడికి డెస్కుల వితరణ!

**ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్ ఉదారత**

**2 లక్షల విలువైన 50 బెంచీల పంపిణీ**

**బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి**

**సరూర్ నగర్ పాఠశాలలో ప్రతినిధుల వెల్లడి**



**సరూర్ నగర్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** సికింద్రాబాద్‌కు చెందిన ఎస్జెసి చారిటబుల్ ట్రస్ట్ సరూర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం తమ ఉదారతను చాటుకుంది. సుమారు 2 లక్షల రూపాయల విలువ గల 50 స్టీల్ డ్యూయల్ డెస్క్ బెంచీలను పాఠశాలకు వితరణగా అందజేసింది. సోమవారం పాఠశాల విద్యార్థుల సమక్షంలో ట్రస్ట్ ప్రతినిధులు బూరుగు నాగ శ్రీధర్, సిరీస్ జవ్వాజి, బూరుగు నగేష్, శ్రీనివాస్ సాలికే, రవళి సోమ, ధీరజ్ కలిసి ఈ బెంచీలను ప్రధానోపాధ్యాయులు కె. రాములుకు అప్పగించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి బూరుగు నాగ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు తమ వంతు సాయం అందించాలని కోరారు. ఇప్పుడు అందిస్తున్న ఈ బెంచీలను జాగ్రత్తగా వాడుకోవాలని, భవిష్యత్తులో వచ్చే తమ్ముళ్లు, చెల్లెళ్లకు ఇవి ఉపయోగపడేలా కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాసునాయక్, పూర్వ ప్రధానోపాధ్యాయులు సూర్యపల్లి ఉమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంత పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సత్తయ్య, నారాయణ, బాలనరేందర్, కవిత, రాధ, శోభ, వెంకటేశ్, రోజ, భాగ్యమ్మ, సరిత తదితరులు ఈ వితరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.



# చెరువులకు వరద జలకళ

- హైడ్రా, సీఎంసీ కమిషనర్ల క్షేత్రస్థాయి పరిశీలన
- ఇన్లెట్లు, ఫీడర్ ఛానళ్ల అభివృద్ధిపై అధికారుల ఫోకస్
- సున్నం చెరువు, తమ్మిడికుంట ప్రాంతాల్లో పర్యటన
- వరద నీరు నేరుగా చెరువుల్లోకి చేరేలా ప్రణాళికలు
- ఆక్రమణల తొలగింపు, రోడ్డు విస్తరణపై చర్చ
- ఐటీ హబ్ పరిసరాల్లో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం



**మాధాపూర్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** నగరంలోని చెరువుల్లోకి వరద నీరు నేరుగా చేరేలా హైడ్రా చర్యలు ముమ్మరం చేసింది. ఇన్లెట్లలోకి ఫీడర్ ఛానళ్ల ద్వారా వరద జలాలు వచ్చేలా వాటిని అభివృద్ధి చేస్తోంది. ఈ క్రమంలో మాధాపూర్ లోని సున్నం చెరువు, తమ్మిడికుంట పరిసరాలను హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్, సీఎంసీ కమీషనర్ సృజన సోమవారం పరిశీలించారు.

**కాలువల అనుసంధానంపై సమీక్ష**

సున్నం చెరువు సమీపంలోని బోరబండ బస్తీ, ఎన్ ఆర్ ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా ఇన్లెట్ల ద్వారా చెరువులోకి కలిసేలా తీసుకోవాల్సిన చర్యలను అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఇన్లెట్లతో వరద కాలువల అనుసంధానం గురించి చర్చించారు. మురుగు నీరు డైవర్ట్ చేసిన పైపుల ద్వారా కిందకు వెళ్లేలా, వర్షం పడినప్పుడు వరద నీరు నేరుగా చెరువులోకి చేరేలా చేయాల్సిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. మాధాపూర్ – బోరబండ మీదుగా హైటెన్షన్ వైర్ల కింద నుంచి వెళ్లే రోడ్డు విస్తరణ అంశాన్ని కూడా పరిశీలించారు. చెరువులు నిండినప్పుడు అవుట్లెట్ల ద్వారా విడుదల చేసిన నీరు వెళ్లేందుకు ఉద్దేశించిన కాలువల విస్తరణపై చర్చించారు.

**ఐటీ హబ్ వరద సమస్యకు పరిష్కారం**

భారీ వర్షం పడితే కొండాపూర్, ఐటీ హబ్ నుంచి వచ్చే వరదతో శిల్పారామం, మెటల్ చార్మినార్ పరిసరాలు జలమయం అవుతున్నాయి. ఈ వరద నీరు నేరుగా తమ్మిడికుంటకు చేరేలా ఇన్లెట్లను అనుసంధానించాలని అధికారులను ఆదేశించారు. మెటల్ చార్మినార్ రోడ్డులో వరద నేరుగా తమ్మిడికుంటలో కలిసేలా అటువైపు ఉన్న ఇన్లెట్లను వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైతే ఎస్ ఎన్ డీపీ ప్రాజెక్టు ద్వారా వరద కాలువలను అభివృద్ధి చేయాలన్నారు. చెరువు పునరుద్ధరణ పనులతో గత వర్షాకాలంలో వరద నేరుగా తమ్మిడికుంటకు చేరిందని, ఇప్పుడు కాలువల అనుసంధానంతో సమస్యకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టవచ్చని అధికారులు భావించారు. తమ్మిడికుంట, సున్నం చెరువుల ఆక్రమణల తొలగింపు, విస్తరణకు సంబంధించిన అంశాలను కమీషనర్లు సమీక్షించారు.

# బాలికపై హత్య కేసు ఛేదన.. నిందితుడి అరెస్ట్

- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ వెల్లడి
- 8 ప్రత్యేక బృందాలతో గాలించి పట్టుకున్న పోలీసులు
- పాత నేరస్థుడే నిందితుడు.. 2014లోనే ఒక కేసు నమోదు
- నిందితుడిపై బీఎన్ఎస్, పోక్సో చట్టాల కింద కేసులు




**నారాయణపేట, ఏప్రిల్ 06 (మనసులో మాట):** నారాయణపేట మండల పరిధిలో మార్చి 31న ఐదేళ్ల బాలిక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసును పోలీసులు ఛేదించారు. బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో అమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బక్క చిన్న నరసింహులు (42) అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ లో బీఎన్ఎస్, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**ప్రత్యేక బృందాలతో దర్యాప్తు**

మృతదేహానికి నిర్వహించిన పోస్టుమార్టం నివేదికలో బాలికపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఎస్డీపీఓ నల్లపు లింగయ్య, డీసీఆర్బీ డీఎస్పీ ఏ. మహేష్ పర్యవేక్షణలో 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, క్షేత్రస్థాయి సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడిపై 2014లో కూడా నారాయణపేట పోలీస్ స్టేషన్ లో అత్యాచార ప్రయత్నం కేసు నమోదైనట్లు ఎస్పీ వివరించారు. నిందితుడిని న్యాయమూర్తి ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు.

**పోలీసులకు రివార్డులు**

మహిళలు, బాలికలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణిస్తామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు. విచారణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. మహిళల రక్షణ కోసం జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం
- హనుమకొండ కలెక్టరేట్ లో ఎస్ఐఆర్ పనులపై సమీక్ష
- బీహార్ అదనపు సీఈఓ ప్రశాంత్ కుమార్ తో కలిసి పరిశీలన
- జిల్లాలో ఇప్పటివరకు 64.88 శాతం పనులు పూర్తి



**హనుమకొండ, ఏప్రిల్ 6 (మనసులో మాట):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎస్ఐఆర్ పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. బీహార్ అదనపు సీఈఓ ప్రశాంత్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్ రవి, ఆర్డీఓలు, తహసీల్దార్లతో సమావేశమయ్యారు. అంతకుముందు కలెక్టరేట్ కు చేరుకున్న సుదర్శన్ రెడ్డికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మొక్కను అందించి స్వాగతం పలికారు.

**పట్టణ ప్రాంతాలపై ఆరా**

హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎంత శాతం పూర్తయిందో సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మ్యాపింగ్ శాతం తక్కువగా ఉండటానికి గల కారణాలను విచారించారు. పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ వేగవంతం చేయడానికి చేపట్టిన చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బంది సహకారంతో బూత్ లెవెల్ అధికారులతో (బీఎల్ఓలు) సమన్వయం చేసుకుని మ్యాపింగ్ కొనసాగించాలని తెలిపారు.

**ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలి**

బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) జాబితాను సమర్పించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులకు మరోసారి సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. బీఎల్ఓలతో పాటు బీఎల్ఏలు కూడా మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, రేషన్ డీలర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఫిజికల్ ఎన్యుమరేషన్ ఫార్ముల పంపిణీని వేగవంతం చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ శాతం పెరగాలని స్పష్టం చేశారు.

**64.88 శాతం పూర్తి**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలు ఉన్నాయని, ఇప్పటివరకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ 64.88 శాతం పూర్తయిందని వివరించారు. ఇదే సమావేశంలో బీహార్ అదనపు సీఈఓ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తమ రాష్ట్రంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురైన సవాళ్లు, వాటిని ఎలా అధిగమించారనే అంశాలను వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి, సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, కన్నం నారాయణ, ఏసీపీ నరసింహారావు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# దోమలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి యుద్ధం!

- విషజ్వరాల నుంచి ప్రజలను కాపాడటమే లక్ష్యం
- నాగోల్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే
- గుర్రపుడెక్క తొలగింపునకు అధికారులకు ఆదేశం
- సొంత నిధులతో ఫాగింగ్ చేయిస్తున్న బీఆర్ఎస్ నేతలు
- ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించాలని డిమాండ్
- డ్రోన్లు, గంబూజియా చేపలతో లార్వా నిర్మూలన



**ఎల్బీనగర్, ఏప్రిల్ 6 (మనసులో మాట):** ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో దోమల ఉధృతి పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి 'దోమలపై యుద్ధం' కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నాగోల్ చెరువును పరిశీలించారు. గతంలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును పూర్తి స్థాయిలో తొలగించడంతో కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

### వాకర్ల ఆందోళన.. అధికారుల చర్యలు

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. మాన్సూరాబాద్‌లోని పెద్ద చెరువు, హయత్‌నగర్ కుమ్మరికుంట, నాగోల్ చెరువులను సందర్శించి అక్కడి వాకర్ల ఇబ్బందులను తెలుసుకున్నట్లు చెప్పారు. దోమల వల్ల విషజ్వరాలు వస్తాయని ప్రజలు భయపడుతున్నారని, ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు రావడానికి జంకుతున్నారని పేర్కొన్నారు. ఇళ్లలో ఉన్న చిన్నపిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. వెంటనే అధికారులతో మాట్లాడి చెరువుల్లో గుర్రపుడెక్కను తొలగించే పనులు ప్రారంభించామని వెల్లడించారు.

### బీఆర్ఎస్ నాయకుల చొరవ

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలపై ముందస్తు చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డ్రోన్ల సహాయంతో మందులు పిచికారీ చేయడంతో పాటు గంబూజియా చేప పిల్లలను వదిలి లార్వాను నిర్మూలించామన్నారు. ప్రస్తుతం కాలనీలలో ఫాగింగ్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి బీఆర్ఎస్ నాయకులు తమ సొంత నిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి స్ప్రే చేయిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో రాత్రిపూట నిరవధికంగా ఫాగింగ్ కొనసాగుతుందని వివరించారు. ప్రభుత్వం కూడా మరిన్ని యంత్రాలు కొనుగోలు చేసి దోమల బెడద నుంచి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంతుల రాజారెడ్డి, చిరంజీవి, ప్రశాంత్ గౌడ్, సీతారాములు, రాజేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆవిర్భావ వేడుకలు.. ప్రజా సేవే లక్ష్యమన్న కళ్లెం

- హయత్ నగర్ డివిజన్ లో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి ప్రస్థానం
- మోదీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దేశం
- నిబద్ధతతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపు
- డివిజన్ వ్యాప్తంగా పతాకావిష్కరణలు.. మిఠాయిల పంపిణీ

**హయత్ నగర్, ఏప్రిల్ 06 (మనసులో మాట):** భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం హయత్ నగర్ డివిజన్ లో ఘనంగా జరిగింది. డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హయత్ నగర్ అనుమగల్ శివాలయం, హైవే బావార్చి, పెద్దమ్మ దేవాలయం, రంగ నాయకుల గుట్ట, భాగ్యలత మెయిన్ రోడ్, భూలక్ష్మి నగర్, శారదా నగర్ సహా పలు కాలనీల్లో పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యకర్తలకు మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

### విశ్వాసంతో ఎదిగిన పార్టీ

ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, జాతీయత, సుశాసనం అనే మహోన్నత సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6న స్థాపించిన బిజెపి.. నేడు ప్రజల విశ్వాసంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని కొనియాడారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ భావజాలం, అటల్ బిహారీ వాజపేయి దూరదృష్టి, లాల్ కృష్ణ ఆడ్వాణి కృషి పార్టీ దేశవ్యాప్తంగా బలమైన స్థానం సంపాదించడానికి పునాదులని పేర్కొన్నారు. ప్రస్తుతం నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా దేశం ముందుకు సాగుతోందని వివరించారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని చెప్పారు.

### దేశ బలోపేతమే ధ్యేయం

గ్రామీణాభివృద్ధి నుంచి డిజిటల్ ఇండియా వరకు, స్వచ్ఛ భారత్ నుంచి ఆత్మనిర్భర్ భారత్ వరకు ప్రతి రంగంలో దేశాన్ని బలోపేతం చేసే దిశగా పార్టీ కృషి కొనసాగుతోందని నవజీవన్ రెడ్డి విశ్లేషించారు. ప్రతి కార్యకర్త నిబద్ధత, త్యాగం, సేవా భావంతో పార్టీని మరింత శక్తివంతంగా మార్చాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, దేశాన్ని శక్తివంతమైన, స్వాభిమాన భారతంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హయత్ నగర్ డివిజన్ లో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, పొరంద మహేష్, గోవిందా చారి, మహిళా అధ్యక్షురాలు గీత, పార్వతి, అప్పారావు, వస్పరి వెంకటేష్, ఎర్ర శ్రీకాంత్, మర్రి మధుసూదన్, లింగారెడ్డి, సురేష్, అమల్ నాయక్, మొగులయ్య, రమేష్, బిజేవైఎం నాయకులు ప్రేమ్, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పోరాట యోధుడు బీటీఆర్

- బీటీ రణదివే ఆశయాలను కొనసాగిద్దాం
- వనస్థలిపురంలో ఘనంగా 36వ వర్ధంతి వేడుకలు
- సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడికి ఘన నివాళులు



**వనస్థలిపురం, ఏప్రిల్ 6 (మనసులో మాట):** సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదివే 36వ వర్ధంతి సభ వనస్థలిపురంలోని రైతు బజార్ వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై, బీటీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత కార్మికోద్యమ నిర్మాతల్లో ఒకరైన బీటీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.

### నిరంతర పోరాట యోధుడు

బీటీఆర్ నిరంతరం కార్మికుల, కర్షకుల హక్కుల కోసం పోరాటం చేశారని ఆలేటి ఎల్లయ్య కొనియాడారు. 1904 డిసెంబర్ 19న బొంబాయిలో జన్మించిన ఆయన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. బొంబాయిలో అనేక కార్మిక సంఘాలను స్థాపించి పోరాటాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఏఐటీయూసీ జాతీయ నాయకుడిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, 1970లో సీఐటీయూ ఏర్పడిన నాటి నుండి 1991 వరకు ఆ సంస్థకు అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. సీపీఐ (ఎం) అగ్రనేతగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని వివరించారు.

### గాంధీ వైఖరిని ప్రశ్నించిన ధీశాలి

1931లో గాంధీ ప్రసంగిస్తున్న సమయంలో వేదిక ఎక్కి భగత్ సింగ్ ఉరిశిక్ష, మీరట్ కుట్ర కేసుపై గాంధీ వైఖరిని బీటీఆర్ ధైర్యంగా విమర్శించారని ఎల్లయ్య పేర్కొన్నారు. 1940లో జైలులో ఉన్న సమయంలోనూ ఖైదీల సమస్యలపై పోరాడారని, రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారని చెప్పారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ కార్మిక వర్గం ఐక్యంగా ఉండాలని ఆయన నిరంతరం కృషి చేశారని వివరించారు. 1990 ఏప్రిల్ 6న ఆయన మరణించినప్పటికీ, ఆయన చూపిన బాట నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, మన్యం రాధమ్మ, రాథోడ్, అంజి నాయక్, పద్మ, వ్యాపారస్తులు భారతమ్మ, వరలక్ష్మి, ధనరాజు, లక్ష్మమ్మ, జయమ్మ, నిర్మల పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో హుక్కా సెంటర్ సీజ్! ఏడుగురు అరెస్ట్

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ఎస్‌హెచ్‌ఓ రవిబాబు ఆధ్వర్యంలో మెరుపు దాడులు
- చిల్లక్ కేఫ్ లో దొరికిపోయిన ఐదుగురు యువకులు
- నిర్వాహకుడు, వర్కర్ అదుపులోకి.. వస్తువులు సీజ్




**వనస్థలిపురం, ఏప్రిల్ 06 (మనసులో మాట):** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవిరుద్ధంగా నడుస్తున్న హుక్కా సెంటర్ పై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. విజయవాడ హైవే ఆగమయ్య నగర్ లోని సుబ్బయ్య హోటల్ ప్రక్కన ఉన్న 'చిల్లక్ కేఫ్' లో నిబంధనలకు విరుద్ధంగా హుక్కా నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్‌హెచ్‌ఓ రవిబాబు నేతృత్వంలో పోలీసులు ఆ కేఫ్ పై దాడులు చేసి కేంద్రం నిర్వాహకులతో పాటు హుక్కా తాగుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు.

### ఐదుగురు కస్టమర్ల అరెస్ట్

పోలీసుల దాడుల సమయంలో హుక్కా తాగుతున్న గోగు నరహరి, లంకపోతుల సాయికుమార్, దేవసాని మల్లేష్, ఆకాశ గుప్తా, ఎనముల రాజులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు హుక్కా సెంటర్ నిర్వాహకుడు చరణ్, అక్కడ పనిచేస్తున్న వర్కర్ మహమ్మద్ అబ్బసాలిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. కేఫ్ లో హుక్కా తాగేందుకు వినియోగిస్తున్న వస్తువులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో హుక్కా కేంద్రాలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా హుక్కా కేఫ్ లు నడిపినా, అక్కడ హుక్కా సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి అనైతిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. కేఫ్ ల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

# వందేళ్ల పోరాటాల పార్టీ సీపీఐకి అండగా నిలవండి

- విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని ముత్యాల యాదిరెడ్డి విన్నపం
- అబ్దుల్లాపూర్ మెట్ లో ముమ్మరంగా నిధుల సేకరణ
- ధర్మ భిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు
- ఈ నెల 10 వరకు సాగనున్న 'ఇంటింటికి సీపీఐ'
- పీడిత ప్రజల పక్షాన పోరాడే పార్టీని కాపాడుకుందాం



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 06 (మనసులో మాట):** ప్రజా పోరాటాలతో వందేళ్లు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కి ప్రజలే విరాళాలు ఇచ్చి అండగా నిలవాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. 'ఇంటింటికి సీపీఐ' కార్యక్రమంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం సామూహిక విరాళాల సేకరణ చేపట్టారు. ముందుగా మండల కేంద్రంలోని ధర్మ భిక్షం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

### ప్రజా ఉద్యమాల కోసమే ఈ విరాళాలు

ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ దేశంలో పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని కొనియాడారు. ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేసేందుకు ప్రజలు తమకు తోచినంత ఆర్థిక సాయం అందించి పార్టీని కాపాడుకోవాలని కోరారు. కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల హక్కుల కోసం సీపీఐ నిరంతరం శ్రమిస్తుందని గుర్తు చేశారు. వందేళ్ల ప్రస్థానంలో ఎన్నో త్యాగాలు చేసిన ఈ పార్టీకి ప్రజలే అసలైన బలమని పేర్కొన్నారు.

### మండల వ్యాప్తంగా నిధుల సేకరణ

ఈ నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ నిధుల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని యాదిరెడ్డి తెలిపారు. ఇందులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల కేంద్రంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, అన్ని వర్గాల వారు విరాళాలు అందజేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ తమ వంతు సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్, సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, ఏషాల నరసింహ, పొన్నాల యాదగిరి, అరుణ, నవనీత, ఈశ్వర్, ధూపం మధు, సుజాత, నిరంజన్, దేవమ్మ, రాములు, రమేష్, యాదగిరి, మధు, వినోద్ నాయక్, వీరేష్, సాయిలు, లక్ష్మణ్, లక్ష్మి, ఇతర ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# రాజయ్య చిత్రాలు.. సజీవ రూపాలు

కాపు రాజయ్య. ఈ పేరు తెలియని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. కాపు రాజయ్య ( ఏప్రిల్ 7, 1925 ఉ ఆగష్టు 20, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు. గ్రామీణ నేపథ్యం గల చిత్రాలకు ఆయన పెట్టింది పేరు. ఈయన చిత్రపటాలు ప్రపంచం లోని పలు దేశాలలో ప్రదర్శింప బడడం తెలుగు వారికి గర్వకారణం.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో ఊరూరా వీధి వీధిన, వాడవాడలా ప్రదర్శితాలై, ఉద్యమ కారుల తో మమేకమైన తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక రూపాలు అయిన బోనాలు, బతుకమ్మలు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగి పాలనా పగ్గాలు తెరాస చేపట్టాక, అధికారిక పండుగలుగా ప్రకటింప బడటం అందరికి తెలిసిందే. అయితే రాజయ్య ఆయా సాంస్కృతిక వారసత్వ ప్రతీకలను కళా రూపాలుగా దశాబ్దాల క్రితమే కాన్వాసుపై చిత్రీకరించి గ్రామీణ సంస్కృతి ప్రాధాన్యత చాటి చెప్పారు.

దైవదత్తమైన ఆయన కుంచెతో ఏ గీత గీసినా, ఆ కుంచె వాటికి ప్రాణం పోసేది. అందుకే ఆయన చిత్రాలు జీవం పోసుకుని కళ్లముందు సజీవంగా కదలాడుతున్నట్లు కనిపిస్తాయి. గ్రామీణ జీవితాలను నిశితంగా పరిశీలించి, సృజనాత్మకత ఉట్టి పడేలా ఆయన వేసిన చిత్రాలు సహజత్వానికి ప్రతిబింబాలు. నిజానికి ఆ చిత్రాలు సామాన్యమైన జనజీవనం తో ముడివడి ఉన్నవే.

చీరలపై కనిపించే కోలాటం వంటి బొమ్మలు, కూడా వసంత కేళి, రాధాకృష్ణుల చిత్రం, 'పొలం పనులు' సోది చెప్పే మహిళ, పాలమ్మో పాలు అంటూ వీధుల్లోకి వెళ్ళే గొల్లభామల చిత్రాలు, వడ్డెర మహిళ, ఎల్లమ్మ జోగి ఒక్కొక్కటి రాజయ్య మునివేళ్లతో అలవోకగా చిత్రీకరించిన ఒక కళా ఖండమే. తెలంగాణ పల్లె సీమలకు సంబంధించి జానపదుల జీవితాలతో పెనవేసుకున్న సహజ దృశ్యాలను చిత్రించిన కళాకారులు మరొకరు లేరనేది నూటికి నూరుపాళ్లు నిజం.

కాపు రాజయ్య మెదక్ జిల్లా సిద్ధిపేటలో 1925 ఏప్రిల్ 7వ తేదీన జన్మించారు. హైదరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రకళలో డిప్లమా పొందారు. డ్రాయింగ్‌లో మద్రాసు ప్రభుత్వ డిప్లమా కూడా పొందారు. 1963 లో తాను స్థాపించిన లలితకళా సమితి / అకాడమీ ద్వారా ఆయన చెకోస్లోవికియా, హంగేరి, రుమేనియా, బల్గేరియా దేశాల్లో ప్రదర్శనలు పెట్టారు.

నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కళారంగంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. చిన్న వయస్సు లోనే తండ్రి మరణించడంతో ఆయన తీవ్రమైన ఇబ్బందుల పాలయ్యారు. కాపు రాజయ్య కుటుంబాన్ని తండ్రి మిత్రుడు మార్క చంద్రయ్య ఆదుకున్నారు. చిత్రకళలో కాపు రాజయ్యకు కుబేరుడు అనే ఉపాధ్యాయుని ప్రోత్సహించారు. ఉన్నత పాఠశాల లో చదువు తున్నపుడు ఆయన మొదటి చిత్ర ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత దాదాపు ఏడు దశాబ్దాలకు పైగా ఆయన తన కుంచెతో చిత్రాలకు ప్రాణప్రతిష్ట చేశారు. తెలుగు చిత్ర కళకు అంతర్జాతీయ కీర్తిని ఆర్జించి పెట్ట గలిగారు.

రాజయ్య తొలి చిత్రాలు సంప్రదాయబద్ధమైన, కాలపరీక్షకు నిలిచిన ప్రాచ్య విధానంలో, అంటే వాష్ పద్ధతిలో చిత్రాలు వేశారు. ఆ తర్వాత నకాషీ చిత్రకారుల అద్భుతమైన టెక్నిక్ ఆయను ముగ్ధుడ్ని చేసింది. దాంతో టెంపరా రంగుల వాడకాన్ని ప్రారంభించారు. నకాషీ చిత్రకారులంటే ఆయనకు ఎనలేని అభిమానం. ఇరవై ఏళ్ల పాటు 1950 నుంచి 1970 వరకు ఆయన టెంపరా చిత్రాలు వేశారు. రాజయ్యను 50కి పైగా అవార్డులు వరించాయి. రాష్ట్రప్రభుత్వం ఆయనను 1966లో రజత పత్రంతో, 1969లో తామ్ర పత్రంతో సత్కరించింది. 1975లో ఆయనకు చిత్ర కళాప్రపూర్ణ సత్కారం లభించింది. సీనియర్ ఫెలోషిప్ (1988 లో భారతదేశ ప్రభుత్వం చే), 1992లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి చిత్రలేఖనంలో విశిష్ట పురస్కారం లభించింది. రాజయ్య 1993లో కళా ప్రవీణ, 1997లో కళా విభూషణ్, 2000లో హంస, 2007లో లలిత కళారత్న అవార్డు అందుకున్నారు. విదేశాల్లో సైతం ఆయన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి. రాజయ్య చిత్రాలు పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఆంధ్రప్రదేశ్ లలితా కళా అకాడమీల్లో ప్రదర్శనకు ఉంచారు.

గ్రామీణ పేదల జీవన వైవిధ్య భరితమైన అశేష అజరామర చిత్రాలకు ప్రాణం పోసి, తెలుగు వారి ప్రాచీన కళా రూపాల ను దిగంతాలకు పరిచయం చేసి తెలుగు వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన కాపు రాజయ్య 20 ఆగష్టు 2012 ఆగస్టు 20న 87వ ఏట తనువు చాలించి శాశ్వత చిత్తరువుగా జన హృదయాలలో నిలిచి పోయారు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# జ్యోతిర్లింగం శక్తి పీఠం.. దివ్యక్షేత్రం శ్రీశైలం

## ఏప్రిల్ 7.. శ్రీ శ్రీశైలం భ్రమరాంబిక కుంభోత్సవం



తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది.

పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభి వందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు.

స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు.

శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణు కుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తు సంపదలు సమర్పించారు.

శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178-1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజు) కుంభోత్సవం జరుగుతుంది. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి సాత్విక బలి సమర్పించేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భారీగా గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాశి మొదలైనవి అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ ఉత్సవ సంప్రదాయం. ప్రసిద్ధమైన ఈ ఉత్సవాలలో అమ్మవారికి జరిగే కుంభోత్సవంను

శ్రీశైలములో నివసించే స్థానికులందరూ ఈ ఉత్సవాన్ని తమ ఊరిపండుగ (క్షేత్ర పండుగ) అని భావిస్తారు. ఆ రోజు దాదాపుగా స్థానికులందరూ అమ్మవారిని విధిగా దర్శించుకుంటారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయమంతా పలురకాల పుష్పాలతో, నిమ్మకాయదండలతో, వేపమండలతో అలకరించ బడుతుంది.

కుంభోత్సవం నాడు ముందుగా అమ్మవారికి ప్రాత: కాలపూజలు, అర్చకస్వాములు నవావరణ పూజ, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామ, అష్టోత్తరపూజలు, జప పారాయణలను ఏకాంతములో నిర్వహిస్తారు. అర్చకులు తప్ప ఇతరులెవరూ ఈ పూజలను వీక్షించే అవకాశం ఉండదు. కుంభోత్సవం కారణంగా ఆ రోజు తెల్లవారు జామునుండే అమ్మవారి ఆలయ తలుపులు మూసివేయబడి ఉంటాయి. సాయంకాలం సూర్యాస్తమయం అయిన తరువాతనే అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చెంచులుగా పిలువబడే ఇక్కడి స్థానిక గిరిజనులు భ్రమరాంబాదేవిని తమ ఆడపడుచుగా, స్వామి వారిని తమ అల్లునిగా భావిస్తారు. అందుకే చెంచులు కుంభోత్సవం తమ ఇంటి పండుగా భావించి, ఆనందోత్సవాలతో ఈ ఉత్సవంలో పాల్గొంటారు.

పెద్దసంఖ్యలో గుమ్మడి కాయలు, కొబ్బరి కాయలు, నిమ్మ కాయలు అన్నపు రాశులను శక్తి స్వరూపిణియైన భ్రమరాంబ దేవికి స్వాతికమైన పద్ధతిలో బలిని సమర్పించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం.

అమ్మవారికి కుంభోత్సవం జరుగుతుంటే మరోవైపు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, సర్వదర్శనం నివేదనలు మొదలైనవన్నీ యథావిధిగా జరుప బడతాయి. ఆరోజు స్వామి వారికి ప్రదోషకాల పూజలయ్యాక, పెరుగు కలిపిన అన్నాభిషేకంతో స్వామి వారి మూల మూర్తిని పూర్తిగా కప్పి వేస్తారు. అనంతరం అమ్మవారికి ఉత్తర పూజలు చేసి 9 రకాల పిండివంటలను నివేదించడంతో ఈ ఉత్సవం ముగుస్తుంది.

– రామకిష్టయ్య సంగన భట్ల, 9440595495

# ధర్మపురి దేవస్థానంలో నిత్యకైంకర్యాల సంక్షోభం



ఈ క్రమంలో ముఖ్యంగా గమనించాల్సిన అంశం వంశపారంపర్య హక్కుల ఆధారంగా వేద పారాయణ బాధ్యతలు నిర్వహిస్తున్న పండితుల పరిస్థితి. ప్రస్తుతం వేద పారాయణం నిర్వహిస్తున్న నలుగురు పండితులు ఒకే వంశానికి చెందినవారు కావడం విశేషం. సంప్రదాయ పరిరక్షణలో ఇది ఒక వైపు నిబద్ధతను ప్రతిబింబిస్తే, మరోవైపు ఆచరణలో సమస్యలకు దారితీస్తోంది. ముఖ్యంగా జాత లేదా మృత శౌచం వంటి కుటుంబ సంబంధిత ఆచారాలు వచ్చినప్పుడు వారందరూ ఒకేసారి శౌచ నియమాలకు లోబడటంతో వేద పారాయణం నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీని ప్రభావం దేవాలయ నిత్యకైంకర్యాలపై ప్రత్యక్షంగా పడుతోంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని కొన్ని సంవత్సరాల క్రితం దేవస్థానం యాజమాన్యం ఒక సామవేద పండితుని నియామకానికి కృషి చేసి అవకాశం కల్పించింది. ఈ నిర్ణయం స్థానిక భక్తుల్లో, ఆచార పరిరక్షణకు కట్టుబడిన వర్గాల్లో విశేష సంతోషాన్ని కలిగించింది. వేద పారాయణ వ్యవస్థలో వైవిధ్యం పెరిగి, ఆచారాల్లో అంతరాయం లేకుండా కొనసాగుతుందనే ఆశలు వ్యక్తమయ్యాయి. అయితే ఆ ఆశలు ఎక్కువకాలం నిలవలేదు. సదరు సామవేద పండితుడు వివిధ కారణాలతో డిప్యూటేషన్‌పై రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మరో దేవాలయానికి కేటాయించబడి, అక్కడే విధులు నిర్వహించే పరిస్థితి ఏర్పడింది.

దేవస్థానం అధికారులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఈ సమస్యను వివరించి డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరినా కార్యాచరణలో ఫలితం కనిపించలేదు. పునరావృతంగా పైరవీలు జరిగినప్పటికీ సదరు పండితుడు తిరిగి ధర్మపురికి చేరకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. ఈ నేపథ్యంలో దేవాలయ నిత్యకైంకర్యాలు నిరంతరాయంగా కొనసాగించేందుకు స్థానికంగా అందుబాటులో ఉన్న వేద పండితులను అభ్యర్థించి తాత్కాలికంగా ఉచిత స్వచ్ఛంద సేవలను వినియోగించడం జరుగుతోంది. యజుర్వేద పండితులు శౌచ నియమాలను పాటించే సమయంలో ఇతర పండితులను ఆహ్వానించి వేద పారాయణాలు నిర్వహించడం ద్వారా కార్యక్రమాలు కొనసాగించాల్సి వస్తోంది.

ఇలాంటి తాత్కాలిక ఏర్పాట్లు కొంతవరకు సమస్యను అధిగమించగలిగినా దీర్ఘకాలిక పరిష్కారంగా పరిగణించలేము. దేవాలయ ఆచార వ్యవస్థలో స్థిరత్వం, పరిపాటీ కొనసాగాలంటే నిర్దిష్టంగా నియమించబడిన వేద పండితులు తమ విధులను నిర్వర్తించడం అత్యవసరం. ముఖ్యంగా ధర్మపురి వంటి ప్రాచీన క్షేత్రాల్లో ఆగమ శాస్త్రాల ప్రకారం పూజలు, వేద పారాయణాలు క్రమబద్ధంగా జరగడం అత్యంత కీలకం. తెలంగాణ రాష్ట్రంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల సంఖ్య సుమారు 33 వేలకుపైగా ఉందని అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. వీటిలో పెద్ద, మధ్య, చిన్న దేవాలయాలుగా వర్గీకరణ చేయబడింది. అయితే వేద పండితుల కొరత అనేది చాలా ఆలయాల్లో సాధారణ సమస్యగా మారింది. ప్రత్యేకంగా వంశపారంపర్య విధానంపై ఆధారపడిన ఆలయాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోంది. ఒకే కుటుంబానికి చెందిన పండితులపై ఆధారపడటం వల్ల అనివార్య పరిస్థితుల్లో ఆచారాల నిర్వహణకు ఆటంకాలు కలుగుతున్నాయి.

దక్షిణ కాశీగా, నవ నరసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, బ్రహ్మ విష్ణు మహేశ్వర త్రై మూర్త్య మూల విరాట్టుల ఆవాస స్తానమై, యుగయుగాల పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక నేపథ్యం కలిగి ఉంది పవిత్ర గోదావరీ తీర తీర్థం, ప్రాచీన క్షేత్రం ధర్మపురి. బ్రహ్మాండ స్కంద పురాణాల్లో ఈ క్షేత్ర గొప్పతనం ప్రశంసింప బడింది. అనాదిగా వేద వేదాంగ శాస్త్రాగమ సంప్రదాయాలకు నిలయంగా వెలుగొందుతున్న ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక పరంపర, ఆచార వ్యవస్థ, అర్చన క్రమాల సమన్వయానికి ఒక అపూర్వ నిదర్శనంగా నిలుస్తోంది. గోదావరి తీరం మీద విరాజిల్లే ఈ క్షేత్రం భక్తుల కోరికలను తీర్చే వరప్రదుడైన శ్రీ యోగానంద నరసింహ స్వామి ప్రధాన ఆలయంగా విశిష్ట స్థానం సంపాదించుకుంది. స్మార్త, వైష్ణవ ఆగమాల సమన్వయంతో నిత్యపూజలు, కైంకర్యాలు నిర్వహించబడటం ఈ క్షేత్ర ప్రత్యేకతగా చెప్పుకోవాలి. ఉదయం వేళల్లో బ్రాహ్మణ వేద పండితులు పంచోపనిషత్ యుక్త వేద పారాయణాలు, అవధారయ పఠనాలు నిర్వహించగా, అదే సమయంలో వైష్ణవ అర్చకులు

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్

ఈ నేపథ్యంలో ధర్మపురి దేవస్థానంలో నెలకొన్న పరిస్థితి ఒక ప్రతీకాత్మక ఉదాహరణగా నిలుస్తోంది. వేద పారాయణ వ్యవస్థను బలోపేతం చేయడానికి వివిధ వేద శాఖలకు చెందిన పండితులను నియమించడం, డిప్యూటేషన్ విధానాన్ని క్రమబద్ధీకరించడం, స్థానిక అవసరాలను ప్రాధాన్యంగా పరిగణించడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇప్పటికే నియమించబడిన పండితులను తమ అసలు విధుల ప్రదేశంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవడం అత్యవసరం.

క్షేత్రవాసులు, భక్తులు ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సనాతన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ దేవస్థానంలో ఆచార వ్యవస్థకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు. డిప్యూటేషన్‌పై ఉన్న సామవేద పండితుడిని తిరిగి ధర్మపురికి పంపించి వేద పారాయణ వ్యవస్థను పునరుద్ధరించాలని వారు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఈ పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం ఒక ఆలయానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు; సనాతన ధర్మ పరిరక్షణకు సంబంధించిన అంశం కూడా.

మరో గమనించదగిన అంశం ఏమిటంటే, దేవస్థాన సంబంధిత మతాతీత సిబ్బందిలో ఉద్యోగిని మరెక్కడికైనా పంపినప్పుడు పెద్దగా ఇబ్బందులు తలెత్తకపోవచ్చు. కానీ మతపరమైన, ఆచార వ్యవహారాలు నిర్వహించే అర్చకులు, వేద పండితులను డిప్యూటేషన్‌పై తరలించడం ద్వారా ఆచార వ్యవస్థలో అంతరాయం ఏర్పడి సంప్రదాయాలకు భంగం వాటిల్లే అనివార్య పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సున్నితమైన అంశాన్ని అధికారులు లోతుగా అర్థం చేసుకుని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అంతిమంగా ధర్మపురి క్షేత్రం వంటి ప్రాచీన దేవాలయాల్లో ఆచార పరంపరల సంరక్షణ అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తం బాధ్యతగా భావించాలి. అయితే పరిపాలనా పరంగా అవసరమైన నిర్ణయాలు తీసుకోవడం మాత్రం ప్రభుత్వ యంత్రాంగం చేతుల్లోనే ఉంది. అందువల్ల సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డిప్యూటేషన్‌పై ఉన్న పండితుడిని తిరిగి విధుల్లోకి తీసుకురావడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భక్తజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# మైదానంలోనే కన్నీళ్లు పెట్టుకున్న సంజీవ్ గోయెంకా!

**హైదరాబాద్:** సంజీవ్ గోయెంకా ఈ పేరుకు పెద్ద పరిచయం అక్కర్లేదు. భారతదేశ బిజినెస్ టైకూన్స్ లో ఒకరైన ఈయన ఐపీఎల్ ద్వారా భారతీయులకు మరింత చేరువయ్యారు. ఈయన సాధారణంగా ఐపీఎల్ మ్యాచ్‌ల్లో తన జట్టు కెప్టెన్ పై లేదా కోచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, క్లాస్ పీకుతూ కన్పిస్తూ ఉంటాడు. లక్నో సూపర్ జెయింట్స్ యజమాని అయిన సంజీవ్ గోయెంకా ఈసారి మాత్రం పూర్తి భిన్నంగా కనిపించారు. సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో లక్నో విజయం సాధించిన తర్వాత ఆయన కళ్లు చెమర్చాయి. మైదానంలోనే ఆయన ఆనందంతో కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఇది తొలి విజయం. తమ మొదటి మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి పాలైన లక్నోకు, హైదరాబాద్‌పై గెలవడం అత్యవసరంగా మారింది. ఈ గెలుపు జట్టు యజమాని సంజీవ్ గోయెంకాకు ఎంత ప్రాముఖ్యమో ఆయన ప్రవర్తనను బట్టి అర్థమవుతోంది. మ్యాచ్ చివరి ఓవర్లలో జట్టు గెలవాలని ఆయన భక్తితో ప్రార్థిస్తూ కనిపించారు. విజయం ఖాయం కాగానే తన ఉద్వేగాన్ని ఆపుకోలేక కన్నీళ్లు తుడుచుకుంటూ ఉండడం కెమెరాలకు చిక్కింది. గోయెంకా లోని ఈ ఎమోషనల్ యాంగిల్ చూసి అభిమానులు ఇప్పుడు ఆశ్చర్యపోతున్నారు. హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్.. సన్‌రైజర్స్ బ్యాటింగ్ బలాన్ని పరీక్షిస్తామంటూ వారిని ముందుగా బ్యాటింగ్ కు ఆహ్వానించారు. అయితే మహమ్మద్ షమీ నేతృత్వంలోని లక్నో బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో హైదరాబాద్ బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో సన్‌రైజర్స్ 9 వికెట్ల నష్టానికి కేవలం 156 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నోకు కెప్టెన్ రిషబ్ పంత్ వెన్నెముకగా నిలిచారు. పంత్ అద్భుతమైన అర్ధసెంచరీ (68 పరుగులు) చేయగా, మరోవైపు ఎయిడెన్ మార్క్రామ్ (45 పరుగులు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. చివరి నిమిషం వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్లో మరో ఒక్క బంతి మిగిలి ఉండగానే లక్నో విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో లక్నో 7వ స్థానానికి చేరుకుంది. గతంలో ఆటగాళ్లపై అసహనం వ్యక్తం చేసిన గోయెంకా, ఇప్పుడు టీమ్ గెలుపు కోసం కన్నీరు పెట్టుకోవడం చూస్తుంటే ఈ సీజన్ విజయంపై ఆయన ఎంత పట్టుదలగా ఉన్నారో స్పష్టమవుతోంది.

# ఇంత కుల్లుబోతోడివి ఏందయ్యా నువ్వు..

## ఐపీఎల్‌పై పీసీబీ ఛైర్మన్ ఏడుపు!

## 'నెంబర్ వన్' అవుతామంటూ సంచలన వ్యాఖ్యలు!

## పీఎస్ఎల్ 11వ సీజన్ వేళ ఐపీఎల్‌కు సవాల్

**లాహోర్/ముంబై:** పక్కోడిపై పడి ఏడవం మరీ ఫ్యాషన్ అయిపోయింది ఆ సారుకు. ఒకసారి ఏకంగా ఒక దేశం గెలిచిన కప్పును ఎత్తుకుపోయి అబాసు పాలైన, తన బుద్ధి మాత్రం ఇంకా మార్చుకోలేదు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత సంపన్నమైన లీగ్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్ర సృష్టిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ సారు ఈ మెగా టోర్నీపై పడి ఏడవడం ప్రారంభించాడు. ఇప్పటికే మీకు అర్థం అయ్యి ఉంటుంది ఆ సారు ఎవరో అనేది. ఆయన మరెవరో కాదు.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ. ఇంతకీ ఆయన ఏం మాట్లాడాడో ఈ స్టోరీలో తెలుసుకుందాం. తాజాగా పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ మాట్లాడుతూ.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు బహిరంగ సవాలు విసిరారు. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలోనే ఇది ప్రపంచంలోనే నంబర్ వన్ ఫ్రాంచైజీ లీగ్‌గా అవతరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం పీఎస్ఎల్ 11వ సీజన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో పాల్గొన్న నఖ్వీ.. ఈ లీగ్ ఇప్పుడు పెట్టుబడిదారులకు అత్యంత ఆకర్షణీయమైన మార్కెట్‌గా మారిందని పేర్కొన్నారు. పీఎస్ఎల్ 2026 ఫ్రాంచైజీ కేటాయింపు ప్రక్రియలో కనిపిస్తున్న భారీ భాగస్వామ్యం పాక్ క్రికెట్ వ్యవస్థపై పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని, నంబర్ వన్ స్థానాన్ని అందుకోవడం ఎంతో దూరంలో లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే నఖ్వీ చేస్తున్న ఈ వాదనలకు, క్షేత్రస్థాయిలోని గణాంకాలకు మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐపీఎల్ మీడియా హక్కుల విలువ సుమారు వి6 బిలియన్లుగా ఉంటే, పీఎస్ఎల్ విలువ కేవలం వి93 మిలియన్ల వద్దే ఉంది. అలాగే ఐపీఎల్ వార్షిక ఆదాయం వి1 బిలియన్ దాటగా, పీఎస్ఎల్ కేవలం వి60 మిలియన్లు మాత్రమే ఆర్జిస్తోంది. ప్రపంచ క్రికెటర్ల సంఘం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో కూడా ఐపీఎల్ 62.2 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, పీఎస్ఎల్ 48 పాయింట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో 'ది హండ్రెడ్' (75.2) అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రస్తుత పీఎస్ఎల్ సీజన్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. స్టార్ బ్యాటర్ ఫఖర్ జమాన్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడి రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురవ్వగా, టీమ్ హోటల్‌కు అనధికారిక అతిథులను తీసుకువచ్చి భద్రతా నిబంధనలను ఉల్లంఘించినందుకు షహీన్ అఫ్రిది, సికందర్ రజాలపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా మ్యాచ్‌లను కేవలం రెండు వేదికలకే పరిమితం చేయడం వంటి సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, ఐపీఎల్‌ను అధిగమిస్తామన్న నఖ్వీ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.



# ఆర్‌సీబీకి బీసీసీఐ మద్దతు

## అందుకేనా ఈ వరుస విజయాలు?



## ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలిచిన ఆర్‌సీబీ

## ఆడిన మూడు మ్యాచ్‌లలో ఓడిపోయిన సీఎస్‌కే

## ఆర్‌సీబీకి మద్దతుగా బీసీసీఐ

**బెంగళూరు:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో షెడ్యూల్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్ల మధ్య మ్యాచ్ అనంతరం ఈ వివాదం మరింత ముదిరింది. కొంతమంది అభిమానులు భారత క్రికెట్ మండలి (బీసీసీఐ) షెడ్యూల్‌లో అనుమానాలు ఉన్నాయని, ఆర్‌సీబీకి పరోక్షంగా లాభం చేకూర్చిందని ఆరోపిస్తున్నారు. ఐపీఎల్ 2026లో ఆర్‌సీబీ ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలవగా.. సీఎస్‌కే ఆడిన మూడు మ్యాచ్‌లలో ఓడిపోయింది. ఐపీఎల్ 2026లో ఆర్‌సీబీ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 28న ఆడింది. ఆ తర్వాత 7 రోజుల విరామం లభించింది. ఇది బెంగళూరు జట్టుకు పెద్ద ప్లస్‌గా మారింది. ఈ విరామం వల్ల ఆటగాళ్లు విశ్రాంతి తీసుకోవడంతో పాటు గాయాల నుంచి కోలుకోవడానికి కూడా సమయం దొరికింది. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సహా జట్టు మొత్తం చిన్నస్వామి మైదానంలో ఉండటంతో ప్రయాణ అలసట కూడా లేకుండా ఫ్రెష్‌గా బరిలోకి దిగింది. మరోవైపు సీఎస్‌కే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. మార్చి 30న తొలి మ్యాచ్ ఆడిన చెన్నై.. ఏప్రిల్ 3న రెండో మ్యాచ్ ఆడింది. ఆ తర్వాత పెద్దగా విరామం లేకుండానే బెంగళూరులో ఏప్రిల్ 5న మూడో మ్యాచ్ ఆడాల్సి వచ్చింది.



అస్సాంలో, చెన్నైలో మ్యాచ్‌లు ఆడిన తర్వాత సీఎస్‌కే ప్లేయర్స్ బెంగళూరుకు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇది జట్టుపై ప్రభావం చూపిందని చెన్నై అభిమానులు అంటున్నారు. బీసీసీఐపై సోషల్ మీడియాలో సీఎస్‌కే అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఒక జట్టుకు పూర్తి విశ్రాంతి, మరొక జట్టుకు వరుస మ్యాచ్‌లు, ప్రయాణాలు... ఇది సమాన అవకాశమేనా?' అంటూ ప్రశ్నిస్తున్నారు. బీసీసీఐ షెడ్యూల్‌పై పారదర్శకత ఉండాలని, అన్ని జట్లకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కొంతమంది క్రికెట్ విశ్లేషకులు ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్నారు. టోర్నమెంట్ నిర్వహణలో పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని షెడ్యూల్ రూపొందిస్తారని, ప్రతి జట్టుకీ ఏదో దశలో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయని చెబుతున్నారు. ఏదైమైనా అభిమానుల మధ్య ఈ చర్చ మరికొన్ని రోజులు కొనసాగడం ఖాయం.

# కేకేఆర్ ఇన్నింగ్స్‌కు వరుణుడి ఆటంకం



## కేకేఆర్ ఇన్నింగ్స్‌కు వరుణుడి ఆటంకం

## ఆట నిలిచేసరికి కోల్‌కతా స్కోరు 25/2

## సొంత గడ్డపై తడబడ్డ నైట్ రైడర్స్

## ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసిన గ్జావియర్ బార్ట్‌లెట్

**కోల్‌కతా:** సొంత మైదానంలో విజయంతో బోణీ కొట్టాలనుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లేలా ఉన్నాడు. ఇన్నింగ్స్ నాలుగో (3.4) ఓవర్‌లోనే వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. వాతావరణ శాఖ చెప్పినట్టే ఇన్నింగ్స్ మధ్యలో వాన అందుకోగా ఇరుజట్ల ఆటగాళ్లు డగౌట్‌కు పరుగులు తీశారు. మైదానం సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను, ఔట్ ఫీల్డ్‌ను కవర్లతో కప్పేశారు. అప్పటికి కోల్‌కతా వికెట్ నష్టానికి 25 పరుగులు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ అంచనా తప్పింది. శుభారంభంతో భారీ స్కోర్ చేయాలనుకున్న ఆ జట్టును ఆదిలోనే పంజాబ్ కింగ్స్ పేసర్ గ్జావియర్ బార్ట్‌లెట్() కష్టాల్లో పడేశాడు. తన మొదటి ఓవర్లోనే రెండు వికెట్లతో కోల్‌కతాను దెబ్బకొట్టాడు. ఆది నుంచి తడబడుతున్న ఫిన్ అలెన్(6)ను ఐదో బంతికి వెనక్కి పంపిన బార్ట్‌లెట్ చివరి బంతికి మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ కామెరూన్ గ్రీన్(4)ను ఔట్ చేశాడు. 16 పరుగులకే రెండు బిగ్ వికెట్లు పడిన వేళ అజింక్యా రహానే(8 నాటౌట్), అంగ్‌క్రిష్ రఘువంశీ(7 నాటౌట్)లు ఆచితూచి ఆడారు. 3.4 ఓవర్ వద్ద వర్షం పడే సమయానికి కోల్‌కతా స్కోర్.. 25/1.



# మాజీ భర్త కుటుంబంతో నటాషా సందడి

## హార్దిక్ పాండ్యా ఫ్యామిలీతో ఫొటోలు వైరల్

## విడాకుల తర్వాత అనూహ్య పరిణామం

**ముంబై:** మోడల్, సినిమా నటి నటాషా స్టాంకోవిక్ మరోసారి వార్తల్లో నిలిచింది. భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యా నుంచి విడాకులు తీసుకున్న నటాషా రెండేళ్ల తర్వాత అందర్నీ ఆశ్చర్యపరుస్తూ అతడి కుటుంబాన్ని కలిసింది. హార్దిక్ తల్లి, సోదరి, అన్నయ్య కృనాల్ పాండ్యా, నానమ్మలతో సరదాగా గడిపింది. కుమారుడు అగస్త్యతో కలిసి వడోదరకు వెళ్లిన నటాషా.. తన మాజీ భర్త కుటుంబంతో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఇటీవలే హార్దిక్ నుంచి ఖరీదైన ఎస్‌యూవీ కారును బహుమతిగా అందుకున్న నటాషా ఇప్పుడు అతడి ఫ్యామిలీకి దగ్గరవ్వడం చర్చనీయాంశంగా మారింది. టీమిండియా స్టార్ హార్దిక్ పాండ్యాతో నాలుగేళ్ల వివాహ బంధాన్ని తెంచుకున్న నటాషా స్టాంకోవిక్ కొన్ని రోజులు స్నేహితుడితో కలిసి తిరిగింది. పాండ్యాతో విడిపోయాక తన ఇన్‌స్టాలో టాక్సిక్ రిలేషన్‌షిప్ పోస్ట్‌లతో వైరలైన నటాషా.. వడోదరలో ప్రత్యక్షమవ్వడంతో అసలేం జరుగుతోంది? అనేది తెలియడం లేదు. కుమారుడు అగస్త్యతో పాటు అక్కడ ఆమె తన మాజీ భర్త పాండ్యా కుటుంబాన్ని కలిసింది. 'బరోడా ఎలా ఉన్నావు?' అనే క్యాప్షన్‌తో ఆమె సోషల్ మీడియాలో ఫొటోలను పోస్ట్ చేసింది.





మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# గాయపడ్డ సింహం.. ఓ మంచి పాత్రలో కనిపిస్తా

**నటుడు జేడీ చక్రవర్తి**

కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు. 'నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు ఏ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉ ఒంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది' అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.



# లవ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ఓటీటీ పోటీ

లవ్‌టుడే, డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో సూపర్ హిట్స్‌ను ఖాతాలో వేసుకున్నాడు తమిళ యాక్టర్ ప్రదీప్ రంగనాథన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తున్నాడు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ ఏప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. థియాట్రికల్ రిలీజ్‌కు ముందే ఈ మూవీకి డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోతో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఓటీటీ డీల్ కుదిరినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. నాలుగు వారాల థియాట్రికల్ రన్ తర్వాత మిడ్ మేలో ఈ మూవీ ఓటీటీ డెబ్యూ ఇవ్వనుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్‌లో ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది.. మనమిప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందనే అంటున్నాడు.. ఉందండి.. ఈ లవ్ ఎట్ ఫస్ట్‌సైట్ ఇంకా ఉందండి. అది ఈ అమ్మాయిని చూడగానే అర్థమైంది. తల నుంచి కాలి వేలి వరకు ఒక ఫీలింగ్ వచ్చింది మామ.. అంటూ సాగుతున్న డైలాగ్స్ యూత్ ఫుల్ స్టోరీతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు చెబుతున్నాయి. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. ఈ మూవీని రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని టీజర్‌లో హింట్ ఇచ్చింది విఘ్నేశ్ శివన్ టీం.

## లవ్ ఇన్సూరెన్స్ ప్రేక్షకులకు నచ్చుతుంది: దిల్ రాజు

'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అంటూ ప్రేక్షకులను కొత్త కాన్సెప్ట్ మూవీతో అలరించేందుకు సిద్ధమయ్యారు ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి. వీరిద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని విఘ్నేశ్ శివన్ తెరకెక్కించారు. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఈనెల 10న రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు దిల్ రాజు, అనిల్ రావిపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ టుడే' ప్రేక్షకులకు నచ్చుతుందని ముందే ఊహించినట్లు తెలిపారు. అందుకే తెలుగులో డబ్ చేయించినట్లు చెప్పారు.





# పెద్ది డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ పోటీ

**మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం**

రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా, రిలీజ్‌కు ముందే భారీ డీల్‌తో 'పెద్ది' సినిమా ట్రేడ్ వర్గాల్లోనే కాకుండా అభిమానుల్లోనూ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.




## వారాణాసిలో మరో బాలీవుడ్ నటి?

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్ మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీపై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్‌బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)పై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861